ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

సోమవారము, మార్చి 31, 2008

**12** వ శా. స. **XIII** స. వాల్యూం -- **VI** నంబరు -- **3**

శక సంవత్సరము - **1930,** చైత్రం - **11**

**MONDAY, THE 31st MARCH, 2008**

**12 L.A. XIII S. VOL-- VI No. - 3**

**11 - Chaitra, 1930 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - **500 004.**

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| ఉప సభాపతి | ః | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ గురునాథ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | ః | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాధరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ.సాయిలక్ష్మి<br>శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ జి.ఎల్. నర్సింహారావు<br>శ్రీమతి వి.ప్రభ<br>శ్రీమతి వై. వెంకటరమణమ్మ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి టి. సుశీల |

-------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
(పదమూడవ సమావేశము ః ముప్పది మూడవరోజు)
సోమ వారము, మార్చి **31, 2008**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక


1. మంత్రి మండలిపై అవిశ్వాస ప్రతిపాదనపై – చర్చ
2. ప్రకటన
   ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో పాస్ అయిన బిల్లుల గురించి
3. మంత్రి మండలిపై అవిశ్వాస ప్రతిపాదనపై – చర్చ (కొనసాగింపు)


------------

## మంత్రి మండలిపై అవిశ్వాస ప్రతిపాదనపై – చర్చ

MR. SPEAKER: We are now taking up discussion on 'No Confidence Motion' Before discussion begins, I would like to reiterate once again the Party-wise time allocation. The total time is 19.00 hours and out of which TDP will get 5.00 hours, Congress Party will get 6.00 hours and other Political Parities will get 30 minutes each and a few Parties will get 10 or 15 minutes as the case may be and for Replies it will be 5.00 hours. To be more precise, the time allocated to each Party will be like this: TDP - 5.00 hours; Congress - 6.00 hours; TRS - 30 minutes, CPI - 30 minutes, CPM - 30 minutes, TRS - 30 minutes, MIM - 30 minutes, BJP - 20 minutes, JP - 15 minutes and others 10 minutes each చర్చలకు 14 గంటలు, సమాధానాల కొరకు 5 గంటలు మొత్తం 19 గంటలు.

శ్రీ వై. రామకృష్ణుడు (తుని): ఒక క్లారిఫికేషన్ కావాలి అధ్యక్షా. రిప్లయ్స్ కాకుండా తెలుగుదేశం పార్టీకి అయిదు గంటలా?

మిస్టర్ స్పీకర్ : అవును.

శ్రీ వై. రామకృష్ణుడు : రిప్లయ్స్ కాకుండా కాంగ్రెస్‌కు ఆరు గంటలా? రిప్లయ్స్ కొరకు ఎన్నేసి గంటలు ఇస్తున్నారు?

మిస్టర్ స్పీకర్ : మొత్తం అయిదు గంటలు.

శ్రీ వై. రామకృష్ణుడు : అంటే కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలకు రెండున్నర గంటలా - because final reply is ours.

మిస్టర్ స్పీకర్ : రైట్ టు రిప్లయ్ ఉంటుంది కాబట్టి there is no problem.

శ్రీ వై. రామకృష్ణుడు : అంటే రెండున్నర రెండున్నర గంటలా?

MR. SPEAKER: When I said five hours, normally as per earlier instances, ఇంతకు ముందు ఇన్సిడెంట్స్ కూడా ఉన్నాయి. We just go by practices. ఉదాహరణకు కాంగ్రెస్‌కు ఆరు గంటలు అని చెప్పితే, ఆ ఆరు గంటల సమయంలో ఎంత మంది మాట్లాడుతారు అనే విషయాన్ని I leave it to them. కాని మొత్తం చర్చ 19 గంటలు జరుగుతుంది. ఆ సమయంలోనే చర్చ పూర్తి చేయాలని నిర్ణయించడమయింది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు(కుప్పం) : అధ్యక్షా, ఈ రోజు ఈ హౌజ్‌లో అవిశ్వాస తీర్మానం గురించి మనం చర్చించబోతున్నాము. ఇదొక చారిత్రాత్మక సంఘటన అని నేను మీకు తెలియచేసుకుంటున్నాను. ఎందుకంటే అధ్యక్షా, ఆంధ్ర రాష్ట్రం అవతరించిన తర్వాత, రాష్ట్ర అసెంబ్లీ ఏర్పడిన తర్వాత అయిదుసార్లు అవిశ్వాస తీర్మానం పెట్టడం జరిగింది. మొట్టమొదటగా, బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆహార కొరతపైన మొదటి సారి, రెండవ సారి, శాంతి భద్రతలు పైన అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం

జరిగింది. ఆ తర్వాత 1979వ సం.లో మర్రి చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అవినీతిపైన, తులాభారాలపైన, తిరిగి 1990, అక్టోబరులో శాంతిభద్రతలపైన పెట్టడం జరిగింది. ఆ తర్వాత 1994, మార్చిలో కోట్ల విజయభాస్కర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు డిస్టిలరీలపైన, ఒకటి, రెండు అవినీతి ఆరోపణలపైన అవిశ్వాస తీర్మానం పెట్టే పరిస్థితి వచ్చింది. అయితే ఈరోజు ఒకసారి ఆలోచిస్తే, ఈ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నమ్ము చేసి, రాష్ట్ర సంపదనంతా కొల్ల గొడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలను, రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ, ప్రతిపక్షాలపై పత్రికలపై కక్ష గట్టి, ముఠా కక్షలను పెంచి పోషిస్తున్న ఈ ప్రభుత్వ కక్షలను, ఆగడాలను ఈరోజు ప్రజలకు తెలియచేయాలనే ఉద్దేశ్యంతోనే ఈనాడు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం జరిగిందని మీకు తెలియచేసుకుంటున్నాను.

అయితే అధ్యక్షా, ఈ రోజు మనమందరం ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ రోజు ప్రధాన ప్రతిపక్షంగా మాకు ఒక బాధ్యత ఉంది. ప్రభుత్వం విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నప్పుడు, దాన్ని ఏ విధంగా ఎదుర్కోవాలి, ఏ విధంగా కౌంటర్ చేయాలనే దానిపైన మేము ఆలోచించవలసిన అవసరం ఉంది. అందుకే ఈరోజున అవిశ్వాస తీర్మానం పెట్టామని కూడా మీకు తెలియచేసుకుంటున్నాము.

అయితే, అధ్యక్షా, ఈ రోజు ఇవన్నీ చూసినపుడు, 1991-92 వ సంవత్సరంలో భారతదేశంతోపాటు, మన రాష్ట్రంలో కూడా ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టబడ్డాయి. ఆర్థిక సంస్కరణలు మన రాష్ట్రంలో ప్రవేశపెట్టడంతో సంపద బాగా పెరిగే పరిస్థితి వచ్చింది. అదే మాదిరిగా, రాష్ట్రంలో గాని, దేశంలో గాని ఈ సంపద వల్ల వచ్చిన ఫలితాలు పేద వాళ్లకు వెళ్లుతున్నాయా అంటే, ఒక విధంగా చెప్పాలంటే పాలకులు ఎవరైతే ఉన్నారో వారు ఆ సంపద మొత్తం దోచుకునే పరిస్థితి వస్తోంది. దోపిడికి గురి కాబడుతోంది. ఈ రోజు ఇష్టారాజ్యంగా చేసుకునే పరిస్థితి వచ్చింది. ఇంకొక ప్రక్క చూస్తే,, ఆరోజున తెలుగుదేశం పార్టీ ఎన్నో సంస్కరణలు చేపట్టింది. దాని ఫలితాలు కూడా ఈ రోజు వచ్చాయి. కాని ఆ ఫలితాలన్నీ ఈ రోజున ఏ విధంగా దుర్వినియోగం అవుతున్నాయో మనం ఒకసారి ఆలోచించుకోవలసిన అవసరం ఉందని కూడా మీకు నేను తెలియచేసుకుంటున్నాను.

అదే మాదరిగా, విద్యుత్ సంస్కరణలు తీసుకుని వచ్చాము. ప్రాజక్టులు తీసుకుని వచ్చాము. Infrastructure క్రియేట్ చేశాము. ఐ.టి. రంగాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించి, ఉపాధి అవకాశాల్ని పెంచి, సంపద కోసం మనం ముందుకు పోయాము. ఆ విధంగా ఈ రోజు చూస్తే, 2003-04 సంవత్సరంలో ఈ రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం 26,820 కోట్లు ఉంటే, అదే 2008-09 సంవత్సరం వచ్చే సరికి 70,927 కోట్లుగా అంచనా వేశారు. అంటే 44 వేల కోట్ల రూ.లు అదనంగా ఆదాయం వచ్చింది. ఇంకొక ప్రక్కన కేంద్రానికి కూడా బాగా ఆదాయం పెరిగింది. 2002-03లో రూ.2 లక్షల 30 వేల కోట్లు ఉంటే, 2008-09 సంవత్సరం వచ్చేసరికి రూ. 6,02,935 కోట్లు అయింది. అంటే 3 లక్షల 72 వేల కోట్ల రూ.లు అదనపు ఆదాయం వచ్చింది. అయితే అధ్యక్షా, ఇక్కడ మనం చూసినపుడు, ఈ దేశంలో మనం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నాము. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మనం రాజ్యాంగాన్ని కూడా రచించుకున్నాము. ఆ విధంగా మనం చూసినపుడు, ఒక పక్క చట్ట సభలు కాని, ఇంకొక పక్క ఎగ్జిక్యూటివ్ కాని, మరో పక్క ప్రెస్ గాని, ఇంకొక పక్క జ్యుడీషియరీ గాని ఇవన్నీ కూడా ఎక్కడికక్కడ వారి యొక్క పాత్ర పోషించే పరిస్థితి వస్తోంది. ప్రజలు ఓట్లు వేసి గెలిపించిన తర్వాత, మెజార్టీ సీట్లు పొందిన ఏ పార్టీ అయితే గవర్నమెంట్ ఫార్మ్ చేస్తుందో, వారు రాజ్యాంగం మీద ప్రమాణం చేసి, ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈరోజు మీరు చూస్తే, " ............అను నేను శాసనం ద్వారా

ఏర్పడిన భారత రాజ్యాంగం పట్ల యధార్థమైన శ్రద్ధాభక్తులు కలిగి ఉందునని, భారత సార్వ భౌమాధికారం పట్ల ..................

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

రాష్ట్ర మంత్రిగా ప్రమాణం చేస్తున్నాను.........

(అంతరాయం)

అధ్యక్షా, వాళ్ల బాధ ఏమిటో తర్వాత చెప్పుకోమనండి. ఈ రోజున మేము అవిశ్వాస తీర్మానం పెట్టాము. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి, అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఈనాడు ఏ విధంగా ప్రవర్తిస్తున్నదో ఎలాబరేట్‌గా చెపుతున్నాను. అది విన్నాక, మీరు ఏమి చెప్పాలనుకుంటున్నారో వారిని చెప్పమనండి. ఈ రోజున మీరు చూస్తే, కురుక్షేత్రానికి వెళ్లే ముందు జరిగే కౌరవ సభలాంటిది ఇది.

ఉ. 8 . 40

కురుక్షేత్రానికి పోయే ముందు ఇది కౌరవసభ . ఈ కౌరవసభలో ఎవరెవరి పాత్రలు వారే ఆలోచించుకోవలసిన అవసరం ఉంది . కురుకేత్రంలో కౌరవసభలో మీకు మెజారిటీ ఉంది కాబట్టి మీరు ఏమన్నా చేయగలుగుతారు అనుకుంటున్నారు కాబట్టి అల్టిమేట్‌గా కురు క్షేత్రంలో పాండవులే గెలిచిన సంగతి మీరు మర్చిపోవద్దని మీకు తెలియజేస్తున్నాను . మీరు ఎన్ని మాట్లాడుతారో మాట్లాడండి . ఇందాక ప్రెస్‌లో చెప్పారు . ఒకా యన ముఖ్యమంత్రిగారు దానకర్ణుడుగా చెప్పారు . ఆ విషయం కూడా తీసుకుని వస్తాను . ఎవరు దానకర్ణుడో ఎవరు దుర్యోధనుడో అందరూ నిర్ణయించుకోవాలి . మీ పాత్రలు ఏమేమి ఉన్నాయో అవి మీరే నిర్ణయించుకోవలసిన అవసరం ఉంది . స్వంతడబ్బులు ఖర్చుపెట్టి పనులు ఏమేమి చేశారో డీటెయిల్డ్ గా చెబుతాను. నేను, మిమ్ములను కోరేది ఒకటే ఈ హౌస్‌లో ఈ రోజయినా సరే, ఈ నో కాన్ఫిడెన్స్, మోషన్ పెట్టినపుడు దయచేసి కంట్రోల్ చేయాలని కోరుతున్నాను . మాకయితే రిజర్వేషన్స్ శాసనసభపైన ఉన్నాయి . అవి కూడా నేను చెబుతాను .

( పాలకపక్షం నుండి అంతరాయం, దానిపై ప్రధాన ప్రతిపక్షం నుండి ప్రతిస్పందన )

మిస్టర్ స్పీకర్ ః దివాకర రావుగారూ, ప్లీజ సిట్‌డౌన్ .........

శ్రీ కె . రోశయ్య ః మామూలుగా ప్రభుత్వంపైన అవిశ్వాస తీర్మానం పెట్టినపుడు, ప్రవేశపెట్టినవారు గానీ, ప్రభుతంలో ఉన్నవాళ్లము కానీ కొంచెం సంయమనం పాటించాలి . రన్నింగ్ కామెంటరీకి మనం అలవాటైపోయాము . ఒకమాట అవతల నుండి ఎవరో నో రు మూసుకో అంటే, ఇవతల నుండి ఒక మాట వస్తుంది . నేను అందరికీ మనవి చేసేది........

( అంతరాయం )

సంప్రదాయం చూడండి అధ్యక్షా, ఈ సంప్రదాయం చూడండి . చంద్రబాబు గారూ, మీరు వెనక్కు తిరిగి సంప్రదాయం చెప్పండి . మీవాళ్లకు కాస్త కంట్రోల్ చేసే పరిస్థితి చూడండి . మీకు చేతనయింది ఇట్లా అరవడమే అయితే ఇంకా నాలుగురెట్లు ఎక్కువ అరుస్తారు . అది కాదు . సభలో

విషయం ప్రస్తావన చేయండి . గవర్నమెంట్‌ను కార్నర్ చేయండి . మేము జవాబు చెప్పవలసి ఉంటుంది . అంతేకానీ .......... చంద్రబాబు గారూ, మీకు తీర్మానం మీద ఉన్న సీరియెస్‌నెస్ ఇదేనా?

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : మీ వాళ్లను మీరు కంట్రోల్ చేయండి . మా వాళ్లను నేను కంట్రోల్ చేస్తాను .

శ్రీ కె . రోశయ్య : ముఖ్యమంత్రిగారు లేచి చెప్పారు కూర్చోమని, మీరు చూడండి . నేను ఒక్కటే మనవిచేస్తున్నాను . ప్రతిపక్ష నాయకులుగా, అనుభవం కలిగినవారుగా మీ కేసు ప్రెజెంటేషన్ మనం ఎంత డిసిప్లిన్‌గా వున్నామనేదానిపైన ఆధారపడి ఉంటుంది . కేసు వీక్‌గా ఉంటే వూరికే అరుస్తూ ఉంటారు . అది వద్దు . అహహ్హా .... అహహ్హా.. ఏమిటయ్యా అది ?

మిస్టర్ స్పీకర్ : ఈ విషయం ఇక్కడితో వదిలివేయండి .

శ్రీ కె . రోశయ్య : ఈ రకమైన రన్నింగ్ కామెంటరీతో ఈ శాసనసభకే అవమానం తెస్తునారు .

శ్రీ పై రామకృష్ణుడు : సార్, లెజిస్లేటివ్ ఎఫయిర్స్ మినిస్టరు చాలా చక్కగా చెప్పారు . ఇప్పుడు మాట్లాడుతుంది ఎవరు అధ్యక్షా? గవర్నమెంట్‌ను కార్నర్ చేయడానికి ప్రతిపక్షాలు మాట్లాడుతున్నారు . మేము ఎందుకు కామెంట్ చేస్తాము? మా నాయకుడు మాట్లాడుతుంటే అక్కడనుండి వచ్చిన కామెంట్‌కు రిప్లయి చేస్తారు . దానిని రోశయ్యగారు తిరగేసి చెబుతున్నారు . ఎటునుండి వచ్చిందో వారికి చెప్పాలి . పోనీ వాళ్ల లీడరు మాట్లాడుతుంటే మేము కామెంట్ చేస్తే రోశయ్యగారూ చెప్పడంలో అర్థం ఉంటుంది . మా లీడరు మాట్లాడుతుంటే మేము కామ్‌గా కుర్చున్నాము . వాళ్ల పక్షం వాళ్లు బ్యాక్‌గా వుండి కామెంటరీ చేస్తుంటే రోశయ్యగారు దానిని చెప్పకుండా మేము చేశాము అని చెబుతున్నారు . అది కాదు రోశయ్యగారూ, మా లీడరు మాట్లాడుతున్నపుడు వాళ్లు చేశారు . వాళ్లు మాట్లాడినదానికి మావాళ్లు చేశారు . ఇద్దరూ చేసింది ఒక వేళ రికార్డులలో ఉన్నా లేకున్నా, అన్‌పార్లమెంటరీ అనుకున్నపుడు తొలగించండి . కానీ మీవాళ్లకు చెప్పండి. ముఖ్యమంత్రిగారు లేచారు, కూర్చోమన్నారు . దానిని నేను అప్రిషియేట్ చేస్తాను . అట్లాగే మేము కూడా కూర్చోమని అన్నాము . దానికి రోశయ్యగారు వక్రీకరించవద్దు . గవర్నమెంట్‌ను కార్నర్ చేయడానికి మా లీడరు మాట్లాడుతున్నపుడు మీరందరూ కూడా వినండి . ఆ తరువాత మీకు వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకుని మీరు మాట్లాడండి . మీ వాళ్లు కామెంట్ చేయకుండా ఉండాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రిగారు చెప్పాలి, మీరు కూడా చెప్పాలి . అంతేకానీ మాట్లాడిన దానిని రివర్స్ చేయడం అనేది సరైన సందర్భం కాదు .

శ్రీ కె . రోశయ్య : అధ్యక్షా, రామకృష్ణుడు గారు చెప్పింది మంచిమాట . మావాళ్లు కామెంట్ చేసి ఉంటే అది సరైనది కాదు . చేయకూడదు . మేము కంట్రోల్ చేస్తాము . అంటే కామెంట్ చేస్తే నోరుముయ్యి అంటారా ? రామకృష్ణుడుగారూ, జడ్జిగా మీరు చెప్పండి . కామెంట్ చేస్తుంటే, కామెంట్ చేస్తున్నారు, ఇది మంచి పద్ధతి కాదు అని మాట్లాడుతుంటే చంద్రబాబు నాయుడుగారికి వినిపించినా వినిపించకపోయినా, మీకు ఎవరికైతే వినిపించిందో వాళ్లు లేచి చెప్పడం సంప్రదాయం .

వారు కంట్రోల్ చేస్తారు . అంతేకానీ, మనం అథారిటీని మనకే ఆపాదించుకుని నోరుముయ్యి అంటే ఏమనుకుంటున్నారు ? ఇది శాసనసభా లేక బజారు అనుకుంటున్నారా ?

MR. SPEAKER: Now, you please leave it.

శ్రీ పై . రామకృష్ణుడు ః సార్, రోశయ్యగారు మాట్లాడిన మాట లేక దయాకర్ మాట్లాడిన మాట లేక కేశవులు మాట్లాడిన మాట నేను మాట్లాడకూడదని కామెంట్ అన్నాను . ఆ మాట ఇక్కడ ఉచ్చరించకూడదు . లెజిస్లేటివ్ ఎఫయిర్స్ మినిస్టరుగారు స్వయంగా అదేమాట ఉచ్చరించడం కరక్టు కాదు . రిపీట్ చేయకూడదు . ఎవరూ మాట్లాడినా మాట్లాడకూడదు . అందుకే కామెంట్ అన్నాను తప్పు దయాకర్‌గారు ఆ మాట అనలేదని చెప్పలేదు . ఆ మాట అనబట్టే ఇక్కడనుండి అన్నారు . అవి మైక్ లేకుండా అన్నారు అవి రెండూ కూడా మీకు వినిపించాయి కాబట్టి వాటిని తొ లగించండి .

MR. SPEAKER: We have just now started discussion. I request all the Members to be more restraint. మాట్లాడే సభ్యులు, నో కాన్ఫిడెన్స్ మోషన్‌పైన మాట్లాడే సమయంలో వ్యక్తిగత ఆరోపణలు చేసేదుంటే notices have to be issued - I mean, the rules are very specific. For discussion to continue as regulated in our rules, the Hon'ble Member whoever is participating in the discussion - kindly go through the rules and discussion may continue in accordance with it.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, ఈ హౌస్‌లో నాలుగు సంవత్సరాల నుండి ఏ విధంగా జరిగిందో నేను చెప్పాలని అనుకున్నాను . చెప్పాను . అయితే, రోశయ్యగారూ లేచి మాట్లాడుతున్నారు . నాకు కూడా అపీల్ చేశారు . అదేవిధంగా చివరలో ఆయన మాట్లాడుతూ, వీళ్ల దగ్గర సబ్జక్టు లేదు కాబట్టి ఈ విధంగా మాట్లాడుతున్నారు అనేమాట కూడా అన్నారు . రోశయ్యగారూ, మీరు 13 సంవత్సరాలు ఫైనాన్స్ మినిస్టరుగా ఉన్నమాట వాస్తవం . ఈ రోజు నేను చెప్పే ఈ ఎవిడెన్స్ అన్నీ విన్న తరువాత మీకంటూ ఒక కాన్షస్ ఉంటే మీకంటూ ఈ రాష్ట్రం మీద అభిమానం గానీ లేక ఏదన్నా చేయాలని గాని ఉంటే, మీరు ఏమి సమాధానం చెబుతారో చెప్పండి . అప్పుడు ప్రజలు నిర్ణయించుకుంటారు .

( అంతరాయం )

అదే అధ్యక్షా, అదే రోశయ్యగారిని కంట్రోల్ చేసుకోమని చెబుతున్నాను . మా నోరు ఇన్నిరోజులు నొక్కివేశారు . ఇప్పుడు కూడా నొక్కాలనుకుంటే నో కాన్ఫిడెన్స్ మోషన్‌లో కూడా నొక్కలేరు . స్పీకరుగారికి విజ్ఞప్తి చేస్తున్నాను . మేము అవిశ్వాస తీర్మానం పెట్టాము . కనీసం ఈ రోజయినా అన్‌ఇంటరప్టెడ్‌గా మైక్ ఇవ్వాలని కోరుతున్నాను . ఆ విషయం గుర్తు పెట్టుకోవాలి . చరిత్రలో ఎప్పుడూ జరగని సంఘటనలు జరిగాయి . ఆ విషయమే చెబుతున్నాను . దానికి స్పీకరుగారిని కూడా అభ్యర్థించాను, ఈ రోజు, రేపు, ఎల్లుండి జరిగేది అవిశ్వాస తీర్మానం పై చర్చ కాబట్టి మా మైక్‌లు మాత్రం కట్ చేయవద్దని మిమ్ములను కోరుతున్నాను . ఈ రోజు నేను ఏ విధంగా ఓత్ తీసుకున్నారో, రాజ్యాంగంపైనన తీసుకున్న ఓత్‌ను ఏవిధంగా వయొలేట్ చేశారో ఆ విషయమే నేను చెబుతాను . రెండుసార్లు గమనించితే '' డ్యాష్ అనునేను శాసనం ద్వారా ఏర్పడిన భారతరాజ్యాంగం పట్ల యదార్థమైన శ్రద్ధ నిష్టలు కలిగివుందునని, భారతదేశపు సార్వభౌమత్వమును,

అఖండతను సమర్థింతుననియు రాష్ట్రమంత్రిగా కర్తవ్యములను శ్రద్ధతో మనఃపూర్వకంగా నిర్వహిస్తానని, భయము, పక్షపాతము రాగద్వేషాలు లేకుండా రాజ్యాంగానికి శాసనమునకు అనుగుణంగా సకల జనులకు న్యాయం చేకూరుస్తాననియు దైవసాక్షిగా సత్యనిష్ఠతో ప్రమాణం చేయుచున్నాను .'' అంటే దైవం లేదు . పక్షపాతం అంతకంటే మీరేమి చేశారో అవన్నీ చెబుతాను . రాగద్వేషాలకు అతీతంగా అంటే ఎంత రాగద్వేషాలు ఉన్నాయో మీరే ఈ హౌస్‌లో ఒప్పుకున్నారు . నాకు కోపం అనే నరర ఉంది . ఆ నరం తెగిపోయింది . ఇప్పటి నుండి బ్రహ్మాండంగా ఉంటానని, ఆ కోపం నరం తెగలేదు . ఇంకా బాగా బలపడిపోయింది . ఇంకా ఏమి చేశారో చెబుతాను . రెండవది డాష్ అను నేను . రాష్ట్రమంత్రిగా నా పరిశీలనకు తేబడినట్టి లేక నాకు తెలియవచ్చినట్టి ఏ విషయాన్ని అట్టిమంత్రిగా నా కర్తవ్యాన్ని యధోచిత నిర్వహణకొరకు ఆవశ్యకమైననే తప్ప ఏ వ్యక్తికిగానీ, వ్యక్తులకు గానీ ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ తెలియపరచనని లేక వెల్లడించనని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను . సత్యనిష్ఠతో ప్రతిజ్ఞ చేస్తున్నాను .

ఉ.8.50

అధ్యక్షా, ఈ 4 సంవత్సరాలలో చూస్తే, ఇవన్నీ గాలికి కొట్టుకుని పోయాయి. ఈ రోజు ఈ ప్రభుత్వాన్ని చూస్తే, మొత్తం ఏవైతే ప్రమాణాలు చేసారో, ముఖ్యమంత్రి గారు కాని, మంత్రులు గాని, దానికి పూర్తిగా వ్యతిరేకంగా పని చేసే పరిస్థితి వచ్చింది. ఏక్కడైనా అభివృద్ధి కార్యక్రమం వస్తే, ముందుగానే వీళ్ల మనుషులకు చెప్పడం, అక్కడ అంతా భూములు కొనడం, ఏ ప్రాజక్టు వస్తున్నా, దాని విలువ పెరగడం, పెరిగిన తరువాత వీళ్లు లాభం పొండదం, వాళ్లూ లాభం పొందడం – ఇది ప్రతి రోజూ జరిగే పనిలాగ తయారైపోయింది.

ఆ విధంగా వీరి బంధువులకు, మనుషులకు, సన్నిహితులకు, ఎంఎల్ఏలకు, మంత్రులకు కూడా ఈ సమాచారం చేరిన తరువాత, పూర్తిగా ఈ రాష్ట్రంలో అవినీతిని విచ్చలవిడిగా చేసారు. ఆ రకంగా ముందుకు పోయే పరిస్థితి వచ్చింది. నేను ఆ ఇస్యూస్ వచ్చినపుడు చెబుతాను. ఈ రోజు అవుటర్ రింగ్ రోడ్డు ఇస్యూ చూసారు. దానికి ఒక అలైన్‌మెంట్ వచ్చింది. ఆ వివరాలను తీసుకొని, ఎక్కడికక్కడ వీరి మనుషులు భూములను కొని, అలైన్‌మెంట్‌ను మార్చేసి, వీరి ఇష్ట ప్రకారంగా చేసుకునే పరిస్థితి వచ్చిందంటే ఎంత దారుణమో ఆలోచించవలసిన అవసరం వుంది. ' ఉడా ' కాని, ' హుడా ' కాని, ఎపి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ కాని, వారి ఇష్టప్రకారంగానే ఇవన్నీ చేస్తూ ముందుగానే ఇన్‌ఫర్మేషన్ ఇవ్వడం, అక్కడ కొనడం జరుగుతోంది. ఎస్ఇజడ్‌లు కూడా ముందుగానే ఊహించుకోవడం, ఎంత అక్వైర్ చేస్తారో తెలుసుకోవడం, ఆ తరువాత కొనడం, ఆ పరిస్థితి వచ్చింది.

ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక సీక్రెసీ లేదు. బంధువులకు కాని, మిత్రులకు కాని ఎంత చేయాలో అంతా చేసారు. రాగ ద్వేషాలకు అతీతంగా పోతామని ప్రమాణం చేసి, రాగద్వేషాలు పెంచుకుని, అందరినీ అణగద్రొక్కే పరిస్థితి వచ్చింది. డైరక్టివ్ ప్రిన్సిపిల్స్ ఆఫ్ స్టేట్ పాలసీని చూస్తే, "that the ownership and control of the material resources of the community are so distributed as best to subserve the common good." పూర్తిగా కామన్ గుడ్‌ను మరచిపోయారు, పర్సనల్ గుడ్, పర్సనల్ గెయిన్ తప్ప ఇంకొకటి వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. "that the operation of the economic programme does not result in the concentration of wealth and means of production to the common detriment. అంటే వీరు చేసే పనులన్నీ కొంతమందికే పరిమితం కావడం, కొంతమందికే చెంది వుండడం, జరగకూడదని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. దీనికి వ్యతిరేకంగా ఈ రోజు ఇవన్నీ జరుగుతున్నాయి.

రాజ్యాంగంలో చూస్తే, కరప్షన్‌ను కంట్రోల్ చేయడం కోసం ఈ రోజు రాజ్యాంగంలో కొన్ని ఏజన్సీలను పెట్టుకున్నాము. నేను ముందరే చెప్పాను. లెజిస్లేచర్, ఎగ్జిక్యూటివ్, జుడిషియరీ వ్యవస్థలు వున్నాయి. ఇంకొక ప్రక్క చూస్తే, ఫోర్త్ ఎస్టేట్ క్రింద ప్రెస్ – ఈ నాలుగింటినీ ఎవరూ కూడా ధిక్కరించి, వాటికి వ్యతిరేకంగా పోలేరు. ఇందిరాగాంధీ గారు ఆ రోజు ఎమర్జెన్సీ పెట్టినా, ఈ రోజు అంత కంటే దారుణమైన పరిస్థితులను ఈ రాష్ట్రంలో క్రియేట్ చేసారు. ప్రజలను భయభ్రాంతులను చేసే పరిస్థితి వచ్చింది. ఆ రోజు జైళ్లలో పెట్టారు కాని, ఈ రోజు చంపేసే పరిస్థితి వస్తోంది. మనుషులను చంపడమే కాకుండా, ఆర్థికంగా, మానసికంగా సంక్షోభానికి వారిని గురి చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది.

విజిలెన్స్ కమీషనర్‌ను ఎవరు పెట్టుకుంటారు అధ్యక్షా ? ఈ ప్రభుత్వమే నియమించింది. ఇంకొక ప్రక్క లోకాయుక్త. దానిని కూడా ఈ ప్రభుత్వమే నియమిస్తుంది. ' కాగ్ ' ను అటు కేంద్ర ప్రభుత్వమూ, ఇటు రాష్ట్ర ప్రభుత్వమూ రాజ్యాంగం ప్రకారం ఎప్పటికపుడు ఆడిట్ జరగాలి, అవినీతి వుంటే కంట్రోల్ చేయాలి అనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసారు. అట్లాగే ఎసిబి, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటును కాని, ఇంకా కొన్ని కమిటీలను కాని ప్రభుత్వం నియమిస్తుంది. వీటినన్నిటినీ ఎవరు మానిటర్ చేస్తారు ? విజిలెన్స్ కమీషనర్ మానిటర్ చేస్తారు. ఆయన మానిటర్ చేసి ఆ ఫైల్స్‌ను ముఖ్యమంత్రి గారికి పంపిస్తారు. ముఖ్యమంత్రి గారు అవసరమైన వాటిపై చర్యలు తీసుకుంటారు.

ఆ నివేదికలో సమాల్ గారు చెప్పారు. నీటి పారుదల, రోడ్లు భవనాలు మరియు రవాణా, పంచాయతీరాజ్, పురపాలక శాఖ, సాంఘిక సంక్షేమం, వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయం, పశు సంవర్ధక శాఖలు తమ సిబ్బందిపై పూర్తిగా పట్టు కోల్పోయారని సమాల్ గారు చాలా నిశితంగా విమర్శించారు. ఈ శాఖలకు బడ్జెట్ గణనీయంగా పెరిగింది. దానిని ఖర్చు చేయడానికి తీవ్రమైన వత్తిళ్లు వస్తున్నాయి, నాణ్యతను ఎవరూ పట్టించుకోకపోవడం, సమర్థులైన వారిని పట్టించుకోకపోవడం వల్ల, అసమర్థులైన, అవినీతిపరులైన అధికారులు పెరిగిపోవడంతో దుర్వినియోగం పెరిగిపోయింది. ఆదాయాన్ని సమకూర్చే శాఖలైన ఎక్సైజు, రిజిస్ట్రేషను, గనుల శాఖలలో ఏడాదికేడాది రెవిన్యూ పెరిగిపోయింది. అవినీతి ఈ విభాగాలలోని మూలాలలోకి చేరుకుంది. అవినీతి సిబ్బందిపై పనిచేసే విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బందిపై పని భారం పెరిగిపోయింది, తప్పు చేసిన వారు తప్పించుకుపోవడం పెరిగిపోతోంది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో కూడా సమర్థులైన అధికారుల కొరత వుంది.

ఈ పరిస్థితికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు కారకులు. అధికార వ్యవస్థలో ఉన్నత విభాగం పూర్తిగా కుప్పకూలిపోయింది. పురపాలక శాఖ పరిధిలో వున్న ' హుడా ', 'తుడా ' తదితర నగరాభివృద్ధి సంస్థలు వ్యాపార సంస్థలుగా మారిపోయాయి. రాష్ట్రంలోని మిగిలిన శాఖలు అన్నిటికీ నీటి పారుదల శాఖ ఆదర్శంగా మిగిలింది. ఆర్ అండ్ బి దీ అదే పరిస్థితి. అసమర్థ, అవినీతి అధికారుల వల్ల ఖజానా గుల్ల అవుతోంది. ప్రజాధనం ప్రైవేటు వ్యక్తుల జేబులలోకి వెళ్లిపోతోంది. గనుల శాఖ వ్యవహారాలను వర్ణించడానికి మాటలు చాలవు. ఆ శాఖలో డిడి స్థాయి అధికారిని డైరక్టర్‌గా నియమించారు. ఆ శాఖలో అన్నీ తానే అయి, ఆయన వ్యవహరిస్తున్నారు. ఇది చూస్తే, ఎంత దారుణంగా కామెంట్ చేసారో తెలుస్తుంది.

అమాయకులను వేధిస్తున్న ఎసిబి. హైదరాబాదులో ఎసిబికి చెందిన ఒక డిఎస్పి స్థాయి అధికారి, కొన్ని రోజులలో ఆయన రిటైర్ అయిపోతారని అన్ని స్థాయిల నుంచీ డబ్బులు వసూలు చేసారు. క్షేత్ర స్థాయిలో వున్న అధికారులపై తప్ప, ఉన్నతాధికారులపై ఎసిబి కేసులను నమోదు చేయడం లేదు. అమాయకులు వేధింపులకు గురవుతున్నారు. ఇది ఒక నిద్రపోతున్న అవినీతి సంస్థ. కొందరు మంచి అధికారులు వున్నా వారిని సమర్ధనీయంగా పని చేయనివ్వడం లేదు.

ఎసిబి నెల నెలా జిల్లాలవారీగా నివేదికలు తయారు చేస్తుంది, రహస్యంగా చేసిన విచారణలు, ఆకస్మిక తనిఖీలు, సాధారణ విచారణలు, నమోదైన కేసుల వివరాలు వుంటాయి. ఈ నివేదికలను అధికారులు క్షేత్ర స్థాయి సిబ్బందిపై వ్యక్తిగత కక్షలను తీర్చుకోడానికి కేసులను నమోదు చేస్తున్న విషయం స్పష్టంగా తెలుస్తోంది. ఇవన్నీ చూస్తే ఇప్పటికైనా ఈ ప్రభుత్వానికి కనువిప్పు కావాలి. ప్రజలు కూడా అర్థం చేసుకోవాలి. ఇరిగేషన్ శాఖకు సంబంధించి సమాల్ తీవ్రమైన వ్యాఖ్యలు చేసారు. ఈ శాఖకు బడ్జెట్ గణనీయంగా పెరిగింది. దానిని ఖర్చు చేయడానికి తీవ్రమైన వత్తిళ్లు వస్తున్నాయి. నాణ్యతలను పట్టించుకోవడం లేదు. సమర్ధులైనవారు లేకపోవడం, అసమర్ధులైన అధికారులు పెరిగిపోవడంతో దుర్వినియోగం, అవినీతి పెచ్చు మీరిపోయాయి. ధనయజ్ఞం జెట్ స్పీడ్‌తో పారుతోంది. ఇంజనీరింగ్ విభాగాలలో పరిస్థితి చూస్తే, నాణ్యతా నియంత్రణ ప్రస్తుతం గాలికి కొట్టుకుపోయింది. ప్రత్యామ్నాయాలు ఒక భ్రమ. అందరూ కాంట్రాక్టర్లుగా మారిపోయారు. ముఖ్యమంత్రి పేషీలో నీటిపారుదల వ్యవహారాలు చూసే కార్యదర్శి చంద్రభాను ప్రకాశిస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని శాఖలకు నీటి పారుదల శాఖ ఆదర్శంగా మారిపోయింది. ఇది చాలా దారణమైన కామెంట్ అధ్యక్షా.

ఇంకొక ప్రక్క, సాక్షాత్తు ముఖ్యమంత్రి గారి పేషీ అక్రమాలకు వనిలయంగా మారింది. క్రింది స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకూ అందరూ లంచాలు తీసుకుని పనిచేస్తున్నారని సమాల్ తీవ్రమైన ఆరోపణలు చేసారు. నేను సిబ్బంది కోసం ఎన్ని ప్రతిపాదనలు చేసినా ఎవరూ పట్టించుకోలేదు. మేము ఎంత బాగా పనిచేసినా అవినీతి కార్యదర్శులను పొగిడే పనిలో ప్రభుత్వం నిమగ్నమైపోయింది.

సిఎం పేషీలో అధికారులు అక్రమాలను ప్రోత్సహిస్తున్నారు. సిఎం ముఖ్యకార్యదర్శి జన్నత్ హుస్సేన్ వియ్యంకుడు గిరిజన సంక్షేమ విభాగంలో సిఇ గా పని చేస్తున్నారు. ఆయన పైన వచ్చిన ఆరోపణలను జన్నత్ హుస్సేన్ బయటకు రాకుండా చేసారు. నిజానికి ఆ వియ్యంకుడు కనీసం అటెండర్ పోస్టుకు కూడా పనికి రాడు. అధికార దుర్వినియోగం, అక్రమ ఆస్తులు కలిగి వున్నాడు అని ముఖ్యమంత్రి కార్యాలయం, మంత్రుల పేషీలలో పైరవీలు చేసుకుని, శిక్ష పడకుండా తప్పించుకుని తిరగడమే కాకుండా పదోన్నతులు పొంది తిరుగుతున్నారు.

ఇదెంత సీరియస్ ఆరోపణంటే, నేను డిటెయిల్స్ కూడా చెబుతాను. విజిలెన్స్ కమిషన్‌ను, కాగ్‌ను, లోకాయుక్తను కాదు.

( ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )

ఐయాం నాట్ ఈల్డింగ్.

ఉ.9.00

ఈ రోజు చూస్తే 4 సంవత్సరాలలో కాగ్ అనేక నివేదికలు ఇచ్చింది.

MR. SPEAKER: I would like to just reiterate. When allegations are made against any persons, they cannot defend themselves in the House.

SRI NARA CHANDRABABU NAIDU: It is only a Report. ఆ రిపోర్టును నేను quote చేశాను.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్లు రెడ్డి(వాయల్పాడు): అధ్యక్షా, అది సమాల్‌గారు ఇచ్చిన రిపోర్టు కాదు. It is a Press release. ఇక్కడ ఆఫీసర్సు కాని వేరే వాళ్ల పేరు తీసుకొన్నప్పుడు వాళ్లు డిఫెండ్ చేసుకొనే పరిస్థితిలో లేరు కాబట్టి పేర్లు ఎవాయిడ్ చేస్తే బాగుంటుంది. డిఫెండ్ చేసుకొనే ఆస్కారం వుంటే మెంబర్సుపైన ఎలిగేషన్ చేస్తే నోటీసు ఇవ్వమనండి, వాళ్లు రిప్లయి చేసుకుంటారు. డిఫండ్ చేసుకొనే పరిస్థితి లేనప్పుడు పేర్లు ఎత్తడం మంచిది కాదు. ముందర కూడా చాలా మార్లు ముఖ్యమంత్రిగారి పేషీపైన సీనియర్ ఐఎఎస్ ఆఫీసర్సు, ప్రిన్సిపల్ సెక్రటరీస్ చీఫ్ సెక్రటరీ కాబోయేవారే కాకున్నా చేశారని ఎలిగేషన్సు వచ్చాయి. రెండు కోట్లరూపాయలు, ముఖ్యమంత్రిగారి కార్యాలయం నుంచి పి.ఎ. మిస్ అయ్యారని ఇప్పటివరకు ట్రేస్ కాలేదని అటువంటిది మేము చెప్పే దానికి రెడిగా ఉన్నాము. దయచేసి ఆఫీసర్సు పేర్లు తీసుకురాకుండా వుంటే బాగుంటుంది.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, కిరణ్‌కుమార్ రెడ్డిగారు చెప్పినారు, ఎలిగేషన్ ఇక్కడ ఉన్న వాళ్ల మీద కాని బయట ఉన్న వాళ్ల మీద కాని చేసేటప్పుడు మాత్రము కాషస్‌గా ఉండాలని అందరికి తెలుసు. ఇప్పుడు మా లీడర్‌గారు చదివింది ఎలిగేషన్ కాదు, It is a public document published in the Press. రిపోర్టు వచ్చింది. దాంట్లోఉన్నటువంటి రిఫరెన్సెస్ చదువుతున్నారు తప్ప మా లీడర్‌గారు ఎలిగేషన్సు చెప్పడంలేదు. పేపర్లో వచ్చింది లేకపోతే ఆయన ఇచ్చిన రిపోర్టు, లేకపోతే ఇచ్చిన డాక్యుమెంటు దాంట్లో ఉన్నటువంటి రిఫరెన్సు చదివారు తప్ప, మా లీడర్‌గారు సొంత ఎలిగేషన్సు పెట్టలేదు. ఒక గవర్నమెంటు ఆర్గనైజేషన్‌కు సంబంధించిన వ్యక్తి దగ్గర నుంచి అది పేపర్లో పబ్లిష్ అయిన రిఫరెన్సు మాత్రమే చదివారు. A reference cannot be considered as an allegation having been made against the Member concerned. అందుచేత ఇది ఎలిగేషన్ కాదు, రిఫరెన్సు మాత్రమే, డాక్యుమెంటులోవచ్చింది కాబట్టి చదివినారు. కాబట్టి ఇక్కడ పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేదు, ఏ రూలు వర్తించదు.

SRI N. KIRANKUMAR REDDY: I will draw your attention to 918 - last paragraph. A notice relating to the allegation based on a news paper report is not allowed unless the Member tabling it gives substantial proof that the allegation has some factual basis. This is a Press release made by one person and in the Press వచ్చింది చదివేది is not allowed. వారికి ప్రూవ్ వుంటే సైన్ చేసి I am totally satisfied about this ఇచ్చి మాట్లాడమనండి మాకు ఏమి అభ్యంతరం లేదు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, యనమల రామకృష్ణుడుగారు, ప్రతిపక్షనాయకుడుగారు పబ్లిక్ డాక్యుమెంటు చదువుతున్నారనే మాట అన్నారు. అది పబ్లిక్ డాక్యుమెంటు అవునో కాదో మీ ముందర పెట్టమనండి, ఇంతకు ముందు చెప్పినారు మేము పెట్టింది ఉత్తుత్తుగా పెట్టినామన్నారు. అది ఫోర్జరీ డాక్యుమెంటు అని మేము అంటున్నాము.

శ్రీ యనమల రామకృష్ణుడు:అధ్యక్షా, కిరణ్‌కుమార్‌రెడ్డిగారి పాయింట్ ఆఫ్ ఆర్డర్లో సందర్భం వుంది. పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేశారు, వారికి ఇవ్వాలి మాకు ఇవ్వాలి. కన్నా లక్ష్మీనారాయణగారు ఆర్డర్ లేకుండా లేచి నిలబడి మాట్లాడడం సబబుకాదు. Samal was a Government employee. ఈ రిప్లయి కూడా లేకపోతే ఆయన ఇచ్చినటువంటి ఇన్‌ఫర్మేషన్ కాని గవర్నమెంటులో అటెండై వ్యక్తులు ఇచ్చినటువంటి రిపోర్టు . అందుచేత రిపోర్టు రిఫరెన్సు చదువుతున్నారు తప్ప సొంతగా మా లీడర్‌గారు ఎలిగేషన్ పెట్టలేదు. అందుచేత పేపర్ నుంచి చెబుతున్నారు. ముఖ్యమంత్రిగారు ఎన్ని పేపర్ క్లిప్పింగ్స్ తెచ్చి చదవలేదు? రోశయ్యగారు ఎన్ని పేపర్ క్లిప్పింగ్స్ తెచ్చి చదవలేదు? మెంబుర్సు చదువుతున్నారు, మేము చదువుతున్నాము. అందుచేత ఈ పర్టిక్యులర్ ఇన్‌సిడెంటులోనే పేపర్ క్లిప్పింగ్స్ చదవకూడదు, లేదా పేపర్లో వస్తే చదవ కూడదు అనేటటువంటిది కరెక్టు కాదు. పేపర్లో వచ్చినవి చదివిన సందర్భాలు ఉన్నాయి.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఈ రోజు రాజ్యాంగ వ్యవస్థలో విజిలెన్సు కమీషనర్ కూడా ఒకరు. మన కంటే సెంట్రల్‌లో అయితే విజిలెన్సు కమీషనర్‌కు స్వతంత్రప్రతిపత్తి ఇచ్చారు, రిక్రూట్‌మెంటులో స్పష్టంగా అపోజిషన్ లీడరును కూడా ఇన్‌వాల్వుచేసే పరిస్థితి వచ్చింది. అదే మాదిరిగా ఇక్కడ విజిలెన్సు కమీషనర్ ఇచ్చిన రిపోర్టు మీద ప్రభుత్వం చీఫ్ సెక్రటరీగారి ఎంక్వైరీ చేయిస్తావున్నారు. ఆ విధంగా ఎంక్వైరీచేసినప్పుడు దానిని కూడా కోట్ చేయకూడదని అంటే నాకు అయితే లాజిక్ అర్థం కావడంలేదు. మీరు ఏది చేయకుండా అసెంబ్లీలో బుల్‌డోజ్ చేయలేరు. ఆ విషయాలు చెప్పండి మీకు చేతనయితే. గవర్నమెంటు ఆఫ్ ఇండియా రాజ్యాంగ పరంగా సిఎజిని నియమించారు. వారు ఇచ్చిన రిపోర్టుపైన రాష్ట్ర ప్రభుత్వం యాక్షన్ తీసుకోలేదు. ఈ రోజుచాలా విషయాలు చెప్పారు. ముఖ్యంగా భూముల విషయం పెద్ద ఎత్తున చెప్పారు. ప్రాజెక్టులు విషయం పెద్దఎత్తున చెప్పారు. ఇంకొక ప్రక్కన మినరల్‌వెల్సు, మైన్సు, దానిపైన కూడా వారు చాలా విషయాలు చెప్పారు. ఇవి అన్నిటి పైన ఈ రోజు రాష్ట్రంలో పెద్దఎత్తున అధికార దుర్వినియోగం కాకుండా ఈ డబ్బులు అన్నీ కొంతమందికి వెళ్లిపోతున్నాయి అనుచితంగా వాళ్లకి వచ్చేవిధంగా వీళ్లు ప్రవర్తిసున్నారు. రూల్సు కాని చట్టం కాని వయొలేట్ చేశారు. చాలా స్పష్టంగా వారు రిపోర్టు ఇచ్చారు. నాలుగు సంవత్సరాలు అయినది ఇంతవరకు ఒక్క యాక్షన్ లేదు. పోయిన సంవత్సరం సిఎజి ఎల్లంపల్లిపైన రిపోర్టు ఇచ్చారు. అవి వచ్చినప్పుడు డిటేల్సు చెబుతాను. రోశయ్యగారు ఒక సంవత్సరం చాలదు మీకు, 4 సంవత్సరాలు కావాలి, ఇంకొక 5 సంవత్సరాలు కావాలి, దీనికి మీరు సమధానం చెబుతారు. ఒక ప్రక్క సిఎజి ఇంకొక ప్రక్క లోకాయుక్త, లోకాయుక్త రిపోర్టు ఇచ్చారు. ఆ రిపోర్టు రానీయకుండా అన్ని విధాల మీరు ప్రయత్నం చేస్తున్నారు. ఈ మూడు వ్యవస్థలు, రాజ్యాంగ పరంగా వాళ్లకి కొన్ని అధికారాలు సక్రమించాయి. దాని ప్రకారం వాళ్లు డ్యూటి చేస్తారు. అవి రానీయకుండా అన్ని విధాల మీరు చేశారు. ఈరోజు రాష్ట్రంలో చట్టం లేదు, న్యాయం లేదు, రూల్సు లేవు ఇష్టారాజ్యంగా వుంది. రోశయ్యగారు మీరు చెవిలో హెడ్‌ఫోను పెట్టుకున్నారు, ఎవరు ఏమి మాట్లాడుతున్నారో మీరు వినాలి . ఆ విధంగా అటవిక రాజ్యం ఈ రోజురాష్ట్రంలో రాజ్యం ఏలుతావున్నది. దానికి కూడా నేను చెబుతాను. మీరు ఏ విధంగా రూల్సు వయొలేట్ చేశారో, ఏ విధంగా చట్టాన్ని వయొలేట్ చేశారో, ఏ విధంగా మీరు అంతా కూడా అపోజిషన్ కాని మిగిలిన వాళ్లు ఏ విధంగా చేశారో

అవి అన్ని కూడా డిటేల్సు ఉన్నాయి. నేను ఎక్స్‌ప్లయిన్ చేస్తాను. పరిపాలన పూర్తిగా అస్తవ్యస్తం అయిపోయింది. ఈ రోజు దొంగ చేతికి తాళాలు ఇస్తే ఏ విధంగా వుంటుందో రాష్ట్ర ప్రభుత్వ పరిస్థితి అదే మాదిరిగా తయారు అయినది. ఈ రోజు కడాల ఎంఆర్ఓ, ఎస్.ఐ. వాళ్లు స్వతంత్రంగా పనిచేసే పరిస్థితి లేదు. వీళ్లు చెప్పింది వింటే వాళ్లు వుంటారు. వీళ్లు చెప్పింది వినకపోతే ఒక్క రోజు కూడా ఉండరు. దానికి పరాకాష్ట అనంతపురం జిల్లా ఎస్.పి., అక్కడ వున్న మంత్రిగారి మాట వినలేదని,మంత్రిపోయి ముఖ్యమంత్రిగారికి చెబితే సాయంత్రానికి ట్రాన్సఫర్ అవుతుంది. చారుసిన్హా అనే ఒక అధికారిని 4 సార్లు మార్చారు, అదే మాదిరిగా ఐ.జి. మహంతిని పోలీసు కమీషనర్‌గా వేసి వెంటనే మార్చారు. వాళ్లు డిఫెండ్ చేసుకోనక్కరలేదు, వాళ్లను మేమే డిఫెండ్ చేస్తున్నాము.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, వారు చేప్పే దానికి దయచేసి మనం ఎవ్వరం కూడా కామెంటు చేయవద్దు. కామెంటు చేసేరైట్ కొంతమందికే వుంటుంది మనకు వద్దు .

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, అజయ్‌కాల్లామ్, టిటిడి ఇ.ఓ.గా ఉన్నప్పుడు అవినీతి పనులు చేయలేదని అక్కడ నుంచి ట్రాన్సఫర్ చేసే పరిస్థితి వచ్చింది. అదే మాదిరిగా ట్రాన్సుపోర్టు కమీషనర్‌గా వచ్చి రెండు, మూడు నెలలు అయినది. ఈ రెండు, మూడు నెలలలో ప్రయివేటు బస్సులపై కొరడా ఝళిపిస్తున్నారనే ఉద్దేశ్యంతో ప్రయివేటు బస్సులు వున్న మంత్రి వారికి చెబితే వినలేదు, వెంటనే ముఖ్యమంత్రిగార్తికి చెబితే వారిని మార్చివేసే పరిస్థితి వచ్చింది.

ఉ.9.10

ఇంకొకప్రక్కన ఇరిగేషన్ డిపార్ట్‌మెంటులో ఎవరైతే హానెస్ట్‌గా పని చేస్తున్నారో కొప్పుల రాజు, సమారియా, సతీష్ చంద్ర, హరీష్‌కుమార్ లాంటి వారు కాస్తో కూస్తో గట్టిగా పని చేసే వారందర్నీ ట్రాన్స్‌ఫర్‌చేసే పరిస్థితికి వచ్చారు. వాళ్ల గనుక మీరు చెప్పిన పనులు చెయకపోతే వారి మీద ఒత్తిడి తీసుకొచ్చే పరిస్థితి తెస్తున్నారు చేయకపోతే ట్రాన్స్‌ఫర్ వేటు వేసే పరిస్థితికి వచ్చారు. అట్లాగే నీటిపారుదల శాఖలో సిఇగా వున్న వివిఎస్ ప్రకాశ రావ్ అనే వ్యక్తి ఆదాయానికి మించి ఆస్తులున్నాయని ఎసిబి నిర్ధారణ చేసి జైలుకు పంపిస్తే, జైలు నుంచి వచ్చిన తరువాత ఆయనకు సిఇగా కాకుండా ఇఎన్‌సిగా చేసి సత్కరించిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది. అంటే మీరు చెప్పినట్లు చేస్తే వాళ్లు మీ మనుషులయ్యే పరిస్థితి వస్తుంది. అట్లాగే తుంగభద్ర డ్యాంలో సిఇగా పనిచేస్తున్న ఆర్. ప్రభాకర రెడ్డి అనే వ్యక్తి ప్రభుత్వ అనుమతి లేకుండా అధికారులను పిలిచి టెండర్లు పిలిచారని తెలిసి ఐఎఎస్ అధికారి అయిన హరీష్‌కుమార్ కఠిన చర్యలు తీసుకోవాలని రెకమెండ్ చేశారు. కాని హరీష్‌కుమార్‌ను ట్రాన్స్‌ఫర్ చేశారు. ప్రభాకర రెడ్డి గారికి మళ్లీ రెండేళ్లు ఎక్స్‌టెన్షన్ ఇచ్చారు. ఆయనను నల్గొండలోని టన్నెల్ వర్క్‌కు పంపించారు. అంటే మీరు చెప్పినట్లు అవినీతి చేశారు కాబట్టి మీరు పూర్తిగాసమర్థించే పరిస్థితికి వచ్చారు తప్ప ఇంకొకకటి కాదు. అదేమాదిరిగా ఆల్వాల్ మునిసిపల్ కమీషనర్ అయిన శ్రీనివాస్ గౌడ్‌ను ఏసిబి పట్టుకుని జైలుకుపోతే ఆ తరువాత ఆయనను మళ్లా అదే పోస్ట్‌కు తీసుకొచ్చారు. అంటే మీకు కంట్రోల్ వుందా ఒకవేళ లేకుండా ఇవన్నీ చేస్తున్నారా మీరే ఆలోచించుకోవాల్సిన అవసరముంది. ఏసిబి పట్టుకున్న ఏ అధికారి విషయంలోనైనా సరే ముఖ్యమంత్రి పేషీ నుంచి ఫోన్ వస్తుంది. మంత్రి పేషీ నుంచి ఫోన్ వస్తుంది. ఆ విధంగా వారి మీద ఏ విధమైన యాక్షన్ వుండదు. కాని క్రింది స్థాయిలో వున్న వారి మీద మీకు అంతకుముందు ఎవరి మీదనోకోపం వుంటుంది కాబట్టి అలాంటి వారి మీద కక్ష్య తీర్చు కుటారు తప్ప ఇంకొకటి కాదు. ఇంకొకపక్క ఈ ప్రభుత్వానికి ఎన్నో వ్యతిరేకమైన జడ్జిమెంట్లు వస్తే ఒక్క

జడ్జిమెంటును కూడా పట్టించుకోవడం లేదు. ఆవిధంగా చాలా దారుణమైన పరిస్థితులున్నాయి. ఇంకొకపక్కన ఈ హౌస్‌లో మాకు జరుగుతున్న బాధగురించి ఒక విషయం చెప్పాలి. ఈ హౌస్‌లో ఇంతవరకు ఎప్పుడూ జరగలేదు. ఈ హౌస్‌లో గతంలో అయ్యదేవర కాళేశ్వర రావు గారు, జి.నారాయణ రావు గారు, శ్రీ రామచంద్రా రెడ్డి గారు, శ్రీపాద రావు గారు, యనమల రామకృష్ణుడు గారు, శ్రీమతి ప్రతిభా భారతి గారు స్పీకర్స్‌గా పని చేశారు. నేను గతంలో ఈ సభలో ఒక సామాన్య సభ్యునిగా వున్నాను. ఈ రోజున అపోజిషన్ లీడర్‌గా వున్నాను. సామాన్య సభ్యునిగా వున్నప్పుడు కూడా నాకు మైకు కట్ చేయబడలేదు. నేను ఈ హౌస్‌లో ముఖ్యమంత్రిగా చాలా కాలం పని చేశాను. మీరు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా అది నగ్నసత్యం. ఇది చరిత్ర. ముఖ్యమంత్రి గారికి నవ్వు వస్తుంది. ఆయనకు వెకిలి నవ్వు వస్తుంది. ఆనవ్వు వెనకాల నేర చరిత్ర వుంటుంది. ఆ వెకిలి నవ్వుకు ఎవరూ భయపడరండీ ముఖ్యమంత్రి గారూ!

(శ్రీ కన్నాలక్ష్మీ నారాయణ గారిచే అభ్యంతరాలు)

నేను సబ్జెక్ట్ ఏమీ డీవియేట్‌కావడం లేదు. అధ్యక్షా, ఈ హౌస్‌లో ముఖ్యమంత్రిగా వున్నవ్యక్తి సాధారణంగా ఎవరినీ నోర్మూయ్ అనకూడదు. నేను నోర్మూసుకో అన్నాను. కాని నన్ను బెదిరించారు. అందుకే నేను నోర్మూసుకో అన్నాను. అందుకు గాను నాకు క్షమాపణ చెబితే నేను క్షమాపణ చెబుతాను. అధ్యక్షా, నా తల్లి చనిపోయి చాలా రోజులైంది. తల్లి అంటే ఎవరికైనా గౌరవం వుంటుంది. అలాంటి నా తల్లి గురించి కూడా మాట్లాడారు. పాపం బీజేపీ లీడర్ కిషన్ రెడ్డి గారినైతే నీకు బుద్ధుందా అన్నారు. కిషన్‌పైన చిటపటలాడారు. అధ్యక్షా, ఒకరినని కాదు.

ఈ హౌస్‌లో దాదాపు అన్ని పార్టీల వారిని ఇదే రీతిలో చాల్లేవయ్యా కూర్చో అనేపద్ధతిలో మాట్లాడారు. ఇలాంటివి ఈ సభ హుందాతనాన్ని పెంచుతాయంటే మేమేమీ మాట్లాడం. ఈ హౌస్‌లో చాలాసార్లు చెప్పాము. బయట కూడా చెప్పాము. అపోజిషన్ లీడర్‌గా వున్న నాకు మైకు ఇచ్చి మైకు కట్ చేసిన సందర్భాలు, అట్లాగే మేం లేవకపోయినా మమ్మల్ని సస్పెండ్ చేసిన సందర్భాలు, అదేవిధంగా హౌస్‌ను అడ్జర్న్ చేసి వెళ్లిపోయిన సందర్భాలూ చాలా వున్నాయి. అవన్నీ చూసి మే బాధపడ్డాము. అవి మీ దృష్టికి తీసుకురావాలనుకున్నాము. అందుకే ఇప్పుడు తీసుకొస్తున్నాము. అదేవిధంగా ఈ అసెంబ్లీలో చూస్తే.......

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిః సర్, ఐ యామ్ ఆన్ పాయింటాఫ్ ఆర్డర్.......

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః పాయింటాఫ్ ఆర్డర్ దేనికి అధ్యక్షా? ఈ హౌస్‌లో మేం పడిన బాధలు చెప్పుకుంటే కూడా పాయింటాఫ్ ఆర్డర్ అని అడ్డు తగిలితే ఎలా?

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డిః స్పీకర్‌సర్, ఇప్పుడు ఆయన మైక్ కట్ అయిందని చెబుతున్నారు. మైక్ కట్ చేశారని స్పీకర్ గారిపైనే అలిగేషన్స్ చేస్తున్నారు. ఆయనను సభ నుండి ఎవరు సస్పెండ్ చేస్తారు సార్? గవర్నమెంట్ రెకమెండ్ చేస్తే స్పీకర్ గారు చేస్తారు. Page 120 of Practice and Procedure of Parliament Book written by M.N.Kaul and S.L. Shakdher: " The Speaker's rulings, as already stated, cannot be questioned except on a substantive motion. A member who protests against the ruling of the Speaker commits contempt of the House and the Speaker." అని స్పష్టంగా వుంది. స్పీకర్ గారు తన డెషిషన్‌ను పొడిగించినా, అట్లాగే ఒకఫైలులో ఆయన చేసిన సంతకాన్ని క్వశ్చన్ చేయటానికి వీలు లేదని స్పష్టంగా వుంది. అందువల్ల వారిని కొంచెం జాగ్రత్తగా మాట్లాడమని చెప్పండి. వారు వేరే వారి గురించి మాట్లాడారే కాని ఆయన ఏమి మాట్లాడారన్న దాని గురించి

ఆయన చెప్పడం లేదు. పెకిలినవ్వు అన్నది పార్లమెంటరీ వర్డాసార్? సిగ్గుందా అనేది పార్లమెంటరీ వర్డా? ఒకవేళ ఆయన శాడిస్ట్ అని అంటే ఎట్లా వుంటుంది సార్? ఆయనను కొంచెం పద్ధతి ప్రకారం మాట్లాడమని చెప్పండి. I request the Leader of the Opposition to follow it. మా సైడ్ నుంచి మేం క్రాస్ చేయం. వారి సైడ్ నుంచి కూడా వారి వాళ్ల చేత క్రాస్ చేయకుండా వుండాలని మేం కోరుతున్నాము.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, మీరు ఈ హౌస్‌లో ఒకసారి చూస్తే అక్కడి నుంచి సైగలు చేయడం, అక్కడి నుంచి డిక్టేట్ చేయడం వంటివి చేసి సభాపతి అధికారాన్ని కూడా నిర్వీర్యం చేసిన ముఖ్యమంత్రి గారిపైన ఆరోపణలు చేశాను. అధ్యక్షా, మాపై జరిగిన వాటిగురించి మా బాధల గురించి నేను చెప్పాను తప్ప మీ గురించి చెప్పలేదు. రాజ్యాంగ వ్యవస్థను ఏవిధంగా అప్రదిష్టపాలు చేశారో చెప్పాను.

మిస్టర్ స్పీకర్ః చంద్రబాబు గారూ, you made a reference to it. Please leave it there and get on to the other subject.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అదేమాదిరిగా ఈ హౌస్‌లో ముఖ్యమంత్రిగా వున్న వ్యక్తి 30 సంవత్సరాల నుంచి నాకు 700 ఎకరాలఅసైన్డ్ భూములున్నాయన్న విషయం తెలియదు. మా నాన్న గారు తెలియకుండా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. నేను కూడా రిజిస్ట్రేషన్‌చేసుకున్నాను. కాని న్యాయ నిపుణులు అలా వుండడం తప్పని చెప్పారు కాబట్టి వాటిని బేషరతుగా ప్రభుత్వానికి ఇచ్చేస్తున్నానని చెప్పారు. 700 ఎకరాలని ఒకసారి చెప్పారు. 610 ఎకరాలని మరొకసారి చెప్పారు. ఆఖరికి ప్రభుత్వానికి 310 ఎకరాలు మాత్రమే సరెండర్ చేశారు. 30 సంవత్సరాలు రాజకీయ జీవితంలో వుండి కూడా అసైన్డ్ ల్యాండ్స్ పెట్టుకోవడం తప్పని తెలియకుండా పెట్టుకొని ఈ రోజున దానికి ఎటువంటి పనిష్మెంట్ లేకుండా రెగ్యులరైజ్ చేసుకునేందుకు ఒక చట్టం తీసుకొచ్చే పరిస్థితికొచ్చారు. మాకు చట్టవిరుద్ధంగా భూములున్నాయని చెప్పి 30 సంవత్సరాలుగా అనుభవించి ప్రభుత్వానికి సరెండర్ చేసిన ఈ ముఖ్యమంత్రి గారిని వారి హైకమాండ్ ఒక వినోబాభావేలాగా, నెహ్రూ లాగా ఒక త్యాగమూర్తిలాగా పొగడుతుంది. ఈనాడు ముఖ్యమంత్రి తన పదవి కాపాడుకోవాలి కాబట్టి ఆయనను త్యాగమూర్తిగా పొగడుతూ ఆయన గురించి వినోబాభావే లాగా కార్టూన్లు వేసే పరిస్థితికొచ్చారు. ఇవన్నీ చూసినప్పుడు చాలా స్పష్టంగా ఒక ముఖ్యమంత్రిగా వున్న వ్యక్తి 30 ఏళ్లపాటు అసైన్డ్ ల్యాండ్స్‌ను అనుభవించి ప్రభుత్వానికి కొంత మాత్రమే చేసి ఏమాత్రం పనిష్మెంట్ లేకుండా దానిని రెగ్యులరైజ్ చేసుకోవడానికి చట్టం తీసుకొచ్చిన వ్యక్తి ముఖ్యమంత్రిగా వుడడానికి అర్హుడు కాదు. అందుకనే మేము అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.

ఉ.9.20

ఇంకొక పక్క ఒక చట్టాన్ని తీసుకొచ్చారు. G.O. 938ని తీసుకొచ్చారు. చెప్పిన అసత్యాలు చెప్పకుండా ఈ ముఖ్యమంత్రి గారు అసత్యాలు చెబుతారు. బయట ఒక మాట, హౌస్‌లో ఒక మాట, మళ్లీ బయటకి వెళ్తే మరో మాట, ఈ విధంగా రకరకాలుగా మాటలు మార్చే మనస్తత్వం ఈ ముఖ్యమంత్రి గారిది. అధ్యక్షా, G.O.938 ని తీసుకొచ్చారు. సెన్సార్ చెయ్యడప కోసం, మీడియా వాచ్ పెట్టి, ఆ ప్రకారం చేస్తామని చెబితే పెద్ద రియాక్షన్ వచ్చింది. రియాక్షన్ వస్తే అప్పుడు మార్చారు, మార్చిన తరువాత ఇదే ముఖ్యమంత్రి గారు మాట్లాడారు. ఆ రోజున్న సి.ఎస్‌తో ఎంక్వయిరీ వేయించారు. ఎంక్వయిరీ చేయించకుండా డిల్లీకి వెళ్లి "ఏం మారిస్తే తప్పా" అని దబాయించారు. ముందు సంతకం పెట్టలేదని అన్నారు. సంతకం పెట్టారు. సంతకం పెడితే తప్పా అని బుకాయించే పరిస్థితి వచ్చింది. నేను అడుగుతున్నాను. ఒక ముఖ్యమంత్రి సంతకం పెట్టి,

సంతకం పెట్టలేదనడం సబబు కాదు. ఇక్కడ హౌస్‌లో ఒప్పుకొని, బయటకు వెళ్లి మాత్రం సంతకం పెడితే తప్పా అని బుకాయించడం చాలా దారుణమైన పరిస్థితి. ఈ మాదిరిగా ఏ ముఖ్యమంత్రి ఉండరు. ఇంకొక పక్క చూస్తే, గౌరు వెంకట్‌రెడ్డి గారి కేసు. సుప్రీంకోర్టు తప్పు పట్టింది. సుప్రీం కోర్టు తప్పు పట్టినా ముఖ్యమంత్రి గారు సంతకం పెట్టి గవర్నర్ గారికి పంపించారు. " నేను ఫైల్ చదవకుండా, ఫైల్ చూడకుండా సంతకం పెట్టాను" అని ఇదే ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఇటువంటి ముఖ్యమంత్రి భారతదేశ చరిత్రలో, ప్రపంచంలో ఒక్క రాజశేఖరరెడ్డి గారు తప్ప ఇంకొకరు లేరని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, అదే మాదిరిగా రోశయ్య గారు అన్నారు. " అబ్బే అది ఉత్తుత్తి జీవో " అని అన్నారు. జీవో 5 వచ్చింది. అది ఉత్తుత్త జీవో అని వారు చెప్పారు, ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఇదే హౌస్‌లో, హౌసింగ్ విషయం వచ్చింది. 11 లక్షల 86 వేల 31 ఇళ్లు అని బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. ఆర్థిక సర్వేలో 5 లక్షల 77 వేల 846 ఇళ్లు ఉన్నాయని అన్నారు. మేము దీనికి సమాధానం చెప్పమని ముఖ్యమంత్రి గారిని అడిగాము. ముఖ్యమంత్రి గారు ముద్రా రాక్షసం అని అన్నారు. తమకు తెలియదేమో దీనిని ముద్రా రాక్షసం అంటారు, ఇంగ్లీషులో ప్రింటర్స్ డెవిల్ అంటారు అని మాకు చెప్పారు. తప్పుడు విషయాలను ఏ విధంగా సమర్థించుకుంటారో ఇది ఒక ఉదాహరణ. ఇలాంటివి ఒకటి, రెండు కాదు, చాలా జీవో లు ఇష్యూ చెయ్యడం, జీవోలు విత్‌డ్రా చెయ్యడం వంటివి చేశారు. అదే మాదిరిగా టి.టి.డి జెఈఓగా అర్హతలేకుండా ధర్మారెడ్డిని వెయ్యడం, ఆ విధంగా వెయ్యడం తప్పు అని అంటే మళ్లీ అతనిని ట్రాన్స్‌ఫర్ చెయ్యడం, మళ్లీ అధికారం వచ్చిందని ఆయననే పోస్ట్ చెయ్యడం, దేవాలయ కమీషనర్‌గా పోస్ట్ చెయ్యడం వంటివి చేశారు. ఈ విధంగా ఎన్నో జీవోలు ఇష్యూ చేశారు. ఆ జీవోలు చూసినప్పుడు, ముఖ్యమంత్రి గారు అవకాశవాద రాజకీయంతో ఎక్కడిక్కడ మాట్లాడుతున్నారు తప్ప ఇంకొకటి కాదు.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో అడ్మినిస్ట్రేషన్ పూర్తిగా స్తంభించిపోయింది. There is no administration. ఆ విధంగా ఈ రాష్ట్రం ముందుకు వెళ్తుంది. అసలు ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా? ప్రజల ఆస్తులను కాపాడవలసిన అవసరం ఉంది. రాష్ట్రంలో మీరు చెప్పిన ఆఫీసర్లే ఉండాలి. మీరు ఎవరిని చెబుతారో, వారికే పోస్టింగ్స్ ఇస్తారు. కడకు, కానిస్టేబుల్స్ విషయంలో కూడా అంతే. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒకటి, రెండు మతకలహాలు కాదు, చాలా జరిగాయి. మక్కామసీదు పేలుళ్ల సంఘటన 18.05.2007 లో జరిగింది. ఇంకొక పక్కా, గోకుల్ ఛాట్, లుంబినీ పార్క్ దగ్గర జరిగిన ఘటనలలో 44 మంది చనిపోయారు. మక్కా మసీదు పేలుళ్ల సంఘటనలో 16 మంది చనిపోయారు. గంగవరంలో కాల్పులు జరిగాయి. ముదిగొండలో కాల్పులు జరిగాయి, అక్కడ 7 మంది చనిపోయారు. పంజాగుట్ట ఫ్లై ఓవర్ కూలిపోయి చనిపోయిన వారు కూడా ఉన్నారు. పెనుకొండ ఉప ఎన్నికలో 6 మంది చనిపోయారు. అసలు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా అని అడుగుతున్నాను. లా అండ్ ఆర్డర్ ఎక్కడ ఉంది? మేము చెప్పడం కాదు. 2006లో క్రైం బ్యూరో ఇచ్చిన రిజల్ట్ చూస్తే, అన్నింట్లో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో ఉంది. బీహర్, ఉత్తర్‌ప్రదేశ్‌ను మించిపోయే విధంగా లా అండ్ ఆర్డర్ పరిస్థితి వచ్చింది. అదే మాదిరిగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఎంతో మందిని పొట్టనపెట్టుకున్నారు. ఇదే హౌస్‌లో మేము అడిగాము. పరిటాల రవిని కాపాడమని ఏమ్మెల్సీ, గవర్నర్‌ని, ప్రెసిడెంట్‌ని, ప్రైమ్‌మినిస్టర్‌ని, ముఖ్యమంత్రి గారిని కూడా అడిగాము. బి.ఏ.సిలో కూడా రిఫర్ చేసాము. ఒక పార్టీ ఆఫీసులో అతనిని సెక్యూరిటీ లేకుండా చేసి, దారుణంగా చంపేశారు. ఈ రాష్ట్రంలో ఇప్పటికీ 130 మందిని చంపారు. 409 మంది పైన దాడులు చేశారు. 750 మంది యొక్క ఆస్తులను ధ్వంసం చేశారు. తప్పుడు కేసులు పెట్టారు. తెలుగుదేశం పార్టీ నాయకులపైన, కార్యకర్తల పైన అటెంప్ట్ మర్డర్ కేసులు, రేప్

కేసులు, ఎస్.సి, ఎస్.టి అట్రాసిటీస్ యాక్ట్ పెడుతున్నారు. వీళ్ల మాట వినకపోతే ఎలాంటి తప్పుడు కేసులు పెట్టడానికి అయినా ఈ ప్రభుత్వం వెనుకాడడం లేదు. ఆ విధంగా ముందుకు వెళ్తున్నారు.

అధ్యక్షా, ముఖ్యమంత్రి గారికి ఒక అలవాటు ఉంది. మనిషిని ఏ విధంగా దెబ్బతియ్యాలో, ఆ విధంగా దెబ్బ తియ్యడం కోసం అన్ని విధాలా ప్రయత్నం చేస్తారు. మొట్టమొదట వాళ్లకు హెచ్చరిక చేస్తారు. హెచ్చరిక చేసిన తరువాత ఆస్తుల మీద యుద్ధం ప్రకటిస్తారు. అంటే, ఆర్థికంగా దెబ్బతీస్తే వాళ్లు సరండర్ అవుతారనే ఉద్దేశ్యంతో ఆ విధంగా చేస్తారు. అది కూడా వినకపోతే, మనిషిని ఏ విధంగా మానసిక క్షోభ పెట్టాలో ఆ విధంగా చేస్తారు. తెలుగుదేశం పార్టీ నాయకులపైన ఇన్‌కమ్ ట్యాక్స్ రెయిడ్స్, కమర్షియల్ ట్యాక్స్ రెయిడ్స్ చేయించారు. ఇవన్నీ నా దగ్గర ఎగ్జాంపుల్స్ ఉన్నాయి. నేను అవన్నీ ఇస్తాను. మావాళ్లు కాదు, మీ వాళ్లు మిమ్మల్ని విమర్శించినా మీరు భరించే పరిస్థితి లేదు. పిజేఆర్ కి ఏమయ్యిందో మీకు ఈ హౌస్‌లో చెప్పాను . ఇంకొక పక్క, హరిరామజోగయ్య ఇంటి పైన మీరు దాడి చేయించే పరిస్థితి వచ్చింది. మధు యాష్కీని చంపేస్తామని మీ పార్టీ వారే బెదిరించే పరిస్థితి వచ్చిందంటే ఎంత దారుణంగా ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఉందో మీరే ఆలోచించుకోవాలి. రాష్ట్రాన్ని నేరాంధ్రప్రదేశ్‌గా మార్చాలనుకొంటున్నారు. ఇంకొక పక్క, ముఖ్యమంత్రి గారి నేటీవ్ ప్లేస్ అయిన పులివెందుల నుండి ఫ్యాక్షన్ లీడర్స్‌ను హైదరాబాద్‌కు వస్తున్నారు. "సీమ ముఠాలు, వీళ్లను కాదంటే ఖతమ్''. అదే మాదిరిగా సీమ ముఠాల రగడ, "హాఫీజ్‌పేట భూములపై కన్ను'', ''200 కోట్ల రూపాయల భూ వ్యవహారం''. ఇంకొక పక్క చూస్తే, ''బాంబులు తియ్యండిరా, వేసేద్దాం''. BHEL దగ్గర ఇవన్నీ జరిగాయి. పేపర్ లో జరిగింది మనం మాట్లాడుతున్నాము. పేపర్ ద్వారా ప్రజలకు తెలుస్తుంది తప్ప, ఊరూరా పోయి మనం చెప్పము. ఇక్కడ జరిగిన సంఘటనలు ప్రజలలోకి వెళ్లాలంటే, పేపర్ల ద్వారా, మీడియా ద్వారానే వెళ్తుంది. అదే మాదిరిగా "అయిదు కోట్ల రూపాయలు ఇవ్వకపోతే చంపేస్తాం'', ''పులివెందుల వాసుల నుండి బెదిరింపులు. రాయలసీమ రియల్టర్ల వీరంగం''. అందులో పులివెందుల అని చాలా స్పష్టంగా ఉంది. ఇంకొక పక్క ''పులివెందుల పులులం అడ్డు వస్తే నరికేస్తాం'', '' పులివెందుల ఉడుములు'', ఈ విధంగా ఎక్కడ చూసినా రెండు భూవీరంగాలు. పులివెందుల వారి దౌర్జన్యం శృతి మించిపోతుందని, రాజకీయ పెద్దల ప్రాబల్యం పెరుగుతుందని ముఖ్యమంత్రి గారికి ఒక లెటర్ రాసే పరిస్థితి వచ్చింది.
ఉ.9.30

శ్రీ కె. రోశయ్య : సార్, నేను ప్రతిపక్షనాయకుడి గారికి చేసే విజ్ఞప్తి ఏమంటే, వారు పేపర్ కటింగ్ అని చెబుతున్నారు. మేము అది చూచుకుని దానికి రిప్లై చెప్పడం గానీ, దానికున్న విశ్వసనీయతను గానీ తెలుసుకోవడం అవసరం . నా రిక్వెస్ట్ ఏమంటే మేము నోట్ చేసుకోవడానికి అది ఏ ఏపర్, ఏ తేదీ నాటిదో చెబితే బాగుంటుంది. లేకపోతే పేపర్ కటింగ్, పేపర్ కటింగ్ అంటే అదెక్కడో బజారులో ఉండే కరపత్రమైనా కావచ్చు . అది కాదు, definite గా వారు ఏ పేపరు నుంచి చదువుతున్నారో, అది ఏ డేటు నాటిదో దయచేసి వివరిస్తే అది బాధ్యత గల ఆరోపణ అవుతుందే గానీ ఊరకే పేపర్ కటింగ్, కటింగ్ అంటే కాదు.

శ్రీ యన్ . చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, రోశయ్యగారు ఆన్సర్ చేయడానికి పేపర్ కటింగ్స్ పంపమంటే నేను పంపిస్తాను.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, Legislative Affairs Minister గారు చాలా స్పష్టంగా చెప్పారు. మేము రిఫరెన్స్ ఇచ్చే పేపర్లన్నీ చెబుతాం . నేను మొన్న ఒకటి అడిగాను. మొన్న కిరణ్‌కుమార్ రెడ్డిగారు హౌస్‌లో ఒక అఫిడవిట్ చదివారు. అలాగే రోశయ్యగారు ఒక పేపరు చదివారు. రూల్ – 335 ప్రకారం, మినిష్టర్‌గారు ఏదైతే చదివారో అది ఇక్కడ పెట్టాలని అడిగాను. ఇప్పటి వరకు ఇవ్వలేదు. ఆ పేపర్స్ పెట్టడా నికి వెనకాడుతున్నారు. మరి మేము ఈరోజు పేపర్ కటింగ్స్ చదువుతుంటే , అది ఏ పేపరు, ఏ పేజీ, ఏ డేటు నాటిది, ఏ వర్డ్, ఏ లైనో చెప్పండని అడుగుతన్నారు. ముందు మీరు మేము ఆరోజు అడిగిన పేపర్స్ పెట్టండి. మీరు చదివిన డాక్యుమెంట్లు గానీ, కిరణ్‌కుమార్‌రెడ్డిగారు చదివిన అఫిడవిట్ గానీ రూల్ – 335 ప్రకారం హౌస్‌లో పెట్టమని నేను అడిగాను. ఎందుకు పెట్టలేదు మీరు? ఈ రోజు మేము పేపర్ కటింగ్ చదివితే అది ఏ పేపరు, ఏ పేజీ, ఏ డేటు నాటిది, ఏ వర్డ్, ఏ లైనో చెప్పండని అడుగుతన్నారు, ఇదెక్కడి న్యాయం అధ్యక్షా?

శ్రీ కె. రోశయ్య : రామకృష్ణుడుగారూ, నేను ఏ సందర్భంలో చెప్పానో, if it becomes a privilege of the House, move a Privilege Motion. ఇక్కడ నేను వారిని అడిగిందేమిటి? ఏ పేపరు, ఏ తేదీ నాటి దని. అంతేగానీ ఏ లైను, ఏ వర్డ్ అని అడిగానా? మరీ ఉత్ప్రేక్షకాలు వద్దండీ . మేము అడిగిందేమిటి? ఏ తారీఖు పేపరో చెప్పండి, ఆ పేపరు పేరు చెప్పండని అడిగితే, మీకున్నటువంటి కవితా ధోరణి అంతా కలిపి చెప్పడం బాగుండదు.

శ్రీ వై. రామకృష్ణుడు : నేను ఆరోజు రూల్–335 కోట్ చేశాను. దాని ప్రకారం, మినిష్టర్ ఏదైనా రిఫర్ చేసినపుడు, ఆ డాక్యుమెంటును మేము అడిగితే దాన్ని స్పీకర్ ముందు పెట్టాలి, దాన్ని మాకు సప్లై చేయాలని చెప్పాం . దాని గురించి సమాధానం చెప్పడం లేదు రోశయ్యగారు. సరే, ఏ పేపరో, ఏ వర్డో, ఏ లైనో మేము ఇస్తాం, ఇవ్వడానికి మాకు అభ్యంతరం లేదు. అంతా పబ్లిక్ చదువుకున్నారు, మీరు చదివారు, మేము చదివాం, ఆ వివరాలు ఇస్తాం . కానీ మేము అడిగిన పేపర్లను ఈరోజైనా రేపైనా పెడతారా చెప్పండి.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఆయేషా అనే మైనారిటీ బాలిక చదువుకోసం పోతే, మానభంగం చేసి, దారుణంగా చంపి, చంపిన తర్వాత కూడా మానభంగం చేశారని అమ్మాయి తల్లిదండ్రులు గానీ, అక్కడ చూసిన వారందరూ కూడా ఆరోపించిన పరిస్థితి వుంది. ముఖ్యమంత్రిగారు ఆ విషయంపై మాట్లాడింది చూస్తే – ఈ అత్యాచారం జరిగిన చోట దొరికిన ఒక ఉత్తరం ఈ అమ్మాయికి సంబంధించిన మేన మేమ చేతి వ్రాతలాగా వుంది అని మాట్లాడారు. అయితే ఆ అమ్మాయి తల్లి మాత్రం – మా తమ్ముడు ఎవ్వరూ లేరు, మా తమ్ముడు చనిపోయి రెండేళ్లయింది, శ్మశానం నుంచి వచ్చి లెటర్ రాశాడా అని అనడం జరిగింది. ఈ కేసుకు సంబంధం వున్న వారిని ఇంతవరకు పట్టుకోకుండా వున్న పరిస్థితి వుంది. ఇటీవల కాలంలో లడ్డూ అలియాస్ గురుపీందర్ సింగ్ అనే వ్యక్తిని పట్టిస్తే రూ. 25 లక్షలు ఇస్తామని పేపర్లలో చెప్పడం జరిగింది. ఈ కేసును పూర్తిగా నిర్వీర్యం చేస్తూ సమాజానికి ఏ మెస్సేజ్ ఇస్తున్నారో మీరు అర్థం చేసుకోవల సిన అవసరం వుంది.

అధ్యక్షా, పులివెందుల నుంచి వచ్చిన కొంతమంది మనుష్యుల గురించి చెప్పాను. వారి గురించి పేప ర్లలో కూడా వచ్చింది. దానిపై ముఖ్యమంత్రిగారు ఒక్కరోజైనా స్టేటుమెంటు ఇచ్చారా? ఇది తప్పు . పులి వెందుల నుంచైనా రానీ, ఎక్కడ నుంచైనా రానీ, వారిపై యాక్షన్ తీసుకుంటామని ముఖ్యమంత్రిగారు ఒక్క మాట కూడా మాట్లాడకపోతే ఎలాంటి సిగ్నల్స్ ఈ రాష్ట్రానికి పంపుతున్నారో ఒకసారి ఆలోచించండి. ఒక్క

హైదరాబాదులోనే కాదు, విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, తిరుపతి మొత్తం పోయి, వాళ్లు అక్కడ స్వైర విహారం చేస్తుంటే, ముఖ్యమంత్రిగా ఒక్క మాట కూడా మాట్లాడకుంటే, ఏవిధంగా ఆయన ముఖ్యమంత్రిగా వుండడానికి అర్హులో ఆలోచించండి. అందుకే మేము చెప్పాం, No Confidence Motion పెట్టామని. ఈ ప్రభుత్వ హయాంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఏవిధంగా వుందో చెప్పడానికి ఆయేషా హత్య, మానభంగం ఒక ఉదాహరణ మాత్రమేనని తెలియజేసుకుంటున్నాను. ఆ విషయాన్ని గుర్తు పెట్టుకోవలసిన అవసరం వుంది.

ఇంకొక వైపు పాద యాత్రలు . ఆయన పాదయాత్రలు చేశారు, రాష్ట్రంలో హామీలు ఇచ్చారు. నేను అడుగుతున్నాను ముఖ్యమంత్రిగారిని, మీరు పాద యాత్రలు చేసినప్పుడు చేసిన హామీలు నిలుపుకున్నారా? ఇటీవల కాలంలో తిరుగుతున్నారు, తిరిగిన గ్రామాలు తిరగకుండా తిరుగుతున్నారు. ఒక్క హామీని కూడా నెర వేర్చిన పరిస్థితుల్లో లేరు. వాళ్లు 176 చెప్పుకోవచ్చు . టైము లేదు, ఒకటి రెండు ఎగ్జాంపుల్స్ మాత్రమే ఇస్తు న్నాను, ఎక్కువ ఇవ్వడం లేదు. ఖమ్మం జిల్లా పాదయాత్రకు పోయినపుడు మున్నేరు ప్రాజెక్టు నిర్మాణం చేస్తామని చెప్పారు, 2003, మే నెల ఆరో తారీఖున ఈ హామీ ఇచ్చారు. ఇంతవరకూ ఇది నెరవేరలేదు. ఇలాంటివి చాలా వున్నాయి. వికారాబాదులో శివారెడ్డి ప్రాథమిక పాఠశాల త్రాగునీటి సమస్య పరిష్కారం చేస్తామని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు హామీ ఇస్తే, అది కూడా ఇంతవరకు కాలేదు. ఈరాష్ట్రంలో చాలా జరిగాయి, ఏదీ మీరు చేసే పరిస్థితుల్లో లేరు.

ఈరోజుచూస్తే, ధరలు ఎంత దారుణంగా పెరిగాయో చూస్తున్నాం . ఈ రాష్ట్రంలో ధరలు విపరీ తంగా పెరిగితే మీరు మాట్లాడే పరిస్థితుల్లో లేరు. ఈరోజు 300 శాతం నిత్యావసర వస్తువుల ధరలు పెరి గాయి. ఈ వారంలో ఏడు శాతం భారతదేశం మొత్తం మీద ధరలు పెరిగితే, ఇక్కడ కూడా ఏడు శాతం పెరి గితే, దానిపై మీరు ఒక్క సమీక్షా సమావేశం పెట్టిన పాపాన పోలేదు . మీరు ఎన్నికలపుడు చెప్పారు, గ్యాస్ ధరలు తగ్గిస్తామని, సిలిండర్‌కు వంద రూపాయలు తగ్గిస్తామని ఆరోజు చెప్పారు, తగ్గించకుండా ఇంకా పెంచే పరిస్థితి వచ్చింది. ప్రజా పంపిణీ వ్యవస్థ కుప్పకూలిపోయింది. ఈరోజు రాష్ట్రంలో Fair Price Shop ను మీ మనుష్యులకు ఇచ్చుకోవాలని పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం చేయడం వల్ల చాలా వరకు ఈ షాపులు దెబ్బతినే పరిస్థితి వచ్చింది. రైతు బజారులు నిర్వీర్యం అయ్యాయి. ఈరోజు ఏవిధంగా ధరలు పెరిగాయో చూస్తే, 2003కు ఇప్పటికి పొంతనే లేదు. బియ్యం కేజీ రూ. 12 ల నుంచి రూ. 20 లకు పెరిగింది, పప్పుధాన్యాల రేట్లన్నీ పెరిగాయి. నూనె కేజీ రూ. 45 ల నుంచి రూ. 95 ల వరకు పెరిగింది. డీజిలు, పెట్రోలు ధరలు తొమ్మిది సార్లు పెంచారు. సిమెంట్ బస్తా ధర రూ. 80 ల నుంచి రూ. 225 లకు పెరిగింది. స్టీలు టన్ను ధర రూ. 19 వేల నుంచి రూ. 60 వేలకు పెరిగిన పరిస్థితి వుంది. ధరలు ఈవిధంగా విపరీతంగా పెరిగితే, ఈ ధరలను నియంత్రించాలనే కనీస ఆలోచన మీరు చేయడం లేదు. ఇంతకు ముందు మార్కెట్ ఇంటర్‌వెన్షన్ వుండేది, అది లేకుండా ఈరోజు ఒక్క రూపాయి ఖర్చు పెట్టకుండా మీరు ఏమీ ప్రొక్యూర్ చేయడం లేదు. ప్రజలను వారి మానాన వారిని వదలిపెట్టి, వారి కష్టాలకు వారిని వదలిపెట్టారే తప్ప మీరు చేసిందేమీ లేదని తెలియజేసుకుంటున్నాను.

ఇక వ్యవసాయం విషయానికి వస్తే, వ్యవసాయానికి సంబంధించి ఈ ముఖ్యమంత్రిగారు ఎన్ని హామీలు ఇచ్చారు అధ్యక్షా . ముఖ్యమంత్రి అయిన కొత్తలో – ఈరోజు నుంచి ఏ ఒక్క రైతు కూడా ఆత్మహత్య చేసుకోవడానికి వీలు లేదని మీరు మాట్లాడారు. కానీ ఈరోజు ఎక్కడ చూసిన కూడా ఆత్మహత్యలు చేసు కుంటున్నారు. నిన్నటి వరకు 4625 మంది రైతులు, 518 మంది చేనేత కార్మికులు మొత్తం కలిపి 5243

మంది ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితి వుంది. మీరు ఎన్నిల సమయంలో హామీలు ఇచ్చారు, అనేక విష యాలు చెప్పారు. ఈరోజు రాష్ట్రంలో రైతుల పరిస్థితి చూస్తే – భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంవ త్సరం వ్యవసాయం చేస్తే, రూ. 4500 లు అదనంగా అప్పయ్యే పరిస్థితి వుంది. సోనియాగాంధీగారు గానీ, మన్మోహన్ సింగ్‌గారు గానీ ఈరోజు యస్ఇజడ్ ల గురించి మాట్లాడారు, వాళ్లు చాలా స్పష్టంగా చెప్పారు, ఈ యస్ఇజడ్ లు ఎక్కడైతే ఆయకట్టు వుందో, సాగునీరు వుందో అక్కడ రావడానికి వీలు లేదని చెప్పారు. కానీ మీరు మాత్రం 72 యస్ఇజడ్ లను పెట్టారు. భూముల విషయంలో ఎంత విలువ వచ్చిందో, ఆ వివరాలు కూడా చెబుతాను. ఈ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, ఆదర్శ రైతులు మా వాళ్లే, తప్పేముంది? కావా లంటే మీరూ కాంగ్రెస్ పార్టీలో చేరండని, 60 వేల మందిని ఇప్పటి వరకు రిక్రూట్ చేసిన పరిస్థితి వుంది. రైతుల ఆత్మహత్యలు జరిగాయని కేంద్ర ప్రభుత్వం రుణాలను మాఫీ చేస్తుంటే ఆ రుణాల మాఫీకి కూడా అడ్డుప డింది ఈ ప్రభుత్వం . ఎంత దారుణమంటే, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిన్న, మొన్న అకాల వర్షాలు పడి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇంత వరకు ఆరు నుంచి పది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకు న్నారు, కొంతమంది గుండె ఆగి చనిపోయారు. అవన్నీ చూసిన తర్వాత ముఖ్యమంత్రిగారు ఒక అడ్వర్టయిజ్ మెంట్ ఇచ్చారు . ' వరుణ దేవుడికి మళ్లీ వందనాలు ' అని. అంటే ఇదేమిటి? ఇది ఒక sadist attitude కాకపోతే మరి దీన్నేమంటారో మీరు చెప్పవలసిన అవసరం వుంది. అధ్యక్షా, మనం ఒక సామెతను విన్నాం, ' రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయించినట్లు ' గా వుంది మన ముఖ్యమంత్రిగారి వ్యవహార శైలి. ఈరోజు రైతులు బజారులో పడి, వాళ్లంతా గుండె కోతతో ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తే, ముఖ్యమంత్రి గారు మాత్రం వరుణ దేవుడికి మళ్లీ వందనాలు అని చెప్పే పరిస్థితికి వచ్చారు. ఈవిధంగా అడ్వర్టయిజ్‌మెంట్ చేశారు, అది కూడా ఫ్రంట్ పేజీలో, హెడ్‌లైన్స్‌తో . ఎంత దారుణం ! దీన్నేమంటారో ముఖ్యమంత్రిగారే చెప్పాలి. అలాంటి ముఖ్యమంత్రి ఈ రాష్ట్రాన్ని పరిపాలించడానికి అర్హుడా? అలాంటి కేబినెట్ ప్రజల విశ్వా సాన్ని కోల్పోయిందో లేదో మీరే చెప్పాలి.

ఉ.9.40

మీరు ఎన్నికలకు ముందు గృహావసరాలకు ఇరవై నాలుగు గంటలు విద్యుత్ ఇస్తామన్నారు. రోల్‌బ్యాక్ చేస్తామన్నారు. పీపీఏలు సమీక్షించి తగ్గిస్తామన్నారు. విద్యుత్ కనెక్షన్ కోసం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వంద రోజుల్లో క్లియర్ చేస్తామన్నారు. ముప్పై రోజులలో కొత్త దరఖాస్తులు తీసుకుని పరిష్కరిస్తామని చెప్పారు. విద్యుత్ వ్యవస్థ కుప్పకూలిపోయే పరిస్థితి వచ్చింది. ఇది వాస్తవం.

బడుగు, బలహీన వర్గాలకోసం కేటాయించిన బడ్జెట్‌లో మీరు 3755 కోట్ల రూపాయలు కోట్ల రూపాయలు కేటాయించి కూడ మంజూరు చేయకుండా కోతపెట్టారు. ఆ బడ్జెట్ రిలీజ్ చేయలేదు. సాంఘిక సంక్షేమ శాఖలో రు.1956 కోట్లు, గిరిజన సంక్షేమంలో రు.444 కోట్లు, మహిళా, శిశు సంక్షేమంలో రు.1353 కోట్లు కలిపి మొత్తం 3755 కోట్ల రూపాయల కోత పెట్టారు. బడుగు, బలహీన వర్గాలవారు బకాయి ఉన్న 1690 కోట్ల రూపాయలను మీరు మాఫీ చేశారు. ఆ మొత్తాన్ని మీరు మీ ఇష్టప్రకారం మాఫీ చేయలేదు. మేం వరంగల్లులో పెద్దఎత్తున బీసీ గర్జన సభ పెట్టి, బలహీనవర్గాల రుణాలను మేం అధికారంలోకి వస్తే పూర్తిగా మాఫీ చేస్తామని తెలుగుదేశం పార్టీ ప్రకటించిన తరువాత, వారు అధికారంలోకి వస్తే ఎలాగూ మాఫీ చేస్తామని చెప్పారు కాబట్టి, ఆ పేరు మేం తెచ్చుకోవాలని మీరు మాఫీ ప్రకటించారు తప్ప ఇంకొకటి కాదు. మీకు మీరుగా మాఫీ చేస్తే దీనికి సమాధానం చెప్పండి. బడుగు, బలహీనవర్గాలకోసం నాలుగు సంవత్సరాలలో వారికి కేటాయించిన బడ్జెట్‌లో 3755 కోట్ల రూపాయలు కేటాయించి కూడా కోత పెట్టారు. మీకు వెనుకబడిన తరగతుల ప్రజలపైన,

పేదవారిపైన ఎలాంటి ప్రేమ లేదు. మీరు చూపుతున్నది అంతా కపట ప్రేమ. మీరు కపట ప్రేమను ప్రదర్శిస్తూ, బడుగు, బలహీన వర్గాలపట్ల మొసలికన్నీరు కారుస్తున్నారు. కార్పోరేషన్లంటికీ కూడా మీరు కేవలం యాభై కోట్ల రూపాయలు మాత్రమే కేటాయిస్తున్నారు.

ఇంకొకపక్క ఎన్నికల మ్యానిఫెస్టోలో మీరు అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీలతో భర్తీచేయవలసిన యాభై వేల బ్యాక్‌లాగ్ పోస్టులు, వెనుకబడిన తరగతులతో భర్తీ చేయవలసిన డెబ్బై అయిదు వేల పోస్టులు భర్తీచేస్తామన్నారు. కానీ మీరు అధికారంలోకి వచ్చిన తరువాత భర్తీ చేసిన పోస్టులు కేవలం 1667 మాత్రమే. ఈ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీలను మీరు పూర్తిగా మోసం చేశారు తప్ప వారికి మీరు ఇచ్చింది ఏమీ లేదు.

మరొకపక్క సంక్షేమ బాట పట్టారు. మీరు మీ పార్టీ శాసనసభ్యులను, మంత్రులకు సంక్షేమ బాట పట్టమని కోరారు. మీరు సంక్షేమ బాట చేపట్టింది మీరు పిల్లలను ఆదుకోవడానికి కాదు. ఇతరులెవరో హైకోర్టులో పిటీషన్ వేసి, వారు మానిటరింగ్ చేయాలని మొదలుపెట్టడంతో విధిలేని పరిస్థితుల్లో మీరు సంక్షేమ బాట పేరుతో మీ మంత్రులను, శాసనసభ్యులను పంపించారు తప్ప వారిమీద మీకు ప్రేమ ఉండి కాదు. ముఖ్యమంత్రిగారు వెనకుబడిన తరగతులకు సామాజిక న్యాయం చేస్తున్నారా అని అడుగుతున్నాను. రాష్ట్రంలోని రాజ్యాంగపరమైన పోస్టులలో ఒక్క పోస్టు అయినా సరే వెనుకబడిన తరగతులవారికి ఇచ్చారా అని అడుగుతున్నాను.

రాజశేఖరరెడ్డిగారు గతంలో అప్పటిముఖ్యమంత్రి విజయభాస్కరరెడ్డిగారికి రాసిన లేఖ గురించి మాట్లాడతాను. ఈ లేఖ నేను రాసింది కాదు. రాజశేఖరరెడ్డిగారు స్వయంగా రాసినదే. ఆ లేఖలో మీరు ఏమి రాశారంటే ఆంధ్ర రాష్ట్రంలోఅత్యధిక శాతం రెడ్డి కులస్తులే ముఖ్యమంత్రి పదవులు నిర్వహించారని, అయితే వారెవరి కాలంలోనూ లేని కులతత్వం అనే చెడ్డపేరు మీ హయాంలో పెరగడానికి కారణం వివరించి, రెడ్ల పేరు తొలగించడానికి ముఖ్యమంత్రిగా మీరు ప్రయత్నించారా అని విజయభాస్కరరెడ్డిగారిని ప్రశ్నించారు. ఆనాడు విజయభాస్కరరెడ్డిగారికి లేని కులతత్వం మీ రాజకీయ ప్రయోజనాలకోసం ఆయనమీద రుద్దారు. కానీ మీరు ముఖ్యమంత్రి అయిన తరువాత వెనుకబడిన తరగతులకు కానీ, ఎస్సీ, ఎస్టీలకు గానీ, మైనారిటీలకు గానీ ఏ ఏ పదవులు ఇచ్చారో చెప్పాలి. ముఖ్యమంత్రిగా మీరు పదవి చేపట్టిన తరువాత మీరు చేసిన నియామకాలను చూసినపుడు, ఎలక్షన్ కమీషనర్ గాని, లోకాయుక్తగానీ, మానవ హక్కుల సంఘ అధ్యక్షుని గానీ, అడ్వకేట్ జనరల్‌ను గానీ, స్పీకర్, ఛీఫ్ విప్‌లాంటి అన్ని పోస్టులు మీరు ఎవరికి ఇచ్చారని అడుగుతున్నాను. ఆరోజు అప్పటి ముఖ్యమంత్రిని అలా మాట్లాడిన మీరు ఇలా చేయడం రాజకీయం కాదా అని అడుగుతున్నాను. కావున ఎవరైనా చెప్పే ముందు ఆలోచించాలి. అప్పటి ముఖ్యమంత్రిపైన మీరు అలా ఆరోపణలు చేసి పబ్బం గడుపుకోవాలని, రాజకీయంగా ముందుకు వెళ్లాలని అనుకున్నారు. కానీ మీ దగ్గరకు వచ్చేసరికి వారిని పూర్తి నిర్లక్ష్యంచేశారు, వారికి అన్యాయం చేశారు. ఇది వాస్తవం. ఎనభై శాతం జనాభా ఉన్న వెనుకబడిన తరగతులవారిలో ఎంతమందికి మీ క్యాబినెట్‌లో పదవులు ఇచ్చారని అడుగుతున్నాను. వారిలో ఎవరికీ ఇవ్వలేదు. మీరు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన తరగతులవారిని అణగదొక్కుతున్నారు. అందుకు నిరసనగానే మేం ఈ అవిశ్వాస తీర్మానాన్ని పెట్టామని మరొకసారి రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తున్నాను.

నిరుద్యోగులకు మీరు అధికారంలోకి వస్తే లక్ష ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. కానీ ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితి లేదు. ఉన్న ఉద్యోగుల్ని తీసివేసే పరిస్థితి వచ్చింది.

(కాంగ్రెస్ సభ్యులు శ్రీ గాదె వెంకటరెడ్డి, శ్రీ ఎన్.దివాకరరావు మరియు మంత్రి శ్రీ పొన్నాల లక్ష్మయ్యనుంచి అంతరాయం)

మహిళా, శిశు సంక్షేమం గానీ, వికలాంగుల సంక్షేమం గానీ, పేదల సంక్షేమంగానీ పూర్తిగా నిర్వీర్యమైపోయింది. వారి సంక్షేమానికి బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం, తరువాత నిధులు విడుదల చేయకుండా కోతపెట్టడం చేస్తున్నారు. అలాగే బడుగు, బలహీనవర్గాలవారికి పదవులు ఇవ్వకపోవడంతో అన్ని విధాలా వారికి అన్యాయం జరుగుతున్నది. రాష్ట్రంలోని మహిళల పరిస్థితిని ఒకసారి చూస్తే యూనిసెఫ్ ఆంధ్ర ప్రదేశ్‌లో మహిళల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉందని వ్యాఖ్యానించింది. రాష్ట్రంలో మేం అధికారంలో ఉండగా డ్వాక్రా సంఘాలు ప్రారంభిస్తే, ఆ సంఘాలను మేమే ప్రారంభించామని మీరు మీటింగులకు పిలిపించుకున్నారు తప్ప మీరు ఒరగబెట్టింది ఏమీ లేదు. ఈరోజు రాష్ట్రంలో మహిళలపైన దాడులు జరుగుతున్నాయి. ఈ విషయం కూడా నేను చెప్పింది కాదు, మీ డీజీపీనే స్వయంగా చెప్పారు. మహిళలపై అత్యాచారాలు పెరిగాయని, వరకట్న చావులు ఎక్కువ అయ్యాయని మీ డీజీపీనే స్వయంగా ఒప్పుకున్నారు. మహిళల పరిస్థితి రాష్ట్రంలో ఇంత దారుణంగా ఉంది. వికలాంగుల సంక్షేమాన్ని కూడా దెబ్బతీశారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ నిర్వీర్యం చేసే పరిస్థితి వచ్చింది. పేదవారికి రాష్ట్రంలో చాలా అన్యాయం జరిగింది. ముఖ్యమంత్రిగారూ, మీరు ఈ విషయాలను గుర్తుపెట్టుకోవాలి. మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేం అధికారంలోకి వస్తే స్థానిక సంస్థలకు అధికారాలిస్తామని చెప్పారు. అందుకోసం మొదటి సంతకం పెడతానని చెప్పారు. మీరు ఎన్ని లక్షల సంతకాలు పెట్టారో తెలియదు కానీ స్థానికసంస్థలకు ఉన్న అధికారాలను కూడా తీసివేశారు.

ఇసుక రేవుల వేలంపాటలు గతంలో గ్రామ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జరిగితే, ఇప్పుడు మీ పార్టీ శాసనసభ్యుల పేరుతో చేస్తున్నారు. ఏలూరులో ఎంపీటీసీలు ఆందోళన చేస్తే, ఆడపడచులనే అభిమానం కూడా లేకుండా వారిని జైలులో పెట్టి, ఆ ఆడపడచుల తాళిబొట్లు కూడా తీసివేసిన ఘనత ఈ ముఖ్యమంత్రిగారికే దక్కింది. ఇందుకు మీరు సిగ్గుపడాలి. హిందూ సాంప్రదాయాలకు వ్యతిరేకంగా, జైలు మాన్యువల్‌కు వ్యతిరేకంగా ఆడపడుచుల తాళిబొట్లు తీయడాన్ని మీరు ఏవిధంగా సమర్థించుకుంటారో ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలి.

రాష్ట్రంలో విద్యా రంగాన్ని పూర్తిగా దెబ్బతీశారు. ఉపాధ్యాయ పోస్టులు భర్తీచేయవలసినవి సుమారు డెబ్బై వేల వరకు ఉన్నాయి. వీటిని భర్తీ చేయకుండా కాన్సెప్ట్ స్కూల్స్ పెడుతున్నారు. కాన్సెప్ట్ స్కూల్స్‌లు పెడుతున్నది కోటీశ్వరులకోసం తప్ప ఇంకొకరికోసం కాదు. ఇది ముమ్మాటికీ నిజం. మీరు ఇంకొక పక్కన పెద్దఎత్తున జాతీయ గ్రామీణ ఉపాధీ హామీ పథకాన్ని ప్రారంభించామని, పెద్దఎత్తున పేదల మేలుకోసం చేశామని చెబుతున్నారు. ఎన్ఆర్ఈపీ, ఆర్ఎల్ఈజీపీ, ఈఏఎస్, జెఆర్‌వై, ఎఫ్ఎఫ్‌డబ్ల్యు పథకాలన్నీ కలిపి ఈ పథకాన్ని తీసుకొచ్చారు. ఈ పథకం అమలుతీరుపై ఇటీవలే సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఆ ఆడిట్ రిపోర్టును ఒకసారి చూడండి, చాలా విషయాలు తెలుస్తాయి. ఉదాహరణకు మూడు జిల్లాలలో ఈ పథకం అమలును చెబుతాను. కడప, మహబూబ్‌నగర్, అనంతపురం జిల్లాల్లో చాలా అవినీతి జరిగింది. ఆరోజు పనికి ఆహార పథకంలో అవకతవకలు జరిగాయని చెప్పిన పెద్ద మనుషులు ముఖ్యమంత్రిగారి సొంత నియోజకవర్గంలోని వేంపల్లె మండలంలో పరిస్థితి చూడండి.

ఉ.9.50

నేంపల్లి ముఖ్యమంత్రి గారి మండలం. ఇక్కడ ఓల్డ్ సర్పంచ్ రవిశంకర్ రెడ్డి, present Surpanch Paleti Reddy have got the soil transported by tractors to their lands and have withdrawn Rs.114564/- by creating muster for the work as EGS work. అంటే మీ మనుషులు రు.114000/- డ్రా చేస్తే దిక్కులేదు. ఇదే కాదు, అన్నీ జిల్లాలలో ఇదే మాదిరిగా ఉన్నాయి. నేను ఉదాహరణలు మాత్రం కోట్ చేస్తున్నాను, మొత్తం కోట్ చేయలేను కాబట్టి. మహబూబ్‌నగర్ జిల్లాలో రు.13064/- EGS క్రింద డ్రా చేసి మొత్తం భోంచేసే పరిస్థితి వచ్చింది. మహబూబ్‌నగర్ జిల్లాలోని ఆత్మకూర్ మండలంలో పెద్ద యెత్తున అవకతవకలు జరిగితే రు.13000/- ఒకటి, రు.65000/- క్రింద డ్రా చేసి నలుగురు ఫ్యామిలీ మెంబర్లు మొత్తం భోంచేసే పరిస్థితికి వచ్చారు. ఇంకొక ప్రక్క ఇదే మండలంలో BPM రు.18650/- కలెక్ట్ చేసి 373 పేజ్ సీకర్స్ క్రింద రు.50/- లంచం తీసుకోని మొత్తం కొట్టేసే పరిస్థితి వచ్చింది. ఇది కాకుండా అనంతపూర్‌లో వజ్రకరూర్‌లో మొత్తం కలిపి రు.25000/- డ్రా చేసి అక్కడ ఉండే భయపరెడ్డి మొత్తం డ్రా చేసే పరిస్థితికి వచ్చారు. అదే మాదిరిగా ఇంకొక గ్రామంలో రు.31000/- డ్రా చేసి అది కూడా తినే పరిస్థితి వచ్చింది. నేను చెప్పడం కాదు, ఉపాధికి చెదలు, గుర్నాధ్ గుర్రు, చిన్నారెడ్డి చిర్రు ఈ విధంగా చూస్తే ఉపాధి హామీ పథకం National Employment Guarantee Scheme పూర్తిగా కాంగ్రెస్ కార్యకర్తల పరమైంది. నేను ఛాలెంజ్ చేస్తున్నాను. ఏ గ్రామంలోనైనా సరే బాగా జరిగి ఉంటే నేను ఎలాంటి ఛాలెంజ్‌కైనా సిద్ధంగా ఉన్నాను. మీ కాంగ్రెస్ కార్యకర్తలు పందికొక్కులుగా తయారయ్యి మొత్తం భోంచేసే పరిస్థితి వచ్చింది. ఇది వాస్తవం. మీరంతా ఆనాడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చేశారని చెప్పారు. నేను ఈరోజు మిమ్మల్ని అడుగుతున్నాను. మీరు ఏమి సమాధానం చెబుతారో చెప్పండి. ఏ గ్రామానికి పోదామో రండి, నిరూపించే శక్తి మాకుంది. తప్పకుండా ఇది అవినీతికి ఆలవాలమైంది. చాలా దారుణంగా జరుగుతున్నాయి. దీన్ని ప్రూవ్ చేయడానికి సిద్ధంగా ఉన్నామని నేను మీకు తెలియచేస్తున్నాను.

ఇంకో విషయం రాజీవ్ ఆరోగ్యశ్రీ. రోశయ్య గారూ ఇలాంటి వండర్స్ ప్రపంచంలో ఎక్కడా జరగవు. మీరు, మీ ముఖ్యమంత్రి గారు ఒక్కసారి వినండి ఇంక రాబోయే ఆరోపణలన్నీ నేను చెప్పే ఆరోపణలు కాదు. ఎవిడెన్స్‌తో సహా చెబుతున్నాను. డాక్యుమెంటరీ ఎవిడెన్స్ ఇస్తున్నాను. వట్టి, వట్టి మాటలు చెబుతున్నానని మీరు అడిగారు. నేను మాట్లాడిన ప్రతి ఒక్క మాట కూడా వట్టి వట్టి మాటలు కాదు. డాక్యుమెంటరీ ఎవిడెన్స్ తీసుకొనే మాట్లాడుతున్నాను. ఇప్పుడు ఒక ఉదాహరణ రాజీవ్ ఆరోగ్యశ్రీ గురించి చెబుతాను. అధ్యక్షా, ఇది హెల్తు ఇన్స్యూరెన్స్ స్కీమ్. 01.04.2007 లో ప్రారంభించారు. మూడు జిల్లాలలో ఫేజ్ 1 క్రింద అనంతపూర్, శ్రీకాకుళం, మహబూబ్‌నగర్ మూడు జిల్లాలలో ప్రారంభించారు. అది కూడా 01.04.2007 నుంచి 31.03.2008 వరకు అమలులో ఉంటుంది. దీని కోసం టెండర్లు పిలిస్తే ICICI వచ్చింది. యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్ వచ్చింది, నేషనల్ ఇన్స్యూరెన్స్ వచ్చింది, ఓరియంటల్ ఇన్స్యూరెన్స్ వచ్చింది. న్యూ ఇండియా మరియు స్టాక్ హెల్త్ ఇన్స్యూరెన్స్ కంపెనీలు వచ్చాయి. మొత్తం మూడు ప్రైవేట్ కంపెనీలు వచ్చాయి, మూడు పబ్లిక్ సెక్టార్ కంపెనీలు వచ్చాయి. మీరు ఎవరికి ఇచ్చారంటే స్టార్ హెల్తు ఇన్స్యూరెన్స్‌కి ఇచ్చారు. ఈ స్టార్ హెల్తు ఇన్స్యూరెన్స్ ఏమి చేసారంటే 2006-07, 2007-08 మీరు వాళ్లకు ఆపద్బంధు అప్పజెప్పారు గతంలో యునైటెడ్ ఇన్స్యూరెన్స్ చేస్తూ ఉంటే, అది తీసి వీరికి అప్పజెప్పారు. అది కూడా 2006-07 లో రు.10 కోట్లు, 2007-08 లో రు.13 కోట్లు ఇచ్చారు. ఈ కంపెనీ ఆదాయం చూస్తే ఎంత సిల్లీనో మీరొకసారి ఆలోచించాలి. అధ్యక్షా.

17.06.2005 లో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా వీళ్లు రిజిస్టర్ చేశారు. మళ్లీ వినండి రోశయ్య గారూ 17.06.2005 లో ప్రైవేట్ కంపెనీగా రిజిస్టర్ చేశారు. ముఖ్యమంత్రి గారూ మీరూ వినండి స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీకి IRDA ఎప్పుడు ఇచ్చారంటే 16.03.2006 లో ఇచ్చారు. 2005-06 లో వారి తలసరి ఆదాయం, లాభాలు ఎంత అంటే రు.12617/- మరలా రిపీట్ చేస్తున్నాను రు.12617/- 2005-06 లో వారి ఆదాయం. 2006-07లో రు.38520/-. ప్రారంభించింది 2005, రిజిస్ట్రేషన్ చేసింది 2006, పైన చెప్పిన ఆదాయం వారికి వచ్చింది. అలాంటి కంపెనీకి మీరు ఫస్ట్ ఫేజ్‌కి ఇచ్చారు. ఫస్ట్ ఫేజ్ క్రింద వాళ్లకు ఇస్తే మొత్తం రు.74 కోట్లు రావాలి. రు.74 కోట్లకు గానూ వాళ్లు క్లెయిమ్ చేసింది రు. 51 కోట్లు. రు.23 కోట్లు మీరు క్లెయిమ్ కూడా చేసుకోలేకపోయారు. ఒక ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అథారిటీ ఎవరైతే ఉన్నారో మీ మనిషికి అంటే ఏజెంట్ ఎవరైతే ఉన్నారో ఆ ఏజెంట్‌కు ఇవ్వాలని ఈరోజు ఆరోగ్యశ్రీ తెచ్చారు తప్ప, రాష్ట్ర ప్రజానీకానికి మంచి చేయాలని మీరు ఆరోగ్యశ్రీ తేలేదని నేను ఛాలెంజ్ చేసి చెబుతున్నాను.

నేను అడుగుతున్నాను, ఇలాంటి ఇన్సూరెన్స్ కంపెనీలు చాలా ఉన్నాయి వాటికి ఇవ్వకుండా పనికిమాలిన ఇన్సూరెన్స్ కంపెనీకి, దీనికోసం రిజిస్ట్రేషన్ చేసిన కంపెనీకి మీరు ఇన్సూరెన్స్ ఇచ్చారంటే దీనికంటే నీచమైన కార్యక్రమం ఇంకొకటి లేదు. నేను ఆరోపణలు చేయడం కాదు. మొన్న మరలా చాలా జిల్లాలు రెండో విడత క్రిందకు తీసుకున్నారు. 05.12.2007 నుంచి 04.12.2008 వరకు. అది కూడా వీళ్లకే ఇచ్చారు. ఈసారి కూడా అన్నీ ప్రైవేట్, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు పోటీపడ్డాయి. మళ్లీ రు.118 కోట్లు వారికిచ్చారు. నేను అడిగేది ఏ మాత్రం అనుభవం లేదు, రిజిస్ట్రేషన్ ఉంది, ఇన్సూరెన్స్ ఎప్పుడు తీసుకున్నారో ఉంది. చేతగాని కంపెనీ రు.35000/- ఆదాయం వచ్చే కంపెనీకి మీరు రు.74 కోట్లు రు.118 కోట్లు అంటే రు.200 కోట్లు హెల్తు ఇన్సూరెన్స్ పెట్టి ఆరోగ్యశ్రీ అని మీరు గొప్పలు చెప్పుకుంటూ ఉంటే ఎవరు నమ్ముతారని నేను అడుగుతున్నాను. ఇది దోపిడీకాదా అని మిమ్మల్ని అడుగుతున్నాను. నేనేదో పైపైన మాట్లాడటం లేదు. ఇది రోశయ్య గారు ఆలోచించుకోవాలి. ఇలాంటి ఆరోపణలు చాలా ఉన్నాయి. ఇది క్లియర్‌గా ముఖ్యమంత్రి మనిషికి ఆరోగ్యశ్రీ ఇవ్వాలి కాబట్టి సహాయం చేయాలి కాబట్టి ఈరోజు ఆరోగ్యశ్రీ పెట్టి హెల్తు ఇన్సూరెన్స్ పేరుతో మీరు దోచి పెట్టే పరిస్థితి వచ్చింది.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఇళ్ల పరిస్థితి చూస్తే ఎంత దారుణం. మనం ఎంత డబ్బులు ఇస్తున్నాం? దానితో ఎవరన్నా ఇల్లు కట్టగలుగుతాడా? పేదవాళ్లు ఎవరన్నా ఇల్లు కడుతున్నారా? ఎక్కడా ఇల్లు కట్టే పరిస్థితి లేదు. ఈ ఇండ్లన్నీ తప్పుల తడక. నేను ఇక్కడ ఈ సభలోనే ప్రూవ్ చేశాను. వీళ్లు ఏదైతే చెప్పారో ఇవన్నీ కూడా ఎక్కడా కట్టే పరిస్థితి లేదు. ఒకటి మాత్రం చెబుతున్నాను. ఈ కాంగ్రెస్ పార్టీ, వీళ్ల మనుషులు మాత్రం 5 మంది పేరుతో ఒక్కరే ఇల్లు కట్టుకొంటున్నారు. పాత ఇళ్లు సున్నం కొట్టి డబ్బులు తీసుకొంటున్నారు. అదే మాదిరి ఈ రోజు ఈ నాయకులు తప్పుడు లెక్కలు చూపించి ముందుకు పోయే పరిస్థితి వచ్చింది తప్ప ఇంకొకటి కాదు. ఫేజ్ 1 గానీ, ఫేజ్ 2 గానీ, ఫేజ్ 3 గానీ అవన్నీ కూడా బూటకాలు, ఎక్కడా లేవు. ఇవన్నీ మేము ప్రూవ్ చేస్తాం. ఈ రోజు మీరు ఆలోచించాలి. రు.25000/- ఇస్తున్నారు. అది ఇచ్చినా కూడా ఇల్లు కట్టే పరిస్థితిలో లేరు. మీరిచ్చే డబ్బులు, మీరు చెప్పే టాలీకి ఎక్కడా పొంతన లేదు. సిమెంట్ చూస్తే రు.85/- నుంచి రు.225/- కి పెరిగింది. రు.50000/- కాదూ, మీరు డ్వాక్రా సంఘాలను ఇమ్మన్నారు. డ్వాక్రా సంఘాలకు ఈ విషయంలోరుణాలు ఇచ్చే వారు లేరు. చాలా మంది తిరస్కరిస్తున్నారు. ఇంకోవైపు మీరు Employment Guarantee Scheme లో రు.10000/- ఇమ్మన్నారు. అది సగం తినేసే పరిస్థితికి వచ్చారు. ఇళ్లు శాంక్షన్ చేస్తే మీ కార్యకర్తలు ఇంటికి రు.8000/- చొప్పున తీసుకొని మిగిలిన డబ్బులు వాళ్లకు ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఇది వాస్తవం.

అధ్యక్షా, ఈరోజు మీరు ఒక్కసారి ఆలోచిస్తే 2003 లో రు.85/- ఉండే సిమెంట్ రు.225/- అయింది. స్టీల్ రు.19000/- ఉంటే రు.60000/- అయింది. ఇసుక టన్ను రు.1000/- ఉంటే రు.6000/- అయింది. ఇటుక రు.1000/- ఉంటే రు.3500/- అయింది. కంకర రు.2000/- ఉంటే రు.7000/- అయింది. గుమ్మాల తలుపులు రు. 2000/- ఉంటే రు.4000/- అయినాయి. మీరు ఇచ్చే రు.25/- ÐóþË$ అక్కడ మేస్త్రీలకు, సెంట్రింగ్ సామానుకి కూలీలకు సరిపోతుంది తప్ప ఏ పేదవాడు కూడా ఇల్లు కట్టే పరిస్థితిలో లేరని మీకు తెలియచేస్తున్నాను. ఇది వాస్తవం.

మీరు ఇచ్చే సబ్సిడీ చూస్తే రు.25000/- లో రు.7000/- సబ్సిడీ ఇస్తున్నారు మిగిలింది రుణాలు ఇస్తున్నారు. అందుకనే మేము ఒక మాట చెప్పాం, ఇళ్ల పైన తీసుకొన్న రుణాలన్నీ పూర్తిగా మాఫీ చేయిస్తామని తెలుగుదేశం పార్టీ ప్రకటించింది. దానికి ప్రధాన కారణం పేదవారికి అన్యాయం జరుగుతున్నది. ఈ ముఖ్యమంత్రి గానీ, ఈ ప్రభుత్వం గానీ డబ్బులు ఉన్న వాళ్లకు డబ్బులు ఇస్తున్నారు తప్ప పేదవాళ్లను పట్టించుకోవడం లేదు. ఇంకొక వైపు ఈ రోజు రాష్ట్రంలో మద్యం విచ్చలవిడిగా పెరిగిపోయింది. మద్య నిషేధాన్ని దశల వారీగా తీసుకు వస్తామని, మీరు ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పారు. ఆ విధంగా నిషేధం పెడతామని చెప్పిన మీరు, ఈరోజు 70000 బెల్టు షాపులు పనిచేస్తున్నాయి.
ఉ.10.00

గతంలో ఆదాయం రు. 3,800 కోట్లు ఉంటే దానిని రు. 12 వేల కోట్లుగా పెంచారు. రెండురూపాయలకు కిలో బియ్యం పథకం మేము అనౌన్స్ చేస్తే , అప్పుడు మీరు కూడా ఇస్తామని ముందుకు వచ్చారు. రెండు రూపాయలకు కిలో బియ్యం ఇవ్వలేదు గానీ ఇమ్మీడియట్‌గా మద్యం రేట్లు విపరీతంగా పెంచారు. రు. 12 వేల కోట్ల రూపాయల విలువజేసే మద్యం రూపంలో పేదవాళ్ల రక్తం తాగుతూ వాళ్లకు రెండువేల కోట్లు, మూడువేల కోట్ల రూపాయల విలువ చేసే బియ్యం ఇస్తామని చెబుతున్నారు. ఒక పక్క ధరలను పెంచుతున్నారు, మరొక పక్క బెల్టు షాపులను క్లోజ్ చెయ్యమంటే చెయ్యకుండా ముందుకు పోతున్నారు. దీని కంటే నీచమైన కార్యక్రమం ఇంకోటి లేదు. దీనికి వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ తరఫున అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టామని మీకు మనవి చేస్తున్నాను.

ముఖ్యమంత్రి అయినప్పటినుంచి రు. 14,960 కోట్ల రూపాయలు వరదల కోసం, కరువు, సునామీ కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని సహాయం అడిగితే మీకు వచ్చింది రు. 482 కోట్లు మాత్రమే. తెలుగు భాషను ప్రాచీన భాషగా గుర్తించమని అడిగితే ఢిల్లీలో మీకు దిక్కులేని పరిస్థితి ఏర్పడింది. బాబ్లీ ప్రాజెక్టును ఆపించమని రాష్ట్ర ప్రభుత్వం అడిగితే మొత్తం కట్టే పరిస్థితి ఏర్పడింది. ఇంకొకపక్క రైల్వే బడ్జెట్‌లో అన్యాయం. ఐదు బడ్జెట్‌లలో మన రాష్ట్రానికి పూర్తిగా అన్యాయం జరిగింది. ఇండస్ట్రీస్ అన్నీ తమిళనాడుకు వెళ్లే పరిస్థితి వచ్చింది. మనకు రావలసిన రోడ్డు గ్రాంట్లు అన్నీ తమిళనాడుకు వెళ్లాయి. రాజశేఖరరెడ్డిగారు మీరొక్క విషయం ఆలోచించుకోవాలి. మన రాష్ట్రంనుండి దోచుకుని డబ్బులను తీసుకువెళ్లి ఢిల్లీలో కప్పం కడుతున్నారు. దీని కోసం మీరొక అడ్వైజర్‌ను పెట్టుకున్నారు. సిఎమ్‌డి ఏజెంట్ ఆయన. బాగా కలెక్షన్ చెయ్యడం, మానిపులేట్ చెయ్యడం, డిస్ట్రిబ్యూషన్ చెయ్యడంలో ఆయన ఎక్స్‌పర్ట్. ఇక్కడ దోచుకోవడం ఢిల్లీలో కప్పం కట్టడం. ఈ విషయం నేను కాదు మీ ఎమ్ఎల్ఏ లు చెబుతున్నారు.

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం )

ఇది వరకు ఇదే హౌస్‌లో డిస్కషన్‌కు వచ్చినప్పుడు ఈ విషయం గురించి చాలా స్పష్టంగా చెప్పాము. ఈ రోజుమొత్తం డబ్బులన్నీ కూడా ఇడుపుల పాయ మీద ఖర్చు పెడుతున్నారు. ఇడుపుల పాయ పైన ఎందుకంత ప్రేమో నాకర్థం కావడం లేదు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి రాగద్వేషాలకతీతంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చెయ్యాలి. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చెయ్యాలి. మన ముఖ్యమంత్రిగారికి ఇడుపుల పాయ తప్ప వేరే ధ్యాస లేదు. ఈ రోజు వెనుకబడిన ప్రాంతాలను, అక్కడి ప్రజలను పట్టించుకునే పరిస్థితి లేదు. రు. 8 కోట్ల రూపాయలతో "ఎకో'' ప్రాజెక్టు తలపెట్టారు. రు. 3,500 కోట్ల రూపాయలతో లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టి నీళ్లు అలొకేషన్ లేకపోయినా అక్కడ మాత్రం ప్రాజెక్ట్ చెయ్యాలని తలపెట్టారు. అది కూడా ప్రజలకోసం కాదు, మీ కాంట్రాక్టర్ల కోసం . రాయచోటిలో త్రాగడానికి నీళ్లు లేవు. త్రాగునీటి సమస్య అలానే ఉంది. ఒకపక్క రాజంపేట, ఇంకొకపక్క కోడూరు, లక్కిరెడ్డి పల్లి మొత్తం వెనుకబడిన ప్రాంతాలు. వాటి అభివృద్ధికి మీరేమి చేశారు? 20 ఎకరాలలో గోల్ఫ్ కోర్స్ పెట్టారు. మీరు అక్కడికి వెడతారు కాబట్టి మీ విలాసాల కోసం అక్కడ ఆడుకోవడానికి ఈ ఏర్పాట్లు చేసుకుంటున్నారు. రాష్ట్ర చరిత్రలోఎప్పుడూ లేని విధంగా బెంగుళూరు నుండి కడప కు రైల్వే లైన్ వస్తే రు. 550 కోట్లు గ్రాంటు ఇస్తామన్నారు. పులివెందులకోసం, మీ ఇడుపుల పాయ కోసం రు. 550 కోట్లు ఇస్తామంటారు. ఇక్కడున్న ఎమ్ఎల్ఏలనందరినీ అడుగుతున్నాను ఒక్క ఇడుపుల పాయ కోసం రు. 800 కోట్లు ఖర్చు పెడితే ఏ ముఖం పెట్టుకొని మీ నియోజకవర్గాలకు వెడతారో ఆలోచించుకోండి . వీటికి సమాధానం చెప్పవలిసిన అవసరం లేదా అని అడుగుతున్నాను. అధ్యక్షా మీరు కూడా ఒకసారి ఆలోచించండి. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంత విచ్చలవిడిగా డబ్బు ఖర్చు పెడుతుంటే, వచ్చిన ప్రతి ఇన్‌స్టిట్యూషన్ ను అక్కడికే తీసుకు వెడుతుంటే ఈ రాష్ట్రంలోని మిగతా వెనుకబడిన ప్రాంతాల పరిస్థితి ఏమిటి? ఈ రోజు రాష్ట్రంలో ప్రాంతీయ విద్వేషాలు వచ్చాయంటే దానికి ప్రధానమైన కారణం ఈ ముఖ్యమంత్రిగారే. నాలుగు కోట్ల రూపాయలతో 21 వ దశాబ్దపు గురుకులం పెడతారు. రాజీవ్‌గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ పెడతారు. రాజీవ్ నాలెడ్జ్ వాలీ పెడతారు. పబ్లిక్ స్కూల్ పెడతారు, సైనిక్ స్కూల్ పెడతారు. జెఎన్ టియు తరఫున ఇంజనీరింగ్ కాలేజీ పెడతారు. ప్రతిభా పాఠశాల పెడతారు. ఇంకొక పక్కన చూస్తే అంతర్జాతీయ పశు పరిశోధనా కేంద్రం రు. 386 కోట్లతో పెడతారు. మీ ఇడుపుల పాయకు 4 లైన్స్ రోడ్లు, 6 లైన్స్ రోడ్లు ఎక్కడిదండీ ఈ భోగం? అదే పక్కనే ఉన్న లక్కిరెడ్డి పల్లికి ఒక్క రోడ్డు కూడా వెయ్యరు. నిన్ననే మనం చూశాం రఘురాం సిమెంట్ ఫ్యాక్టరీకి రు. 9 కోట్లు ఖర్చు పెట్టి ఒక రోడ్డు వేస్తే దానిని సమర్థించుకుంటారు. డెవలప్ చెయ్యండి కానీ మీ ఆస్తుల విలువలను పెంచుకోవడం కోసం డెవలప్ చేస్తే ఈ రాష్ట్ర ప్రజానీకం నోరుమూసుకుని కూర్చునే పరిస్థితిలో లేదు. ఇది వాస్తవమని మీకు తెలియజేస్తున్నాను. ఇంకొకపక్క సోమశిల నుండి రు. 3,500కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకు వచ్చింది మీరు పెట్టే ఫ్యాక్టరీల కొరకు నీళ్ల గురించి. ఇది ఎంత దారుణమో మీరు ఆలోచించండి అధ్యక్షా. 22 ఎకరాలలో శిల్పారామం పెడుతున్నారు. జాతీయ నిర్మాణ అకాడమీకి రు. 10 కోట్లు ఇచ్చారు. టౌన్‌కి వందలకోట్లు మీరు ఇచ్చారు. అది కూడా పనులేమీ జరగడం లేదు. పొల్యూషన్ కంట్రోల్ కోసం రు. 25 కోట్ల రూపాయలు పులివెందులలో ఖర్చు పెట్టారు. విపరీతమైన పొల్యూషన్, నిరంతరం ట్రాఫిక్ జామ్‌లతో సతమతమయ్యే హైదరాబాదు నుండి కూడా నిధులను తీసుకుపోయి పులివెందులలో ఇడుపుల పాయ గురించి ఖర్చు పెడుతున్నారు. అక్కడైనా ప్రజలకు మంచి జరిగితే మేము సంతోషించేవాళ్లమే. ప్రజలకు మంచి జరగడం లేదు, మీ కాంట్రాక్టర్లకు మంచి జరుగుతోంది. మీ ఆస్తులకు విలువ వస్తోంది. జెఎన్‌టియు ద్వారా మీరొక ఇంజనీరింగ్ కాలేజీ ఎక్కడ పెట్టారండీ ? చుట్టుపక్కల మీ భూములున్న చోట పెట్టారు. మీ భూములకు విలువలు పెంచుకోవడం కోసం మీరు ఇంజనీరింగ్ కాలేజీ

పెట్టారు తప్ప ఇంకోటి కాదు. మేము అభివృద్ధిని ఎప్పుడూ అడ్డుకోము. అభివృద్ధికి సహకరిస్తాము. కానీ బరితెగించి ఎనిమిది వేల కోట్ల రూపాయలను ఒక్క ఇడుపుల పాయే ధ్యేయంగా కేటాయిస్తే మేము దానిని పూర్తిగా వ్యతిరేకిస్తాము.

అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో ప్రాంతీయ విద్వేషాలు వచ్చాయి. దానికి కారణం మీరు. ఎన్‌టిఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాయలసీమ యాజిటేషన్ చేసింది మీరు. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మీ ఎమ్ఎల్ఏలకు చెప్పి తెలంగాణా ఆందోళన ప్రారంభించింది మీరు. ఈ రోజు సమైక్య ఆంధ్రప్రదేశ్ గురించి మాట్లాడుతున్నారు. నాకు ఆబ్జక్షన్ లేదు. ఈ రోజు మీరొక్కసారి ఆలోచిస్తే రూ. 8 వేల కోట్ల రూపాయలు దగ్గర దగ్గర మీ నియోజక వర్గంలోనో లేదా పక్కన పెట్టి మొత్తం అధికారాన్ని దుర్వినియోగం చేసి ఈ డబ్బులను మిస్‌యూజ్ చేస్తుంటే వేరే వాళ్లకు బాధ కలగదా అని అడుగుతున్నాను. వెనుకబడిన నియోజకవర్గాలు రాష్ట్రంలో చాలా ఉన్నాయి. అలాంటి నియోజకవర్గాలకు మనం ఏం సమాధానం చెబుతాము? అందుకని ఇలాంటి పనికిమాలిన పనులు చేసి ఈ రాష్ట్రాన్ని అథోగతి పాలు చేస్తున్నందుకు ఈ రోజు మేము అవిశ్వాస తీర్మానం విధిలేని పరిస్థితులలో ప్రవేశ పెడుతున్నామని తెలియజేస్తున్నాను .

ఇంకొక పక్క కళ్లు తిరిగిపోయే ప్రచారం . ఎక్కడా చూసినా పేపర్లో ఆయన గురించే హెడ్‌లైన్స్ ఉండాలి. అన్ని పేపర్లలో ఆయనే ఉండాలి. టి.వి.లలో ఆయనే ఉండాలి. ఇంటికొక స్టూడియో కట్టించారు. 147 స్వరాజ్ మజ్దాలను రాష్ట్రమంతటా తిప్పుతున్నారు. 100 కోట్ల రూపాయలు ఆదా అవుతోందని రోశయ్యగారు మాట్లాడారు. కానీ వేల కోట్ల రూపాయలు దుర్వినియోగం అవుతున్నాయి. ఇది వాస్తవం . ప్రతి సంవత్సరం సుమారు వెయ్యి కోట్లు మీ ప్రచారానికి ఖర్చు పెడుతున్నారు. ప్రచార ఆర్భాటం తప్ప అక్కడ జరిగింది ఏమీ లేదు. ఆ విషయం మీరు గుర్తుపెట్టుకోవాలి.
ఉ.10.10

రేపు ప్రజలు దీనిని క్షమించే పరిస్థితిలో ఉండరు. ఇంతటి పనులు మీరు చేశారు. నేను ముఖ్యమంత్రిగారిని తమద్వారా కోరేదేమంటె, ప్రభుత్వం ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి. మా ప్రభుత్వం పోయిన తరువాత 19,20 ఎంక్వయిరీలు వేశారు. ఒక ఎంక్వయిరీలో క్యాబినెట్ సబ్ కమిటి పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ మీద వేశారు. అలాట్‌మెంట్ ఆఫ్ ల్యాండ్స్ ఎట్ సిటి సరౌండింగ్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్ మీద అన్నింటి మీద వేశారు. అన్నీ అయ్యాయి. ముఖ్యమంత్రికి డబ్బులు వచ్చాయి. అంతా నిగోషియేట్ చేసుకున్నారు. సెటిల్‌మెంట్ అయింది. వారి అడ్వైజర్ బ్రహ్మాండంగా నిగోషియేట్ చేశారు. కొన్ని చోట్ల పార్ట్నర్‌షిప్ అడిగారు. కొన్ని దగ్గర డబ్బులు తీసుకున్నారు. అవన్నీ బ్రహ్మాండమయిన ప్రాజక్ట్స్అని సర్టిఫై చేసే పరిస్థితి వచ్చింది. అన్ని ప్రాజెక్టులు పెడితే ఒక ప్రాజెక్ట్‌లో ఇవన్నీ చేసిన తరువాత ఏ ఉద్దేశ్యంతో రెవ్యూ చేశారు? తరువాత ఏ నిర్ణయం తీసుకున్నారో కనీసం ఈ హౌజ్‌కి చెప్పలేదు. వారు డబ్బులు ఇస్తూ ఉంటే అవన్నీ క్లోజ్ అవుతున్నాయి. ముందుకు పోయే పరిస్థితి వచ్చింది. ఆ రోజు మేము ప్రారంభించిన ప్రాజెక్టులు తప్ప చివరకు ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ 5,000 ఎకరాలు మేము అక్వైర్ చేశాము. ఎన్‌టిఆర్‌పేరు డొమెస్టిక్ టర్మినల్‌కి ఉండేది .ఇంటర్నేషనల్ టెర్మినల్‌కి రాజీవ్‌గాంధి పేరు ఉండింది. మేము ఎప్పుడూ మార్చలేదు. మార్చాలని ఎప్పుడూ ఆలోచించలేదు. ఆ విధంగా 5,000 ఎకరాలు అక్వైర్ చేసి 32 మీటింగ్స్ ప్రధానమంత్రిగారితో పెట్టడం జరిగింది. దేశంలో ప్రప్రధమంగా గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ తెలుగుదేశం పార్టీ తీసుకువస్తే, చేస్తే అక్కడ ఎటువంటి గొడవ లేకుండా, దేవేందర్‌గౌడ్‌గారి నాయకత్వంలో ఆ రోజు ల్యాండ్

అక్వైర్ చేస్తే, ఈ రోజు ఎన్‌టి. రామారావుగారి పేరు మార్చి, రాజీవ్‌గాంధి పేరు పెట్టుకున్నారు. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ కాంగ్రెస్ నాయకులు చెన్నారెడ్డిగారికి, విజయభాస్కర రెడ్డిగారికి, మెమోరియల్స్ కట్టించాము. వెంగళరావు గారి పేరుతో గార్డెన్, బ్రహ్మానందరెడ్డిగారి పేరుతో బ్రహ్మాండంగా పార్క్ పెట్టాము. ఇన్ని పనులు చేశాము. ఇంతా చేస్తే, ఈ రోజు వీరంతా ఎన్‌టిఆర్ పేరు పెడితే ఆ పేరు మార్చే పరిస్థితి వచ్చింది. ఈ రాష్ట్రంలో చాలా మంది నాయకులు వచ్చారు. పోయారు. కానీ శాశ్వతంగా ప్రజల హృదయాలలో ఉండేది ఒక ఎన్.టి.రామారావుగారు తప్ప ఇంకొకరు కాదు. ఈ రోజు ఎన్.టి.రామారావుగారికి చేసిన అవమానం రాష్ట్ర ప్రజానీకానికి చేసిన అవమానంగా తెలుగు వారు అందరిని అవమానించారుతప్ప ఇంకొకటి కాదు. ఈ రోజు రాజీవ్‌గాంధి పేరు పెట్టారు. ఇందిరమ్మ పేరు పెట్టారు. ఇవి పెట్టకపోతే మనుగడ ఉండదుఅని ఆ పేర్లు పెట్టే పరిస్థితి వచ్చింది తప్ప మరొకటి కాదు. ఈ రోజు, రోశయ్యగారు సమాధానం చెప్పారు. ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లలో ఎవరికి లాభం వచ్చింది? ఈ ప్రభుత్వం వస్తూనే ప్రీ క్వాలిఫికేషన్ పెట్టారు. నేను డాక్యుమెంటరీ ఎవిడెన్స్‌తో చెబుతున్నాను. ఇప్పటికయినా, వినాలి ఎందుకు నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టామో ప్రజలకు తెలియాలి. మొట్ట మొదట ప్రీ క్వాలిఫికేషన్ తెచ్చారు. దేవాదుల ప్రాజెక్ట్ ఇసిసి ఉంది. దానిని మాడల్‌గా తీసుకున్నామన్నారు. ఇది ఒకసారి చూస్తే, చాలా స్పష్టంగా ఈ ప్రాజెక్ట్‌ని ఆ రోజు 'వాప్కో' ద్వారా ఎస్టిమెట్స్ తయారుచేయడం, టెండర్స్ పిలిచి అవి కూడా గ్లోబర్ టెండర్స్ పిలిచి ఎవరికీ డిస్‌క్రీషన్ లేకుండా ఆ పనులు ఫైనలైజ్ చేశాము. అదే నమూనా తీసుకొన్నామని వారు మొట్టమొదట 9 మందిని వేస్తే, మరొక 10 మందిని యాడ్ చేసి క్లాస్ 1 కాంట్రాక్టర్ క్రింద వారు క్వాలిఫై చేశారు. ఏ పనులు వేసినా వీరికి ఇవ్వాలని ఒక నార్మ్ తీసుకువచ్చారు. వారు అంతా ఒక సిండికేట్‌గా ఫార్మ్ అయిన తరువాత వారికి ఏమి వచ్చింది? అప్పటి నుండి 30 నుండి 40 శాతం లెస్ కోట్ చేసి, ఇష్ట ప్రకారంగా రేట్లు తీసుకున్నారు. కాంట్రాక్టర్, సబ్ కాంట్రాక్టర్‌ని పెట్టారు. వారు పీస్ కాంట్రాక్టర్‌ని పెట్టారు. క్రింది వరకూ తీసుకువెళ్లారు. ఎక్సెస్ కోట్ చేశారు. ఇంటర్నల్ బెంచ్ మార్క్ కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా జరిగింది. వారు ఏమి చెబితే అది వీరి అధికారులు చేసే పరిస్థితికి వచ్చారు. ఈ రోజు చూస్తే, ఇంతకుముందు ఇంత కాస్ట్ ఎస్కలేషన్ ఉండేది కాదు. దేవాదుల ప్రాజెక్ట్‌లో కాస్ట్ ఎస్కలేషన్ ఉందాఅని అడుగుతున్నాను. లేదు, అది వారు చేసిన పని. ఆ రోజు వాటిని టెండర్స్‌ని టింకర్ చేసి మళ్లీ దానిలో సిమెంట్ పెరిగింది, స్టీల్ పెరిగింది, డీజిల్ పెరిగిందని వారికి ఇస్తున్నారు. అది చాలా దారుణమయిన కార్యక్రమం. ఈ రోజు ఎల్లంపల్లి రాత్రికి రాత్రే రు.1,344 కోట్ల నుండి రు.1,725 కోట్లకు పెంచారు. 18 రోజులు ఇదే అసెంబ్లీలో చర్చించాము. సిఎజి కమిటి రిపోర్ట్ ఇచ్చారు. అనుచితంగా దాచిపెట్టారని అన్నారు. లోకాయుక్త రిపోర్ట్ ఇచ్చారు. ఇంతవరకూ మోక్షం వచ్చే పరిస్థితి లేదు. నేను ఉదాహరణ ఇస్తాను. ఇక కల్వకుర్తి స్టేజ్ 3 లిఫ్ట్ ఇరిగేషన్‌లో చూస్తే, సర్ప్లస్ కోసం 10 లక్షల క్యూబిక్ మీటర్ ఇష్యూ చేసి 1 క్యూబిక్ మీటర్‌కి రు.200 నుండి రు.590కి పెరుగుతుందని అనుకున్నా టోటల్ 10 లక్షలు ఇచ్చారు. అది 3 లక్షల క్యూబిక్ మీటర్‌కి వచ్చింది. రేట్లు పెంచి 1,234 క్యూబిక్ మీటర్స్‌కి ఇచ్చారు. ఇంకొక ప్రక్క 50 అడుగుల దాని మీద 2,000లకు ఇచ్చారు. ఇలా 200 నుండి 500, 1234 నుండి మరొక ప్రక్క 2,000 వరకూ చేశారు. ఎక్కడ ఉందో చెప్పవలసిన అవసరం ఉంది. కాంట్రాక్టర్ ఏది చెబితే ఆ విషయం చేసే పరిస్థితి వచ్చింది. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ 3లో ఫార్మ్ 1 నుండి 'డి' 8 వరకూ ఇది కూడా ఐబిఎం వేశారు. ఈ పని అంతా చూస్తే, కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా ఎంత కావాలో అంత తీసుకోవచ్చు. వారికి ఇవ్వవలసిన డబ్బులు ఇస్తే, ఏదయినా చేసే పరిస్థితి వచ్చింది. ఈ కాంట్రాక్టర్ అయితే చాలా స్పష్టంగా రు.43 కోట్లకు కొన్ని పనులు కోట్ చేస్తే డి 1 నుండి 8 వరకూ మామూలు అయితే పదాలు వ్రాస్తాము. అంకెలు వేస్తారు. ఎప్పటికప్పుడు మార్చుకున్నారు. కానీ హ్యాండ్‌రైటింగ్‌లో తక్కువ వ్రాశారు. అదే అంకెలో ఎక్కువ వేసే పరిస్థితి వచ్చింది. మామూలుగా అంకెలు తీసుకోకుండా అక్షరాలలో వ్రాసింది తీసుకుంటే, వీరు అంకెలు తీసుకొని

రు.43 కోట్లు అదనంగా ఇచ్చే పరిస్థితి వచ్చింది. మరొక ప్రక్కన కొన్ని పనులు కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్టేజ్ 2లో విజిలెన్స్ వారు చాలా స్పష్టంగా రిపోర్ట్ ఇచ్చారు. అనుభవ సర్టిఫికేట్, ఎన్ఓ సర్టిఫికేట్ లేవని అదే విధంగా ఎస్.ఇ.కి భారీ శిక్ష వేయాలని చాలా స్పష్టంగా ఇచ్చారు. ఆ రిపోర్ట్ ప్రకారంగా, టెక్నికల్ బిడ్ సక్రమంగా లేదని ఫైనాన్షియల్ బిడ్ లోపభూయిష్టంగా ఉందని తిరస్కరించిన టెండర్ ఎస్.ఇ., ఆమోదించారు. ఆయన మీద చర్య తీసుకోవాలని చాలా స్పష్టంగా చేశారు. ఆయన రెకమెండ్ చేస్తే ఇదే ఫైల్ మంత్రికి, ముఖ్యమంత్రికి వస్తుంది. అందులో ఏముందో, చదవరు. గుడ్డిగా సంతకాలు పెడతారు. వారికి రావలసిన డబ్బులు వచ్చాయి కాబట్టి వెంటనే పెట్టారు. ఇంకొకటి కాదు. వారు ఒకప్పుడు హరీష్‌కుమార్, హీరాలాల్ సమరియా, సతీష్‌చంద్రలను వేసి ఇదే హౌజ్‌లో చెప్పారు. బ్రహ్మాండమైన టీమ్అన్నారు. ఒకటి, రెండు సంవత్సరాలలో ఆ టీమ్‌ని మార్చవలసి వచ్చింది. గండికోట టెండర్‌లో చీఫ్ ఇంజనీర్ ప్రభాకరరెడ్డి, అంచనాలకు మించి ఎస్టిమేట్ వేసి ఇష్టానుసారంగా చేస్తే, దానికి అనుమతి ఇస్తారు. ఆయనను తీసుకువచ్చి మళ్లీ రెండు సంవత్సరాలు ఎక్స్‌టెన్షన్ ఇచ్చారు. మరొకపక్క ఎస్ఎల్‌బిసి పనులకు జయప్రకాశ్ అసోసియేట్స్ 30 శాతం బూడిత కలుపుతామని అంటే దానికి, కొంత మంది ఇంజనీర్లు అబ్జక్షన్ చేస్తే, వారిని ట్రాన్స్‌ఫర్ చేసి వారికి కావలసిన మనుషులను వేయడం జరిగింది. ఇటువంటి తప్పుడు పనులు చేసిన అధికారుల మీద చర్యలు ఉండవు. తప్పుడు పనులు చేయని వారిని మార్చే పరిస్థితి ఉంది. ఈ రోజు మొత్తం కల్వకుర్తికి సంబంధించి మావాళ్లు చాలా సమాచారం పెట్టారు. మామూలుగా ఏ ప్రభుత్వం అయినా, సదరు సమాచారం వచ్చిన తరువాత చర్య తీసుకోవలసిన అవసరం ఉంది కనీసం చర్య తీసుకోవడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. ఆ విధంగా చేసే పరిస్థితిలో లేరని నేను చెప్పాను.

ఉ.10.20

ఎల్లంపల్లిలో అవకతవకలు మీరు చూస్తే, కాగ్ రిపోర్టు ప్రకారం 19-1-2005వ సంవత్సరంలో 1,36,000 ఎకరాలకు గాను, రూ. 935 కోట్లు. 2005వ సంవత్సరంలో రూ.2,00,000లకు ఇచ్చారు. టెండర్లు 15-3-2005వ సంవత్సరంలో తీసుకున్నారు. IBM Approve చేసింది, 15-3-2005 నుంచి 17-3-2005కు చేశారు. నేను అడుగుతున్నాను, ఇందులో చాలా క్లియర్‌గా వున్నాయి. నేను ఏవైతే చెప్పానో, ఆ డాక్యుమెంట్స్ అన్నీ ఈ రోజు లోకాయుక్త కన్‌ఫర్మ్ చేసింది. సిఎజి కన్‌ఫర్మ్ చేసింది. అందరూకూడా కన్‌ఫర్మ్ చేసే పరిస్థితి వచ్చింది. నేను అడుగుతున్నాను, ప్రతి పక్ష పార్టీలని డాక్యుమెంట్స్ ఇచ్చాం. మీకు ఏ మాత్రం నిజాయితీ వున్నా ముఖ్య మంత్రి గారు ఆ రోజు చర్య తీసుకోవల్సి వుంది. మీరు చర్య తీసుకోలేదు. అదే మాదిరిగా మేమే కాదు. సిఎజి రిపోర్టు ఇచ్చింది. ఒక సంవత్సరం అయింది. ఇంత వరకు చర్య తీసుకోలేదు. లోకాయుక్త రిపోర్టు ఇస్తే, ఆ రిపోర్టును త్రొక్కి పెట్టడం కోసం కోర్టుకు పంపించి, మీరు అడ్డం పడే పరిస్థితి వచ్చింది. ఇదే కాదు అధ్యక్షా, టెండర్లను పిలిచిన తర్వాత మీ తప్పులు కప్పిపుచ్చుకోవడం కోసం Memo No.5217 Reform 6ను తేది 23-02-2006వ సంవత్సరంలో ఒక మెమో ఇచ్చారు. ఎంత దారుణమైన మెమో అండీ. ఈ మెమోలో మీరు చెప్పింది, టెక్నికల్ మంజూరు లేకుండా, అడ్మినిస్ట్రేటివ్ అప్రూవల్ లేకుండా, అగ్రిమెంట్‌లో ఏమైనా తప్పులు వున్న, బ్యాంకు గ్యారెంటీ లేకుండా, ఇతర నిబంధనలన్నింటిని మినహాయింపు చేశారు. ఏ కాంట్రాక్టర్ కూడా మన మీద అభిమానంతోనో, ప్రజల మీద ప్రేమతోనో పనులు చేయరు. లాభాల ఆశతో చేస్తారు. అది మామూలుగా చేసే పని. కనీసం వారికి వుండే commitment లేకుండా, రాష్ట్రం అంతటా మీరు ప్రజాధనాన్ని మీరు కాపాడ లేకుండా, కొల్లగొట్టే పరిస్థితి వచ్చింది. ఎక్సైజ్ డ్యూటీ మరియు కష్టమ్స్ డ్యూటీని ప్రభుత్వం ఎప్పటికప్పుడు కలెక్టర్‌లకు ఆదేశాలు ఇచ్చి, వారు ఇష్ట ప్రకారం లూటీ చేసే పరిస్థితి వచ్చింది. ఈ రోజు నేను అడుగుతున్నాను. EPC అంటే మొత్తం టర్న్ కీ ఇవ్వాలి. ఆ

రోజు ఇదే హౌస్‌లో చెప్పారు. రికార్డులో వుంది. టర్న్ కీ ఇచ్చామని అన్నారు. టర్న్ కీ ఇచ్చామని ఈ జీఓను వారు తీసుకొని వచ్చి, ఈ రోజు వారికి దోచి పెట్టే పరిస్థితి వస్తా వుంది. ఈ రోజు స్టీలు, సిమెంట్, డీజిల్ పెరిగింది. దీనికి అనుగుణంగా కొన్ని వేల కోట్ల రూపాయలు వారికి మీరు దోచి పెట్టుతున్నారు. ఎందుకు ఈ విధంగా చేస్తున్నారో, మీరు చెప్పాల్సిన అవసరం వుంది. థర్డ్ పార్టీ క్వాలిటి కంట్రోల్‌ను పెట్టారు. 50 శాతం ఇస్తున్నారు. రూ. 500 కోట్లు ఇస్తున్నారు. ఈ రోజు నేను పోయి చూశాను. పైపు లైనులు పగిలిపోయాయి. కాలువలు తెగిపోయాయి. ఒక విషయం ఈ హౌస్‌లో గుర్తు పెట్టుకోవాలి. సుబ్బిరామి రెడ్డి అనే క్వాలిటీ కంట్రోల్ ఇంజనీరును వేస్తే, రాష్ట్రం మొత్తం అన్ని ఇంజనీరింగ్ డిపార్టుమెంటులో క్వాలిటీ కంట్రోల్‌ను చూశారు. ఈ రోజు మీరు ఇన్ని డబ్బులు ఖర్చు పెట్టినా, ఏమి చేయలేకపోతున్నారు. ఇపిసి లోపభూయిష్టం, భూగర్భంలో ఏమి వుందో చూడకుండా, కాంట్రాక్టర్ ఏమి రిపోర్టు ఇస్తే, దానికి డబ్బులు ఇచ్చే పరిస్థితి వచ్చింది. నేను కల్వకుర్తికి వెళ్లాను. సాయిల్ చూశాను. 60 శాతం హార్డ్ రాక్ వుందని అన్నారు. 60 శాతం హార్డ్ రాక్ మీరు చూస్తే, 150 రూపాయలు చెల్లిస్తున్నారు. మామూలుగా 30 రూపాయలు చెల్లించాలి. నేను ముఖ్య మంత్రి గారిని అడుగుతున్నాను. మీరు నాతో రండి, నేను చెప్పినట్లు కల్వకుర్తికి పోదాం. ఇప్పుడే వెళ్లుదాం. మధ్యాహ్నం హౌస్ అయిపోయిన తర్వాత కల్వకుర్తికి పోదాం. నేను చూపిస్తాను, కల్వకుర్తిలో మీరు చెప్పిన ప్రకారం అక్కడ వుంటే, నేను అవిశ్వాస తీర్మానాన్ని కూడా విత్‌డ్రా చేసుకుంటానని, మీకు తెలియజేసుకుంటున్నాను. ఆ విషయం మీరు గుర్తు పెట్టు కోవల్సిన అవసరం వుంది. ఎన్నో సార్లు చెప్పాము. మీకు కాంట్రాక్టర్లపై ప్రేమ వుంది. రాష్ట్ర ప్రజల మీద ప్రేమ లేదు. ఒక కాంట్రాక్టరికి 459 కోట్ల రూపాయలు దోచి పెట్టడానికి వుండే శ్రద్ధ, హాస్టల్ విద్యార్థులు దుప్పట్లు లేకుండా, తిండి లేకుండా 250 మంది విద్యార్థులు చనిపోయారంటే, వారి మీద మీకు లేదని కూడా నేను తెలియజేసుకుంటున్నాను. ఆ విధంగా రాష్ట్రాన్ని దోచి పెట్టే పరిస్థితి వచ్చింది. ఇంకొక్క ప్రక్క యస్ఆర్‌యస్‌పి ఎంత దారుణం అధ్యక్షా, క్యాటగిరి 2లో పిలిచారు. 521 కోట్ల రూపాయల పనులు, రు.349 కోట్లకే వచ్చాయి. వీళ్లకు ఒక కమిట్‌మెంట్ వుంది. క్యాటగిరి 1 కే ఆ పనులు ఇవ్వాలి. అప్పుడు టెండర్లను క్యాన్సిల్ చేసి, మరల వారికి అప్పజేప్పడం కోసం, మరల వారి కోసం టెండర్లను పిలిచారు. అది 627 కోట్ల రూపాయలకు పోయింది. అంటే రు.349 కోట్లతో అయ్యే పని, మొత్తం 627 కోట్లు ఇచ్చి ఒక పనిలో రు.270 కోట్లు ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఇది ఎక్కడ న్యాయం? ఇది ఆలోచించాలి. ఈ రోజు రాష్ట్రంలో ఎవరు పంపుల తయారీదారులు లేనట్లు, మొత్తం కిర్లోస్కర్‌కే అప్పజేప్పారు. ఏ పని వచ్చినా కిర్లోస్కర్ పంపునే వాడాలి. కిర్లోస్కర్ పంపు వాడాలంటే ఆయనకు కావలసిన 10 శాతం లంచం తీసుకొని, వీరు చెప్పిన కాంట్రాక్టరుకు అగ్రిమెంట్ చేసుకుంటాడు. కాంట్రాక్టర్లందరు ముఖ్య మంత్రి గారు మీ పేషీ నుంచే మీరు మానిటరింగ్ చేస్తున్నారు. పాపం మంత్రికి ఏదో 1 శాతం నుంచి 2 శాతం కావాలి బట్టి, ఆ పర్సెంటేజ్‌కు కక్కుర్తిపడి అన్నింటికి సంతకాలు పెట్టే పరిస్థితి వస్తా వుంది. ఇది వాస్తవం. ఈ రోజు మీ కాంట్రాక్టర్స్‌గా ఎవరు వున్నారంటే గాయత్రి కన్‌స్ట్రక్షన్ ఎవరిదో మీకు తెలుసు. నేను కాంట్రాక్టర్ కాబట్టి, పేరు చెప్పడములో తప్పు లేదు, *★★ ప్రొగ్రెసివ్ కన్‌స్ట్రక్షన్ ★★ జైస్వాన్ కంపెనీ, ★★ సుభాష్ కన్‌స్ట్రక్షన్ మీ పేషిలో పని చేసే, మీ కార్యదర్శి బినామీ కంపెనీ, జివిఆర్ అండ్ కంపెనీ, ★★ గారిది. సుశీ కంపెనీ ★★ గారిది. అదే విధంగా షేట్బీర్ డ్యామ్ పెన్నా ప్రతాప్ రెడ్డి మీ అనుంగు శిష్యుని కంపెనీ.

(అంతరాయం)

క్యాటగిరీ 2లో ఐపిఆర్ కన్‌స్ట్రక్షన్ ★★ , ఆర్‌యంయస్ జెవిఆర్ నారాయణ రెడ్డి గారిది. గండికోట రిజర్వాయర్‌లో ఒక ★★ ఎంఎల్‌ఏ చేస్తున్నాడు. సర్వ రాయుడు సాగర్ కాలువలను ★★

* Expunged as ordered by the Chair.

ఎంఎల్ఏ. వెలు గోడు రిజర్వాయర్ పనులను ★★ ఎంఎల్ఏలు. అవుకు 2 ఫేస్ పనుల కాలువలను ★★ ఎంఎల్ఏ. గోరుకల్లు రిజర్వాయర్ పనులను ★★ ఎంఎల్ఏ. హంద్రీ నివా పనులు పత్తికొండ ప్రాంతంలో ★★ ఎంఎల్ఏ. అనంతపురం పనులు ఎంఎల్ఏ. దేవాదుల పనులను ★★ ఎంఎల్ఏ. కల్వకుర్తి కొల్లపూరు ఎంఎల్ఏ. తెలుగుగంగ బద్వేల్, సోమశీల ఆనం సోదరులు, నెట్టెం పాడు మాజీ ఎంఎల్ఏ గద్వాల్, ఎల్లం పల్లి ★★ మరియు లక్కిశెట్టి పల్లి ఎంఎల్ఏలు. తాటిపూడి ఆ జిల్లా మంత్రి. పుష్కర విజయ నగరం జిల్లా మంత్రి, అంటే ఈ రోజు మీ మంత్రులు, మీ యంపీలు, మీ ఎంఎల్ఏలు, కాంట్రాక్టర్ల అవతారం ఎత్తారు. నేను ఒకటే అడుగుతున్నాను. కాంట్రాక్టు పనులని మీ వాళ్లు మెయిన్ కాంట్రాక్టర్లు చేయాలి. క్యాటగిరి 1 కాంట్రాక్టరు వున్నాడు. నేను అడుగుతున్నాను, రాజ శేఖర రెడ్డి గారిని, ఈ రోజు క్యాటగిరి 1 కాంట్రాక్టర్ల విషయంలో నేను అడిగేది, 50 శాతం వాళ్లే చేయాలి. 50 శాతం ఎవరు చేయడం లేదు. అన్ని కూడా సబ్ కాంట్రాక్టర్లకు ఇచ్చారు. సబ్ కాంట్రాక్టర్లు పని చేసే పరిస్థితి వస్తా వుంది. ఈ విధంగా మొత్తం ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడం కరెక్టా? అధ్యక్షా, మీరే చెప్పాల్సిన అవసరం వుంది. నేను ఎవరి పేర్లు చెప్ప లేదండీ.

(అంతరాయం)

ఉ.10.30

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు అవిశ్వాస తీర్మానం ఇచ్చారు. వారికి సభలో మాట్లాడే స్వేచ్ఛ ఉంది. మాకు దానిపై ఎటువంటి అభ్యంతరం లేదు. కానీ, మా అభ్యర్థన ఏమిటంటే, సభలో ఉన్న చాలామంది సభ్యుల మీద వారు ఆరోపణలు చేస్తున్నారు. గంట క్రితం మీరు సభలో ఒక రూలింగ్ ఇచ్చారు. సభలో ఉన్న సభ్యుల మీద మాట్లాడేటప్పుడు నోటీసు ఇవ్వాలని రామకృష్ణుడు గారు కూడా చెప్పారు. వారు సభలో మాట్లాడుతూ, దాదాపు 10, 15 మంది ఎమ్ఎల్ఏలపై ఆరోపణలు చేశారు. వారిచే ఆరోపణలు మోపబడిన సభ్యులందరికి ముందుగా నోటీసు ఇచ్చారా, ఇవ్వలేదా అని మీ ద్వారా ప్రతిపక్షనాయకులను అడుగుతున్నాను . ఈ విషయంపై తమరు క్లారిఫై చేయాలి.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, రఘువీరారెడ్డిగారు చెప్పినట్లుగా మేము ఎవరి పేర్లూ చెప్పలేదు. కానీ, వారందరూ కూడా ఉలికి పడుతున్నారు. మా లీడర్ గారు చాలా సుస్పష్టంగా చెప్పారు. అవినీతిని ఎండకట్టాలనే ఉద్దేశ్యంతో మేము నో కాన్ఫిడెన్స్ మోషన్ ఇచ్చాము. మమూలుగా జరిగే డిబేట్‌లో నోటీసులు ఇవ్వడం బాగానే ఉంటుంది. తమరు ఆదేశిస్తే, మేము తప్పకుండా నోటీసులు ఇస్తాము. ప్రభుత్వ సొమ్మును, ప్రజల సొమ్మును వారు ఎలా వృధా చేస్తున్నారు, అందులో ఎవరి పార్టిసిపేషన్ ఉందో తెలియజేయడం గురించే మేము నో కాన్ఫిడెన్స్ మోషన్ ఇచ్చాము. నో కాన్ఫిడెన్స్ మోషన్లో, నోటీసులు ఇచ్చుకొనే సాంప్రదాయం సభలో ఉంటే మేము తప్పకుండా నోటీసులు ఇస్తాము.

మిస్టర్ స్పీకర్: రామకృష్ణుడు గారూ, the point here is you have given a 'No Confidence Motion'. On 'No Confidence Motion', Government will reply. కానీ, వ్యక్తిగతంగా సభ్యులపైన if any allegation is made on those Members, వారికి కూడా దానిని డిఫెన్ చేసుకొనే అవకాశం ఇవ్వాలి. If you want to name anybody, if you want to allege or if you want to frame any charge against any Hon'ble Member, then the rules are very clear that notice has to be given. మీరు ఆరోపించిన తర్వాత, గౌరవ సభ్యులు ఆ ఆరోపణపై రిప్లై ఇచ్చే అవకాశం వారికి కల్పించాలి. అందుకే సభ

ప్రారంభంలోనే నేను ఆ విషయాన్ని స్పష్టంగా చెప్పాను. జనరల్ బై నేచర్ ఉంటే సభాపతిగా నేను ఇక్కడ కూర్చొని ఉన్నాను కాబట్టి I can let it go. But, when specifically a Member's name is mentioned, or Constituency of a particular Member is mentioned, it clearly implies on that Member. అటువంటప్పుడు ఖచ్చితంగా నోటీసు ఇవ్వవలసి ఉంటుంది.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, తమరి ఆదేశాలను మేము తప్పకుండా పాటిస్తాము. నోటీసు కూడా ఇస్తాము. అవినీతి ఆరోపణలను జనరల్‌గా చెప్పాము. మేము ఎవరి పేర్లూ స్పెసిఫిక్‌గా చెప్పలేదు. స్పెసిఫిక్‌గా చెప్పే సందర్భం కూడా వస్తుంది. ఆ లోపుగానే మేము నోటీసులు కూడా ఇస్తాము.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, రామకృష్ణుడు గారు మాట్లాడుతూ తాము స్పెసిఫిక్‌గా ఎవరి పేర్లూ చెప్పలేదంటున్నారు. వారు చెప్పింది కరెక్ట్ కాదు. నియోజకవర్గాలకు ఇద్దరు ఎమ్ఎల్ఏలు ఉండరు. వారి దగ్గర సరైన సమాచారం ఉంటే నోటీసులు ఇవ్వమనండి. ఎమ్ఎల్ఏలకు కూడా వారి ఆరోపణలపై నిజా నిజాలు చెప్పుకునే అవకాశం ఇద్దాము. అంతేకానీ, ప్రజాప్రతినిధులుగా ఉన్న వారిపై ఇటువంటి ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదని నా భావన. ప్రధాన ప్రతిపక్షంలో ఉన్న సభ్యులకు మాట్లాడే హక్కు ఉంది. ఒక నియోజకవర్గమునకు ఇద్దరు ఎమ్ఎల్ఏలు ఉండరు కదా, పర్టిక్యులర్‌గా నోటీసులు ఇచ్చి వారిని ధైర్యంగా చెప్పమనండి.

శ్రీ ఎన్ కిరణ్ కుమార్ రెడ్డిః అధ్యక్షా, వారు నో కాన్ఫిడెంట్ మోషన్ కూడా చాలా సత్యదూరమైనదిగా ఇచ్చారు. The House expresses no confidence in the Council of Ministers. వారు ఇచ్చిన నోటీసు ఇంతే. సబ్జెక్ట్‌పైన, కరప్షన్ పైన వారు నోటీసు ఇవ్వలేదు. Rule 320 according to new Book, it is very clear that no allegation of a defamatory or incrimintory nature shall be made by a member against any person unless the member has given intimation to the Speaker and also to the Minister concerned: provided that the Speaker may at any time prohibit any member from making such allegation if he is of the opinion that such allegation is derogatory to the dignity of the House or that no public interest is served by making such allegation. వారు నోటీసు ఇవ్వడంలో మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. నోటీసులో ఒక సభ్యునిపై ఆరోపణ చేసినప్పుడు రుజువులు కూడా ఇవ్వవలసి ఉంటుంది. ఆరోపణలు ఉన్న సభ్యులకు, వారి ఆరోపణలపై సమాధానం చెప్పడానికి అవకాశం ఇవ్వాలి. ఆరోపణలు ఉన్న సభ్యులకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వకపోతే వారిపై ఉన్న ఆరోపణలను రికార్డ్స్ నుండి తొలగించాలి.

శ్రీ ఆనం రామ నారాయణరెడ్డిః అధ్యక్షా, గౌరవ ప్రతపక్షనాయకుల ఉపన్యాసం ఉదయం 8.30 నిముషములకు ప్రారంభమై మధ్యాహ్నం రెండు గంటల వ్యవధిలో ముగిసింది. వారు అధికారులపై ఆరోపణలు చేస్తున్నప్పుడు, నోటీసులు ఇవ్వాలని తమరు, మా పక్షం నుండి లెజిస్లేటివ్ శాఖా మంత్రిగారూ, చీఫ్‌విప్ గారూ రూల్స్ కోట్ చేసి మరీ చెప్పడం జరిగింది. గౌరవ ప్రతపక్ష నాయకులు, వారు మాట్లాడే ధోరణిలో, స్వీపింగ్ రిమార్క్స్ చేయడం సరైన విధానం కాదు. సోమశీల ప్రాజెక్టుకు సంబంధించి ఆనం సోదరులు పెద్ద కాంట్రాక్టర్లుగా దోచుకుంటున్నారు అని వారు అన్నారు. 1999 నుంచి ప్రతిపక్షంలో నేను, మా సోదరుడు వివేకానంద రెడ్డి ఇద్దరం శాసనసభ్యులుగా ఉన్నప్పటి నుండీ సభ్యులందరూ కూడా ఆనం సోదరులు అని పిలవడం జరిగింది. ఈ రోజు మేము అధికార పక్షంలోకి వచ్చాక, ఎన్నోసార్లు ప్రశ్నలు వచ్చినప్పుడు, మీరు

అక్కడి నుండి శాసనసభాపతిగా పిలిచినప్పుడు, నేను మంత్రి పదవిలో లేనప్పుడు, మేము అడగవలసిన ప్రశ్నలు వస్తే, ఆనం సోదరులలో ఎవరో ఒకరు ప్రశ్నలు అడగండి అని తమరు అనేవారు. సోమశిల ప్రాజెక్టు నిర్మాణంలో ఆనం సోదరులు కాంట్రాక్టర్లు అని ప్రతిపక్షనాయకులు మాట్లాడుతుంటే నాకు అర్థం కావడం లేదు. సోమశిల ప్రాజెక్టులోనే కాదు, ఈ రాష్ట్రంలో కాని, ఈ భారతదేశంలో కానీ ఏ సందర్భంలో అయినా మేము కాంట్రాక్టర్లుగా నమోదు కాబడినా, లేక ఏ సంస్థలో అయినా మేము సబ్ కాంట్రాక్టర్లుగా చేసి ఉన్నా, అటువంటి రుజువులను వారు నిరూపిస్తే వారు ఏ శిక్ష వేసినా, దానికి నేను సిద్ధంగా ఉన్నాను. లేకపోతే ఆయన భేషరతుగా ఈ సభలో నాకు క్షమాపణ చెప్పాలి. అంతేగాక సభలో ఆరోపణను, గౌరవప్రదంగా విత్‌డ్రా చేసుకోవాలి. వారు మాపై చేసిన ఆరోపణలపై సమాధానం చెప్పడానికి తమరు మాకు అవకాశం ఇవ్వాలి. వారు సరైన రుజువులు చూపకపోతే, ఈ రోజు ఆయన చేసిన ఆరోపణలపై క్షమాపణ చెప్పకపోయినా, విత్‌డ్రా చేసుకోకపోయినా, దీని మీద పరువు నష్టం దావా వేయడానికి కూడా వెనకాడనని ఈ సందర్భంగా తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, తమరు చెప్పిన ప్రకారంగా మేము నోటీసులు ఇస్తాము. నోటీసులు ఇచ్చిన తర్వాత, మా ఉపన్యాసం అయిన తర్వాత వారికి సమయం ఇవ్వండి. మాకు అభ్యంతరం లేదు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఉ.10.40

(అధికార మరియు తెలుగుదేశం పార్టీ సభ్యుల మధ్య వివాద)

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, వాళ్లకు తప్పకుండా అవకాశం ఇవ్వండి. మీరు నోటీసు ఇవ్వమన్నారు కాబట్టి మేము ఎవరెవరి పేర్ల మీద నోటీసు ఇవ్వాలో ఇస్తాము. అయితే మా లీడర్‌గారి స్పీచ్ అయిన తర్వాత పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చేందుకు మీరు వారికి అవకాశం ఇవ్వండి. రెండవది, కిరణ్‌కుమార్‌రెడ్డిగారు చెప్పారు. నో కాన్ఫిడెన్స్ మోషన్ ఇచ్చినపుడు, గత చరిత్ర చూసినట్లయితే, ఒక లైన్ ఎక్స్‌ప్రెషన్ మాత్రమే ఉంటుంది నోటీసులో. అందులో గ్రౌండ్స్ ఇవ్వవలసిన అవసరం లేదని కౌల్ అండ్ షక్దర్ పుస్తకం క్లియర్‌గా చెపుతోంది. అంచేత నో ట్రస్ట్ మోషన్ అంటే, ..... నో ట్రస్టు మోషన్ ........ అన్నప్పుడు ఏమిటంటే, అందులో అన్ని ఇష్యూస్ వస్తాయి. కాబట్టి నోటీసును వక్రీకరించవలసిన అవసరం లేదు. గ్రౌండ్స్ ఇవ్వాల్సిన అవసరం లేదు. ఇవ్వాలని కూడా ఎక్కడా చెప్పడం లేదు. ఏ గవర్నమెంట్ ఉన్నా One line expression మాత్రమే ఇవ్వడం జరుగుతుంది. మూడవది వచ్చేటప్పటికీ, నోటీసులు ఇస్తున్నాము, అన్నీ మాట్లాడుతాము. అయితే వాళ్లకు అవకాశం ఇవ్వాలనుకుంటే, మా లీడర్‌గారి స్పీచ్ అయిన తర్వాత వారికి ఇవ్వండి, మళ్లీ దాని మీద మేము మాట్లాడుతాము....

(శ్రీ ఎన్.దివాకర్‌రావు, శ్రీ జె.కృష్ణారావు, శ్రీ ఆనం రామనారాయణరెడ్డి, శ్రీ వై.కిష్టారెడ్డిల నుండి అంతరాయం కొనసాగింపు)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, విషయం స్పష్టమైంది. సభలో ఉన్న గౌరవనీయ సభ్యుల్ని కంట్రాక్టర్లు అని అంటూ వారి హయాంలో జరిగిందని అన్న మాట సబబు కాదు. నోటీసు ఇచ్చి చేయాలన్న దానికి రామకృష్ణుడుగారు కూడా అంగీకరించారు. సంతోషం. కాని ఇప్పుడు చంద్రబాబునాయుడుగారు చేసిన ప్రసంగంలో ఏయే పేర్లు అయితే వచ్చాయో, వాటన్నింటిని కూడా విత్‌డ్రా చేయాలి. లేకపోతే మీరు రికార్డుల నుండి తొలగించవలసిన అవసరం ఉంది. వారికి హుందాగా ఉండాలంటే, వారి కోలీగే నోటీసు ఇవ్వవలసిన అవసరం

ఉంది, ఇక పైన ఇస్తామన్నాడు. ఇకపైన ఇవ్వడం కాదు, ఇప్పుడు ఆరోపణలు చేసిన మంత్రుల పేర్లు ఏవయితే ఉన్నాయో వాటన్నంటిని దయచేసి వారు హుందాగా విత్‌డ్రా చేసుకుని, మళ్లీ నోటీసు ఇచ్చి మాట్లాడమనండి. అంతేగాని, అవి అట్లాగే రికార్డుల్లో ఉండటానికి మాత్రం వీల్లేదు అధ్యక్షా.

శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డి : అధ్యక్షా, నాకు ఒక్క నిమిషం ఇవ్వండి.

శ్రీ జె. కృష్ణారావు : సార్ నాకు అవకాశం ఇవ్వాలి..

మిస్టర్ స్పీకర్ : వారిది పూర్తయ్యాక. First let him complete.

(శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి నుండి అంతరాయం)

మీరు కూర్చోండి. దానిపైన నేను చెపుతాను.

శ్రీ పై. రామకృష్ణుడు : అధ్యక్షా, నేను రెండు చెప్పాను. దాన్ని లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్‌గారు వక్రీకరించకూడదు. మొట్టమొదటగా నేను చెప్పింది ఇది No Trust Motion అని. ఈ నోటీసు కింద కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ గురించి కాని, ఈ యొక్క గవర్నమెంట్ ప్రవర్తన మీద గాని, గవర్నమెంట్ యొక్క కార్యక్రమాల గురించి కాని అన్నీ కూడా అవినీతితో సహా మాట్లాడుతాము అని మేము చాలా సుస్పష్టంగా మొదట్లోనే చెప్పాము. తర్వాత, మీరు నోటీసు ఇవ్వాలని రేయిజ్ చేస్తే, మీ ఆదేశం ప్రకారం తర్వాత కావాలంటే నోటీసు కూడా పంపిస్తామని చెప్పడం జరిగింది. మేము అనుకున్నది, No Trust Motion ఇచ్చినపుడు, నోటీసు ఇవ్వక్కర్లేదని......

(అంతరాయం)

అధ్యక్షా, నాకు రూల్ 320 గురించి తెలుసు. మేము మాట్లాడిన తర్వాత, కావాలంటే వారిని మాట్లాడమనండి. అధ్యక్షా, నేను చెప్పేటప్పుడు చాలా క్లియర్‌గా చెప్పాను. No Trust Motion లో ఇవ్వవలసిన అవసరం లేదని మేము భావించాము. ఇంతకు ముందు అటువంటిది లేదు. అయితే మీరు డైరక్షన్ ఇచ్చారు కాబట్టి మేం తప్పకుండా ఇస్తాము. నోటీసు ఇచ్చిన తర్వాత తప్పకుండా వాళ్లకు అవకాశం ఇవ్వండి. అంతేగాని మేం మాట్లాడిన దాన్ని విత్‌డ్రా చేసుకోవలసిన అవసరం లేదు. మా లీడర్ ఏ విధంగా తప్పు మాట్లాడలేదు. కావాలంటే, మా లీడర్‌గారి స్పీచ్ అయిన తర్వాత personal explanation కింద వారిని మాట్లాడమనండి, మాకెటువంటి అభ్యంతరం లేదు.

(అధికార పక్ష సభ్యుల నుండి తిరిగి అంతరాయం కొనసాగింపు)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, మొదట్లోనే ఇటువంటి సందర్భం వచ్చినపుడు తమరు చెప్పారు ఎవరి పేరు అయినా మెన్షన్ చేయాలనుకుంటే నోటీసు ఇచ్చి చేయాలని రూలింగ్ ఇచ్చారు. మేము కూడా అభ్యంతరం పెట్టడం లేదు. తమరి రూలింగ్ తర్వాత కూడా మాట్లాడారు. ఒకటి. రెండవది, వారికి ఇచ్చిన అమూల్యమైన సమయం వృథా చేయడం కంటే, హుందాగా , ఎస్... నేను విత్‌డ్రా చేసుకుంటున్నాను ఆ పేర్లు అని చెప్పితే సరిపోతుంది. కావాలంటే, మరలా నోటీసు ఇచ్చి వారు చేయవచ్చు. ఎవరు వద్దన్నారు? అంతేగాని, రామకృ ష్ణుడుగారూ, వారికి సహాయం చేస్తున్నట్లుగా చేస్తూ, టైమ్ అంతా వృథా కానీయబోకండి. ఎందుకు? మీరే

చెప్పారు, నోటీసు ఇవ్వవలసి వస్తే, ఇస్తామన్నారు. మరో పక్క మేము అక్కర్లేదనుకున్నామంటున్నారు. ఎట్లా రామకృష్ణుడుగారు ఇది? మీరు అనుకోవడం, నేను అనుకోవడం కాదు కదా ! మనకు ఉన్న నిబంధనలు ఏం చెపుతున్నాయి అనేది కూడా చూడాలి కదా ! మీరు అంత కాలం అక్కడ (స్పీకర్ స్థానంలో) కూర్చొని ఎన్నో రూలింగులు ఇచ్చారే, ఎన్నో భాష్యాలు చెప్పారే. అవన్నీ మరచిపోతే ఎలాగండీ? సింపుల్ . వారు విత్‌డ్రా చేసుకుంటే హుందాగా ఉంటుంది. లేకపోతే, మీరు రికార్డుల నుండి ఎక్స్‌పంజ్ చేయండి. అంతేకాకుండా, మిగిలిన వారిని కూడా ఎట్లా కంట్రోల్ చేస్తారో మీరే ఆలోచించండి.

(శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి , శ్రీ ఎన్. దివాకర్‌రావు తదితరుల నుండి అంతరాయం కొనసాగింపు)

MR. SPEAKER: Now, let me set the records straight once and for all.

శ్రీ ఎన్. దివాకర్‌రావు : సార్, నాకు అవకాశం ఇవ్వాలి

శ్రీ వై. కిష్టారెడ్డి : సార్, నాకూ అవకాశం ఇవ్వాలి.

(తెలుగుదేశం పార్టీ , కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : మీరంతా కూర్చోండి. Let me set the records straight. దివాకర్‌రావు మీరు కూర్చోండి. After that you will be given an opportunity.

(ఈ దశలో ఎన్. దివాకర్‌రావు వెల్ దగ్గరకు వచ్చి తెలుగుదేశం పార్టీ సభ్యులతో వాగ్వివాదానికి దిగారు. అదే సమయంలో తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు కూడా లేచి వాదించసాగారు)

దివాకర్‌రావుగారూ మీరు కూర్చోండి.

(ఈ దశలో జె.కృష్ణారావు కూడా అంతరాయం కల్గించసాగారు)

శ్రీ ఇ. దయాకర్‌రావు : (జూపల్లి కృష్ణారావునుద్దేశించి ) నువ్వు తిన్నదంతా కక్కిస్తాము...

శ్రీ జె. కృష్ణారావు : ఆ బుద్ధులు మీకు ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్ : కృష్ణారావుగారు దయచేసి మీరు ఒక్క నిమిషం కూర్చోండి. You have to sit down. The Motion is on no confidence against the Government and Council of Ministers. On this, debate has been allowed. ఈ డిబేట్‌లో ఏయే పొలిటికల్ పార్టీలకు ఎంతెంత సమయం ఇస్తున్నది నేను అనౌన్స్ చేశాను. అందులోనే రిప్లయ్స్ కూడా ఉంటాయని చెప్పాను. చెప్పిన తర్వాత while debate is continuing, I have made very specific observations from the Chair saying that if you have any personal allegations, notices have to be given, because, though it is a No Confidence Motion, it does not give an absolute right to single out Members and allege against them without proper notice and that the Members in the House whoever have been named and against whom allegations have been made have definitely an inherent right to protect themselves

డా.ఎన్. జనార్దన రెడ్డి : మాకు కూడా అవకాశం ఇవ్వాలి....

(INTERRUPTIONS)

(తమకు కూడా అవకాశం ఇవ్వాలంటూ శ్రీ జె.కృష్ణారావు, శ్రీ వై.కిష్టారెడ్డి తదితరుల నుండి అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, మేము నో కాన్ఫిడెన్స్ మోషన్ ఇచ్చాము. I am not mentioning any name. మీరు చెప్పినట్లుగా, కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ మీద నో కాన్ఫిడెన్స్ మోషన్ ఇచ్చాము. ఆ విధంగా I have every right to mention his name. అవిశ్వాస తీర్మానం వాళ్ల మీద పెట్టినపుడు, వారు చెప్పుకుంటారు కాబట్టి మాకు ఆ రైట్ ఉంది. కాబట్టి ఒక్క ముఖ్యమంత్రి పైనే కాదు, మేము అందరు మినిస్టర్స్ మీద నోటీసు ఇచ్చాము.

(అధికారపక్ష సభ్యుల నుండి ఇంకా అంతరాయం కొనసాగింపు)

శ్రీ కె. రోశయ్య : సార్, ఒక్క మాట. ప్రతిపక్ష నాయకుడి స్థాయిలో ఉన్న చంద్రబాబునాయుడుగారు కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేరుకు బదులు జి. వెంకట రెడ్డి అనగానే, జి. వెంకట రెడ్డి వెంటనే లేచి ఆయన అభ్యంతరం పెట్టాడు. ఆనం బ్రదర్స్ అంటే, రామనారాయణ రెడ్డి మంత్రివర్గంలో ఉన్నాడు.

ఉ. 10 . 50

కొల్లాపూర్ ఎంఎల్ఏ ఆయన లేడు కదా సార్, ఈ చర్చ హుందాగా జరగాలి . ప్రజానీకం అంతా వెయిట్ చేస్తున్నారు . మీరు ఏమేమో మాట్లాడుతారు, ఎంతలోతుగా ఈ ప్రభుత్వం కూరుకుపోయిందో మీరు మాట్లాడుతారు అనుకున్నారు . అదేమీ మాట్లాడకపోగా, సభను ఇట్లా చేస్తే బాగుండదు, మీరు డిగ్నిఫైడ్గా బిహేవ్ చేయండి . మీరు చెప్పేమాట ఖచ్చితంగా చెప్పండి . అంతేగానీ నేను అనుకున్నాను అంటే ఎట్లా ? ఎవరిపేరు బడితే వారి పేరు పెడితే సరిపోతుందా ? మెంబర్లు పేరు పెట్టి మంత్రుల పేరు పెట్టామని అంటారా ?

( పాలకపక్షం నుండి అంతరాయం )

MR.SPEAKER: I have made the stand very clear. Any allegation made from any side without proper notice will not go on record. Please sit down. Yes, Chandrababu Naidu Garu.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు ః రోశయ్యగారూ, మీరు చెప్పింది, స్పీకరుగారు రూలింగ్ ఇచ్చినా మాట్లాడుతున్నారు . మీరే చెప్పండి .

శ్రీ కె . రోశయ్య ః మీరు కరక్టు చేసుకుంటే ఇదంతా లేదు . మీరు మౌనంగా కూర్చుని మిగిలిన వాళ్లను మాట్లాడమంటే వాళ్లు సమర్థించడానికి ప్రయత్నం చేస్తే మరొకరు, ఇంకొకరు మాట్లాడవలసి వస్తుంది . ఎవరి పేర్లయితే మీరు మెన్షన్ చేశారో వాళ్లలో ఒక రకమైన ఆవేశం ఉంటుంది . బాధ ఉంటుంది . అది ............

శ్రీ ఇ. దయాకర రావు ః తిన్నారా లేదా ?

( పాలకపక్షం నుండి అంతరాయం )

శ్రీ కె . రోశయ్య : మీరు ప్రతిపక్ష నాయకుడికి మద్దతు ఇచ్చేవాళ్ళు కాదు . ఆయనను బురదలోకి దించేదానికి తప్ప . సార్, నేను చంద్రబాబు నాయుడుగారికి ఒకటే చెబుతున్నాను . మీరు దయచేసి హుందాగా ప్రవర్తించండి . దయచేసి ఆలోచించండి . మీరు విత్‌డ్రా చేసుకుంటే మర్యాదగా ఉంటుంది . అలాగే ప్రతిమాటకు ఎదురు మాట అనవలసి వస్తుంది . ఇది మంచిది కాదు . మీరు అన్నీ తెలిసివారు నేను అనుకున్నాను అంటే ఎట్లా ? మంత్రులు వేరు, శాసనసభ్యులు వేరు . ఎంతమంది శాసనసభ్యుల పేర్లు మీరు చెప్పారు ? ఇది సబబు కాదు .

శ్రీ వై . రామకృష్ణుడు : అధ్యక్షా, వారు చెప్పినా, మేము చెప్పినా మీరు రూలింగ్ ఇచ్చారు . Without notice, any allegation will not go on record. మీ రూలింగ్‌కు మేము కట్టుబడి ఉన్నాము . వారు కూడా కట్టుబడి ఉండాలి కదా ? అందుచేత మాట్లాడనివ్వండి . ఫర్‌దర్‌గా మేము ఎలిగేషన్ చేస్తే నోటీసు ఇష్యూ చేస్తాము . Once a ruling has been given by the Speaker, it cannot be questioned or denied by anyone. మీరు ఇచ్చిన రూలింగ్‌కు మేము కట్టుబడి ఉంటున్నాము .

( సర్వశ్రీ ఆనం వివేకానంద రెడ్డి, వై కిష్టారెడ్డి, ఎన్ . దివాకర రావు, ఆనం రామనారాయణ రెడ్డి తమస్థానాలలో నిలబడి అభ్యంతరం చెప్పసాగారు )

MR.SPEAKER: I have already given him a chance to explain his stand on that.

శ్రీ ఎన్ . దివాకర రావు : స్పీకర్ సర్, మాకు అవకాశం ఇవ్వాలి .

MR.SPEAKER: He is clarifying the position now. మీరు కూర్చోండి . One minute. వివేకానంద రెడ్డిగారూ, కిష్టారెడ్డిగారూ, దివాకర రావుగారూ కూర్చోండి .

శ్రీ ఎన్ . దివాకర రావు : స్పీకర్ సర్, ఒక్క నిముషం నాకు అవకాశం ఇవ్వాలి . గౌరవ ప్రతిపక్ష నాయకులు అందరిమీద ఎలిగేషన్ చేసినట్లుగా ఎల్లంపల్లిమీద ఎలిగేషన్ చేయడం జరిగింది . రాష్ట్రప్రజలకు సమాచారం పోయింది . మధ్యన కామెంట్ చేయకండి ..

(INTERRUPTIONS FROM MEMBERS, TDP)

MR.SPEAKER: Something which has gone on record, he is just trying to set the record straight.

(INTERRUPTIONS)

It is not withdrawn. So, he has the option.

( పాలకపక్షం నుండి అంతరాయం )

శ్రీ ఎన్ . దివాకర రావు(లక్సెట్టిపేట) : స్పీకర్ సర్, వారు చెప్పినమాటలు ఈ శాసనసభకే కాకుండా, రాష్ట్ర ప్రజలకే కాకుండా, దేశవిదేశాలకు పోయిన సందర్భాన దానిని గురించి వివరించవలసిన

బాధ్యత మాకు ఉంటుంది. దయచేసి మాకు అవకాశం ఇవ్వండి. అది చక్కని సంప్రదాయం. కాబట్టి అవకాశం మాకు ఇవ్వాలని కోరుతున్నాను.

MR.SPEAKER: I will give you an opportunity.

శ్రీ ఎన్. దివాకర రావు : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు ఇరిగేషన్ విషయంలో మాట్లాడుతూ.

మిస్టర్ స్పీకర్ : స్పెసిఫిక్‌గా చెప్పండి.

శ్రీ ఎన్. దివాకర రావు : స్పెసిఫిక్‌గా అంటే కొన్ని విషయాలు చెప్పాలి కదా ?

మిస్టర్ స్పీకర్ : మీ ఇస్యూకు సంబంధించి చెప్పండి. పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ చెప్పండి.

శ్రీ ఎన్. దివాకర రావు : ఆనాడు వారు ఆంధ్రరాష్ట్రంలో ఒక్క ప్రాజెక్టు కట్టిన పాపాన పోలేదు.

మిస్టర్ స్పీకర్ : మీపైన ఆరోపణ వచ్చిన దానిపైన చెప్పండి.

శ్రీ ఎన్. దివాకర రావు : అధ్యక్షా ఎల్లంపల్లి కరీంనగర్ జిల్లాకు సంబంధించింది. రామగుండం మండలం ఎల్లంపల్లి గ్రామం ఇది ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలకు మధ్య గోదావరి నదిపైన ఆనకట్ట కట్టే కార్యక్రమం. కరీంనగర్ జిల్లాకు సంబంధించింది. అక్కడ ఏదైతే డ్యామ్ కడుతున్నారో దాని కాస్ట్ రు. 2300 కోట్లు అయినప్పటికీ ప్రాజెక్టు కాస్ట్ దాదాపు రు. 3900 కోట్లు. ఈ మధ్య దేవేందర్ గౌడ్‌గారు వాళ్లు వచ్చి చూశారు. డ్యామ్ పొజిషన్ చూచి ఒక్కమాట కూడా మాట్లాడలేదు. బ్రహ్మాండంగా కడుతున్నారు అనే మాట మాట్లాడారు. వేరే ముఖ్యమంత్రి వచ్చి చూచి దానిని వారు కూడా అభినందించడం జరిగింది. ప్రతిపక్షం నుండి సిపి ఐ నాయకులు వచ్చి చూచి అభినందించడం జరిగింది. నేను నమ్ముతున్న దేవుని సాక్షిగా, ఎల్లంపల్లి ప్రాజెక్టు విషయంలో నేను కాంట్రాక్టరుగా ఉంటే, నా కుటుంబసభ్యులు, నా అన్నదమ్ములకు ఇందులో ప్రమేయం ఉంటే ఏ శిక్షకయినా నేను సిద్ధంగా ఉన్నాను. తప్పుడు ఆరోపణలు చేసిన చంద్రబాబు నాయడుగారూ, నేను అనడంలేదు, ప్రజలు ఈ రకంగా అనుకుంటున్నారు. ఆనాడు మీకు రెండెకరాల భూమి ఉంటే ఈనాడు 8 వేల కోట్ల ఆస్థి ఏవిధంగా సంపాదించారు ?

( అంతరాయం )

MR.SPEAKER: Now, we will leave it here.

శ్రీ ఎన్. దివాకర రావు : చంద్రబాబు నాయుడుగారు క్షమాపణ చెప్పాలి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మీరు ఒక రూలింగ్ ఇచ్చారు. మీ రూలింగ్‌కు నేను ఎబైడ్ అవుతున్నాను. ఇప్పుడు ముఖ్యమంత్రిగారిని కోరేది, ఈ హౌస్‌లో ఎంఎల్ఏలు గానీ, ఎంపిలు గానీ, మంత్రులు గానీ ఎవరెవరు సబ్ కాంట్రాక్టర్లుగా చేస్తున్నారనేది తేలాలంటే హౌస్‌కమిటీ

వేయండి .   నేను ముందే చెప్పాను . రాష్ట్రం మొత్తంమీద  చూస్తే ఒక ఉదాహరణ ఇస్తాను .  దీపిక అనే ఒక కాంట్రాక్టరు officers responsible against whom action is proposed.....

(INTERRUPTIONS FROM TREASURY BENCHES)

I am telling you, they cannot pressurize me. మీరు  రూలింగ్ ఇచ్చారు .  దానికి ఎబైడ్ అయ్యాను ,  ఈ హౌస్‌ను కంట్రోల్ చేసే బాధ్యత మీది .  మీరు ఎన్నోసార్లు మేము మైక్ అడిగితే సస్పెండ్ చేసిన సందర్భం ఉంది .  వాళ్లంతా అడ్డం పడుతున్నారు. అది కూడా  అవిశ్వాస తీర్మానం పెట్టినదానిపైన చేస్తున్నారు. ఇది కూడా మాట్లాడలేమంటే ఇది కరక్టు కాదు .  నేను డాక్యుమెంట్ ఎవిడెన్స్‌తో చెబుతున్నాను .

ఉ. 11.00

MR.SPEAKER: I will not go into that. The House is in turmoil because of certain personal allegations made against the Members. I have given to one. There are about 4-5 Members against whom remarks have been made. If you withdraw it and give a notice, the matter will close. Otherwise, I have to allow them.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :  సర్, మీరు ఒక మాట చెప్పారు.  మీరు ముందరే ఒక రూలింగ్‌ను ఇచ్చారు.  రూలింగ్ ఇస్తూ ఏవైతే మాట్లాడారో అవన్నీ ఎక్స్‌పంజ్ చేస్తున్నానని చెప్పారు.  తరువాత ఇంకొక మాట కూడా చెప్పారు, నేను మాట్లాడిన తరువాత అవకాశం ఇస్తానని చెప్పారు.  మెంబర్లు దానికి అబైడ్ కావాలి. అంతే కాని, వారి ఇష్ట ప్రకారమే ఈ హౌజ్ జరగాలని అంటే చాలా కష్టం .  రోశయ్య గారిని చెప్పమనండి.  ఏమిటి అధ్యక్షా ఇది ?  వారి ఇష్ట ప్రకారమే జరగాలా ?

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

MR.SPEAKER: Now, all of you please sit down for a minute. I want everybody to please be seated.

( తిరిగి అంతరాయం )

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :  అధ్యక్షా, ఇక్కడ వున్న వారు ఎవరూ అమాయకులు కాదు.  వారు చేసిన, చేస్తున్న తప్పులను, వారు వయొలేట్ చేస్తున్న విషయాలను కప్పి పుచ్చుకోవడానికి, గొంతు పెంచి మాట్లాడితే సరిపోదు.  తమరు ఒక రూలింగ్ ఇచ్చారు.  ఎవరి మీద ఎలిగేషన్ చేసినప్పటికీ కూడా మాకు అభ్యంతరం లేదు. వారికి ఇచ్చిన 5 గంటలూ ప్రతిపక్ష నాయకులు ఒకరే మాట్లాడతారో, అందరూ మాట్లాడతారో మాకు సంబంధం లేదు, ఆ టైమ్‌లో వారి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుకోమనండి.  వారు మాట్లాడక ముందరే చెప్పారు.  వారు ఎలిగేషన్ చేసేటపుడు నోటీసు ఇవ్వడమే కాకుండా, చేసిన ఆరోపణకు ఎవిడెన్స్ కూడా ఇవ్వాలని మా కిరణ్‌కుమార్ రెడ్డి గారు చెప్పారు.  వారు ఎంఎల్‌ఎలు, మంత్రుల మీదా, బయట వ్యక్తుల మీదా అలిగేషన్స్ చేసారు.  మరి బయట వున్న వారు కూడా చెప్పుకోవాలి కదా.  అయినప్పటికీ దానిని ఏ విధంగా పరిష్కారం చేస్తారో చెప్పండి.

అయినప్పటికీ ప్రతిపక్ష నాయకులు స్వీపింగ్ రిమార్క్స్ ఆన్ మెనీ ఎంఎల్ఏస్ చేసారు.  మంత్రుల మీదా చేస్తున్నారు.  ఎలక్ట్రానిక్ మీడియాలో, లైవ్‌లో ఇది ప్రజలకు వెళ్లిపోయింది.  రామకృష్ణుడు గారు ఒక ఉచిత సలహా ఇచ్చారు.  మీరు ఎక్స్‌పంజ్ చేసారు కదా అన్నారు.  ఎక్స్‌పంజ్ చేసానని మీరూ అన్నారు.  అయినా

మీరు 3 సార్లు అవకాశం ఇచ్చారు. గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ, ఇంక నేను నోటీసు ఇచ్చి మాట్లాడతానని అన్నారు. సంతోషం . కాని, ఇప్పుడు నేను మాట్లాడింది విత్‌డ్రా చేసుకుంటానని చెబితే సరిపోయేది. కాని చేసుకోలేదు. పైగా దబాయిస్తున్నారు, నేను ఇచ్చిన నోటీసు అవిశ్వాస తీర్మానం మీదేనని.

అధ్యక్షా, గౌరవ సభ్యులు ఏమీ నామినేషన్ మీద రాలేదు. 3 లక్షల మంది ప్రజలు వున్న కాన్స్టిట్యుయెన్సీ నుంచి 1, 2, 3 సార్లు గెలిచి వచ్చారు. మరి వారి గౌరవానికి భంగం కలిగేటపుడు, వారు సభలోనే వున్నపుడు – సభలో లేని వారి పరిస్థితి వేరు కాని – వారికి అవకాశం ఇవ్వాలి. గౌరవ ప్రతిపక్ష నాయకులు గౌరవంగా విత్‌డ్రా చేసుకోవాలి, అది వారి విజ్ఞతకే వదిలివేద్దాం . కాని ఇటువైపు గౌరవ సభ్యులు పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకునేందుకు మాత్రం అవకాశం ఇవ్వాలి. ఎప్పుడు ఇస్తారు, ఎట్లా ఇస్తారనేది తమరి ఇష్టం .

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, వారికి పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వవద్దని మేము అనలేదు. మీరు రెండు విషయాలకు సంబంధించి ఇచ్చిన రూలింగ్‌పై మాకు అభ్యంతరం లేదు. ' ఇట్ విల్ నాట్ గో ఆన్ రికార్డ్స్ ' అన్నారు, ఒప్పుకున్నాము. వారికి పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇస్తామని అంటున్నారు, మేము దానికీ ఒప్పుకుంటున్నాము. రఘువీరా రెడ్డి గారు చెప్పిందీ ఒప్పుకుంటున్నాము. అయితే మా లీడర్ గారు మాట్లాడిన తరువాత వారికి చాన్స్ ఇవ్వండి. మీరు ఇచ్చిన రూలింగ్ కూడా అదే.

కాని అట్లా కాకుండా హౌజ్ ప్రొసీడింగ్స్‌కు ఈ విధంగా అడ్డం పడడం కరెక్ట్ కాదు. మీరు రూలింగ్ ఇచ్చిన తరువాత కూడా ఎవరైతే ఈ హౌజ్‌లో డిజార్డర్లీ బిహేవియర్ చేస్తున్నారో, వారి మీద చర్య తీసుకోవలసిన అవసరం వుంది.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, ఎలక్ట్రానిక్ మీడియా వున్న చట్ట సభలో తమరు ఒక రూలింగ్ ఇచ్చిన తరువాత, దానిని మేము ధిక్కరించడంలేదు, ఆమోదిస్తున్నామని అన్నారు, చాలా సంతోషం . కాని దేశమంతా చూస్తున్న వ్యూయర్స్‌కు వెళ్లిపోయింది. రూలింగ్‌ను ఆమోదిస్తున్నాను అనే ఒక్క మాట కాదు. దానికి గౌరవం ఇచ్చి, మీరు రూలింగ్ ఇచ్చారు కాబట్టి నేను విత్‌డ్రా చేసుకుంటానని చెప్పడం సరియైన పద్ధతి అవుతుంది. చేసిన తప్పును సరిదిద్దుకోవడం అవుతుంది. ఊరికే మాటలలో మేము ఒప్పుకున్నామని అనడం కరెక్ట్ కాదు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రత్యేకంగా వున్న ఈ తరుణంలో మీరు చెప్పిన దానిని మేము ఆనర్ చేసాము, మేము విత్‌డ్రా చేసుకుంటున్నాము అని వారు చెబితే సరిపోతుంది కాని అట్లా కాకుండా ప్రొసీడ్ అయిపోతూ మీ రూలింగ్‌ను మేము ఎదిరించలేదు, ఆమోదించామని అంటే, స్పీకర్ రూలింగ్‌ను ప్రశ్నించే అధికారం ఎవరికీ లేదు. Ruling is final. నేను మాట్లాడుతూ వుంటే ఆచరణలో పొరపాటైంది అని చెప్పవచ్చు. పొరపాటని కాకపోయినా yes, I am withdrawing my comments made on the Members అని చెప్పమనండి.

MR.SPEAKER: Yes, we will leave it here.

శ్రీ జె. కృష్ణారావు (కొల్లాపూర్): అధ్యక్షా, మనమందరమూ రాజకీయాలలో వున్నాము. పుట్టుకతోనే మనం రాజకీం,లలోకి రాలేదు. చచ్చిపోయేటపుడు కూడా మనం రాజకీయాలలోకి పోము. గెలుపు ఓటములు అనేవి ప్రజల చేతులలో వుంటాయి. వాస్తవాన్ని ప్రక్కన పెట్టి కేవలం రాజకీయాల కోసం, గెలుపు కోసం లేనిపోని

నిందలు ఆరోపించడం ఎంతవరకూ సమంజసం ? కొల్లాపురంలో సబ్ కాంట్రాక్ట్ గురించి చెప్పారు. నేను ఇండిపెండెంట్‌గా 2 సార్లు గెలవడం జరిగింది. గతంలో కాని, నేడు కాని, రేపు కాని, ఏనాడు కూడా ఎటువంటి తప్పుడు వ్యవహారాలకు కాని ప్రలోభాలకు కాని పోలేదు. ఇక్కడ ఏదైతే మాటలు మాట్లాడారో, వారు సబ్ కాంట్రాక్ట్‌లు చేస్తున్నారు. గతంలో ఎవరు చేసారు, ఇప్పుడు ఎవరు చేస్తున్నారో ఒకసారి చూస్తే, మహబూబ్‌నగర్ జిల్లాలో ఆర్ అండ్ బి రోడ్ల మొత్తం కాంట్రాక్ట్ చేసిన ఒకే ఒక వ్యక్తి ఇక్కడ కూర్చున్న శాసన సభ్యుడి తమ్ముడు.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

MR.SPEAKER: Again, you are coming to the same thing now.

శ్రీ జె. కృష్ణారావు : 1999లో శాసన సభ్యుడిగా ఎన్నికైన తరువాత ఈనాటి వరకూ నియోజక వర్గంలో కాంట్రాక్టులు తీసుకోకపోవడమే కాదు, ఎవరి దగ్గరైనా ఒక్క నయాపైసా లంచం కాని, పర్సంటేజ్ కాని తీసుకున్నట్లు ప్రూవ్ చేసినా, లేక ప్రూవ్ చేయకపోయినా కనీసం నోటితో ఫలానా చోట ఫలానా తప్పు చేసానని చెప్పినా, నేను రాజీనామా చేసి వెళ్లిపోతాను.

ఇప్పుడు మాట్లాడిన వారికి కల్లు మామూళ్లలో పర్సంటేజ్‌లు, వారి కొడుకులు సబ్ కాంట్రాక్ట్‌లు, కాంట్రాక్టులు చేస్తారు. చేసేది వారు. చంద్రబాబు నాయుడు గారు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి కాని, ఏదో ఒక రకంగా నిందలు వేసి ఒక మనిషిని చంపిన దాని కంటే దారుణంగా క్యారక్టర్ అసాసినేషన్ చేయడం చాలా ఘోరమైనది, కాబట్టి వారు దానిని విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి (నెల్లూరు): అధ్యక్షా, నేను కాని, మా కుటుంబం కాని – మా మీద ఆనం సోదరులు అని అభియోగం చేసిన గౌరవ ప్రతిపక్ష నాయకులకు వున్న వయసు కంటే ఎక్కువ కాలం నుంచీ నా కుటుంబం రాజకీయాలలో వుంది. నా పెద్దలు కాని, నేను కాని సంపాదించుకున్న ఆస్థి ఒక్కటే, అది నిజాయితీతో రాజకీయాలు చేయడం తప్ప ఇంకొకటి కాదు.

ఉ.11,10

నేనుకానీ, నా సోదరుడైన మంత్రిగారుకానీ, మరొక ఇద్దరు సోదరులు మా కుటుంబంలో వారు ఈరాజకీయాలకు దూరంగా, స్థానిక రాజకీయాలలో ఉన్నారు. మా నలుగురిలో ఏ ఒక్కరయినా , కాంట్రాక్టర్ల లిస్ట్‌లో ఉన్నా, సబ్ కాంట్రాక్టర్ల లిస్ట్‌లో చూసినా,

( అంతరాయం )

ఆహా, ఓహో అని వారంటున్నారు. మా రాజకీయ కుటుంబ చరిత్ర ఇది. వారి మాదిరిగా కాదు.

( అంతరాయం )

నా డిమాండ్ అదే. మా పేర్లు కానీ, వారి లిస్ట్‌లో ఎక్కడయినా రిజిష్టర్ అయి ఉంటే, కాంట్రాక్టర్లుగా ఉంటే, ఒక టకారా మట్టి అయినా, మేము ఎత్తి ఉంటే మేము రాజీనామా చేయడానికి సిద్ధం.

( ట్రెజరీ బెంచీల నుండి చప్పట్లు )

ఈ దేశంలోనే కాదు. ఇతర దేశాలలో అయినా, నవ గ్రహాల్లో అయినా, ఇంక్లూడింగ్ దశమ గ్రహంలో అయినా సరే, ఎక్కడయినా ఉన్నట్లు చూపితే రాజీనామా చేస్తాను. నేను రాజీనామా చేస్తాను. రుజువు చేయకపోతే ప్రియతమ ప్రతిపక్ష నాయకులు ( చేతులు జోడిస్తూ ) రాజీనామా చేయాలని కోరుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి(నల్గొండ): ఈ రోజు, ప్రతిపక్ష నాయకులు మాట్లాడి మళ్లీ వెంటనే 10 నిమిషాల్లో నేను ఆ ఎం.ఎల్.ఏ., పేరు తీసుకోలేదని అన్నారు. పెద్ద అబద్ధాలకోరు ఈ ప్రతిపక్ష నాయకులు. మమ్ములను అగౌరవ పరచే విధంగా ఎటువంటి ఆధారాలు లేకుండా అన్నారు. నా కుటుంబం వారు గత 30 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పనులు చేస్తున్నారు. రాష్ట్రంలో తక్కువ. దేశంలో ఎక్కడెక్కడో మా సోదరులు చేస్తున్నారు. ఆ పెద్ద మనిషి ఏ బిజినెస్ చేశారని వేల కోట్లకు వచ్చారు. వారు,నేను రాజకీయాలలో లేక ముందు నా ఆస్తి, వారి ఆస్తి ఎంత? వారు రెండు ఎకరాల నుండి....

( అంతరాయం )

MR. SPEAKER : Now leave it here. No more on that. That's enough. Now I request the Members, please leave it here. If anybody is left over, ఎవరి పైన అయినా వ్యక్తిగతంగా వచ్చింది ఉంటే, నేను పరిశీలించి వారికి మైక్ ఇస్తాను. I will verify and give you the opportunity.

( సభ్యులు శ్రీ పై. కిష్టారెడ్డిగారు మైక్ ఇవ్వవలసిందిగా కోరుతూ, తమ సీటు నుండి లేచి ముందుకు రాసాగారు )

నేను ఏమి చెప్పాను? మీరు పోయి మీ సీట్లలో కూర్చోండి. Kista Reddy garu, I will allow you. You please go back to your seat. మీరు మీ సీటుకి వెళ్లండి. కిష్టారెడ్డిగారు కొంచెం సేపు అయిన తరువాత నేను మీకు అవకాశం ఇస్తాను. I am just going through the entire record. I will allow you. Please sit down. I will verify and allow. Kista Reddy garu, I know that you are emotionally upset. I will verify the record and allow you.

(INTERRUPTIONS)

O.K. What is your agitation?

శ్రీ పై. కిష్టారెడ్డి(కల్వకుర్తి): ప్రతిపక్ష నాయకులు చంద్రబాబునాయుడుగారు ఈ రోజు చేసిన అసత్య ఆరోపణల మీద నేను చాలా బాధపడుతున్నాను. మా కుటుంబం రాజకీయాలలో లేదు. నేను అనుకోకుండా రాజకీయాల్లోకి వచ్చాను. ప్రజా అభిమానంతో వార్డ్ మెంబర్‌గా, మేజర్ గ్రామ పంచాయితీలో రెండు సార్లు సర్పంచ్‌గా, మొదటి మండల పరిషత్ అధ్యక్షుడిగా, ఇండిపెండెంట్ శాసనసభ్యుడిగా, ఈ రోజు జిల్లాలో కాంగ్రెస్ శాసనసభ్యుడిగా అత్యధిక మెజారిటీతో గెలిచాను. రాజకీయాల్లోక్లి రాక ముందు నా కుటుంబ ఆస్తి ఎంత ఉంది, ఇప్పుడు నాకు ఎంత ఆస్తి ఎంత ఉందో పరిశీలన చేయించాలి. ఈనాడు మా కుటుంబానికి చరిత్ర ఉంది. నాకూ చరిత్ర ఉంది. వారు ఏదో అవినీతి ఆరోపణలు చేశారు. నాగం జనార్ధనరెడ్డిగారి మాటలు నమ్మి వాస్తవాలు తెలుసుకోక అసత్య ఆరోపణలు చేశారు. వాటిని ఉపసంహరించుకోవాలి. నేను మా కుటుంబంలో ఒక్కడినే రాజకీయాలలోకి వచ్చాను. ఎవరూ లేరు. 22,000 ఓట్ల మెజారిటీతో గెలిచాను. ఆయన 1300 ఓట్ల మెజారిటీతో గెలిచారు. నాపైన ఏదయినా అసత్య ఆరోపణలు చేస్తే నేను రాజీనామా చేయడానికి సిద్ధంగా

ఉన్నాను. ఉరి శిక్షకూ సిద్ధం అవుతాను. ఆయన సిద్ధమా? చేసిన అసత్య ఆరోపణలు ఉపసంహరించుకోవాలి, లేకుంటే క్షమాపణ చెప్పాలి, లేకుంటే నేను రాజీనామ చేస్తాను. నాగం జనార్ధనరెడ్డిగారిని చెప్పమనండి.

MR. SPEAKER : Now you have made your point. You please sit down.

డా. నాగం జనార్ధనరెడ్డిః అధ్యక్షా, తమరు రికార్డ్స్ పరిశీలించండి. కిష్టారెడ్డిగారి పేరు ఉందో లేదో చూడండి. గుమ్మడికాయ దొంగలు అంటే బుజాలు ఎందుకు తడుముకుంటున్నారో ఈ కాంగ్రెస్‌వారు నాకు అర్థం కావడం లేదు. నేను తమ ద్వారా ఒక్కటే అడుగుతున్నాను. రాజీనామలకు ఛాలెంజ్‌లు విసురుతున్నారు. మా జిల్లా శాసనసభ్యులను నేను ఒక్కటే అడుగుతున్నాను, ఈ మొత్తం శాసనసభలో ఈ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వారందరి మీద ఒకసారి హౌజ్‌కమిటి ని వేయమనండి. వేస్తే నేను నిరూపించడానికి సిద్ధంగా ఉన్నాము. ఖచ్చితంగా నేను సిద్ధంగా ఉన్నాను.

( అంతరాయం )

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిః సభలో సభ్యులకు అవకాశం ఇచ్చారు. సభలో లేని అధికారుల పేర్లు చెప్పారు. వాటిని రికార్డ్ నుండి తొలగించాలని కోరుతున్నాను.

MR.SPEAKER : If there are any issues on personal allegations, I will look into it and give you the opportunity. Now please be seated. That's enough.

(INTERRUPTIONS)

It's my appeal to all of you kindly be seated.

**ఉ.11.20**

శ్రీమతి కొండా సురేఖ(శ్యాంపేట)ః అధ్యక్షా, ఈ రోజు మంత్రివర్గం మీద అవిశ్వాస తీర్మానంపై వారు చర్చిస్తున్నారు. మంత్రుల్ని వదిలిపెట్టారు. ఎమ్ఎల్ఏల మీద పడ్డారు. అసలు మంత్రుల ముచ్చట తీయలేదు. మా పేర్ల మీద నోటీసులివ్వలేదు. ఎటువంటి ఎవిడెన్సులు లేకుండా ఎవరికైతే ప్రజల్లో బలం వుందో, జిల్లాలో మంచి పేరుందో వారి మీద ఏదో పద్ధతిలో బురద చల్లాలని మీ వెనక కూర్చున్న నాయకులు చెప్పిన మాటలు పట్టుకొని ఏ మాత్రం ఆధారాలు లేకుండా మాట్లాడుతూ ఆరోపణలు చేస్తున్నారు. ఆరోపణలు చేస్తున్నప్పుడు ఆధారాలతో నిరూపించలేకపోతే మీరు రాజీనామా చేయండి. నిరూపించగలిగితే నేను రాజీనామా చేస్తానని ఒక మహిళా శాసనసభ్యురాలిగా ఛాలెంజ్ చేస్తున్నాను.

(అంతరాయం )

నేను మొదటిసారి 569 ఓట్ల మెజారిటీతో గెలిచాను. రెండవ సారి 44 వేల ఓట్ల మెజారిటీతో గెలిచానంటే నాపై అవినీతి ఆరోపణలుంటే ప్రజలు అంత మెజారిటీతో ఎట్లా గెలిపిస్తారు? గత ప్రభుత్వంలో వేలకోట్ల రూపాయల ప్రపంచబ్యాంకు అప్పులు తె చ్చి....... (మైకు కట్ అయ్యింది)

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, సురేఖగారు చాలా చక్కగా చెప్పారు. తిన్నటువంటి మంత్రులను వదిలేస్తున్నారు. ఎం.ఎల్.ఏలను పట్టుకుంటున్నారని అన్నారు. తప్పకుండా మంత్రులను పట్టుకుంటాము. ఒక్కొక్కరి దగ్గరకు వస్తున్నాము. సురేఖ గారికి అంత కంగారు ఎందుకు? సురేఖ గారు చాలా చక్కటి సలహా ఇచ్చారు. ఆ ప్రకారంగానే చేస్తాము.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, మంత్రుల గురించి సురేఖ గారు అనని మాటలు అనిపిస్తున్నారు మన రామకృష్ణుడు గారు. ఆవిడకు మళ్లీ మాట్లాడే అవకాశమివ్వండి. ఆవిడ అనని మాటలు అన్నట్లుగా ప్రొజెక్ట్ చేసే ప్రయత్నం రామకృష్ణుడు గారు చేస్తున్నారు. ఆవిడ ఏమన్నదో చెప్పడానికి ఆవిడకు పూర్తిగా మాట్లాడడానికి అవకాశమివ్వండి. ఆవిడ పూర్తిగా మాట్లాడిన తరువాతనే ఇంకొకరికి మాట్లాడే అవకాశమివ్వండి.

శ్రీమతి కొండా సురేఖః అధ్యక్షా, నేను అన్న మాటలకు తప్పుడు అర్థం తీస్తున్నారు. వారు ఇచ్చిన అవిశ్వాస తీర్మానం మంత్రుల మీద ఇచ్చారు కాని అసలు మంత్రుల మీద మాట్లాడాల్సింది పోయి ఎమ్మెల్యేల మీద మాట్లాడుతున్నారు. అసలు మంత్రుల మీద మాట్లాడకుండా ఎమ్మెల్యేల మీద మాట్లాడుతున్నారు. ఎమ్మెల్యేల మీద నోటీసు ఇవ్వకుండా ఎట్లా మాట్లాడడానికి అవకాశముంటుందని నేను చెప్పాను. దాని మీద వారు తప్పుడు అర్థాలు తీస్తుంటే ఎవరేమీ చేయలేరు. కనీసం పార్లమెంటరీ రూల్స్ తెలియకుండా మాట్లాడుతున్నారు. ఒక స్పీకర్‌గా పనిచేసిన వ్యక్తి ఆవిధంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం?

MR.SPEAKER : No confidence is on the Government and not on the House అని కదా మీరు చెబుతున్నది?

శీమతి కె.సురేఖ: హౌస్ మీద అవిశ్వాస తీర్మానం అంటే అందరి మీద మా అందరి మీదా మాట్లాడాలి కదా అధ్యక్షా?

డా.వై.ఎస్ రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఎంత అన్యాయంగా మాట్లాడుతున్నారో రామకృష్ణుడు గారు. కొంచెమైనా ఆలోచన చేస్తున్నారా? ఆవిడ మాట్లాడినప్పుడు అవిడేమన్నా తిన్న మంత్రులు అన్నదా? కొంచెమైనా ఆలోచన చేస్తున్నారా రామకృష్ణుడుగారూ? ఇంత అన్యాయంగా లేనిది ఉన్నట్లు సృష్టించే ప్రయత్నాలు చేయకూడదండీ! మీరు అయిదు సంవత్సరాలు అక్కడ ఛైర్‌లో కూర్చున్నారు. మళ్లీ అయిదు సంవత్సరాలు ఇక్కడ రోశయ్య గారి ప్లేస్‌లో కూర్చున్నా రు. ఎట్లా మాట్లాడుతున్నారండీ ఇన్ని అన్యాయాలు?

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, నేను చెబుతున్న దానిలో ఏమి తప్పు లేదు. సురేఖ గారు మాట్లాడిన దాని మీదే నేను మాట్లాడాను. సురేఖ గారు ఏమన్నారో చూడండి. ఇక్కడున్న మినిస్టర్స్ మీద నో కాన్ఫిడెన్స్ మోషన్ ఇచ్చారన్నారు.ఆ కాంటెక్స్ట్‌లో తీసుకోవాలి. ఎం.ఎల్.ఏల మీద ఎందుకు మాట్లాడుతున్నారు, మంత్రుల మీద మాట్లాడండి అనే రీతిలో మాట్లాడితే దానిని మేం కాని, ప్రజలు కాని ఏమంటారు? దీనిని జస్టిఫై చెయ్యడానికి ముఖ్యమంత్రి గారు లేవడం ఏమిటి? మేమిచ్చింది నో కాన్ఫిడెన్స్ మోషన్ ఆన్‌ది కౌన్సిల్ అఫ్‌మినిస్టర్స్, దాంట్లో క్లియర్‌గా ఉంది. దాని మీద ఆవిడ ఆ కాంటెక్స్ట్‌లోమాట్లాడుతూ మేమేమి చేశాము, మంత్రుల మీద మాట్లాడమని చెప్పారు. అదే నేను చెప్పాను. అంతకంటే ఎక్కువ ఏమీ చెప్పలేదు.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఇంత పవిత్రమైన శాసనసభలో బాధ్యత కలిగిన రామకృష్ణుడు గారు లేచి మాట్లాడుతూ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టింది మంత్రి వర్గం మీద కాబట్టి మీరు మంత్రుల మీద మాట్లాడండి.

అంతేకాని మాకు నోటీసు ఇవ్వకుండా శాసనసభ్యుల మీద ఎట్లా మాట్లాడతారని సురేఖ గారంటే, రామకృష్ణుడు గారు చాలా తెలివి గలవారు కాబట్టి ఆవిడ అనని మాటలకు "తింటున్న మంత్రులు" అనే మాట యాడ్ చేసి మాట్లాడారు. అధ్యక్షా, మీరు రికార్డ్స్ తిరగేయండి. ఆవిడ అనని మాటను అన్నట్లుగా ట్విస్ట్ చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. ఒకవేళ ఆయన ఆ మాట అనకపోతే నేను ఇప్పుడే క్యాబినెట్‌నుండి రిజైన్ చేసి వెళ్లిపోతాను. ఆవిడ ఇక్కడ ప్రజంట్‌గా వున్నారు. ప్రజలంతా చూస్తున్నారు. మంత్రుల మీద పెట్టుకోండి మా మీద పెట్టుకోవటానికి నోటీసు లేకుండా ఎట్లా వీలవుతుందని అంటే "తిన్నమంత్రులు" అనేమాట ఆవిడ అందని యనమల రామకృష్ణుడు గారు చెబుతున్నారు.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, రోశయ్య గారికి అంత కోపం ఉండకూడదు. అంతేకాకుండా నేను ఇదేమీ సీరియస్‌గా చెప్ప లేదు.రోశయ్య గారికి ఎందుకంత కోపం అధ్యక్షా? నేను "తిన్న" అనే పదం వాడలేదు. ఇప్పుడు సందర్భం ఏమిటి అధ్యక్షా? ఇప్పుడు హౌస్‌లో వున్న కొంతమంది ఎమ్మెల్యేల మీద అలిగేషన్స్ చేశారనే దానిపైన పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇస్తున్నారు. ఇదే కాంటెక్స్ట్‌లో ఆవిడ లేచి ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకుంటే మీరెందుకు భయపడుతున్నారు? మంత్రుల మీద ఇచ్చారు కాబట్టి మంత్రుల మీద మాట్లాడండి అంటే ఏమి అర్థం చేసుకుంటాము అధ్యక్షా? దానికి రోశయ్య గారు ఉద్రేకపడాల్సిన అవసరం ఏముంది? ప్రజలు ఎట్లా అర్థం చేసుకుంటారు? కావాలంటే రికార్డ్స్‌లో చూడండి. నేనేమి మాట్లాడానో, ఆవిడేమి మాట్లాడిందో, రోశయ్య గారు ఏమి మాట్లాడారో? "తిన్న" అనే పదం నేనెక్కడ మాట్లాడాను అధ్యక్షా? "తిన్న" అనేపదం నేను ఎక్కడా వాడ లేదు. "తిన్న" అనే పదం మళ్లీ మళ్లీ రోశయ్య గారే మాట్లాడుతున్నారు.

శ్రీ కె. రోశయ్య: సార్, తమరికి ఒకటి అపీల్ చేస్తున్నాను. నేను మాట్లాడిన మాటలో తప్పుంటే, వారు మాట్లాడని మాటలు మాట్లాడినట్లుగా నేను చెప్పి వుంటే నా అంతట నేను శిక్ష వేసుకోవటమే కాకుండా మీరు కూడా పనిష్ చేయవచ్చు. నేను రిజైన్ చేస్తాను. ఈ హౌస్‌ను ఇప్పుడు ఒక పదినిమిషాలు అడ్జర్న్ చెయ్యండి. నేను మాట్లాడిన మాటలు ఏమిటి? ఆయన మాట్లాడిన మాటలు ఏమిటి? వెరిఫై చేయండి. సార్, మంత్రుల గురించి మాట్లాడొచ్చు. ఇంకా మంచీ చెడ్డా, ల్యాప్సెస్ వంటి వాటి గురించి చర్చించొచ్చు. కాని అనని మాటలు యాడ్ చేసి ఆ మాటలు నేను మాట్లాడలేదంటే ఎట్లా అధ్యక్షా? వారు ఆ మాటలు అనకపోతే I said I will resign to this Cabinet, to the Membership of the Legislative Assembly and get out. అన్ని మాటలు మాట్లాడుతూ నేనేదో లైటర్‌వీన్‌లో అన్నాను, అంత సీరియస్‌గా ఎందుకు తీసుకుంటారు రోశయ్య గారూ అంటే సీరియస్‌గా తీసుకునే స్వభావం కొందరికి వుంటుంది. మీరు అన్న పదాలు మామూలుగా మీరు చెప్పిన మాటలే అంటే అది పద్ధతి కాదు. మీరు చదువుకున్నవారు. బాధ్యత కలిగిన వారు. అన్ని పదవులు నిర్వహించిన వారు. మంత్రులపైన అవినీతి ఆరోపణలుంటే చెప్పండి. అట్లాగే మా సభ్యురాలు చెప్పిన మాటలు ఏమిటో అవి మాత్రమే చెప్పండి. అంతేకాని మళ్లీ కొత్తపదాల్ని జొప్పించి మాట్లాడడం సరియైన పద్ధతి కాదు.
ఉ.11.30

Let me set the record straight, for the kind understanding of the Hon'ble Members, we are discussing on the motion of no confidence. పై మీరు మాట్లాడే సమయంలో it is against the Government which you have moved the no confidence motion. During the course of the discussion any personal allegations have to be made, whether against the Minister or any Member, if it is a personal allegation notice has to be given. Otherwise, it will not go on record. Allegations against persons who are not in this House, who are not Members of this House, and who are not in a position to

defend themselves cannot be made and if any such things are being made they will be expunged from the record.

SRI PONNALA LAKSHMAIAH : Then, what is the punishment for violating the rules?

శ్రీ యన్ . చంద్రబాబు నాయుడు : గంట పదిహేను నిముషాలు పోయింది అధ్యక్షా .

MR. SPEAKER: Now, I have a suggestion. You know already we have lost 1 hour 15 minutes. Let us get down the tempers. కొంచెం తగ్గించుకుందాం. What is my suggestion is Babu garu, I have read in the Newspapers ఈ మధ్యన మీరు హర్యానాలో హిందీలో మాట్లాడారని, why do't you make.... తోడీ దేర్ కె లియే ఆప్ హిందీ మె బాత్ కరియే, షురూ కరియే తోడా హిందీ మె .

(సభలో నవ్వులు)

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మొత్తం రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారు. వాళ్లందరికీ హిందీ రాదు. తెలుగులో మాట్లాడకపోతే వాళ్లు అపార్థం చేసుకుంటారు. ఇది ఆంధ్రప్రదేశ్ శాసనసభ, తెలుగు మనందరికీ మాతృ భాష. అయితే కాంగ్రెస్ పార్టీకి దీనిపై పెద్దగా ఇంట్రస్ట్ లేదనుకోండి. తెలుగుకు ప్రాచీనభాష హోదా ను సంపాదించలేకపోయారు. మాపార్టీ పేరు తెలుగుదేశం పార్టీ, నేను తప్పకుండా తెలుగులోనే మాట్లాడతాను సార్.

ఇంతకు ముందు మాట్లాడిన దానికి continuity గా, ఏవైతే కేటగిరీ-1 కాంట్రాక్ట్స్ వున్నాయో, వాటికి ప్రీ క్వాలిఫికేషన్ పెట్టడం, ఇష్టానుసారంగా ఐబియం చేయడం, ఎస్కలేషన్ ఇవ్వడం, తప్పులు చేసిన వారిని కనీసం ఖండించకుండా పోవడం, ఈవిధంగా చాలా జరిగాయి. ఒక ఉదాహరణ చెబుతున్నాను. దీపిక అనే ఒక కంపెనీ మీద మా వాళ్లు కంప్లెయింట్ ఇచ్చిన తర్వాత వెరిఫై చేశారు. కల్వకుర్తి లిఫ్ట్-3 లో accorded permission for sub contracting during execution in violation of Clause 1.11.10 and 3.7 of tender document and G.O.Ms.No.94, dated 1-7-2003. ఈ విధంగా చాలా స్పష్టంగా టెండర్ వయెలేట్ చేశారు. సబ్‌కాంట్రాక్ట్‌కు ఇచ్చారని చాలా స్పష్టంగా ఫిర్యాదు చేసిన తర్వాత కూడా ఇదే కాంట్రాక్టర్‌కు రు. 700 కోట్లు అదనంగా ఇవ్వడానికి ఈరోజు ప్రభుత్వం ఫైలు మూవ్ చేసి అంతా రెడీగా పెట్టారు. ఈ వర్క్స్ చూసిన వాళ్లందరూ బాధ పడుతున్నారు. ప్రజలు ఎంత బాధ పడుతున్నారో ఆలోచించాలి. తోటపల్లి ప్రాజెక్టు పనులు జరుగుతుంటే స్పిల్ వే కొట్టుక పోయింది. వంశధార కాల్వకు గండ్లు పడి రూ. 120 కోట్లు రైతులు నష్టపోయారు. జంఝావతి రబ్బరు డ్యామును ముఖ్యమంత్రిగారు ఇనాగురేట్ చేసి హెలికాప్టర్ ఎక్కారు, వెంటనే రబ్బరు డ్యాము కొట్టుకపోయింది. విశాఖపట్నం జిల్లాలో తాండవ నదిపై నిర్మిస్తున్న రెండు ఆనకట్టల గోడలన్నీ కూలిపోయాయి. గురు రాఘవేంద్ర ప్రాజెక్టులో రిజర్వాయర్ పది మీటర్ల వరకు గండిపడింది. హంద్రీ-నీవా సుజల స్రవంతి లో చేసిన కాలువలు, వంతెనలకు చాలా చోట్ల బ్రీచెస్ వచ్చిన పరిస్థితి వుంది. తెలుగుగంగ కాల్వపై 44 చోట్ల గండ్లు పడ్డాయి. పులిచింతల ప్రాజెక్టులో కాఫర్ డ్యాము కొట్టుకపోయింది. పెద్ద వాగుపై నిర్మిస్తున్న జగన్నాథపూర్ ప్రాజెక్టు డయాఫ్రం కొట్టుకపోయింది. గుండ్లకమ్మ ప్రాజెక్టుకు గండి పడింది. మొన్న ఈ ఫోటోలన్నీ ఎగ్జిబిషన్‌లో మేము పెట్టాం . నేను అడుగుతున్నాను ఈ ప్రభుత్వాన్ని . మీరు ఒరిజినల్‌గా చెప్పింది, మొత్తం రాష్ట్రంలో 26 ప్రాజెక్టులకు రూ. 46 వేల కోట్లవుతుందని

ముందు చెప్పారు. అయితే 2007 సంవత్సరానికి వచ్చేసరికి రూ. 58325 కోట్లని చెప్పారు. 2008-09కి రూ. 95402 కోట్లని చెబుతున్నారు. ప్రధాన మంత్రికి మీరు చెప్పిన దాని ప్రకారం, ఎస్కలేషన్ క్లాజు అంతా చూస్తే, ఒక లక్షా ముప్పై వేల కోట్ల రూపాయలు అవుతోంది. మళ్లీ కొత్తగా పిలుస్తున్నారు, అది ఇంకా పెరిగే అవకాశం వుంది. నేను అడుగుతున్నాను, ఇన్ని ఎగ్జాంపుల్స్ ఇచ్చిన తర్వాత, ఇంత దారుణంగా కాంట్రాక్టర్స్ దోచుకుంటుంటే ప్రభుత్వం ఏమి చేస్తోందని అడుగుతున్నాను. మీకు లాలూచీ లేకపోతే ఎందుకు ఇది జరుగుతుందని అడుగుతున్నాను. ఈరోజు మీరు ఒకసారి చూస్తే, ఇది లక్షా ముప్పై వేల కోట్ల రూపాయలు అయినప్పుడు కనీసం 40 నుంచి 50 శాతం అందులో ఎక్సెస్ కోట్ చేశారనే విషయం చాలా స్పష్టంగా అర్ధమవుతోంది. అంటే రూ. 60వేల కోట్లనుంచి రూ. 70 వేల కోట్లను అదనంగా మీరు కాంట్రాక్టర్లకు దోచిపెడుతున్నారు. ఇది వాస్తవం . ఇప్పుడు ఇంత మంది బాధపడుతున్నారు, ప్రజలు ఎంత బాధ పడుతున్నారనే విషయాన్ని ఆలోచించాలి. రూ. 46వేల కోట్లు వున్నది లక్షా ముప్పై వేల కోట్ల రూపాయలు అయింది. నేను ఎవరి పేర్లూ చెప్పలేదు, నియోజకవర్గం పేర్లు చెబితేనే రియాక్ట్ అయ్యారు, పేర్లు చెప్పని వారు కూడా రియాక్ట్ అయ్యారు. గుమ్మడి కాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్లుగా వాళ్ల మనస్సులో అవే కనిపిస్తాయి. నేను అడుగుతున్నాను, ఒక జుడీషియల్ ఎంక్వైరీ వేయండి, లేకపోతే ఒక హౌస్ కమిటీ వేయండి . ఈరోజు ఎవరెవరు కాంట్రాక్టులను సబ్ కాంట్రాక్టులకు ఇచ్చారో, ఏఏ కాంట్రాక్టర్లు కండిషన్స్‌ను వాయిలేట్ చేశారో అవన్నీ కూడా ఎస్టాబ్లిష్ చేయవలసిన అవసరం వుంది. ధైర్యం వుంటే ముఖ్యమంత్రిగారూ, ఏఏ కాంట్రాక్టర్లు సబ్ కాంట్రాక్టులకు ఇచ్చారో, ఎవరెవరు రూల్స్ వయొలేట్ చేశారో, అదే విధంగా మీ ఎమ్మెల్యేలు, యంపిలు, మంత్రులలో ఎవరెవరు బినామీ పేర్లతో ఇందులో ఇన్వాల్వ్ అయ్యారో మేము ఎస్టాబ్లిష్ చేస్తాం, ఒక జుడీషియల్ ఎంక్వైరీ వేయాలని మేము ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం . ధైర్యం వుంటే వేయండి. ప్రాజెక్టులకు రూ. 46వేల కోట్లు అవుతుందని చెబితే, ఈనాడు అది లక్షా ముప్పై వేల కోట్లయింది. ఈవిధంగా ఇష్టానుసారంగా జరుగుతుంటే మేము గమ్మున వుండాలా? ఈ విషయాన్ని మీరు ఆలోచించవలసిన అవసరం వుంది. ఈ పనుల వల్ల రైతులకు ఇంతవరకు లాభం కలుగలేదు. మీ మంత్రులూ, మీ వాళ్లే మాట్లాడారు, ఇది ధన యజ్ఞమని. మీ వాళ్లే చాలా స్పష్టంగా చెప్పే పరిస్థితి వచ్చింది. ఇది జలయజ్ఞం కాదు, ధనయజ్ఞమని . ఇందులో సియం గారి వాటా మూడు శాతం అని, ఇంకా చాలా మంది ఇన్వాల్వ్ అయ్యారని, రాష్ట్రం నుంచి 15 శాతం కలెక్ట్ చేసి ఢిల్లీకి పంపుతున్నారని మీ యంపీ నే చెప్పే పరిస్థితి వచ్చింది. ఇంకొక వైపు మీ ఎమ్మెల్యే ఉప్పునూతల దేవాదులకు పోయినపుడు, అక్కడ లోపాలున్నాయని చెప్పే పరిస్థితి వచ్చింది. చాలా దారుణంగా, నాశిరకంగా పనులు జరుగుతున్నాయి. మొన్న పడిన వర్షాలకు కొట్టుకపోయిన పరిస్థితి వుంది. భవిష్యత్తులో ఇంకా చాలా ప్రమాదకరంగా ఉంటుంది. మీరు చేస్తున్న పనుల వల్ల కాంట్రాక్టర్లు బాగుపడ్డారు. నాకు కాంట్రాక్టర్ల మీద కోపం లేదు. కానీ ఏవిధంగా జరిగింది, మీ జల యజ్ఞం ఎవరికి ఉపయోగపడిందో ఐదు ఉదాహరణలు చెబుతున్నాను. 2004, జనవరిలో నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ యొక్క మొత్తం మార్కెట్ కేపిటలైజేషన్ రూ. 1880 కోట్లుంటే, అది ఈరోజు 8171 కోట్లు అయింది. రోశయ్యగారు వాళ్లను కోటీశ్వరులను చేస్తున్నారు, వేల కోట్లు వస్తోంది, ఒకసారి చూడండి. మైటాస్‌కు అప్పటికి ఏమీ లేదు, ఇప్పటి వరకు దాని మార్కెట్ కేపిటలైజేషన్ రూ. 5347 కోట్లు . అలాగే హిందుస్తాన్ కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్‌కు రూ. 2883 కోట్లుంటే, ఇప్పుడు రూ. 6222 కోట్లు . ఐవిఆర్‌సి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ కు రూ. 1900 కోట్లుంటే, ఈరోజు రూ. 7215 కోట్లుంది. ఈ నాలుగు కంపెనీలను చూస్తే, సుమారు రూ. 15వేల కోట్ల నుంచి రు. 20 వేల కోట్ల వరకు వాటి మార్కెట్ కేపిటలైజేషన్ పెరిగింది. మీర అర్థం చేసుకోవాలి. మీరు పెట్టిన సిద్ధాంతాలు, పాలసీల వల్ల వీళ్లు పూర్తిగా పనులు చేయకుండా సబ్‌కాంట్రాక్టర్లను పెట్టారు, సబ్‌కాంట్రాక్టర్లు మళ్లీ సబ్‌కాంట్రాక్టర్లను పెట్టుకుని, ఈరోజు సియం పేషీని ఆసరాగా పెట్టుకుని మొత్తం కాంట్రాక్టర్లే డిసైడ్

చేసే పరిస్థితికి వచ్చింది. ఇది నేను చెప్పడం కాదు, ఈరోజు సిఏజి చెప్పింది, విజిలెన్స్ చెప్పింది, సాక్ష్యాధారాలతో చెప్పాం . కాంట్రాక్టర్లు బాగు పడ్డారు, రాష్ట్రం నష్టపోయింది. ప్రజలపై ట్యాక్సులు పడ్డాయి, ఇవన్నీ వాస్తవాలని తెలియజేసుకుంటున్నాను. మరొకసారి డిమాండ్ చేస్తున్నాం, జుడీషియల్ ఎంక్వైరీ వేయండి, సిట్టింగ్ జడ్జితో ఎంక్వైరీ చేయించండి, ప్రూవ్ చేయడానికి మేము సిద్ధంగా వున్నాం . ఈరోజు ల్యాండ్స్ విషయం దారుణంగా వుంది.

(ఈదశలో మంత్రి బొత్సా సత్యనారాయణ గారు తనకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని లేచి అడిగారు.)

Sir, I am not yielding.

ఉ. 11.40

అధ్యక్షా, మేము అవిశ్వాస తీర్మానం పెట్టాము. ఈ ప్రభుత్వం ల్యాండ్స్ విషయంలో ఎంత ఇదిగా తయారయ్యిందో చెబుతాను. పేద వాళ్ల ల్యాండ్స్‌ను ఇష్టనుసారం పెద్ద వాళ్లకు ధారాదత్తం చేస్తున్నారు. కొన్ని భూములను ఆ విధంగా అలాట్ చెయ్యడం జరిగింది. కొన్ని భూములను కబ్జా చేశారు. హైదరాబాదు, విశాఖపట్నం, తిరుపతిలలో అన్ని భూములు అన్యాక్రాంతం అయ్యాయి. ఎండోమెంట్ ల్యాండ్స్, వక్ఫ్ ప్రాపర్టీస్, చర్చి ప్రాపర్టీలు పూర్తిగా పోయే పరిస్థితి ఉంది. ఈ భూములనేవి రాష్ట్రం యొక్క సంపద. ఇది ప్రజలకు చెందవలసిన సంపద. అలాంటి భూములను ఇష్టనుసారం దోచిపెడుతున్నారు. ఇటీవల జస్టిస్ సుదర్శన్‌రెడ్డి గారు చాలా స్పష్టంగా మాట్లాడారు. " సమాజ విస్తృత ప్రయోజనాల కోసం, రాజ్యానికి చెందిన ఆస్తులను కాపాడడానికి ప్రభుత్వం ట్రస్టీగా వ్యవహరిస్తుంది, రాజ్యాంగ ల క్ష్యాలను సాధించడంలో న్యాయవాదుల పాత్ర, బాధ్యత గురించి మాట్లాడేటప్పుడు, ఏవైతే భూములు ప్రభుత్వం ఇచ్చిందో ..... దేశంలో అంతరాలు పెరుగుతున్నాయి, ఈ విధంగా ల్యాండ్స్ ఇస్తున్నారు, ఇది పూర్తిగా రాజ్యాంగ ఉల్లంఘన " అని వారు చాలా స్పష్టంగా చెప్పారు. భూములన్నీ ఎవరికీ ఇచ్చారు? ఎంత దారుణంగా ఇచ్చారో!

అధ్యక్షా, మొత్తం 154 కంపెనీలకు 60,291 ఎకరాల భూమిని ఇచ్చారు. ఈ భూముల విలువ 81,326 కోట్లరూపాయలు. వాళ్లకు అనుచితంగా ఈ భూములను ఇచ్చారు. నేను డేటా అంతా కలెక్ట్ చేసాను. ఆ కంపెనీ పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ నా, ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీనా, వాళ్ల అనుభవం ఏమిటి, ఎంప్లాయ్‌మెంట్ క్రియేట్ చేస్తున్నారా అనే విషయాలు కలెక్ట్ చేసాను. కొన్ని విషయాలను చూసి షాక్ తిన్నాను. మంత్రులు చెప్పాలి. బ్రహ్మణి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కంపెనీ 12.8.1999న రిజిస్టర్ అయ్యింది. ఆ రోజు ఆ కంపెనీ వారు ఆథరైజ్డ్ క్యాపిటల్‌గా 5 లక్షల రూపాయలు పెట్టారు. 28.2.2002 నాడు ఈ కంపెనీ ఆథరైజ్డ్ క్యాపిటల్‌ని పెంచారు. పెయిడ్ అప్ క్యాపిటల్ లక్ష రూపాయలు. 2005-06 ఆర్థిక సంవత్సరం లాభం 22 వేల రూపాయలు. 2006-07 లో ఈ కంపెనీకి 25 లక్షల రూపాయలు లాభం వచ్చింది. అలాంటి ఆర్థిక స్తోమత లేని కంపెనీకి, ఆషామాషీగా తీసుకున్న కంపెనీకి 250 ఎకరాలు ఎస్.ఇ.జెడ్ కోసం ఇచ్చారు. నా దగ్గర అన్ని డీటెయిల్స్ ఉన్నాయి. కంపెనీ ఎప్పుడు వచ్చింది, వాళ్ల ఆర్థిక సామర్థ్యం ఏమిటి, వాళ్ల ఆథరైజ్డ్ క్యాపిటల్ ఏమిటో అన్నీ చూసాను. సుమారు 250 ఎకరాలు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ దగ్గర, ఎకరానికి సుమారు 10 కోట్ల రూపాయలు వేసుకున్నా 2500 కోట్ల రూపాయల విలువ చేసే ఆస్తిని అనామక కంపెనీకి దోచిపెట్టారంటే ఇందులో మీకు వాటా లేదా అని అడుగుతున్నాను. ఇది మీ బినామి కంపెనీ అవునా కాదా మీరే చెప్పాలి.

అధ్యక్షా, థర్మల్ పవర్ కార్పొరేషన్ అఫ్ ఇండియా లిమిటెడ్. ఈ కంపెనీ 8.1.2008లో హైదరాబాద్‌లో పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా రిజిస్టర్ అయ్యింది. ఈ కంపెనీ వారు అయిదు కోట్లరూపాయల ఆథరైజ్డ్ క్యాపిటల్,

అయిదు లక్షల రూపాయల పెయిడ్ అప్ క్యాపిటల్‌ని పెట్టారు. ఈ కంపెనీకి 1200 ఎకరాల భూమిని ఇచ్చారు. కనీసం 250 కోట్ల రూపాయల విలువ చేసే ఆస్తిని వీళ్లకు అప్పజెప్పారు. 20వతేదీ అంటే, మంగళవారం నాడు రిజిస్టర్డ్ కంపెనీగా సర్టిఫికేట్ పొందారు. ప్రాధమిక సమాచారం చూడకుండా ఇచ్చారు. కేంద్రమంత్రికి సంబంధించిన కంపెనీ కాబట్టి 1200 ఎకరాలు థర్మల్ విద్యుత్ కేంద్రానికి ఇచ్చారు. మచిలీపట్నం దగ్గర వీరికి భూమిని ఇప్పించారు. ఇది అధికార దుర్వినియోగం కాదా? ఏ విధంగా వీరికి ఇప్పించారని అడుగుతున్నాను. ఎంత దారుణంగా ఇచ్చారో? యూనైటెడ్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీ 2.4.1993 లో డిల్లీలో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా రిజిస్టర్ అయ్యింది. ఈ కంపెనీ వారు పది లక్షల రూపాయలు ఆథరైజ్డ్ క్యాపిటల్‌గా పే చేశారు. 200 రూపాయలు పెయిడ్ అప్ క్యాపిటల్‌ను పే చేశారు. విశాఖపట్నంలో 1750 ఎకరాల భూమిని వీరికి ఇచ్చారు. ఎకరం 20 లక్షల రూపాయల చొప్పున ఇచ్చారు. మామూలుగా మూడు కోట్లరూపాయలుంటుంది. ఆ విధంగా చూస్తే అయిదు వేల కోట్ల రూపాయల విలువ గల ఆస్తిని యునైటెడ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి ఇచ్చారు. డిల్లీలో మీ కాంగ్రెస్ నాయకులు చెప్పారనే ఉద్దేశ్యంతో పూర్తిగా ఈ భూమిని వారికి దోచిపెట్టారు. హిందూ ప్రాజెక్ట్ లిమిటెడ్ 7.12.2007లో రిజిస్టర్ అయ్యింది. 5 లక్షల రూపాయలు ఆథరైజ్డ్ క్యాపిటల్, అయిదు లక్షలం రూపాయల పెయిడ్ అప్ క్యాపిటల్ పే చేశారు. వీళ్లకు 350 ఎకరాల భూమినిచ్చారు. నేను వెళ్లి చూసాను. రోశయ్య గారు! మీరేమో డబ్బులు లేవని అంటారు. కూకట్‌పల్లిలో హౌసింగ్ బోర్డ్ ల్యాండ్ ఎకరం, కోటి యాభై లక్షల రూపాయలకు ఇచ్చారు. పక్క స్థలాలను ఆక్షన్ వేశారు, 22 కోట్ల యాభై లక్షల రూపాయలకు ఇచ్చారు. వాళ్లు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్ కడుతున్నారు, రియల్ ఎస్టేట్ బిజినెస్ చేస్తున్నారు. వీళ్లు రియల్ ఎస్టేట్ బిజినెస్ చేస్తున్నారు. ఒక కంపెనీకి సుమారు అయిదు వేల కోట్లరూపాయల విలువ చేసే ఆస్తులను మీరు అప్పజెప్పడం జరిగింది. ప్రజల సంపదను కాపాడాలనుకున్నప్పుడు మీరు ఏ విధంగా వారికి ఇచ్చారో చెప్పవలసిన అవసరం ఉంది. వాళ్లు ఒక్క పైసా ఇన్వెస్ట్‌మెంట్ పెట్టకుండా, బ్యాంకుల నుండి డబ్బు తీసుకున్నారు. వాళ్ల షేర్ వ్యాల్యూ 1200 రూపాయలకు పెరిగింది. అది కూడా not fixed company. ఈరోజు 2100 రూపాయలకు షేర్ అమ్ముకున్నారు. మీరిచ్చిన భూములతో కోటీశ్వరులు కావాలనుకుంటున్నారు. మార్కెట్ క్యాపిటలైజేషన్ చూస్తే, రాబోయే రోజులలో 15 వేల కోట్ల రూపాయలు అవుతుంది. 154 కంపెనీలు ఇదే పంథాలో ఉన్నాయి. మీరు ఈ కంపెనీలకు ఏ విధంగా ఇచ్చారో , ఎందుకు ఇచ్చారో చెప్పవలసిన అవసరం ఉంది. ఇంకొక పక్క SEZs. 68 SEZ ల కు పదిహేను వేల ఎకరాల భూమిని ఇచ్చారు. 25 వేల కోట్ల రూపాయలు అదనంగా ఇచ్చారు. ఒక పక్క 85 కోట్ల రూపాయలు 144 కంపెనీలకు ఇచ్చారు. , ఈ కంపెనీలకు 25 వేల కోట్ల రూపాయలు ఇచ్చారు. ఇప్పుడు ఇంకా బాగా పెరిగింది. ఎస్.ఇ.జెడ్ల చుట్టుపక్కల ఇంకా వ్యాల్యూ పెరిగి, ఈ ప్రాపర్టీలకు బాగా వ్యాల్యూ వచ్చింది. రాష్ట్రంలో మొత్తం 48 కాన్సెప్ట్ స్కూల్స్ పెట్టారు. వీటికి 650 ఎకరాల భూమిని ఇచ్చారు. రెండు వందల కోట్ల రూపాయల ఆస్తిని వీళ్లకు అప్పజెప్పడం జరిగింది. హైదరాబాదులో పుప్పాలగూడ కాందిసీకుల భూమి గురించి చెబుతాను. మీరు ఒక మోడ్ ఆఫ్ ఆపరేషన్ నేర్చుకున్నారు. డిస్‌ప్యూట్ ఉన్న భూమికి సంబంధించి ఎవరికైనా పట్టా ఇస్తే, అవసరమైతే కోర్టుకు వెళ్లి, కోర్టు ద్వారా తెచ్చుకోవాలని ఆలోచించారు. ఇదే హౌస్‌లో మనం డిస్కస్ చేసాము. వక్ఫ్ ప్రాపర్టీ విజయవాడలో ఉంది. దానిపైన పోరాటం చేసాము. మీరు క్యాన్సిల్ చేస్తామన్నారు. ఆ రోజు సి.యం గారి పేషీ ఇన్‌వాల్వ్ అయ్యింది. క్యాన్సిల్ చేసి కోర్టుకు వెళ్లారు. హైకోర్టు ఫేవర్‌గా జడ్జిమెంట్ ఇచ్చింది. డబ్బు కట్టి మిమ్మల్ని తీసుకోమన్నారు. కాని, మీరు మాత్రం తీసుకోకుండా అవతలి వారు సుప్రీంకోర్టుకు వెళ్లి స్టే తెచ్చేవరకు ఊరికే ఉండి, ఈ రోజు మాట్లాడుతున్నారు. దీనికంటే దారుణమైన కార్యక్రమం ఉందా అని ఆలోచించాలి. పది కోట్ల రూపాయల విలువ చేసే ఆస్తిని ల్యాంకో కంపెనీకి ఇచ్చారు. ఇక " కోకాపేట్‌లో భూముల కుంభకోణం''. అది పేద వాళ్లకు చెందవలసిన ఆస్తి. పేద వాళ్ల ఆస్తిని తీసుకొని మీరు ఆక్షన్ పెట్టారు. అర్బన్

డెవలప్‌మెంట్ అథారిటీ ఒక వ్యాపార సంస్థగా మారింది. పేద వాళ్లకు ఇళ్లు కట్టడంలేదు. ఇంకొక పక్క హౌసిరిగ్ బోర్డును దుర్వినియోగం చేస్తున్నారు. హౌసింగ్ బోర్డ్ భూములను మీరు అమ్మడానికి లేదు. తరతరాల నుండి ఈ భూములున్నాయి. ఆ రోజు నిజాం అమ్ముకొని ఉంటే, ఈ భూములన్నీ ఉండేవా అని మంత్రులని, ముఖ్యమంత్రిని అడుగుతున్నాను. బ్రిటీష్ వాళ్లు కూడా అమ్మలేదు. ఏ ప్రభుత్వం కూడా ధైర్యం చేసి భూములను దారాదత్తం చెయ్యలేదని, అమ్మలేదని, ల్యాండ్ గ్రాబింగ్ చెయ్యలేదని తెలియజేస్తున్నాను.
ఉ.11.50

అమీన్‌పూర్‌లో మీ పార్టీ శాసనసభ్యులు 50 ఎకరాలు కబ్జా చేశారు. గురుకుల్ ట్రస్ట్ భూమిని ముఖ్యమంత్రిగారి తమ్ముడు కబ్జాచేసి కమర్షియల్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తే, ఎందరు విమర్శించినా, ఆక్రోశించినా ఈ ముఖ్యమంత్రిగారు పట్టించుకోలేదు. ఆనాడు దాతలు ఎంతో నమ్మకంతో కొన్ని వందల ఎకరాల భూమిని ట్రస్టు ఏర్పాటు కొరకు అప్పగిస్తే ఆ భూమిని కూడా కబ్జా చేశారు. నగర శివార్లలోని భూములను మీపార్టీవారు ఎక్కడ చూసినా కబ్జా చేస్తున్నారు. పట్టణాల్లో భూ గరిష్ట పరిమితి చట్టానికి తూట్లు పొడిచి పదిహేను వందల రూపాయల లెక్కన వసూలు చేస్తున్నారు. ఫైలు వచ్చిన వెంటనే సంబంధీకులకు ఫోన్‌లు చేసి, పిలిచి, డబ్బులు వసూలు చేస్తున్నారు. అర్బన్ సీలింగ్‌లో పెద్దఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇలా జరగడం చాలా బాధాకరం.

ఔటర్ రింగ్ రోడ్డు గురించి చెప్పాల్సిన అవసరంలేదు. చాలా పెద్ద కుంభకోణం జరిగింది. అలైన్‌మెంట్ మార్చివేశారు. ఎక్కడ చూసినా, ఒకటి, రెండు కాదు, మొత్తం భూకుంభకోణాలు. నాదర్‌గుల్ లో 800 ఎకరాల ప్రభుత్వ భూమిని బ్యాంకులలో తాకట్టుపెట్టి డబ్బు తీసుకున్నారంటే ఈ ప్రభుత్వం ఎక్కడికి వెళుతుందో నాకు అర్థం కావడంలేదు. తిరుపతిలో హాథీరాంజీ మఠం భూములను కూడా దుర్వినియోగం చేస్తున్నారు. ఎక్కడైనా భూవివాదాలు ఉంటే మీ శాసనసభ్యులు వెళ్లి సెటిల్మెంట్లు చేస్తున్నారు. ఆ విషయాల గురించి, సాక్ష్యాలతో సహా ఎన్నో సార్లు చెప్పాం. కానీ వాటిని ఏమాత్రం ఈ ప్రభుత్వం పట్టించుకోలేదు.

ప్రస్తుత ముఖ్యమంత్రిగారు గతంలో అప్పటి ముఖ్యమంత్రికి 15.9.1994న ఒక లేఖ రాశారు. ఎమ్మెల్యేలకు ఇంటి స్థలాలు, వేతనాల పెంపు, కార్లు కొనుక్కోవడానికి రుణాలు, ఇలా రుణాలు మంజూరు చేస్తూ శాసనసభ్యులలో ఉన్న అసమ్మతిని చల్లార్చడానికి ప్రయత్నిస్తున్నారు. దీనివలన శాసనసభ్యులంటే ప్రజల్లో చులకన ఏర్పడుతుందనే విషయం ఆలోచించారా అని ఆనాటి ముఖ్యమంత్రికి ఒక లేఖ రాశారు. కానీ ముఖ్యమంత్రిగారూ, మీరు ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉండి శాసనసభ్యులు, పార్లమెంటుసభ్యులు 300 మందికి ఇంటి స్థలాలు ఇస్తున్నారు. కానీ హైదరాబాదులో పేదవాడికి ఇంటి స్థలం మంజూరు చేయడంలేదు. కానీ పేదవారికి గతంలో ఇచ్చిన భూములను లాక్కుంటున్నారు. ఢిల్లీకి చెందిన శ్రీ జైరాంరమేష్‌గారు మన రాష్ట్రంనుంచి రాజ్యసభకు ఎన్నికైతే ఆయనకు కూడా ఇంటి స్థలం ఇచ్చారు. హైదరాబాదులో ఇంటి స్థలాలున్న ఎంపీలకు, ఎమ్మెల్యేలకు అందరికీ ఇండ్ల స్థలాలిస్తున్నారు. కానీ ఆనాడు మీరు చేసింది ఏమిటి, ఇప్పుడు చేస్తున్నదేమిటి? అప్పుడు మీరు చెప్పిన మాట ఏమైనది? ఇప్పుడు మీరు చేసేదేమిటి? కొన్ని వేల కోట్ల రూపాయల విలువచేసే వేల ఎకరాల పేదల భూమిని, కోటీశ్వరులకు ఇస్తున్నారు. పరిశ్రమలకు ఎనభై ఆరు వేల కోట్ల రూపాయల విలువచేసే భూమిని ఇచ్చారు.

ఎస్ఈజెడ్‌లకోసం కొన్ని వేల ఎకరాలు కేటాయిస్తున్నారని ఈ మధ్య వార్తాపత్రికల్లో కూడా వస్తున్నది. ఐటీకోసం గతంలో నిర్మించిన భవనాల నుంచి అన్ని కంపెనీలు ఖాళీ చేసి మొత్తం ఈ ఎస్ఈజెడ్‌లకు ఇచ్చే పరిస్థితి వస్తున్నది. ఆ విధంగా వస్తే హైటెక్ సిటీలో మొత్తం జాగా ఖాళీ అయి, కట్టిన నిర్మాణం మొత్తం ఖాళీ అవుతుంది. ఐటీకోసం హైదరాబాదులో ఎస్ఈజెడ్ పెట్టలేదు. అయిన ఐటీ బ్రహ్మాండంగా అభివృద్ధి చెందింది. మీరు కావాలని ఒక పథకం ప్రకారం, కొందరు వ్యక్తులు లాభం పొందడంకోసం కొన్ని వేల ఎకరాల ప్రభుత్వ భూమిని మీరు అన్యాక్రాంతం చేస్తున్నారు. మొన్న ఈ సభలో కూడా పేదలకు ఇచ్చిన 31,366 ఎకరాల భూముల్ని వెనక్కు తీసుకోవడంకోసం బిల్లు పెట్టారు. పేదవారికి ఒక ఎకరా, అర్థ ఎకరా భూమి అసైన్ చేసి ఎందుకిచ్చారంటే వారు ఒకవేళ అమ్ముకున్నా, తిరిగి ఆ పేదవానికే ఆ భూమి రావాలని, లేకపోతే తిరిగి ఆ భూమని ప్రభుత్వం తీసుకొనే విధంగా నిబంధనలతో భూమిని ఇచ్చారు. ఆ లొసుగులను ఆధారం చేసుకొని పేదవారికి అసైన్ చేసిన భూముల్ని మీరు లాక్కుంటున్నారు.

అందుకే " సర్కారే పెద్ద భూకబ్జాదారు " అని హైకోర్టు జడ్జీలు వ్యాఖ్యానించే పరిస్థితి వచ్చింది. చాలా స్పష్టంగా చెప్పాలంటే భూములన్నీ పరాధీనమవుతున్నాయి. ప్రభుత్వమే పెద్ద భూకబ్జాదారుగా వ్యవహరిస్తున్నదని, ప్రభుత్వం చేపట్టే భూ కేటాయింపులన్నీ మేం కూడా గమనిస్తున్నామని హైకోర్టు వ్యాఖ్యానించే పరిస్థితి వచ్చింది. దానిపైన ఆర్థిక మంత్రి శ్రీ రోశయ్యగారు ఈ సభలో దానిపైన చర్చ తీసుకొస్తున్నారు. మీరు చేసిన పనులను ఎవరూ తప్పుపట్టకూడదా? మీకు అసెంబ్లీ అంటే లెక్క లేదు, ప్రతిపక్షాలు అంటే లెక్కలేదు, వార్తాపత్రికలు అంటే లెక్కలేదు, విజిలెన్స్ కమీషన్ అంటే లెక్కలేదు. ఇప్పుడు కోర్టులను కూడా తప్పు పట్టే పరిస్థితికి ఈ ప్రభుత్వం వచ్చిందంటే చాలా బాధాకరం. పేదవారికి ఇచ్చిన భూమిని కూడా తిరిగి తీసుకొనే పరిస్థితి వచ్చింది. హైదరాబాదు, విశాఖపట్నం, తిరుపతి నగరాల్లో గత నాలుగు సంవత్సరాలుగా ఈ ప్రభుత్వం ఒక్క చదరపు గజం భూమిని కూడా పేదలకు ఇవ్వలేదు. ఇది వాస్తవం. పేదలకు భూముల్ని కేటాయించకుండా, మీ ఇష్టప్రకారం చేయడం చాలా దారుణం. అందుకోసమే తెలుగుదేశం పార్టీ మీపైన, మీ మంత్రిమండలిపైన సభలో అవిశ్వాస తీర్మానం పెట్టామని రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తున్నాను.

ఇరిగేషన్‌లో అక్రమాలు జరిగాయి, భూములన్నీ అయిపోయాయి. తరువాత ఈ ప్రభుత్వం దృష్టి ఖనిజ సంపదపై పడింది. ఆర్థిక సంస్కరణలు వచ్చిన తరువాత రాష్ట్రంలోని ఖనిజ సంపదకు బాగా విలువ పెరిగింది. దీనికి ఒక ఉదాహరణ చెబుతాను. ఎన్నోసార్లు ఓబులాపురం మైనింగ్‌కు సంబంధించి ఈ సభలో చర్చించడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మూడు సంవత్సరాలనుంచి, వారి మిత్రుడు గాలి జనార్ధనరెడ్డిగారికి ఎంత పెద్ద ఎత్తున దోచిపెడుతున్నారంటే, వారు రోజుకు ఇరవై ఐదు వేల మెట్రిక్ టన్నుల ముడి ఇనుప ఖనిజాన్ని వెలికి తీస్తున్నారు. నెలకు ఏడు లక్షల డెబ్బై ఐదు వేల మెట్రిక్ టన్నులు, సంవత్సరానికి తొంబై లక్షల మెట్రిక్ టన్నులు లెక్కన మూడు సంవత్సరాలకు రెండు కోట్ల డెబ్బై లక్షల మెట్రిక్ టన్నుల ఇనుప ఖనిజం వెలికితీస్తున్నారు. నాలుగు సంవత్సరాల క్రితం ముడి ఇనుప ఖనిజం మెట్రిక్ టన్ను ధర అరవై, డెబ్బై రూపాయలు ఉండగా ఆ తరువాత అయిదు వందల రూపాయలకు పెరిగింది. ఆ తరువాత ప్రపంచవ్యాప్తంగా ముడి ఇనుప ఖనిజం ధర విపరీతంగా పెరిగి, అయిదు వందల రూపాయల నుంచి ప్రస్తుతం మూడు వేల రూపాయలు ఉంది. మెట్రిక్ టన్ను వెలికితీయడానికి సుమారు మూడు వందల రూపాయలు ఖర్చు అవుతుంది. రెండు కోట్ల డెబ్బై లక్షల మెట్రిక్ టన్నుల ఇనుప ఖనిజం విలువ లెక్క వేస్తే 8100 కోట్ల రూపాయలు అవుతుంది. అందుకయ్యే ఖర్చు 810 కోట్ల రూపాయలు తీసివేస్తే 7290 కోట్ల రూపాయలు గాలి జనార్ధనరెడ్డిగారు సంపాదించుకొనే పరిస్థితి వచ్చింది. అతనికి విధించిన షరతులు చూస్తే సంవత్సరానికి

7.5 లక్షల మెట్రిక్ టన్నులు, మూడు సంవత్సరాలకు 22,50,000 మెట్రిక్ టన్నులు వెలికితీయాలి. ప్రస్తుత ధర ప్రకారం చూసినా ఆ సంస్థకు 665 కోట్ల రూపాయలు వస్తుంది, ఖర్చులు రెండు వందల కోట్ల రూపాయలు పోను ఆ సంస్థకు 468 కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. కానీ మీరు తీసుకున్న నిర్ణయంవలన ఆయనకు ఎనిమిది వేల కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. ఇది వాస్తవం. ఓబులాపురం మైనింగ్ విషయంలో మీరు చాలా విషయాలు చెప్పారు.

మీరు ఎంత దారుణంగా చేశారంటే అసలు ఈ భూమిని రామమోహన్‌రెడ్డి అనే వ్యక్తి ఇరవై ఆరు హెక్టార్ల భూమిని 1964లో ప్రభుత్వంనుంచి లీజుకు తీసుకున్నాడు. ఆ లీజు కాలపరిమితి 1984తో పూర్తవుతుంది. తరువాత రెన్యూవల్ చేయడంతో కాలపరిమితి 2004వరకు ఉంది. కానీ అతను తాను మైనింగ్ కొరకు పూర్తిగా ఉపయోగించుకోలేకపోయాను పొడిగించమని అతను వస్తే పొడిగించకపోవడంతో అతను కోర్టుకు వెళ్లినాడు. కోర్టు కూడా లీజు కాలపరిమితి 2004వరకే ఉందని స్పష్టంగా తెలియజేసింది. ప్రభుత్వం లీజు పొడిగించకుండా తీసుకున్న నిర్ణయాన్ని కోర్టు కూడా సమర్థించింది. కానీ మీరు అధికారంలోకి వచ్చిన తరువాత మీరు మొత్తం మార్చివేశారు. కానీ ఇదే సభలో మేం అడిగిన ప్రశ్నకు సమాధానంగా అప్పుడు మేం ఇవ్వకపోయినా, మేం అధికారంలో ఉండగా ఇచ్చామని తప్పుడు సమాచారం సభకు ఇచ్చారు. మేం ఆ లీజును రెన్యూవల్ చేయలేదు. ఆ విషయాన్ని నేను చాలా స్పష్టంగా అపుడే చెప్పాను. ఇపుడు కూడా చెబుతున్నాను. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాతనే మీరు ఆ లీజును రెన్యూవల్ చేశారు. వ్యక్తిగత ఆస్తులను కంపెనీకి ట్రాన్స్‌ఫర్ చేయాలంటే తెలుగుదేశం పార్టీ చేసిందే తప్ప కొత్తగా ఇచ్చింది లేదు. కానీ మీరు వచ్చిన తరువాత 25.4.2017వరకు లీజును పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. 1997లో పూర్తి అయిన లీజును 2017వరకు పొడిగించారు. భారత ప్రభుత్వం నుంచి పర్యావరణ అనుమతి ఇవ్వకపోయినా ఆ సంస్థ రెండు సంవత్సరాలనుంచి మైనింగ్ కొనసాగించింది. అయినా మీరు ఏమి చేస్తున్నారు? ఆ రెండు సంవత్సరాలు మీరు ఆయనకు పూర్తిగా సహకరించారనేది వాస్తవం. ఈ విషయానికి వ్యతిరేకంగా మేం గట్టిగా పోరాడాం, చెప్పాం, అయినా కూడా ఈ ప్రభుత్వం లక్ష్యపెట్టలేదు. ఆ సంస్థలకు పూర్తిగా ఇచ్చింది. ఇటీవల కాలంలో ఇంకా అదనపు భూములు వారికిచ్చారు. నోటిఫికేషన్‌ద్వారా ఆ సంస్థకు అదనంగా భూమిని కేటాయించడం ఎంతో దారుణం. అంతకు మునుపు తపాల తిమ్మప్ప అనే ఆయన ప్రభుత్వం నుంచి 230 ఎకరాలు లీసుకు తీసుకున్నారు. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత 12.7.2004లో మరల నోటిఫికేషన్ ఇచ్చారు. ఆ నోటిఫికేషన్ మలపలగుడి అనే గ్రామాన్ని మాత్రమే చూపించి తరువాత కేటాయింపులో మాత్రం సిద్ధాపురం అనే గ్రామాన్ని కూడా కలిపి ఇచ్చారు. నోటిఫికేషన్ చూపించింది ఒకటి, కానీ కేటాయించింది మాత్రం వేరొకటి. ఆ రెండూ కలిపి 18.06.2007న 151 జీవో నంబరు జారీచేశారు.

మ.12.00

ఆరోజు 18 వ తారీఖు ఇస్తే 19 వ తారీఖు మైనింగ్ డైరెక్టర్‌కి వెళతుంది. 19 వ తారీఖు అక్కడకి వెళితే నేరుగా అదే రోజు అనంతపూర్‌లో ఉండే అసిస్టెంట్ డైరెక్టర్‌కి ఆ జీఓ వెళుతుంది. జూన్ 21వ తారీఖున డిస్ట్రిక్ట్ కోర్టులో ఇది ఉంది. హియరింగ్ అయ్యేలోపే మొత్తం పరిస్థితి ఆయనకి చెప్పడానికి ఈ ప్రయత్నం అంతా చేశారు. అది కూడా 21 వ తారీఖు ముందుగానే నేరుగా ఆయనకు అప్పజెప్పారు. ఆయనకు అప్పజెప్పినా హైకోర్టులో కూడా పెండింగ్‌లో ఉంది. హైకోర్టులో పెండింగ్‌లో ఉండగా మీరు ఇవ్వడానికి వీలు లేదు. వీలు లేకపోయినా ఇది మీరు ఆయనకు ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఇవన్నీ కూడా మీరూ, మీ డైరెక్టర్ రాజగోపాల్ చేశారు. నేను చాలా స్పష్టంగా మిమ్మల్ని కోరేది 253 ఎకరాలు ఒక వ్యక్తికి నోటిఫికేషన్‌లో ఒకటి ఇస్తారు, ఇక్కడ

మాత్రం ఇంకొకటి ఇస్తారు. రెండవది ఆఘమేఘాలపైన 18 వ తారీఖున చెప్పి 19 వ తారీఖున ఇచ్చి 21 వతారీఖు లోపలే మొత్తం ఎగ్జిక్యూట్ చేశారు. అక్కడ డైరెక్టర్ చెప్పినా ఎవరు చెప్పినా లెక్క లేకుండా మొత్తం ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఎవరికి ఇచ్చారంటే మీకు కావలసిన వ్యక్తికి ఇచ్చారు. కర్నాటకలో ఫారెస్ట్ డిపార్టుమెంట్ ఈయన పైన కేసు పెట్టారు. ఈయన దొంగతనంగా మొత్తం అక్కడ కొట్టుకోని పోయారు. మా ఫారెస్ట్ ల్యాండ్లు అన్నీ పోయాయి, ఎన్విరాన్‌మెంట్ కూడా క్లియరెన్స్ లేకుండా చేసారని చాలా స్పష్టంగా చెప్పారు. అక్కడ పోలీస్ కేసు కూడా బుక్ చేశారు. సుఘాలమ్మ దేవాలయం ఉంది, ఆ దేవాలయాన్ని కొట్టేసారని వాళ్లు కంప్లైంట్ ఇచ్చారు. ముఖ్యమంత్రి గారూ నేను అడుగుతున్నాను, ఇంత విలువైన భూమిని మీరు ఒక వ్యక్తికి అప్పజెప్పారు. అది కూడా మీ స్వార్థంతో అప్పజెప్పారు. నా దగ్గర చాలా స్పష్టంగా జీఓలు ఉన్నాయి. నోటిఫికేషన్ ఇవ్వడం గానీ, మీరు ఆర్డర్ ఇవ్వడం గానీ మీ క్రింద వాళ్లు ఎగ్జిక్యూట్ చేయించడం గానీ, మీ పేషీని నేరుగా మానిటర్ చేసి మొత్తం అప్పజెప్పే పరిస్థితి వచ్చింది. ఇది మామూలు ఆస్థి కాదు. రు.250/-, రు.300/- ఖర్చు అయితే రు.3000/- ఆదాయం ఈరోజు వస్తే అదే మీ మైనింగ్ కార్పోరేషన్ చేసి ఉంటే రు.2500/- అదనంగా ఆదాయం వచ్చేది. మీకు రు.30/- వస్తున్నది. మీరు చెప్పే నెపం మేమందరం కూడా ఇండస్ట్రీ పెడుతున్నాం కాబట్టి ఇదంతా చేస్తున్నాం అని చెప్పారు. మా ఎంపీలు వెళ్లారు, మీరు ఆరోజు వాళ్లను అనుమతించలేదు. మా ఎంఎల్ఏ లు వెళ్లారు, ఆరోజు కూడా మీరు అనుమతించలేదు. All party delegation వెళ్లింది, ఆరోజు కూడా మీరు చూపించలేదు. ఇప్పటికీ కూడా అక్కడ టెంపుల్ లేదని మాట్లాడుతున్నారు. ఎంత దారుణం అంటే, బళ్లారి మొత్తం ఈ విషయంలో పెద్ద మాఫియాగా తయారైంది. మీ మీద కూడా ఈరోజు కర్నాటక, ఆంధ్ర కాంగ్రెస్ నేతలు అవినీతి సొమ్ము ఇస్తున్నారని పెద్ద యెత్తున ధ్వజమెత్తే పరిస్థితి వచ్చింది.

అధ్యక్షా, ఈ ముఖ్యమంత్రి గారికి డబ్బులంటే ఎంత ప్రియమో ఇదొక ఉదాహరణ మాత్రమే. అక్కడ ఆయనొక బీజేపీ ఎంఎల్ఏ, వాళ్ల తమ్ముడు అక్కడ ఎంపీ, ఇంకొక బ్రదర్ బళ్లారిలో కాంగ్రెస్ మేయర్. అలాంటి బిజెపి వ్యక్తిని పెట్టుకొని లావాదేవీలు పెట్టుకొని ఈనాడు బినామీల పేరుతో స్టీల్ ప్లాంటు పెట్టాలి కాబట్టి రు.10000 కోట్లతో స్టీల్ ప్లాంట్ పెట్టే పరిస్థితికి మీరు వచ్చారంటే ఎక్కడదీ ఈ డబ్బులు అని నేను అడుగుతున్నాను. ఇంత దారుణంగా, ఇంత అవినీతి జరిగితే దీనికి సమాధానం ఏమి చెబుతారని నేను అడుగుతున్నాను. ఈరోజు ఈ రాష్ట్రానికి చెందిన ఆస్థుల్ని కూలగొడుతుంటే తెలుగుదేశం పార్టీ ఒక ప్రతిపక్షంగా రాజీ లేని పోరాటం చేస్తున్నాం. అందుకనే ఈరోజు అవిశ్వాస తీర్మానం పెట్టాం.

(తెలుగుదేశం పార్టీసభ్యులు బల్లలు చరిచారు)

నేను డేట్లు ఇచ్చాను, రోశయ్య గారూ, ఆరోజు చెప్పాను, ఈరోజు చెబుతున్నాను మీకు ధైర్యం ఉంటే మీరొక్కసారి ఫైల్ తెప్పించుకొని చూడండి. ముఖ్యమంత్రి గారైతే బరి తెగిస్తున్నారు గానీ కనీసం మీలాంటి వ్యక్తులన్నా ఇదొకసారి చూడవలసిన అవసరం ఉందని మీకు తెలియచేస్తున్నాను. ఈరోజు వీళ్ల నాయకులే ఢిల్లీకి వెళ్లారు. రు.2000 కోట్లు అక్కడ బీజేపీకి ఇస్తున్నారని కాబట్టి వెంటనే చర్య తీసుకోమని ఢిల్లీలో కంప్లైంట్ చేసే పరిస్థితి వచ్చింది. మొన్నే ఎస్.ఎమ్.కృష్ణ గారు ఫిర్యాదు చేస్తూ దీని వల్ల పెద్ద యెత్తున దోపిడీ జరుగుతున్నది, వీళ్లకు డబ్బులు వస్తున్నాయి చర్య తీసుకోమని చెప్పే పరిస్థితి వచ్చింది. అంటే దీన్ని బట్టి ఈ ప్రభుత్వం ఏ విధంగా కొల్యూడ్ అయ్యారు, ఏ విధంగా కలిసి పోయారు అతి ముఖ్యమైన విలువైన ఖనిజ సంపదను ఐరన్ ఓర్‌ను ఏ విధంగా దోచుకుంటున్నారో ఇదొక ఉదాహరణ. నేను ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను దీనికెందుకు గ్లోబల్ టెండర్లు పిలవలేదని. మాట్లాడితే తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చారని అంటున్నారు. మేము ఇవ్వలేదని చాలా స్పష్టంగా చెప్పాను. ఆరోజు ఇంత విలువ కూడా లేదు. ఆరోజు వచ్చింది. ఈరోజు విలువ

పెరిగింది. ఆస్థి విలువ పెరిగినప్పుడు దాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని నేను మీకు తెలియచేస్తున్నాను.

వీళ్లకు ఇండస్ట్రీ పైన అభిమానం ఉంటే, నేను అడుగుతున్నాను ఆరోజు మీరు ఇండస్ట్రీ పెట్టాలనుకొన్నప్పుడు తప్పకుండా పెట్టి ఉండవచ్చు. అక్కడే నోటిఫికేషన్ ఇచ్చి గ్లోబల్ టెండర్లను పిలిపించి టాటానో, బిర్లానో చాలా మంది ఉన్నారు వాళ్లు పెట్టే వారు. కానీ వాళ్లకంటే మించిపోవాలన్నారు. మీరొక ఉదాహరణ చెప్పారు. ఈరోజు విశాఖపట్టణం స్టీల్ ప్లాంట్‌కు ఎన్నో త్యాగాలు చేశారు. ఎలాంటి త్యాగాలు లేకుండా అవినీతి డబ్బులతో నేనొక స్టీల్ ప్లాంట్ కడపలో పెట్టానని గొప్పగా చెప్పుకొనే పరిస్థితి ఈరోజు ఈ రాష్ట్రంలో వచ్చింది. దీనికి చాలా బాధ పడాలి, సిగ్గుపడాలి, రాష్ట్ర ప్రభుత్వ ఆస్థులను కాపాడడంలో మీరొక ట్రస్టీగా ఉండాలి తప్ప ఇలా ఎవరైతే రాష్ట్రాన్ని కొల్లగొడతారో వాళ్లకు మీరు మధ్యవర్తులుగా ఉండి ఇది చేయడం చాలా దారుణం అని నేను మీకు తెలియజేస్తున్నాను. ఇదే కాదు ప్రధానమైన మినరల్స్ నాలుగు, అయిదు దొరికాయి.

ఇంకొక ప్రక్క గెలాక్సీ గ్రానైట్ విషయానికొస్తే ఈ సభలోనే చెప్పాను, డాక్యుమెంట్ అంతా ఉంది, అన్నీ చాలా స్పష్టంగా ఉన్నాయి. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో రు.44900/- ఒక క్యూబిక్ మీటర్‌కి పిలిచాం. పిలిస్తే ఆయన 19.01.2003 లో నేను కట్టలేనన్నాడు. లీజు రద్దు చేశాం. ఆయన హైకోర్టుకి వెళ్లాడు, సుప్రీంకోర్టుకి వెళ్లాడు, ఎక్కడా రిలీఫ్ రాలేదు. మీ ప్రభుత్వం వచ్చింది. మార్చారు, మార్చి ఒక కేబినెట్ సబ్ కమిటీ వేశారు. కేబినెట్ సబ్ కమిటీ వేసి మీరంతా చర్చ జరిపి రు.44900/- ఉండేది రు.4000/- కి ఇచ్చారు. రెండు కంపెనీలకిచ్చారు. మిడ్‌వెస్ట్ అనే కంపెనీకి ముఖ్యమంత్రి గారికి కావలసిన వ్యక్తికి ఇచ్చారు. ఇంకొకటి జింపెక్స్‌కి ఇచ్చారు. నేను చెప్పిన లెక్కలు కాదు, ఈ లెక్కలు పేపర్‌లో చాలా స్పష్టంగా ఉన్నాయి. టెండర్లకు పిలిచినప్పుడు ఎంతైతే అక్కడ మైనింగ్ ఉందో అవన్నీ డీటెయిల్స్ ఇచ్చారు. అది మీరు చూస్తే 779000 క్యూబిక్ మీటర్ ఉంది. రేటు చూస్తే రు.44900/- ఆ విధంగా లెక్క వేసుకొన్నప్పుడు మొత్తం రెండూ చూస్తే రు.3264 కోట్లు మిడ్‌వెస్ట్‌కు వస్తున్నది. ఇంకొకటి జింపెక్స్‌కి సుమారు రు.5774 కోట్లు వస్తున్నది. నేను ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను, ఆరోజు మేము గ్లోబల్ టెండర్లకు పిలిచాం. గ్లోబల్ టెండర్లు పిలవలేం, భారత ప్రభుత్వం ఏమి చేసిందో దాని ప్రకారం చేసామని మీరు మాట్లాడారు. మేము గ్లోబల్ టెండర్లకు పిలిస్తే ఒప్పుకొన్నారు. అధ్యక్షా, మీరొకసారి చూస్తే ఇవన్నీకూడా మీరు కావాలని మీ మనుషులకు ఇవ్వాలని వారి ద్వారా ఇంత డబ్బులను దుర్వినియోగం చేసే పరిస్థితి వచ్చింది. ఒక్క చీమకుర్తిలో రు.8687 కోట్లు నష్టం వచ్చే విధంగా ఏ ఉద్దేశంతో మీరు నిర్ణయం తీసుకొన్నారని నేను అడుగుతున్నాను. దీనికి సమాధానం చెప్పే ధైర్యం ముఖ్యమంత్రి గారికి ఉందా అని అడుగుతున్నాను. ఇది ప్రజల ధనాన్ని కూలగొట్టక పోతే ఇంకేమిటో మీరు ఆలోచించవలసిన అవసరం ఉంది. పేద వారి కోసం, వెనుకబడిన వర్గాల కోసం, సంక్షేమానికి డబ్బులు లేవు. వెల్ఫేర్‌కి రు.3500 కోట్లు కోత పెట్టారు. ఆ రు.3500 కోట్లకి మీరు ఆక్షన్ వేసి ఉంటే రు.8600 కోట్లు వచ్చేది. మీకింకా డబ్బులు మిగిలేవని తెలియ చేస్తున్నాను. రైతులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. వాళ్లకు కూడా ఉపయోగపడేది.

మూడవ విషయం బాక్సైట్, ఈ బాక్సైట్ గురించి గతంలోనే సభలో మాట్లాడాం. 200 కిలోమీటర్లలో విశాఖపట్టణం, ఈస్ట్ గోదావరి రెండు జిల్లాలలో 7 కోట్ల మెట్రిక్ టన్నుల విలువ చేసే ఈ బాక్సైట్ ఉంది. ఈ బాక్సైట్ చూస్తే ఒక్కొక్క టన్ను 55 నుంచి 60 డాలర్లు అమ్ముతుంది. ఆ విధంగా చూస్తే రు.140000 కోట్లు

విలువ చేసే బాక్సైట్ అక్కడ ఉంది. దానిపైన వీరికి కన్నుబడింది. వీళ్ల ఎంపీ జిందాల్ కంపెనీకిచ్చారు. వీళ్లకు కావలసిన వ్యక్తి ఆల్‌ఖైమా అని ఒక ఏజెన్సీ తీసుకు వచ్చి వాళ్లకు ఇచ్చే పరిస్థితి వచ్చింది. 2001లో ట్రైబల్ ఏజెన్సీ బోర్డు రిసొల్యూషన్ పాస్ చేశారని తప్పుడు సమాచారం ఇచ్చే పరిస్థితి వచ్చింది.
మ. 12.10

2001 లో ట్రైబల్ ఏజెన్సీ బోర్డ్ వారు రిజల్యూషన్ పాస్ చేసారని తప్పుడు సమాచారం ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఆ రోజున మేము నిలిపేశాం, అక్కడ ఆందోళన జరిగింది. గిరిజనులు బాధ పడ్డారు. ఎక్కడికక్కడ ఆందోళన చేస్తే ఇది మంచిది కాదని ఆ రోజు మేము నిలుపుదల చేసాం. ఆ రోజున కమ్యూనిస్టు పార్టీ వాళ్లు కూడా చెప్పారు. మేము నిలుపుదల చేస్తే, ఆ తీర్మానం వుందని, ఆ తీర్మానం ప్రకారం గ్రామసభలు కూడా పెట్టకుండా ఈ రోజు మీరిచ్చే పరిస్థితి వచ్చిందంటే, ఎంత దారుణమో మీరు ఆలోచించాల్సిన పరిస్థితి వుంది. అదే విధంగా ఈ రోజు మీరు చూస్తే ఎవరైతే శ్రీ లక్ష్మి సెక్రటరీగా వున్నారో, ఆవిడ మెస్సర్స్ ఆల్‌ఖైమా వాళ్లకు ఇవ్వాలని చాలా స్పష్టంగా లెటర్ కూడా రాసే పరిస్థితి వచ్చింది. ఒక పక్క చూస్తే మంత్రి గారు సమాధానం చెబుతూ మేము ఈ ల్యాండ్‌ను గ్లోబల్ పార్కు కోసం చేస్తున్నాం అని వీరు మాట్లాడతారు, అక్కడ సెక్రటరీ మాత్రం పలానా వాళ్లకు ఇవ్వాలనుకున్నాం, ల్యాండ్ అక్విజిషన్ చేస్తామని వారు మాట్లాడతారు. ఈ అంశంపై అధ్యక్షా, మా ఎంఎల్‌ఏలు పోరాడితే వాళ్లను జైల్లో పెడతారు. జిందాల్ కుపెనీకోసం ల్యాండ్ అక్వైర్ చేయవద్దని మా మాజీ ఎంఎల్‌ఏ శోభా హైమావతి అనే ఒక గిరిజన మహిళ పోరాడితే, ఆ అమ్మాయిని తీసుకెళ్లి జైల్లో పెట్టారు. దీని కంటే నీచమైన కార్యక్రమం ఇంకేమన్నా వుందా అని నేను అడుగుతున్నాను. ఇంకొక పక్క రసాల్ ఖైమా కంపెనీకి ఇవ్వొద్దని మా అయ్యన్నపాత్రుడు పోరాడితే మీరు చేసిన పని ఆయన్ను పోలీసులతో కొట్టిస్తారు. ఇది ఎంత దారుణమని నేను అడుగుతున్నాను. ఈ రోజు ఏజెన్సీ ఏరియాలో చాలా భయంకరంగా వుంది. మీ యొక్క రాహుల్‌గాంధీ చెప్పారు, మీ పార్టీ జనరల్ సెక్రటరీ చెప్పారు 'ఒరిస్సాలో నేనొక ట్రైబల్‌గా పోరాడతాను, ట్రైబల్స్‌ను కాపాడతాను' అని మాట్లాడినారు. ఆయన మీ జనరల్ సెక్రటరీ అవునా, కాదా, అని నేనడుగుతున్నాను. ఒరిస్సాలో ఒక రూలు, ఆంధ్రాలో ఒక రూలా అని అడుగుతున్నాను. దీనికి సమాధానం చెప్పే పరిస్థితిలో మీరుండాల్సిన అవసరముంది.

అధ్యక్షా, ఈ రోజు ఈ మూడు ప్రాపర్టీలను చూస్తే లక్షా నలభై వేల కోట్ల రూపాయల బాక్సైట్, ఎనిమిది వేల ఆరు వందల కోట్ల రూపాయలు చీమకుర్తి గెలాక్సీ గ్రానైట్, అదేవిధంగా ఎంతైందీ విలువ కట్టలేం గానీ మూడు సంవత్సరాలలో ఎనిమిది వేల కోట్ల రూపాయలు ఇప్పటికే లూటీ చేసారు. కొన్ని వేల కోట్ల రూపాయల విలువ చేసే ఐరన్ ఓర్, ఇదే గాకుండా బీచ్ సాండ్ పోయింది, అన్నీ కొట్టేసారు. రాష్ట్రంలో ఎక్కడా కూడా మైనింగ్ కార్పోరేషన్‌లో మైన్స్ వుండే పరిస్థితి లేదు. ఒకవేళ అవి వుంటే రాజశేఖర్ రెడ్డి గారి దగ్గరో, రాజశేఖర్ రెడ్డి గారి బినామీ కంపెనీల దగ్గరో వుండే పరిస్థితి తప్ప వేరే వాళ్లకు వచ్చే పరిస్థితి లేదు. ఈ బాక్సైట్‌కు సంబంధించి చాలా స్పష్టంగా చెబుతున్నాం. మీ అనుంగు మిత్రుడు ప్రతాపరెడ్డి గారు అక్కడ సిమెంట్ ఫ్యాక్టరీ పెట్టాడు, ఆయన్ను దృష్టిలో పెట్టుకొని అక్కడ ఇచ్చే పరిస్థితి వస్తుంది. కాబట్టి, ఈ రోజు ఇవన్నీ జరిగే పరిస్థితి వచ్చింది. ఇవి కాకుండా, ఈ రోజు ఈ ప్రభుత్వాన్ని చూస్తుంటే రాఘవరెడ్డికి మిడ్వెక్స్ ఇచ్చారు. ఆయనతో అగ్రిమెంట్ చేసుకున్నారు. ఏదైతే ఈ రోజు సాక్షి పేపర్ పెట్టారో, దానికి ఎంత లాస్ వస్తే ఆ లాస్ మొత్తం ఆయన భరించే విధంగా మీరు లాలూచీ పడే పరిస్థితి వచ్చింది. అది కూడా చెబుతాను, ఎక్కడొచ్చిందో కూడా మీరు చెప్పాల్సిన అవసరం వుంది. అధ్యక్షా, ఈ రోజు మంత్రులున్నారు, ఏం చెప్పాలో నాకైతే అర్థం కాలేదు. ఇప్పుడే ఒక ఎంఎల్‌ఏ గారు బాధపడ్డారు నా పేరే చెబుతున్నారు, ఈ మంత్రుల కథేమిటని.

మెజారిటీ శాతం మంత్రులు ప్రతి ఒక్కరూ కూడా అవినీతిలో కూరుకుపోయారు. ఎక్కడికక్కడ ప్రభుత్వ భూములు ఆక్రమించుకుంటూ ఒక మంత్రి, ఇంకొక మంత్రి దేవాలయ భూమిని మున్సిపల్ భూమిని ఆక్రమించుకుంటే, ఇంకొకాయన ఎక్కడ చూసినా బదిలీలలో కూడా డబ్బులు తీసుకునే పరిస్థితి వస్తే, ఇంకొకాయన దొంగ రవాణా, భూ కబ్జాలు, ఓక్స్ వ్యాగన్, కాళీమాత ఆలయం దగ్గర మూడు ఎకరాల భూమి ఇవన్నీ కొట్టేసే పరిస్థితి వచ్చింది.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారికి గనుక దమ్ము, ధైర్యం రెండూ వుంటే మంత్రి పేరు చెప్పి చెప్పమనండి. వూరికే స్వీపింగ్ రిమార్క్స్ మంత్రుల మీద చేస్తున్నారు. అధ్యక్షా, నేనొకటి చెబుతున్నాను. చంద్రబాబు నాయుడు గారికి తెలిసిన విద్యే అవినీతి. ఎందుకంటే తను అవినీతిలో పుట్టి .....అవినీతిలో....

MR. SPEAKER: We will leave it here.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యుల నుంచి అంతరాయం )

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఇంకా మూడు రోజుల పాటు చర్చ జరుగుతుంది. మా వాళ్లు కూడా చాలా మంది మాట్లాడతారు. ఏ మంత్రి బాగోతమేంటో, ఎక్కడెక్కడ ఎవరెవరు ఏమేం పనులు చేసారో, ఈ రాష్ట్రాన్ని ఏవిధంగా దోపిడీ చేస్తున్నారో మొదలైనవన్నీ కూడా మేము నోటీస్ ఇచ్చే చేస్తాం. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎంత అధర్మంగా ప్రవర్తిస్తోంది, మంత్రులు, ముఖ్యమంత్రి గారు ఏం చేస్తున్నారో, ముఖ్యమంత్రి గారిని ఆదర్శంగా తీసుకొని ఏమేం చేసారో అవన్నీ కూడా చెబుతాను. ఇంకొక పక్క నేనొకమాట చెప్తాను అధ్యక్షా మీకు. ముఖ్యమంత్రి గారు ప్రమాణ స్వీకారం చేసేటప్పుడు రాగద్వేషాలకు అతీతంగా, బంధువులకు సహాయం చేయడం కాకుండా ప్రజలకోసం పని చేస్తానని ప్రమాణం చేసారు. వివేకానందరెడ్డి చూస్తే గురుకుల్ ట్రస్ట్ భూమి అంతా ఆయన ఆక్యుపై చేసుకునే పరిస్థితి వుంది. తోడల్లుడు వై.వి.సుబ్బారెడ్డి చూస్తే మహబూబ్‌నగర్‌లో ఆర్‌డిఎస్ ప్రాజెక్టు దగ్గర పవర్ ప్లాంట్ తీసుకుని అక్కడా అధికార దుర్వినియోగం చేసే పరిస్థితి వుంది. రాజశేఖర్‌రెడ్డి గారి తమ్ముడు సుధీర్ రెడ్డి అయితే విశాఖపట్నంలో బీచ్ సాండ్ మొత్తం ఆక్యుపై చేసుకునే పరిస్థితి వచ్చింది. యువరాజ్ రెడ్డి అయితే చిట్‌ఫండ్స్‌లో.....

MR. SPEAKER: Chandra Babu Naidu garu, you see, when allegations are made against a person who cannot defend himself in the House, it is not proper to do so. It is already close to 3 hours 45 minutes.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ముఖ్యమంత్రి గారు చెప్పారు అధ్యక్షా. పేరు చెప్పకూడదని ఏముంది? సార్, బయట వాళ్లు ఎవ్వరి గురించి మాట్లాడకూడదా ఈ హౌస్‌లో. బయటవాళ్లెవరి గురించి మాట్లాడడానికి వీలులేదా? లోపలుంటే నోటీస్ ఇవ్వాలన్నారు, ఇస్తామన్నాం. బయట వాళ్ల గురించి చెప్పకపోతే వాస్తవాలు ఎట్లా బయటకు వస్తాయి?

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, ఇక్కడ గవర్నమెంట్ ఎట్లా అలాట్‌మెంట్‌లు ఇచ్చిందన్న దాని మీద, ఎవరికిచ్చారన్న దాని మీద చెప్పారు. కనుక వాళ్లకివ్వలేదు అనంటే గవర్నమెంట్ లేచి వాళ్లకివ్వలేదు అని చెప్పొచ్చు. అంతేగాని, బయట వాళ్ల మీద మేము అలిగేషన్ పెట్టడం లేదు. బయట వాళ్లకు గవర్నమెంట్ ఇది ఇచ్చింది అని చెప్పారు. గవర్నమెంట్ ఇది ఇచ్చిందని మేము చెప్పినప్పుడు, వాళ్లకు ఇవ్వలేదు అని గవర్నమెంట్ చెప్పవచ్చు. లేకపోతే ఇచ్చారో, లేదో యధార్థమైతే వాళ్లు చెప్పవచ్చు. అందుచేత బయట వాళ్ల మీద మేము

అలిగేషన్ పెట్టడం లేదు. గవర్నమెంట్ వీళ్లకు అలాట్‌మెంట్‌లు ఇచ్చిందన్నప్పుడు, లేకపోతే వీళ్లకు ఇది చేసిందన్నప్పుడు, అది చేసారో లేదో గవర్నమెంట్ క్లారిఫై చేయవచ్చు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, కొన్ని క్షణాల్లోనే.... వాళ్లవి ఊసరవెల్లి అవతారాలు సార్. వాళ్ల నాయకుడు స్పష్టంగా చెబుతున్నాడు. హౌస్‌లో వున్నటువంటి సభ్యుల మీద నోటీస్ ఇవ్వకుండా మాట్లాడొద్దన్నారు, సరే వాళ్ల మీద నోటీసులిచ్చి మాట్లాడతాము కానీ బయటవాళ్ల మీద కూడా మేము మాట్లాడద్దా అన్నారు. ఇతను వెంటనే అంటాడు ( తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు శ్రీ వై. రామకృష్ణుడు గారిని వుద్దేశించి) మా నాయకుడు చేస్తున్నది అలిగేషన్ కాదు అని. వాళ్ల నాయకుడేమో నేను చేస్తున్నది అలిగేషన్ అంటాడు, చెయ్యకూడదా అని అతనంటే, ఇతను అది అలిగేషన్ కాదు, కేవలం ఎవరికిచ్చినారో చెప్పినారు అంటే... నాకర్థం కాలేదు. ఏమిటీ భాష. నాయకుడికి, ఉపనాయకుడికి ఎందుకయ్యా ఈ కన్‌ఫ్యూషన్ మీకు. You are in utter confusion. నాలుగు సంవత్సరాల్లో ఫ్లాప్ అయ్యారు. ఇప్పుడేమో సేవ్ చేసుకోవడానికి బూమరాంగ్. మొఖం మొత్తుతుంది మీకు. ఈ అవిశ్వాస తీర్మానం మీద ఎల్లుండి మళ్లీ ముఖాలెక్కడపెట్టుకుంటారో మీరు. ఏం మాట్లాడుతున్నారు మీరు? క్లారిటీ లేదు, పాడు లేదు.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, బహుశా నేను చెప్పింది అర్థం అవ్వలేదేమో, అందుచేత రఘువీరారెడ్డి గారు కన్‌ఫ్యూజన్లో పడుతున్నారు. మేము చెప్పింది చాలా క్లియర్‌గా చెప్పాం. గవర్నమెంట్ మీద ఆల్‌రెడి ముఖ్యమంత్రిగారికి ఈ అలిగేషన్స్ చెయ్యబోతున్నామని నోటీస్ ఇచ్చాం. అందుచేత గవర్నమెంట్ ఇల్లీగల్‌గా గాని, చట్ట వ్యతిరేకంగా గాని వీళ్లకు అలాట్‌మెంట్‌లు ఇచ్చారని మేము అలిగేషన్ పెట్టాం. అలిగేషన్ పెట్టలేదు అని అనడం లేదు. ఎందుకంటే గవర్నమెంట్ అధికార దుర్వినియోగం చేస్తూ, పలానా వాళ్లకు, పలానా వాళ్లకు ఇచ్చారని చెప్పడం తప్ప ప్రైవేట్ వ్యక్తుల మీద మేమెందుకు అలిగేషన్ పెడతాము అధ్యక్షా? అది గవర్నమెంట్ చేసేటువంటి కార్యక్రమం. అందుచేత గవర్నమెంట్ చేయలేదని గవర్నమెంట్‌ను చెప్పుకోమనండి, వాళ్ల గురించి కాదు. వాళ్లకు మీరు బంధుప్రీతితోనో, ఫావరేటిజమ్‌తోనో, నెపోటిజమ్‌తోనో ఇవన్నీ అడ్డుపెట్టుకొని చేసారనేది మా అలిగేషన్. దానికి మీరిమ్మన్న ప్రకారంగా నోటీస్ ఇచ్చాం. అందుచేత మేం క్లారిటీతో వున్నాం, బహుశా రఘువీరారెడ్డి గారికి క్లారిటీలేదేమో గాని.

MR. SPEAKER: We will leave it there. See, it is already 12.20 PM.

(ప్రధాన ప్రతిపక్షం మరియు అధికార పక్ష సభ్యుల నుండి సభకు అంతరాయం )

మ. 12.20

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : సార్, మీరొక రూలింగ్ ఇచ్చినారు. మీ రూలింగ్ కూడా కరెక్టేనని జస్ట్ వన్ అవర్ ముందు రామకృష్ణుడు గారు కూడా చెప్పినారు. ఆ రూలింగ్‌ను వారు అతిక్రమిస్తున్నారా? లేక రూలింగ్‌ను గౌరవిస్తున్నారా? దయచేసి క్లారిఫై చేయండి, మాకర్థం కావాలి.

(అంతరాయం)

MR. SPEAKER: See, now it is already 12.20 pm. నేను నిన్న కూడా చెప్పాను, ఈ రోజు కూడా చెప్పాను ప్రతి పొలిటికల్ పార్టీకి టైం కూడా కేటాయించామని చెప్పాను. So, at 12.10, it is almost 2.30 గంటలు మీరు మాట్లాడారు అంటే removing the interruptions.

(శ్రీ నారా చంద్ర బాబు నాయుడు గారి నుంచి అభ్యంతరం )

Of course, 2.30 hrs. అయ్యింది. I am going by whatever record given by my Department. నేను చెప్పింది కాదు, నేను లెక్కపెడుతున్నది కాదు. I am only getting it from the Department. It says 2.29 minutes at 12.10. You have option up to 5 hours also. ఈ మధ్యలో ఇతర సభ్యులు కూడా మాట్లాడతారు మిగతా సమయంలో.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారుః మళ్లీ నాకు ఆప్షన్ వుంది అధ్యక్షా, రిప్లైకి కూడా రెండున్నర గంటలు, మూడు గంటలు. ఈ ముఖ్యమంత్రిగారు అధికార దుర్వినియోగం, బంధుప్రీతితో వ్యవహరిస్తున్నారు. అందుకని వివేకానందరెడ్డి, తోడల్లుడు వై.వి.సుబ్బారెడ్డి, తమ్ముడు సుధీర్ రెడ్డి, అదేవిధంగా మేనల్లుడు యువరాజ్ రెడ్డి, బావమరిది రవీంద్రనాధ రెడ్డి సమీప బంధువులు అవుటర్ రింగ్‌రోడ్డులో ఎక్కడ చూసినా అధికార దుర్వినియోగం చేస్తున్నారు, ప్రజలకు నష్టం కలిగే విధంగా చేసారు. ప్రజా ఆస్తులను దుర్వినియోగం చేసారని మీకు తెలియజేస్తున్నాను. ఇంకొక పక్క అధ్యక్షా.....

MR. SPEAKER: One minute, on this aspect, let us settle this once and for all.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి ః సార్, మీరు స్పష్టంగా చెప్పారు, మళ్లా రిపీట్ చేస్తున్నారు. Sir, please see page 917 of Kaul and Shakdher at last para. "It was against the rules of parliamentary debate and decorum to make defamatory statements or allegations of incriminatory nature against any person and the position was rather worse if such allegations were made aginst the persons who were not in a position to defend themselves on the floor of the House." Sir, he was the Chief Minister for nine years or whatever it is. ఇంత మాత్రం రూల్స్ ఆయన తెలియదా అని చెప్పారు, మళ్లా దాన్ని మిస్-ఇంటర్‌ప్రెట్ చేసారు. If he has got some report from the Government, గవర్నమెంట్ అలాట్ చేసినట్టు ఏమన్నా రిపోర్టు వుంటే ఆ రిపోర్టును చదవమనండి. That is O.K. కానీ, అలిగేషన్స్ చేయడమనేది it is not right Sir. పదేపదే చెప్పినా కూడా రిపీట్ చేస్తున్నారు, అందుకని I request the Hon'ble Speaker to expunge all those words and he should not repeat such words. అందువల్ల మేము స్పష్టంగా కోరుతున్నాం సార్. We want a ruling from you Sir.

SRI Y. RAMAKRISHNUDU ః Rule 20 says very clearly . అలిగేషన్స్ చెయ్యాలనుకుంటే నోటీసు ఇవ్వండి అన్నారు. మేము నోటీసు ఇచ్చాము. ముఖ్యమంత్రిగారు He is head of the Council of Ministers. అందుచేత ముఖ్యమంత్రిగారికి నోటీసు ఇచ్చాము. ముఖ్యమంత్రిగారి బంధువులకు కొంతమందికి అలాట్‌మెంట్ ఇచ్చారు అనేది మా అలిగేషన్ తప్ప బయట ఉన్నటువంటి వ్యక్తుల గురించి మాట్లాడడం లేదు. కిరణ్‌కుమార్ రెడ్డిగారు మీరు అలిగేషన్ చెయ్యడానికి వీలు లేదు, రికార్డులు పెట్టండి అనడం సబబు కాదు అధ్యక్షా. మేము అలిగేషన్స్ చేస్తామని 320 నోటీసు మీకు ఇచ్చాము. అది కూడా ముఖ్యమంత్రిగారికి పంపించాము. ఆయన సమాధానం చెప్పాలి. So and so persons కు మీరు under nepotism, favouritism మీద మీరు అలాట్‌మెంట్ ఇచ్చారు అది అవునా? కాదా? చెప్పండి.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి ః నోరు తెరిస్తే సత్యదూరమైన మాటలు. వాళ్లకు అలాట్‌మెంట్ ఇచ్చిఉంటే పేపర్ పెట్టమనండి సార్ . సంతకం పెట్టి పేపర్లు సబ్‌మిట్ చెయ్యమనండి. అలాట్‌మెంట్ ఇచ్చి ఉంటే గవర్నమెంట్ ఆర్డర్ చూపించి అలిగేషన్ చెయ్యమనండి . మాకభ్యంతరం లేదు. Government will

answer. Wild allegations చేస్తూ ఈ విధంగా పదే పదే రూల్స్‌కి వ్యతిరేకంగా చేస్తూంటే అది మంచి పద్ధతి కాదు. We should have some standards. స్పష్టంగా మేము చదివినతరువాత కూడా it is wrong practice, it is bad practice అని చెప్పిన తరువాత ఆయన మళ్లా రిపీట్ చెయ్యాలంటే ఎలా సార్?

శ్రీ పై. రామకృష్ణుడు : మేమేమీ incriminatory words బయటవాళ్ల గురించి మాట్లాడలేదు. అలాట్‌మెంట్ ఎవరు చేశారు? గవర్నమెంట్ వాళ్లు చేశారు. ఆ గవర్నమెంట్‌కి హెడ్ ఎవరు? ముఖ్యమంత్రి గారు. అందుచేత వారికి నోటీసు ఇచ్చాము. అవన్నీ నిజం కాదంటే డాక్యుమెంట్స్ అన్నీ స్పీకరుగారిముందు పెట్టి మీ నిజాయితీని ప్రూవ్ చేసుకోండి.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి : సార్, అలిగేషన్ చేసినవాళ్లు డాక్యుమెంట్ పెట్టాలా ? లేకపోతే మేము ప్రూవ్ చేసుకోవడానికి డాక్యుమెంట్లు పెట్టాలా? ఇదెక్కడి న్యాయం సార్? గుడ్డ కాల్చి ముఖాన పారేస్తాం మీరు తుడుచుకోండి అంటే ఎలాగా? అలిగేషన్ చేసినవాళ్లని డాక్యుమెంట్‌లను పెట్టమనండి. అది కూడా సంతకం చేసి. forged documents చూశాము. అది కూడా ఉద్దేశ ప్రకారంగా ఒక స్ట్రాటజీ ప్రకారం extracts మేము చూశాము. నేను ఆ రోజు కూడా ఇన్‌సిస్ట్ చేశాను డాక్యుమెంట్‌పైన సంతకం పెట్టండి అని. Inspite of that again అలిగేషన్స్ చేస్తున్నారు. డాక్యుమెంట్లు ఉంటే పెట్టమనండి ఆ తరవాత అలిగేషన్స్ చెయ్యమనండి.

MR.SPEAKER: Before you proceed Rajeswara Rao Garu, the question is they are basing on the rules. They have explained it. It is written in Kaul and Shekdher at page 917, which Ramakrishnudu Garu and Kiran Kumar Reddy Garu have brought before the House. The question is when you make allegations against a person, who is not a member of this House--దానికి వారు ఇంటర్‌ప్రెటేషన్ ఇచ్చారు. Now what the Chief Whip says is if you want to make allegations, they have to be substantiated with written documentary evidence, if you have any. If you have, you may put it before the House. During the cosurse of the reply, the Government will be in a position to respond. That is what he said.

శ్రీ సి.హెచ్ రాజేశ్వరరావు (సిరిసిల్ల): మీరు చెప్పిన దాంతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. చర్చ మనం నిబంధనకు పరిమితం చేసుకుంటే హౌస్‌లో లేని వ్యక్తులపైన వారి పేరు తీసుకొని వారి పైన నిందా పూరితమైన నేరారోపణలు మరియు నేరపూరిత అభియోగాలు పెట్టడానికి వీలు లేదు. ఇది Kaul & Shakdher లోనూ నిబంధనలలోనూ ఉంది. వారిని రిఫర్ చెయ్యడానికి పూర్తిగా ప్రొహిబిషన్ ఏమీ లేదు. అధ్యక్షా, మీకు తెలియనిది ఏమీ కాదు మనం చరిత్రలో చాలా చూశాము. ముఖ్యంగా బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతం అనే విషయాలు వచ్చినప్పుడు ఏ బంధువుకు నీవు ఇచ్చావు ? అనే వాటిమీద అభియోగాలు వస్తాయి. కనుక, వాటిమీద జ్యుడీషియల్ ఎన్‌క్వైరీ పెట్టండి, హౌస్ కమిటీ వెయ్యండి. అప్పుడు సాక్ష్యాలతో వస్తాము. ఫలానా వారు బంధువులు అని వారి పేరు తీసుకున్నందుకు మాత్రమే వారు నేరం చేశారు వారు నేరస్థులు అనడానికి వీలు లేదు. మా నాయకుడు అలా అనలేదు, రామకృష్ణుడు కూడా అలా అనలేదు. మేము చేప్పేదల్లా బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతం చెప్పడానికి ఏవరో పేరు చెప్పకుండా అనలేము కాబట్టి పేర్లు చెప్పడం జరిగింది. కాబట్టి పేర్లు తీసుకొని ఆరోపణలు లేకుండా వారు ప్రభుత్వం ద్వారా లాభం పొందారు అని అన్నాము. అంటే ఇది ప్రభుత్వం మీద మా ఆరోపణ . ప్రభుత్వం మీద మా చర్చ.

మ.12.30

డా. కె. రోశయ్య ః అధ్యక్షా, పెద్దలు శ్రీ రాజేశ్వరరావు గారు చాలా వివరంగా చెప్పారు. నేను తమతో మనవి చేసేది ఒక్కటే . బంధువులు, అంటే అధికారంలో ఉన్న ముఖ్యమంత్రిగానీ, ఇతర మంత్రులు గానీ రెలిటివ్స్ పట్ల ఫేవరిటిజం చూపించారు అంటే ఆ రెలిటివ్ ఎవరైతే ఉంటారో అతను అనుచితమైన లాభం పొందినట్లే . సపోజ్ గవర్నమెంట్ ఆర్‌టిసి బస్సు లేదా నేషనలైజ్‌డ్ సర్వీసులలో తిరుగుతుంటారు. బంధువు కూడా అందరితోపాటు టికెట్ కొని తిరుగుతాడు అందులో తప్పు లేదు కదా. కానీ, ఆర్‌టిసిని ఏ ప్రభుత్వమైతే నడుపుతోందో బంధువుకి టికెట్‌లేకుండా ప్రయాణం చేసే అర్హత కల్పిస్తే , కల్పించిన వాళ్లది తప్పు. ఆ లాభం పొందినవాడు కూడా లబ్ధి పొందినట్లే. అందువల్ల బంధువుల పేర్లు చెప్పాము, తిన్నారని అనలేదు కదా అంటే ఏమిటి అర్థం ? ఇప్పుడు అలిగేషన్ ఏమిటంటే ముఖ్యమంత్రి, మంత్రులు వారి దగ్గర ఉన్న బంధువులు, స్నేహితులకి అనుచితమైన సహాయం చేశారు. వారు అనుచితమైన సహాయం పొందారు. రెండూ కలిపి చూడాలి కానీ అలా కాకుండా వాళ్లమీద అనడం లేదు ముఖ్యమంత్రిగారిని అంటున్నాము అంటే ఎలా అధ్యక్షా? అక్రమ సహాయమనేది ఇచ్చినవారిదీ తప్పు, పుచ్చుకున్నవారిది కూడా తప్పు . అందువల్ల స్పష్టంగా ఎవరి పేర్లైతే చెప్పి సహాయం పొందారు అని చెప్పదల్చుకున్నారో వాళ్ల పేర్లు కూడా మీరు నోటీసు ఇవ్వాలి. ముఖ్యమంత్రిగారి బంధువుల పేర్లు మీరు చెప్పారు. ఆ బంధువుల పేర్లు రాసి మీరు ఇచ్చేయండి. అంతేగానీ డాక్యుమెంటరీ ప్రూఫ్ లేకుండా ఒక న్యూస్ పేపర్లో వచ్చిందనో, బస్‌స్టాండ్‌లో విన్నానలో లేదా రైల్వే ప్లాట్‌ఫారమ్ మీద విన్నాననో చెబితే ఆ మాటల వల్ల ఉపయోగం లేదు. ఇది చట్టసభ. ఈ చట్టసభలలో చేసే ఎలిగేషన్స్ కు It must be supported by substantial evidence.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ)ః రోశయ్య గారు కొత్త పుస్తకం వ్రాసేటట్లు ఉన్నారు సార్. సభలో లేని వాళ్ల గురించి కూడా నోటీసులు ఇవ్వమంటున్నారు. ఏదేమైనా నేను లోతుగా పోదల్చుకోలేదు. అసలు ఇష్యూ ఏమిటంటే ఈ రోజు mis-use of power by the Cabinet అనే అంశం మీద మా నాయకుడు చర్చ లేవనెత్తారు. వారి బంధువుల వల్ల జరిగిందా? నా బంధువుల వల్ల జరిగిందా ? అనేది సెకండరీ ఇష్యూ . Discussion on prime issue is mis-use of power by the Cabinet. ఇవాళ ఎజెండా అదే ఉంది. కిరణ్ కుమార్ గారు మాట్లాడుతూ సభలో లేని వాళ్ల గురించి మాట్లాడవద్దు అన్నారు. సార్ ఆయన చెప్పిన 917 కంటిన్యూషన్ 918 లోకి వెడితే "It would not be right to place an absolute ban on members making such allegations as that might stand in the way of their discharging thir duties as responsible members. While a Member should be given absolute right to bring to the notice of the House any matter which on proper investigation he feels should be ventilated, ……" సాధ్యమైనంత restraint చెయ్యమన్నారు తప్ప absolute ban లేదు. ఇంకొక విషయం ఏమంటే అలెగేషన్స్‌కు కొత్తగా డాక్యుమెంట్స్‌ను పెట్టమని వితండవాదం ఆడుతున్నారు. హైకోర్టు అడిగితేనే డాక్యుమెంట్స్ తొక్కిపెడుతున్నటువంటి ప్రభుత్వం మేమడిగితే ఇస్తుందా సార్ ?

(తెలుగుదేశం పార్టీ సభ్యులు షేమ్ షేమ్ అని బల్లలు చరిచారు)

రెండవది ఏమిటంటే సభలో తమరు కూడా ఉన్నారు సార్. మేము న్యూస్ పేపర్లో చదివాము, బస్‌స్టాండ్‌లో విన్నాము, రైల్వే స్టేషన్‌లో విన్నాము, సైకిల్ తొక్కుతూ విన్నాము లేదా చిల్లర కొట్టులో విన్నాము అని అనడం లేదు. మేము కన్విన్స్ అయ్యాక prime facie evidence ఉన్నది అనుకున్న తరువాత సభ దృష్టికి తెస్తున్నాము. పార్లమెంటరీ ప్రాక్టీస్ ఏమి చెబుతోంది సార్ prime facie evidence ఉన్నది అనుకున్నతరువాత సభ్యుడు లేవనెత్తే అవకాశం ఉందంటారా లేదంటారా? తమరురూలింగ్ ఇవ్వండి. సభలో

ఉన్న మూడువందల మంది గురించి కాదు మనం మాట్లాడుకునేది. బయట ఉన్న ఆరు కోట్ల మంది గురించి మాట్లాడడానికి , 20 లక్షలమంది ప్రభుత్వ యంత్రాంగం చేసే తప్పొప్పులను ఎండగట్టడానికి, మంత్రులు చేసే అనుచిత చర్యలను ఎండగట్టడానికి ఈ సభ ఉంది గానీ మాట్లాడితే నోటీసులు ఇవ్వండి, బయట వాళ్లగురించి మాట్లాడవద్దు అంటే it is a way of restricting the Opposition.

•[*] శ్రీ గాదె వెంకటరెడ్డి : అధ్యక్షా, జనరల్ రూలింగ్‌లో మెంబర్ మీద అలిగేషన్ వేసేటప్పుడు 281 ప్రకారం నోటీసు ఇవ్వాలి అనేదాంట్లో ఎటువంటి డిస్‌ప్యూట్ లేదు. ఈ విషయం మీద 31.3.1999 వ తేదీన మన రామకృష్ణుడు గారు ఒక రూలింగ్ ఇచ్చారు. I will read out that ruling. Please listen to me. "During Zero Hour on 25th March, 1999 Sri M. Kodanda Reddy alleged that Ministers and Officers shared 30 crores of rupees illegally among themselves centralizing the purchase of equipment like PVC Pipes, Pumpsets etc., required in the execution of centrally funded water works schemes meant for flouride affected areas in the State dispensing the District level purchase in vogue earlier. Refuting the charge as baseless Sri K. Siva Prasada Rao, Minister for Panchayat Raj expressed his readiness to subject himself for any sort of enquiry. Thereupon, I called the Member to substantiate his charge ……" That is more important. Then on the main allegation, he has given a ruling saying, "Thereupon, I called the Member to substantiate his charge producing documentary or other evidence in his possession so as to enable me to arrive at an appropriate decision including a reference to the Ethics Committee for investigation if necessary. Sri Gade Venkat Reddy instead of acceding to my appeal while exhorting the Minister to accept for a probe whether the charge made against him was true or not pointed out that allegations between Members in the House cannot be the subject of reference to the Committee." Lastly what he said is, "to maintain decency, decorum and order in the House and also to prevent the possible misuse of Floor for raising unsubstantiated allegation, I rule that no Member should make allegation of incriminatory nature against a Member or Minister without giving advance notice to the Speaker setting therein the gist of allegations proposed to be made accompanied by documentary or other evidence in support thereof." This is the ruling given by our Ramakrishnudu garu on 31.03.1999.

Another point I would like to mention here that if an Hon'ble Member wants to make an allegation against an officer or an outsider and not a Member of the House, he may make an allegation with the permission of the Speaker provided he has got documentary evidence, otherwise, he cannot make an allegation against a person who is not a Member of the House. That is the ruling given by Kaul and Shekdher or by previous conventions or ruling of Sri Ramakrishnudu is there. I request you to follow this ruling.

SRI N. KIRAN KUMAR REDDY : I think, the ruling given by Sri Ramakrishnudu is based on 921. "The Speaker has laid down the following procedure to be followed in dealing with allegations made against outsiders: (1) No member shall be allowed to make an allegation against an outsider unless he has obtained the prior permission of the Speaker after giving advance notice thereof to the Speaker and the Minister concerned. Such notice shall give the name of the person concerned, the nature of allegation against him and some evidence to show that there is a prima facie case. (2) Where a member makes an allegation in the House against an outsider without obtaining the prior permission of the Speaker, the same may not form part of the record of the House. (3) In the case of allegations made against Government Officers, it will be for the Minister concerned to make a statement in the House, if he so wishes. (4) When

---

[*] An asterisk before the name indicates confirmation by the Member.

a representation from an outsider is substantiated by documentary evidence, the Speaker may, in his discretion, refer the matter to the Government or the Committee on Petitions for inquiry and report.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, ఇప్పుడు కిరణ్ కుమార్ చదివిన దాంట్లో చాలా క్లియర్‌గా ఉంది. బయట అవుట్ సైడర్స్‌పైన ఏమైనా అలిగేషన్స్ పెడితే ఇవన్నీ వర్తిస్తాయి. మేము బయట వాళ్లమీద అలిగేషన్స్ పెడితే కదా, మా అలిగేషన్స్ అన్నీ ప్రభుత్వం పైన . Abuse of power అనే దానిమీద మా అలిగేషన్. Abuse of power అనేది ఈ గవర్నమెంట్ చేస్తోంది. That's why we have given No Trust Motion. X ఇచ్చారు Y కి ఇచ్చారు Z కి ఇచ్చారు అన్నామే గానీ X చెడ్డవాడు, Y చెడ్డవాడు అని మేము అనలేదు. మీకున్నటువంటి పవర్‌ను అబ్యూజ్ చేశారు. అబ్యూజ్ చేశారు కాబట్టి నోట్రస్ట్ నోటీసు ఇచ్చాము. నో ట్రస్ట్ నోటీసు ఇచ్చాము కాబట్టి మాకు మాట్లాడే హక్కు ఉంది. అంతేకానీ బయట వాళ్ల మీద అలిగేషన్స్ పెడితే ఈ రెండూ కూడా వర్తిస్తాయి.

శ్రీ గాదె వెంకటరెడ్డి : రాజశేఖరరెడ్డిగారి బంధవులు, కుటుంబ సభ్యుల మీద అలిగేషన్స్ చేశారు. ఆయన అది చేశారు, ఈయన ఇది చేశారు అని అన్నారు. mis-use of power అన్నారు abuse of power అన్నారు. How the Government mis-used the power or abused the power - you must produce a documentary evidence before the Speaker. That is the fundamental question here. You can't make a sweeping remark without producing a documentary evidence. If you make an allegation of mis-use of power, you must produce documentary evidence onit.
మ.12.40

శ్రీ టి.దేవేందర్‌గౌడ్(మేడ్చల్): అధ్యక్షా, ఒక మెంబరుగా తమరు అడ్వైజ్ అడుగుతున్నారు. మేము నో కాన్ఫిడెన్సు మోషన్ పెట్టాము. దాని మీద మా లీడర్‌గారు చాలా విషయాలు మాట్లాడుతున్నారు. వారి కుటుంబ సభ్యులకు సంబంధించినటువంటి సబ్జెక్టుపైన నోటీసు ఇవ్వాలని చెప్పి వెంకటరెడ్డిగారు చెప్పారు. ఒక ఇన్సిడెంటు కోట్ చేశాము. ఏ విధంగా నోటీసు ఇవ్వాలనో మీరు చెప్పండి. గురుకుల ట్రస్టు దగ్గరకు మా పార్టీకి చెందిన ఎంఎల్ఏలము పోయాము. ఆ చుట్టు ప్రక్కల ఎక్కడ కూడా ఇళ్లు లేవు. ఒక్క ఇల్లే కనిపిస్తుంది. ఇల్లు మొత్తం కంప్లీట్ అయిపోయింది, దాంట్లో కంపెనీ కూడా వున్నది అక్కడ. ఈ ఇల్లు మాత్రమే ఎట్లా కట్టుకున్నారు అంటే ఎవరికి పర్మిషన్ ఇవ్వడంలేదు, because it is a disputed land. ఇది మాత్రమే ఎట్లా కట్టుకున్నారు అంటే ఇది ముఖ్యమంత్రిగారు రాజశేఖరరెడ్డిగారి తమ్ముడిది అని చెప్పారు. ఆ విషయాన్ని మేము ఇక్కడ ప్రస్తావన తీసుకొని వస్తున్నాము, మేము నోటీసు ఇచ్చి ప్రస్తావనచేయాలా నాకు కనిపించినటువంటి సన్నివేశాన్ని, ఇదిగో మీయొక్క తమ్ముడు కనుక మీరు ఎలా చేశారు అక్కడ, పోలీసులు అక్కడకి పోనిస్తలేదు, దగ్గరకు రానివ్వలేదు merely because CM's brother constructed the house here కనుక ఆ విధమైన సన్నివేశంలో మేము ఎవ్వరికి నోటీసు ఇవ్వాలి? ఆ విషయాన్ని ఇక్కడ ప్రస్తావన చేయకుండా మేము ఏ విధంగా మమ్ములను రిస్ట్రిక్టు చేస్తారు? పెద్దలు వారి అనుభవంతో మీరు చెబితే మేము కూడా నేర్చుకుంటాము.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, ఎంత వితండ వాదమో నాకు అర్థం కావడంలేదు. ఎలిగేషన్ నేను చేస్తున్నానని వారి లీడర్ అన్నారు. లేదు ఎలిగేషన్ కానేకాదు అని ఇతను అంటున్నారు. మళ్లీ కేశవ్

అంటున్నారు, కోర్టుకే వీళ్లు డాక్యుమెంట్సు ఇవ్వనటువంటి వాళ్లు మాకు ఎక్కడ దొరుకుతాయి మేము ఎట్లా ప్లేస్ చేస్తామండీ అంటున్నారు. రైట్ టు ఇన్ఫర్మేషన్‌లో ఏమైనా తీసుకోవచ్చు, వీళ్ల వితండవాదం చూస్తావుంటే వాళ్ల డొల్లతనం స్పష్టంగా కనిపిస్తుంది. వాళ్ల దగ్గర ఏమాత్రం ఎవిడెన్సు లేవు. వాళ్లు ఇన్ని రోజులు చేస్తున్నటువంటి ఎలిగేషన్ మరొకసారి ఇక్కడ చేసుకోడానికి ఒక వేదికగా ఉపయోగించుకోడానికి మాకు ఏమి అభ్యంతరం లేదు. దేవేందర్‌గౌడ్‌గారు ఇంకొకటి చెబుతున్నారు. మేము ఎట్లా నోటీసు ఇస్తామని బయట వాళ్లకి మీరు రూలింగ్ ఇవ్వండి. మేము అన్నామా? రోశయ్యగారు ఆ విధంగా అనలేదు. రోశయ్యగారు అన్నటువంటిది మేము అంటున్నది స్పష్టంగా మీకు నిరూపణ అయితే ఒక డాక్యుమెంటు పెట్టండి లేకపోతే సంతకం పెట్టి మీకు ఇవ్వమని చెప్పండి, నోటీసు కాదు. దీని మీద ఇది తప్పు జరిగిందని వాళ్లు రాసి సంతకం పెట్టి మీకు ఇవ్వమని చెప్పండి. మళ్లీ ఇవి అన్ని కూడా రిపీటెడ్ తప్పు అండీ వాళ్లు అంటారు. మళ్లీ స్ట్రాటజిక్‌గా మేము చెప్పినామని అంటారు . వీళ్ల చరిత్ర వుంది, దయచేసి ఇది క్లారిఫై చేయండి.

MR. SPEAKER: Let me clarify. On a person who is not a Member of the House if an allegation is made, the stand is very clear. If any reference has to be made against a person who is not a Member of the House, as per Kaul and Shakdher and also as per the rules it is clearly established that if someone wants to make a charge, he has to produce some evidence on which Speaker's permission is to be sought. As far as evidence is concerned, it can be in the form of evidence which he has in opposition.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఇక్కడ మా ఆరోపణ అంత కూడా కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్సు, అధికార దుర్వినియోగం మీద. అదే మాదిరిగా బంధు ప్రీతిగాని ఆ విషయంలో చెప్పిన ప్పుడు ముఖ్యమంత్రిగారిపైన మంత్రులపైన మేము నిర్దిష్టమైన విషయాలు వారి దృష్టికి తీసుకొని వస్తున్నాము. ఎందుకు మేము నో కాన్ఫిడెన్సు మోషన్ పెట్టాము అంటే ఉదాహరణకు మేము గురుకుల ట్రస్టు దగ్గరకు వెళ్లాము. అక్కడ ఒక్కటే బిల్డింగ్, ఈ బిల్డింగ్ ఎవరిది అని అడిగితే అది ముఖ్యమంత్రిగారి సోదరుడుది అని చెప్పారు. మేము వెళ్లి వచ్చిన తరువాత కూడా డెడికేటెడ్ ట్రాన్సుఫార్మర్ పెట్టి బ్రహ్మాండంగా చేశారు. ఇది బంధు ప్రీతి కాదా? ఆ ఇస్యూని ఎట్లా రైజ్ చేయకుండా ఉంటాము? అదే మాదిరిగా కడప మేయర్‌పైన అక్రమ కలప వ్యవహారం ఏమి చేశారు?మా పాలనలో మాపైన కేసులు పెడతారా అని చెప్పి వాళ్ల ఆఫీస్ ఎటాక్ చేశారు. అది చాలా స్పష్టంగా ముఖ్యమంత్రిగారి బావమరిది కాకపోతే ఆ పనిచేయలేరు. ముఖ్యమంత్రిగారి బావమరిది కాకపోతే ఆ రోజే అరెస్టు చేసేవాళ్లు. ఇది టోటల్‌గా అధికార దుర్వినియోగం చాలా స్పష్టంగా కనిపిస్తుంది. ఆర్‌డిఎస్ అక్కడ మన ముఖ్యమంత్రిగారి తోడల్లుడు ఆయన చాలా స్పష్టంగా అధికార దుర్వినియోగం చేసుకొని బంధు ప్రీతితో అతన్ని ఎలా చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా ప్రజానీకం చాలా అవస్థలు పడుతున్నారు రైతులు అవస్తలు పడుతున్నారు. ముఖ్యమంత్రిగారి వదిన, ఆవిడ ఔటర్ రింగ్‌రోడ్డులో ఎలైన్‌మెంటు మార్పించి ఆ విధంగా ల్యాండ్ కొనుక్కొని ఆ విధంగా లబ్ది పొందారు. ఆవి అన్ని కూడా అధికార దుర్వినియోగం, బంధు ప్రీతికి పరాకాష్ట . అందుకనే మేము పెట్టిన అవిశ్వాస తీర్మానంలో మీరు మీ కుటుంబాన్ని పూర్తిగా సంరక్షిస్తున్నారు తప్ప ప్రజలను పూర్తిగా విస్మరించారు, ప్రజా ధనాన్ని మీ కుటుంబం కోసం ఉపయోగిస్తున్నారు, అధికార దుర్వినియోగం చేస్తున్నారు. దీనిని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పవలసిన అవసరం వున్నది. ఆయన ఎప్పుడు మాట్లాడినా నేను కోటీశ్వరుడ్ని, పుట్టకతోనే కోట్లు ఉన్నాయని చెప్పి మాట్లాడే పరిస్థితి. ఈ డాక్యుమెంటు ఎవిడెన్ను, నేను ఎదో ఒకటి మాట్లడడం లేదు. నేను చాలా స్పష్టంగా ఆదాయపన్ను శాఖకు ఫైల్ చేసిన రిటర్న్, అసెంబ్లీ ఎథిక్స్ కమిటికి ఇచ్చిన రిపోర్టు . ఈ మూడింటిని ఆధారం చేసుకొని 2003-04లో ముఖ్యమంత్రిగారి ఆదాయం 10 లక్షల 6 వేల రూపాయలు,

వారి కుమారుడికి 11 లక్షల 3 వేల రూపాయలు, ఆయన సతీమణి ఆదాయం 5 లక్షల 50 వేల రూపాయలు, మొత్తం కలిపి 26 లక్షల 59 వేలు వారి కుటుంబ ఆదాయం . ఇవి నా ఫిగర్సు కాదు మీరు ఇచ్చిన రికార్డ్సు అన్ని ఉన్నాయి, ఆ రికార్డ్సు ఆధారంగా నేను మాట్లాడుతున్నాను. మీ పేరుతోఉన్న ఆస్థి 39 లక్షల 51వేల రూపాయలు, మీ కుమారుడి పేరుతో ఉండేది కోటి 73 లక్షల91 వేల రూపాయలు, మీ సతీమణిగారి పేరు మీద వుండేది 87 లక్షల 10 వేలరూపాయలు, మొత్తం మూడు కోట్ల 52 లక్షల రూపాయలు ఆస్థులు మీ కుటుంబ సభ్యుల పేర్లతో ఉన్నాయి. 2004 నాటికి మీ వ్యాపార సంస్థలు అన్నీ 1992లో స్థాపించబడిన ఫారెస్టు ప్లాంటేషన్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్, దాని మీద క్యాపిటల్ వచ్చి 42 లక్షల రూపాయలు, మీ వార్షిక ఆదాయం 20 లక్షలు, అది కూడా ఇంకా కొంతమంది మెంబర్సు ఉన్నారు. విజయలక్ష్మీ మినరల్సు ఇది ఒక కుటుంబం పార్ట్నర్‌షిప్. ఇందులో మీ మిసెస్, మీ డాటర్ వీళ్లు అందరు కూడా మెంబర్సుగా ఉన్నారు. దాని ఆదాయం 20 లక్షల నుంచి 30 లక్షల రూపాయలు . సరస్వతి పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ 31.3.99లో గంధీ ఈశ్వరరావు అనే వ్యక్తి స్థాపించాడు . 31.10.99 ఆ కంపెనీ మీరు కొనుగోలు చేశారు. మీరు ఏ కారణాలవల్లనో పూర్తి చేయకుండా 2004 తరువాతనే పెట్టుబడులు పెట్టుకున్నారు. మొత్తం క్యాపిటల్ వచ్చి 3 కోట్ల 51 లక్షల రూపాయలు, అదే మాదిరిగా తాండూరు పవర్ కంపెనీ లిమిటెడ్ ఆ సంస్థ బెంగుళూరికి చెందిన గార్వొడ అనే వ్యక్తి 23.10.1998లో స్థాపించి జూన్ 2001లో మీ కుమారుడు కొనుగోలు చేశారు. 2002లో ఐఆర్ఇడిఏ క్రింద 66కోట్ల రూపాయాలు అప్పు అడిగారు.

మ.12.50

2002వ సంవత్సరంలో ఐఆర్ఇడిఏ క్రింద 66 కోట్ల రూపాయలు అప్పు అడగాలని అనుకున్నారు. అది వద్దు అనుకొని బ్యాంకుల నుంచి 90 కోట్ల రూపాయలు తీసుకున్నారు. ఈ ప్రాజెక్టు పనులు పూర్తిగా , మీరు 2004వ సంవత్సరంలో మొదలు పెట్టారు. స్వంత పెట్టుబడి రు. 55 లక్షలు పెట్టారు. మే నెలలో ఉత్పత్తికి వచ్చింది. 2004వ సంవత్సరం నుంచి 2005వ సంవత్సరం వరకు నిర్మాణంలో వున్నాయి. 2004-2005వ సంవత్సరం వరకు లాభాలు లేవు. లాభాలు లేకపోయినా 10 రూపాయల షేరును, 20 రూపాయలు చేసి, సుమారుగా మీరు చూస్తే, ఆ షేర్స్ ద్వారా అన్ని 6 కోట్ల 65 లక్షల రూపాయల ఆదాయాన్ని చూపించారు. అంతకు ముందు మీ ఆదాయం రు. 26 లక్షలు. 2004-2005వ సంవత్సరమునకు వస్తే రు. 6 కోట్ల 65 లక్షల రూపాయలు మీ ఆదాయం. అవి కూడా బినామీ కంపెనీలు ఎక్సెల్‌ప్రో సాఫ్ట్‌కాని, లేటెస్టు ఫైనాన్షియల్ లిమిటెడ్ గాని, జడ్ అండ్ ఇన్‌ఫోటెక్ గాని, సాయిల్ సూర్య వేర్ హౌసింగ్ లిమిటెడ్ గాని, సిగ్మా ఆక్సిజన్ లిమిటెడ్,ఈ 5 కంపెనీలకు అమ్మి, బ్లాక్ మనీని, వైట్ మనీ చేశారు. అవినీతి డబ్బులను వైట్ చేసుకున్నారు. అదే విధంగా ఇంకా 15 కంపెనీలను మీరు ఫార్మ్ చేసుకున్నారు. ఆ కంపెనీలు రఘురాం సిమెంట్స్, బ్రహ్మణీ స్టీల్స్, సాక్షి పేపర్, సౌత్ కెనరా ఎలక్ట్రిక్ కంపెనీ, ఫ్లాగ్రో ప్రాపర్టీస్ లిమిటెడ్, స్కేల్ ఆన్ టెక్నాలజీ, ఏవిబి లిమిటెడ్, కార్నల్ ఏసియా హోల్డింగ్ లిమిటెడ్, స్వస్తిక్ పవర్ ఇంజనీరింగ్ లిమిటెడ్, పులివెందుల పాలిమర్స్ ప్రైవేట్ లిమిటెడ్, సిలికాన్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్, భగవాన్ సన్నిధి ప్రైవేట్ లిమిటెడ్, 13 కంపెనీలను మీరు స్థాపించుకున్నారు. ఇవన్ని కూడా బినామీలు వున్నాయి. మీ స్వంతం వున్నాయి. ఇక్కడ మీరు చేస్తున్న పని మీరు చూస్తే, తాండూర్ పవర్ ప్లాంట్‌లో నేను అడుగుతున్నాను. ఎందుకంటే ఇది చాలా సిరియస్ విషయం. మీకు సిరియస్ కాకపోవచ్చును. గాని, రాష్ట్ర ప్రజానీకానికి సంబంధించిన విషయం. మీ అవినీతికి పరాకాష్ట, మీ అవినీతి గురించి నేను చెప్పడం కాదు. మీరు ఇచ్చిన రికార్డుల ఆధారంగానే నేను చెబుతున్నాను. తాండూర్ కంపెనీలో మారిషస్ కంపెనీ వచ్చింది. 2005వ సంవత్సరములో 1 కోటి 75 లక్షల 49 వేల 307 సాధారణ షేర్లు. ఈ కంపెనీ లిస్టెడ్ కంపెనీ కాదు. పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ , లిస్టు చేయలేదు. ట్రేడింగ్ లేదు. షేరు ఎంటర్

వ్యాల్యూ లేదు. అలాంటి కంపెనీని 10 రూపాయల షేరును తీసుకొని పోయి ప్రిమియం 61 రూపాయలు తీసుకొని, 71 రూపాయలు షేర్ వ్యాల్యూ చేశారు. 71 రూపాయలు చేసి, 2 పై క్యాపిటల్ పిసిసి క్రింద మొత్తం మారిషస్ కంపెనీ అనే ఫ్రిక్షన్ కంపెనీ పెట్టుకొని రు. 124.60 కోట్లు ఆ కంపెనీ ద్వారా తీసుకొని వచ్చారు. అంటే కంపెనీ ఖర్చు ఎంత అయిందో ఖర్చు అంత ఒకేసారి వచ్చేసింది. మీ లాంటి తెలివి తేటలు వుంటే, హౌస్‌లో వున్న వారి అందరికి వ్యాపారం గురించి చెప్పుతే, అందరూ కూడా వ్యాపారంలోకి బ్రహ్మాండంగా దిగుతారు. మీ లాంటి ఆదాయాలు వస్తే, బ్రహ్మాండంగా చేయగలుగుతారు. ఈ రోజు నేను చాలా స్పష్టంగా అడిగేదీ Fictitious, It is a public Limited company, ఈ కంపెనీని మీరు స్థాపించారు. స్థాపించిన తర్వాత ముందుగానే 10 రూపాయల షేరును, 20 రూపాయలుగా చేసి ఒక సంవత్సరం 6 కోట్ల 65 లక్షల రూపాయలు ఆదాయం చూపించారు. రెండవది దీనిలో సగం షేర్లు మాత్రమే అమ్మి 1 కోటి 75 లక్షల 49 వేల 307 షేరులు అమ్మి 125 కోట్ల రూపాయలు తీసుకొని వచ్చారు. మామూలుగా ఎవరైన కంపెనీలు తీసుకొని వస్తే, మీ అడిటర్ ఎవరైతే వున్నారో, ఆ అడిటర్‌ను ఆ కంపెనీ ద్వారా రాజీనామా చేయించి, ఆ కంపెనీ ద్వారా మరల డైరెక్టర్‌గా తీసుకొని వచ్చారు. అంటే మీ అడిటర్‌ను ఎవరైతే పరిశ్రమలు పెడుతారో సంవత్సరం కూడా గడవకుండా, 10 రూపాయల షేరును 75 రూపాయలకు ఇచ్చి, మరల మీ అడిటర్‌నే అందులో డైరెక్టరుగా పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ యొక్క విజయా సాయి రెడ్డి అయితే ఓరియంటల్ బ్యాంకు ఆఫ్ కామర్స్ డైరక్టరుగా మీరే ఇప్పించారు. తిరుమల తిరుపతి బోర్డు మెంబరుగా మీరే ఇప్పించారు. ఇవన్నియూ కూడా మీరు వచ్చిన తర్వాతనే జరిగాయి. ఇప్పుడు నేను అడుగుతున్నాను. 2 పై క్యాపిటల్ ఇండియా లిమిటెడ్, ఏ విధంగా మీకు రూ. 125 కోట్లు ఇచ్చింది? ఇది మీ డబ్బులే, ఇది అవినీతి డబ్బులు. మారిషస్ రూట్‌లో తీసుకొని వచ్చి, ఆ అవినీతి డబ్బులను, వైట్ చేస్తున్న మాట వాస్తవం అవునా కాదా అని, ఈ సందర్భంగా ఈ ముఖ్య మంత్రి గారిని నిలదీస్తున్నాను. సమాధానం చెప్పవలసిన అవసరం వుంది. రాష్ట్ర ప్రజానీకం తెలుసుకోవలస్సిన అవసరం వుంది. ముఖ్య మంత్రి గారు తప్పకుండా చెప్పి తీరాలి. 26 లక్షల రూపాయల ఆదాయం వుండే కుటుంబము రెండు సంవత్సరాలలోనే ఈ రోజు రఘు రాం సిమెంట్ పెట్టారు. రూ.500 కోట్లు ఖర్చు పెడుతున్నారు. ఈ రూ. 500 కోట్లు ఇంకా రూ. 1,000 కోట్లు అవుతుందో మరెంత అవుతుందో తెలియదు. దీనికి పెట్టే పరిస్థితి వచ్చింది. అంబుజాకు అయితే ఆ రోజు లీజుకు ఇస్తే, అది క్యాన్సిల్ చేసి ఈ రఘు రాం సిమెంట్ కంపెనీకి ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఇది అధికార దుర్వినియోగం కాదా అనేది చెప్పాల్సిన అవసరం వుంది. ఈ రోజు బ్రహ్మణి స్టీల్ వుంది. నేను చాలా క్లియర్‌గా చెబుతున్నాను. ఇది మీ బినామీ సంస్థ. అందుకనే మీ ఇష్ట ప్రకారం మొత్తం లీజుకు ఇచ్చారు. ఇది వాస్తవం. ఈ రోజు ఏ కోర్టుకు పోయిన సరే, తప్పు పట్టే పరిస్థితి వస్తుంది. ఈ రోజు మీరు అవినీతి డబ్బును ఇష్ట ప్రకారంగా తవ్వుకుంటున్నారు. దినానికి రూ.7 కోట్ల నుంచి రూ. 10 కోట్ల వరకు ఓబులాపురం మైన్స్‌లో అవినీతి డబ్బులు వస్తున్నాయి. ఇది వాస్తవం. అక్కడ కూడా మీకే షేర్స్ వున్నాయి. అతను మీ బినామీ పేరుకు తప్ప ఇంకొక్కటి కాదు. అందుకనే మీరు పూర్తిగా సహకరించవలసిన పరిస్థితి వచ్చింది. రూ.10,000 కోట్లు పెట్టారు. రూ.26,00,000లు ఆదాయం వచ్చిన వ్యక్తులు, రూ.10,000 కోట్లు పెట్టి స్టీల్ ఫ్యాక్టరీ పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. మూడవది అధ్యక్షా, సాక్షి దిన పత్రిక మొన్ననే ఇనాగరేషన్ చేశారు. 23 ఎడిషన్లు పెట్టారు. రూ. 500 కోట్ల ఖర్చు చేశారు. వారే ఇచ్చారు. స్టేట్‌మెంట్ ధన్యవాదాలు ఇస్తూ, 12 లక్షల 70 వేల కాపీలు అమ్ముతున్నారు. ఈ రోజు ఒకొక్క కాపీకి రూ. 15 అవుతుంది. వీర్లు రూ.2 కలెక్ట్ చేస్తున్నారు. మిగిలిన అన్ని తెలుగు దిన పత్రికలు రూ. 3 వసూలు చేస్తే, మీరు మాత్రం రూ.2 వసూలు చేస్తున్నారు. మార్కెటింగ్ అంత పోతే వీరికి రూ.1 మాత్రమే వస్తుంది. అంటే రూ. 15 నుంచి రూ. 1 పోతే రూ. 14 ఒక్కొక్క కాపీకి నష్టం వస్తుంది. ఒక నెలకు నష్టం వేసుకుంటే దగ్గర దగ్గర 1 కోటి 50 లక్షల రూపాయల నుంచి 1 కోటి 75 లక్షల రూపాయలు నష్టం వస్తుంది. ఈ విధంగా లెక్క వేసుకుంటే

450 కోట్ల నుంచి 500 కోట్ల రూపాయలు నష్టం వచ్చే పరిస్థితి వుంది. మీరు 26 లక్షల రూపాయల ఆదాయం వుండే అసామి, ఈ రోజు 450 కోట్ల రూపాయలు సంవత్సరానికి నష్టాన్ని భరించే పరిస్థితి వచ్చిందంటే, ఈ డబ్బులు ఏవరివని అడుగుతున్నాను. ఇది అధికార దుర్వినియోగం కాదా? బంధుప్రీతి కాదా? మొదటి రోజు పేపర్ ఇనాగరేషన్ చేస్తే, ఆ రోజే ప్రకటన ఇస్తారు. ఇది ప్రపంచం మొత్తంలో ఎక్కడ జరుగదు. ఆ విధంగా మీరు చూస్తే, అన్ని కూడా కలర్స్‌తో ఆరు నెలలు ఎవరూ కూడా ప్రకటన ఇవ్వరు. అలాంటి వీళ్లు మాత్రం మొదటి రోజు ప్రకటనలు ఇచ్చుకోవడం, పూర్తిగా అధికార దుర్వినియోగానికి పరాకాష్ట ఇది. ఇంకొక్క ప్రక్క పెద్ద పెద్ద ప్రకటనలు చేయిస్తున్నారు. ప్రకటనలు ఎందుకు ఇస్తారంటే ఈ ముఖ్య మంత్రి గారు పనులు చేస్తారు. కాబట్టి, ఆ పేపర్ ఈయన కుమారినిదే కాబట్టి, కావాలని ప్రకటనలు ఇవ్వవల్సిన పరిస్థితి వచ్చింది. భారత దేశంలో చాలా మందిని చూశాం. పేపర్‌లు పార్టీకి పెడుతారు. కాని, స్వంతగా పేపర్ పెట్టుకున్న వ్యక్తి అది కూడా ముఖ్య మంత్రిగా వుండి, అధికార దుర్వినియోగం చేసి, అవినీతికి పాల్పడి ఈ రోజు పేపర్ పెట్టడం ఈ ఒక ముఖ్య మంత్రి గారిని మాత్రమే చూస్తున్నాం. ఇవి అన్ని నేను చెప్పేది కాదు. సాక్ష్యాలతో వున్నాయి. డాక్యుమెంటరీ సాక్ష్యం వుంది. మీరు సబ్‌మిట్ చేసిన రిటర్న్స్ వున్నాయి. మీరు ఒకసారి అన్నారు. నాకు ఏమి డబ్బులు అవసరం లేదు. బినామీ ఆస్తులు అవసరం లేదు. నా కుమారిని ఆస్తి రూ.40 కోట్లు అని, మీరే చెప్పారు. సంవత్సరం ఆదాయం రూ.40 కోట్లను తేది 29-7-2007 ఇప్పుడు కూడా మీరు ఆదాయపు పన్ను కోటి రూపాయలు కట్టే పరిస్థితి లేదు. నేను అడుగుతున్నాను. రూ. 40 కోట్లు అంటే రూ.13 కోట్లు ఆదాయపు పన్ను కట్టాలి. అది కట్టారా అని నేను అడుగుతున్నాను. అది వయొలేట్ చేశారని అడుగుతున్నాను. ఎందుకు కట్ట లేదని నేను ముఖ్య మంత్రి గారిని ప్రశ్నిస్తున్నాను. వారి ఆదాయం 2005-2006 నుంచి వారి ఆదాయం 1 కోటి రూపాయలు. 1 కోటి రూపాయలు ఆదాయం వస్తే, రూ.39 కోట్లు ఎక్కడ వున్నాయి? ఎక్కడ ఖర్చు పెట్టారో మీరు సమాధానం చెప్పవలస్సిన అవసరం వుంది. నేను ఇంతకు ముందే చాలా స్పష్టంగా చెప్పాను. ముఖ్య మంత్రి గారు గాని, వారి మనుష్యులు గాని, ఏ విధంగా నల్ల ధనాన్ని, అవినీతి డబ్బులను వైట్ చేయాలని ఆలోచిస్తున్నారు. ఈ రోజు మీరు చూస్తే, కొడుకు సొమ్ముతోనే బ్రతుకుతున్నానని, ఆ విధంగా చూస్తే, నేను చెప్పడం కాదు. వాళ్ల యంపీ మధుయాస్కీ చెబుతున్నాడు. అభివృద్ధి ఎక్కడ జరిగింది? అవినీతి అక్రమాలలోనా? అదిష్టాన వర్గానికి తప్పుడు సమాచారం ఇస్తున్నారని, అదే మాదిరిగా ఇంకొక ప్రక్క కడప జిల్లాకు రూ. 8 వేల కోట్లు, మొత్తం 23 జిల్లాలకు కాదని, వాళ్ల ఎంఎల్ఏ శంకర్ రావు గారు ప్రశ్నించాల్సి వచ్చింది. సాగు నీటి ప్రాజెక్టులలో పూర్తిగా ధన యజ్ఞం జరుగుతుందని, వాళ్ల యంపీ మాట్లాడే పరిస్థితి వచ్చింది. అవినీతి మనో వేగాన్ని మించిపోయిందని వాళ్ల ఎంఎల్ఏ గుదిబండ వెంకట రెడ్డి గారు అనే పరిస్థితి వచ్చింది. కొందరు ఎంఎల్ఏలు అధికారులను బెదిరించి పనులు చేయించుకుంటున్నారు.

మ.1.00

కొందరు ఎమ్ఎల్ఏలు అధికారులను బెదిరంచి పనులు చేసుకుంటున్నారు. మరి కొందరు ఏసీబీకి పట్టిస్తామంటూ సొమ్ము లాగేసుకుంటున్నారు. కొందరు ఎమ్ఎల్ఏలు నెలసరి మామూళ్లను తీసుకుంటున్నారు. ప్రతీ పనికి కమీషన్ తీసుకుంటున్నారని వారి పార్టీ సభ్యులే చెపుతున్నారు. కడకు, పెద్దమనిషి సత్యనారాయణ రావు మాట్లాడుతూ వై.యస్. రాజశేఖర రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలయజ్ఞం పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందని అన్నారు. రాజశేఖర రెడ్డిగారూ, ఈ రోజున ఈ దేశంలో చాలా అవినీతిని చూశాము. భోఫార్స్ కుంభకోణం విలువ రు. 65 కోట్లయితే 105 మంది ఎంపీలు రాజీనామా చేశారు. షుగర్ స్కామ్, హవాలా కుంభకోణం రు.67 కోట్లు. కాంగ్రెస్ పార్టీ ఫారెక్స్ స్కామ్ రు.3.5 కోట్లు, పెట్రోలు పంపుల

అలాట్‌మెంట్‌లో రు.297 కోట్లు. ఇవన్నీ పరిశీలిస్తే ఆ కుంభకోణానికి, మీరు చేసే కుంభకోణానికి ఏ మాత్రం పొంతన లేదని నేను తెలియజేస్తున్నాను. రు.5,80,000 కోట్ల విలువ చేసే బాక్సైట్ ఉంది. రు.40,000 కోట్ల విలువ చేసే గ్రానైట్ ఉంది. రు. 1,00,000 కోట్ల ఐరన్ ఓర్ ఉందని అనుకుంటున్నాము. కానీ ఇంకా ఎక్కువ విలువ చేసే ఐరన్ ఓర్ ఉండే అవకాశం ఉంది. మొత్తం రు.7,20,000 కోట్ల విలువ చేసే ఖనిజ సంపద ఉంది. ఇదంతా ఆరు మందికే అని వారు ఇచ్చారు. ల్యాండ్స్ చూస్తే 152 మంది , వారు కాకుండా స్పెషల్ ఎకనామిక్ జోన్లు పెట్టి 65 మంది క్రొత్త జాగీరుదార్లను తయారు చేస్తున్నారు. 25,00,000 నుండి 30,00,000 కోట్ల వరకు వస్తుంది. కాన్సెప్ట్ స్కూళ్లకు 40 మందికి ఇచ్చారు. మీరు బినామీ పేర్లతో చాలా మందికి ల్యాండ్ అన్యాక్రాంతం చేశారు. భూకబ్జాలు చేశారు. ఈ ఆస్థి విలువ రు. 1,50,00,000 లకు తక్కువ కాకుండా ఉంది. వంద మంది కాంట్రాక్టర్లకు రు.46,000 కోట్లు, రు.1,36,000 కోట్లకు పెరిగిపోయింది. కాంట్రాక్టుల్లో, ఇరిగేషన్ వర్కుల్లో రు.40,000 నుండి 50,000 కోట్లను దోచుకుంటున్నారు. మొత్తం 250 మందికి రు.8,50,000 కోట్ల విలువ చేసే ఆస్తులను కట్టపెట్టారు. ఈ రాష్ట్ర ప్రజానీకం ఏమి కావాలో ఆలోచించవలసిన అవసరం ఈ ప్రభుత్వానికి ఉంది. ఈ రోజు మేము అవిశ్వాస తీర్మానం పెట్టామంటే ప్రజల సంపదను దోచుకుంటున్నారు. బంధు ప్రీతితో, అధికార దుర్వినియోగం చేస్తున్నారు. ఈ రాష్ట్రం భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా తయారయ్యే పరిస్థితి వస్తుంది. భవిష్యత్తులో చాలా సమస్యలు వస్తాయి.

ముఖ్యమంత్రిగారూ, Mohamed Suharto, Ferdinand Marcos, Mobutu Sese Seko, Isani Abacha, Slobodan Milosecvic, Jean-Claude Duvalier, Akberto Fujimori, Pavlo Laxarenko, Arnoldo Aleman, Joseph Estrada ఇది ప్రపంచంలోని టాప్ టెన్ అవినీతిపరుల లిస్ట్, ఇది ట్రాన్సపరెన్సీ ఇంటర్నేషనల్ గ్లోబల్ కరప్షన్ రిపోర్టు, 2004లో తయారయ్యింది. ముఖ్యమంత్రిగారు ఈ రోజు ఒక పని చేశారు. వీడీఎస్ స్కీమ్ ద్వారా రు.1500 కోట్ల అవినీతి జరిగిందని బయట పెట్టారు. అసైన్డ్ భూములన్నీ వశపరచుకోవడానికి చట్టాన్నే మార్చేశారు. సెంట్రల్ గవర్నమెంట్‌లో వారే ఉన్నారు కాబట్టి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను ఒప్పించండి. అసైన్డ్ భూములకు సంబంధించిన చట్టాన్ని మార్చినట్లుగా, అవినీతి డబ్బులకు చట్టాన్ని మార్చి లీగలైజ్ చేసుకోవడానికి మీరు కృషి చేయండి. మీరు తప్పనిసరిగా దానిని సరిచేసే అవకాశం ఉంది. మీరు హైకమండ్‌కే హైకమాండు. సోనియాగాంధీ మీ కంట్రోల్లో ఉంది. మీరు వారికి అవసరమైనవన్నీ సమకూరుస్తారు కనుక, రాష్ట్రంలోని డబ్బులన్నీ హైకమండ్‌కు వెళతాయి కాబట్టి తప్పకుండా వారు ఒప్పుకుంటారు. ఆ చట్టాన్ని మన రాష్ట్రానికి తీసుకువస్తే ప్రపంచంలోని పది మంది రిచ్చెస్ట్ పీపుల్లో , మీరు కూడా తయారయ్యే పరిస్థితి వచ్చింది. మీకు డబ్బు పిచ్చి పట్టింది. గంటకు ఒక కోటి రూపాయల సంపాదన అని నేను అన్నాను కానీ, గంటకు కోటి రూపాయలకు మించిపోయే పరిస్థితి వచ్చింది. ఇది వాస్తవం. ఇలాంటి అవినీతి కార్యక్రమాలు చేసిన ఈ ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు అధికారంలో ఒక్క నిమిషం కూడా ఉండడానికి వీలు లేదు. మేము అందుకే ఈ అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాము. ఇమీడియట్‌గా ఈ మంత్రివర్గం రాజీనామా చేసి దిగిపోవాలని కోరుతున్నాను. ఇది నా కోరిక కాదు. ప్రజల కోరిక. రాష్ట్ర భవిష్యత్తు కోసం చెపుతున్నాను. ఇలాంటి ముఖ్యమంత్రి రాష్ట్రంలో వుంటే, అధికార దుర్వినియోగం చేసి, డబ్బులు సంపాదించుకుంటున్నారు. రాష్ట్రంలో ఎలక్షన్లలో గెలవడం కోసం వయొలెన్స్ పెట్టి రాజకీయాలను వ్యాపారంగా చేసే పరిస్థితి వచ్చింది. ఇది చాలా దారుణమైన పరిస్థితి. ఈ పరిస్థితికి ఒకటే విరుగుడు ఉంది. ఇలాంటి అవినీతి పరుడైన, బంధుప్రీతి కలిగిన, మనుషులకు సహాయం చేయలేని ముఖ్యమంత్రి ఒక్క నిమిషం కూడా ముఖ్యమంత్రిగా ఉండడానికి అర్హుడు కాదు. అందుకే మేము అవిశ్వాస తీర్మానమును పెడుతున్నాము.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

శ్రీ కొణిజేటి రోశయ్య: అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ చట్టాన్ని మార్చమని చెప్పారు. చట్టాన్ని మార్చినా, మేము ఎలానో ఎన్నికల్లో ఓడిపోయే వాళ్లం కనుక మాకు మార్చిన చట్టం ఉపయోగపడదు. వచ్చే నెలలో వారే అధికారంలోకి రాబోతున్నారు. ఎన్నికలలో వారే గెలుస్తామని కలలు కంటున్నారు. వారి కోసం చట్టాన్ని మార్చమంటారా? మాట్లాడే మాట సవ్యంగా ఉండాలి. వారు చదివినపేర్లు కూడా విజిబుల్‌గా లేవేమో, అందుకే తప్పులు వచ్చాయి. ప్రపంచ చరిత్ర తెలిసిన మీరు తొమ్మిది సంవత్సరాలు పరిపాలన చేశారు. తొమ్మిది సంవత్సరాల వారి పాలనలో వారే అధికులా లేక ఇంకెవరైనా అధికులా అనే అంశం ఈ రోజు సాయంత్రం లేక రేపు ప్రొద్దున చర్చలో వస్తుంది.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, రోశయ్యగారు మాట్లాడుతూ, వచ్చేది తెలుగుదేశం పార్టీ అని ముందే చెప్పేస్తున్నారు. చాలా సంతోషం. చట్టాన్ని మీ గురించి తీసుకురావాలా అని వారు అడిగారు. చట్టాన్ని మార్చమన్నది మా గురించి కాదు. వారు సంపాదించినవన్నీ రాటిఫై చేసుకోవడానికి చట్టాన్ని మార్చమని అడిగాము. 2004-2005 సంవత్సరంలో ఇంటర్నేషనల్ ట్రాన్సపరెన్సీ అథారిటీ వారు ఒక సర్వే చేశారు. ఆ సర్వేలో బహుశా, సుహార్తోను మించే మన రాష్ట్ర ప్రభుత్వం ఉందని చాలా స్పష్టంగా తెలుస్తోంది. ప్రజలు కూడా విశ్వాసం కోల్పోయారు. రోశయ్య గారు లిస్ట్ అడిగారు. దానిని పంపుతాము.

శ్రీ కొణిజేటి రోశయ్య: అధ్యక్షా, గౌరవ మిత్రులు యనమల రామకృష్ణుడు గార్కి వ్యంగ్యము ఏమిటో, సవ్యము ఏమిటో అర్థం కావడం లేదు. వారు తెల్లవారు జామున లేచిన దగ్గర నుండి బెల్లు కొడుతున్నారు, కలలు కంటున్నారు. వారి గురించి కార్టూన్లు వేస్తు న్నారు. మీరు పగటి కలలు కంటున్నారు కనుక మీరు అధికారంలోకి వస్తున్నారు అన్నాను. నేను శాసనసభా సభ్యుడిగా, ఒక బాధ్యత కలిగిన మంత్రిగా పొరపాటున వారు అధికారంలోకి వస్తున్నారు అంటే బయట నన్ను రోడ్డు మీద కూడా తిరగనివ్వరు. అది వారు గుర్తు పెట్టుకోవాలి. వారు వూహాలోకంలో ఉన్నారు. మీరు అధికారంలోకి వచ్చినట్లు, కూర్చున్నట్లు కలలు కంటున్నారు. రామకృష్ణుడు గారూ, మీరు మానిసిక స్థితిని సరిచేసుకోవడం మంచిది.

మ.1.10

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, మేం ఎప్పుడూ నిజాలే చెపుతాము. తెలుగుదేశం పార్టీ నేతలు ఎవరైనా నిజాలు చెపుతారు. కలలు కనే అలవాటు మాకు లేదు. అధ్యక్షా, కలలు కనే అలవాటు ఒక్క రాజశేఖర్‌రెడ్డిగారికే ఉంది. ఆ అలవాటు ఉన్నట్లు వారి తనయుడే స్వయంగా చెప్పారు, మా నాన్నగారు రాత్రి కలలు కంటే, పొద్దుటి కల్లా ఫైల్స్ మీద సంతకాలు పెడతారని. కాబట్టి మాకు కలలు కనే అలవాటు లేదు.

శ్రీ ఆదాల ప్రభాకర రెడ్డి (సర్వేపల్లి): అధ్యక్షా, నేను సభలో లేని సమయంలో మాజీ ముఖ్యమంత్రిగారు నా పేరు చెప్పడం జరిగింది. అధ్యక్షా, నేను కాని, మా కుటుంబం గాని గత 30 సంవత్సరాలుగా కన్‌స్ట్రక్షన్ బిజినెస్ చేస్తున్నాము. వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, 1994-99 మధ్య కాలంలో నేను రూ. 100 కోట్ల విలువ గల పనుల్ని వారి ఆధ్వర్యంలోనే చేపట్టడం జరిగింది. అప్పుడు రాష్ట్రంలో ఒక ఇండివిడ్యుయల్ అత్యధిక మొత్తంలో ఇన్‌కమ్ ట్యాక్స్ కట్టిన వ్యక్తిగా నాకు పేరు వచ్చింది. నాకు అవార్డు కూడా ఇచ్చారు. వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నన్ను పిలిచి, నువ్వు సంపాదించుకున్నది చాలు, రాజకీయాల్లోకి రమ్మనమని

వారే స్వయంగా ఆహ్వానించారు. ఆ సమయంలో వారి చేతనే నా కంపెనీ మీద ఉన్న నా ఇండివిడ్యుయల్ పేరును రద్దు చేయించారు. ఆ రోజు రాజకీయాల్లోకి వచ్చాను. ఆ రోజు నుండి ఈ రోజు వరకు నా పేరుతో ఎక్కడైనా పనులు చేస్తున్నట్లు ఋజువు చేస్తే, నేను ఇప్పుడే ఇక్కడే రాజీనామా చేసి వెళ్లిపోతాను. అలా కాకపోతే, వారు ఏమైనా రాజీనామా చేస్తారా అని అడుగుతున్నాను. కాబట్టి ఇటువంటి అసత్యపు మాటలు మాట్లాడటం మంచి పద్ధతో కాదో మీరు ఒకసారి ఆలోచించమని కోరుతూ, మున్ముందు ఇటువంటి మాటలు మాట్లాడవద్దని మనవి చేసుకుంటున్నాను.

MR SPEAKER: It is 1.30 PM now. Again, in the evening, we have a sitting. You have option to speak till 1.30 PM and continue in the evening session of if you so desire, we can break up now and meet at 4.30 PM. ... Then, we will continue till 1.30 PM and break for lunch.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : అధ్యక్షా, ఈరోజు No Confidence Motion ను వారు ఎందుకు ప్రవేశపెట్టారో మాకైతే అర్థం కావడం లేదు. ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారు ప్రజల చేత ఎన్నుకోబడి, ఎమ్.ఎల్.ఏ.ల సహాయంతో, కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ ఆశీస్సులతో ముఖ్యమంత్రి అయ్యారు తప్ప, ఎవరి కుర్చీనో లాక్కొని ముఖ్యమంత్రి అయిన వ్యక్తి కాదు. అది కూడా పిలిచి పిల్లను ఇచ్చిన మామ కూర్చీని లాక్కొని ముఖ్యమంత్రి అయిన వ్యక్తి కానే కాదు......

(షేమ్ షేమ్ అని కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు అనసాగారు)

ప్రజా బలంతో, ఎన్నికల్లో ప్రతి ఒక్క ఓటరుకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే ధైర్యంతో, మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రతి ఒక్క హామిని అమలు చేసే సత్తా గల నాయకుడు రాజశేఖర్‌రెడ్డిగారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన దాని కంటే చాల ఎక్కువ హామీలను ఈ నాలుగు సంవత్సరాల్లో అమలు చేయడం జరిగింది. పోయినసారి, చంద్రబాబునాయుడుగారు ఇచ్చిన అవిశ్వాస తీర్మానం నేను చదివాను. ఆయన ఆనాడు మాట్లాడుతూ మొట్టమొదటగా ఈ ప్రభుత్వం 26 అంశాల్లో విఫలమయిందని, మ్యానిఫెస్టోలో చెప్పినవి ఏవీ ఆనాటి ప్రభుత్వం చేయలేదన్నారు. కాని ఈ రోజు ఒక్కటి కూడా చెప్పలేకపోయాడు. అదొక్క ఉదాహరణ చాలదా రాజశేఖర్‌రెడ్డిగారు మ్యానిఫెస్టోలో చెప్పినవన్నీ అమలు చేశారనిచెప్పడానికి...

(అధికార పక్ష సభ్యుల నుండి హర్షాతిరేకం )

అధ్యక్షా, వారు ఎందుకు ఈ రోజు అవిశ్వాస తీర్మానం పెట్టారు? మేము 24 లక్షల మంది రైతులకు ఉచితంగా కరెంట్ ఇస్తున్నందుకా? తొమ్మిది సంవత్సరాల్లో మీరు ఏడుసార్లు కరెంట్ ఛార్జీలు పెంచి, రైతుల నడ్డి విరొగ్గొట్టగా ఈరోజు మేము ఉచితంగా కరెంట్ ఇస్తున్నందుకు మీరు అవిశ్వాస తీర్మానం పెట్టారా?

లేక, గత 60 సంవత్సరాలుగా 3 వేల టిఎంసిల నీరు వృధాగా సముద్రంలో పోతుంటే, మరో ప్రక్క నాలుగు లక్షల ఎకరాల పైగా బీడు భూమిగా ఉంటే, జలయజ్ఞం ద్వారా కోటి ఎకరాలను సాగులోకి తెచ్చేందుకు ప్రణాళికలు రూపొందించినందుకు అవిశ్వాస తీర్మానం పెట్టారా? లేకపోతే, కోటి జనాభాకు తాగునీరు ఇచ్చేందుకు ప్రణాళికలు తీసుకుని వచ్చినందుకు అవిశ్వాస తీర్మానం పెట్టారా? దేని కోసం పెట్టారో వారు ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని కోరుతున్నాను.

మహిళలకు పావలా వడ్డీ పథకం వర్తింప చేస్తున్నది ఈ ప్రభుత్వం. గతంలో మహిళా స్వయం సహాయక గ్రూపుల్ని కేవలం మీటింగులకే తిప్పుకున్నారు. వారి టైమ్‌లో ఎన్ని గ్రూపులున్నాయి, ఎంత డబ్బు ఇచ్చారు? ఈ సంవత్సరం రూ.10 వేల కోట్లను పావలా వడ్డీకే మహిళలకు ఋణం ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు అవిశ్వాస తీర్మానం పెట్టారా?

అధ్యక్షా, ఆరు లక్షల ఎకరాల బీడు భూములు పంచిన దానికి మీరు అవిశ్వాస తీర్మానం పెడుతున్నారా? పంచడమే కాదు, 54 లక్షల ఎకరాల్ని పేదలకు ఏదయితే ఇచ్చారో, దాన్ని రీ సర్వే చేయించి, అన్యాక్రాంతమైన భూముల్ని వాపసు ఇచ్చిన దానికి మీరు అవిశ్వాస తీర్మానం పెడుతున్నారా? దేని కోసం పెడుతున్నారో ఒక్కసారి ఆలోచించమని కోరుతున్నాను.

మా ఎన్నికల మ్యానిఫెస్టోలో 40 లక్షల ఇళ్లు కడతామని చెప్పితే, ఇప్పటికే దగ్గర దగ్గరగా 60 లక్షల ఇళ్ల నిర్మాణం మొదలు పెట్టినందుకు, ఇంకా మరో 20,25 లక్షల ఇళ్లు తీసుకోబోతున్న దానికి మీరు అవిశ్వాస తీర్మానం పెట్టారా? దేనికోసం పెడుతున్నారో మీరు ఖచ్చితంగా తెలియచేయవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, పెన్షన్లు. మూడవ దశలో 60 లక్షల పెన్షన్లు అవుతాయి. 50, 75 రూ.లు ఉన్న పెన్షలను రూ.200 లు చేశాము. ఆ విధంగా పెంచిన దానికి వ్యతిరేకంగా మీరు అవిశ్వాసం తీర్మానం పెడుతున్నారా? లేక ఈ 64 లక్షల పెన్షన్లు ఇస్తున్నందుకు వ్యతిరేకంగా మీరు అవిశ్వాస తీర్మానం పెట్టారా?

ముస్లిం మైనార్టీలకు మేము రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తున్నందుకు మీరు అవిశ్వాస తీర్మానం పెట్టారా?

లేకపోతే మీరు నిర్వీర్యం చేసిన ఆర్.టి.సి. సంస్థకు నూటికి నూరు పాళ్లు రీఇంబర్స్‌మెంట్ సౌకర్యం కల్పించి, రూ. 460 కోట్లు ఇచ్చి, రూ. 180 కోట్ల tax concessions సంస్థకు ఇచ్చి ఆర్టీసి సంస్థను లాభాల బాటలో పయనింప చేస్తున్నందుకు మీరు అవిశ్వాస తీర్మానం పెట్టారా?

వడ్డీ రేట్లను 12 శాతం నుండి 7 శాతం, 5 శాతానికి చేసినందుకు మీరు అవిశ్వాస తీర్మానం పెట్టారా?

లేకపోతే, 77 లక్షల మంది రైతులకు రూ. 12,577 కోట్ల రూ.ల మేర ఋణాల్ని మాఫీ చేసినందుకు మీరు అవిశ్వాస తీర్మానం పెట్టారా?

లేకపోతే, 43 లక్షల 84 వేల మంది ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనార్టీల, మత్స్యకారులకు సంబంధించిన రూ.1820 కోట్లు ఋణాలు మాఫీ చేసినందుకు వ్యతిరేకంగా మీరు అవిశ్వాస తీర్మానం పెట్టారా?

లేకపోతే, రేపు తొమ్మిదవ తేదీ నుండి 1 కోటి 87 లక్షల కుటుంబాలకు రెండు రూపాయలకు కిలో బియ్యం ఇవ్వబోతున్నందుకు మీరు అవిశ్వాస తీర్మానం పెట్టారా? దేని కొరకు మీరు పెట్టారో ఖచ్చితంగా ఈ సభకు తెలియచేయవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా దగ్గర దగ్గర 20 వేల మందికి సర్జరీలు చేసి, ప్రాణాపాయ స్థితి నుండి కాపాడినందుకు మీరు అవిశ్వాస తీర్మానం పెట్టారా? లేకపోతే 6 వేల మంది చిన్నారులకు గుండె ఆపరేషన్లు చేసినందుకు వ్యతిరేకంగా మీరు అవిశ్వాస తీర్మానం పెట్టారా?

గతంలో మీరు అధికారంలో ఉన్నప్పుడు ఏడు సంవత్సరాలపాటు ఎస్సీ, ఎస్టీ, బి.సి. విద్యార్థుల డైట్ ఛార్జీలు పెంచకపోతే, 2006వ సం.లో 26 శాతం పెంచి, మరో మారు ఇప్పుడు దాన్ని 30 శాతం, 40 శాతం పెంచబోతున్నందుకు వ్యతిరేకంగా మీరు అవిశ్వాస తీర్మానం పెట్టారా?

(ఈ దశలో శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు సభలో నుండి వెళ్లిపోతుండగా, కాంగ్రెస్ పార్టీ సభ్యులు అంతరాయం కల్గించసాగారు)

అధ్యక్షా, ఖచ్చితంగా రెండు విషయాలతో మొదలు పెట్టాలి. అబద్ధం చెప్పితే, నిజం చెప్పే వాడి కంట్లో కారం కొట్టినట్లుగా ఉండాలి.

మొట్టమొదట జలయజ్ఞంతో మొదలు పెడదాం. జలయజ్ఞంలో అయిన ఖర్చు ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి మొన్నటి ఫిబ్రవరి వరకు రూ.23,545 కోట్లు. ఆయన ఏమో 40 వేల కోట్ల రూపాయలు తినేశాడంటాడు.
మ.1:20.

ఆయన రు . 40 వేల కోట్లు తినేశారు అంటారు . ఎంత అసత్యమైన మాటలు, సత్యదూరమైన మాటలు చెబుతున్నారో , ఈ ప్రాజెక్టులు జరగకూడదు, ఏదోవిధంగా ఆపాలి, ఈ ప్రభుత్వంపైన బురద చాల్లాలనే వారి దురుద్దేశ్యం ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవాలి . వీటిలో 74 ప్రాజెక్టులు తీసుకున్నారు . అందులో ప్రణాళిక ప్రకారం ఒక కోటి ఎకరాల పైన సాగునీరు అందించాలి, ఒక 20 లక్షల ఎకరాలకు స్టెబిలైజేషన్ జరగాలని ఒక కోటిమంది జనాభాకు త్రాగునీరు అందించాలని భావించారు. తీసుకున్న 14 ప్రాజెక్టులు పూర్తిచేసినందున ఒక 14 లక్షల 25 వేల ఎకరాలు ఇప్పటికే సాగులోకి రావడం జరిగింది . మార్చి, 2009 వరకు 27 ప్రాజెక్టులు పూర్తవుతాయని ఆశిస్తున్నాము . ఖచ్చితంగా ప్రణాళికి ప్రకారం పూర్తవుతుంది . 47 లక్షల ఎకరాలు సాగులోకి తెచ్చేదానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది . దీనికి ఏదోవిధంగా కొన్నిసార్లు కొన్నిపార్టీలు ప్రాజెక్టులు జరగనివ్వకుండా కోర్టులకు పోయి, లేక ఆ ప్రాజెక్టుకు సంబంధించిన నిరాశ్రయులను అడ్డం పెట్టుకుని ప్రాజెక్టులకు అడ్డంపడే విధంగా కొన్నిపార్టీల వారు ఇతర రాష్ట్రాలకు మనకున్న రిపోర్టులు పంపి కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకోవాలని చెబుతూ, ఈ విధంగా రాష్ట్రప్రభుత్వం పైన మన రాష్ట్రంలో ఇరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ చేసేదానికి ఏ విధంగా వ్యతిరేకం చేస్తున్నారో ప్రజలు ఆలోచన చేసుకోవలసిన అవసరం ఉందని మీద్వారా కోరుతున్నాను . మనం రిహ్యాబిలిటేషన్ ప్యాకేజ్ దేశంలోనే మంచి ప్యాకేజ్‌గా ఇస్తున్నాము . ఈ విధంగా ఏ ఇతర రాష్ట్రంలోను ఇవ్వడంలేదు . అయినా కూడా రెచ్చగొడుతున్నారు . ఒక మహానుభావుడు దాదాపు 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు చిత్తూరు జిల్లాలో ఒక్క ఎకరమయినా సాగులోకి తెచ్చారా ? ఎంతసేపు రాజశేఖర రెడ్డిగారు పులివెందుల, కడపలకు చేస్తునారు అని ఆడిపోసుకుంటున్నారు . 9 సంవత్సరాలు చిత్తూరుకు

ఎందుకు చేయలేదు అని అడుగుతున్నాను . ఒక్క ఎకరం సాగులోకి తెచ్చావా ? హంద్రీ, నీవా, గాలేరు నగరి, తెలుగుగంగ ఈ ప్రాజెక్టుల ద్వారా దగ్గర దగ్గర 4 లక్షల ఎకరాలకు చిత్తూరు జిల్లాలో సాగులోకి తెచ్చేదానికి టెండర్లు పిలిచారు . పనులు జరుగుతున్నాయి . ఇదే కాదు ఆయన స్వంత నియోజకవర్గంలో పాలారు ప్రాజెక్టు మొదలుపెట్టి 10 వేల ఎకరాలు సాగులోకి తేవాలంటే ఈ పేపర్లు ఆ వైపు ఎ ఐ డిఎంకె వారికి పంపి కోర్టులో స్టే తెచ్చుకునేవిధంగా చేస్తారు . స్వంత నియోజకవర్గం కుప్పంలో ఈ విధంగా ఉంది . ఆయనకు తెలియదు ఇటువంటి ప్రాజెక్టు వస్తుందని . చిత్తూరు జిల్లా వాసిగా ఉండి, గాలేరు నగరి, తెలుగుగంగకు ఏదయితే పోతిరెడ్డిపాడు ద్వారా సోర్స్ ఉందో దానిని బహిరంగంగా వ్యతిరేకిస్తారు . మీరు ముఖ్యమంత్రిగా జిల్లాకు ద్రోహం చేశారా ? లేక ఇప్పుడు ఎందుకు అడ్డు పడుతున్నారు ఒకసారి ఆలోచన చేసుకోవాలని కోరుతున్నాను . త్రాగునీరు వదిలేస్తే, త్రాగునీరు మహానుభావుడు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ప్రతి మాసం వేసవికాలంలో రు . 1 కోటి ట్రాన్స్‌పోర్టేషన్‌కు ఖర్చయిందా లేదా చెప్పాల్సిన అవసరం ఖచ్చితంగా ఉంది .

శ్రీ వై . రామకృష్ణుడు ః అధ్యక్షా, నా పాయింటాఫ్ ఆర్డరు ఎందుకంటే నో ట్రస్ట్ మోషన్ ఇచ్చింది పాత గవర్నమెంట్‌కు వ్యతిరేకంగా కాదు . ఈ గవర్నమెంట్‌కు వ్యతిరేకంగా మేము కొన్ని ఎలిగేషన్స్ పెట్టాము , దానికి సమాధానం చెప్పండి . పాతవి 9 సంవత్సరాలు, లేకపోతే 27 సంవత్సరాలు మీ కాంగ్రెస్‌పాలన వాటి గురించి మాట్లాడుకోడానికి కాదు . స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి మీరే అధికారంలో ఉన్నారు . అది మాట్లాడడం కాదు . ప్రెజెంట్ గవర్నమెంట్‌కు వ్యతిరేకంగా నో ట్రస్ట్ మోషన్ వచ్చింది . ఈ గవర్నమెంట్ అవినీతి, అక్రమాల మీద వచ్చింది . మేము పెట్టిన ఎలిగేషన్స్‌కు సమాధానం చెప్పాలి . పాత గవర్నమెంట్‌లో ఏదో జరిగింది అనేది కాదు . ముందు మీరు సమాధానం చెప్పండి . ప్రజలకు హౌస్‌ద్వారా సమాధానం చెప్పండి . మేము పెట్టిన ఎలిగేషన్స్ కరక్టు కాదనే విధానంలో చెప్పుకోగలిగితే సరే . అభ్యంతరం లేదు . అప్పుడు ప్రజలే నిర్ణయిస్తారు . నో ట్రస్ట్ మోషన్ ప్రస్తుత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇచ్చాము . అది గమనించండి .

శ్రీ కె . రోశయ్య ః అధ్యక్షా, ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానం పెట్టారు . ఆయన ప్రభుత్వంలో భాగస్వామి కాదు . ఒక సభ్యుడు . ఆయనకు సంపూర్ణమైన స్వేచ్ఛ ఉంది . కారణం అడుగుతున్నారు . ఈ విషయాలు ఉన్నాయి . వీటిల్లో తప్పులు ఏమున్నాయనే విషయాన్ని కాంగ్రెస్‌పార్టీ సభ్యుడుగా అడుగుతున్నాడు తప్ప రాష్ట్రప్రభుత్వ ప్రతినిధిగా అడగడంలేదు . కనుక మీరు దానికి సమాధానం చెబితే చెప్పండి . ఇదివరలో చెప్పకుండా ఎలాగయితే వదిలిపెట్టారో ఇప్పుడు కూడా అలాగే వదిలిపెట్టండి మీ ఇష్టం . ఆప్షన్ మీది . కాని గౌరవసభ్యుడు కాంగ్రెస్‌పార్టీ వాడయినంత మాత్రాన కాంగ్రెస్‌ప్రభుత్వంపైన ఆరోపణలు మీరుచేస్తే వాటికి సమాధానం చెప్పాల్సింది వారు కాదు . మంత్రులుగా ఉన్నవాళ్లు, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ఏ బాధ్యతలు నిర్వహిస్తున్నారో వారికి సంబంధించిన ఆరోపణలకు వారు సమాధానం చెబుతారు . అవసరమైతే ముఖ్యమంత్రిగారు అన్నింటికీ కలిపి సమాధానం చెబుతారు . అందువలన వారిని నువ్వు ఇట్లా మాట్లాడాలి అని చెప్పడం న్యాయం కాదు .

శ్రీ వై రామకృష్ణుడు ః అధ్యక్షా, రోశయ్యగారు చెప్పింది బాగానే ఉంది కానీ కిరణ్‌కుమార్‌గారు గవర్నమెంట్ చీఫ్‌విప్ . సిఎల్‌పి మాత్రమే కాదు . సిఎల్‌పిలో అతని పాత్ర ఉంటే ఉండవచ్చు .

గవర్నమెంట్ చీఫ్ విప్‌గా గవర్నమెంట్ డాక్యుమెంట్స్ ఆధారం చేసుకుని చెబుతున్నారని మేము అనుకుంటున్నాము . అందుచేత ఆయన రిప్లయి చెబుతారు . సిఎం గారు చెబుతారు, రోశయ్యగారు చెబుతారు, మిగతా మంత్రులు చెబుతారు అంటే వాళ్ల డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి చెప్పవచ్చు . మేము వింటాము . ఇప్పుడు మాట్లాడుతున్న No Trust Motion is against the present Government. You have to reply to the people through this House. ఆయన ట్రెజరీ బెంచెస్ నుండి మాట్లాడుతున్నాడు . అటువంటపుడు గవర్నమెంట్ వ్యూస్ మాట్లాడాలి తప్ప పాత గవర్నమెంట్ మీద నో ట్రస్ట్ మోషన్ లేదు . దీనిమీద రూలింగ్ ఇవ్వండి అధ్యక్షా .

MR SPEAKER: I will give you the ruling on that. No problem.

శ్రీ ఎన్ కిరణ్ కుమార్ రెడ్డి : స్పీకర్ సర్, if he has forgotten rules & regulations, I know my duties. I know what are my limitations. I know everything, functions, duties. ఫంక్షన్స్, లిమిటేషన్స్, డ్యూటీస్ నాకు తెలుసు . నాకు గుర్తు ఉంది . నాకు మతిమరుపు లేదు . ఆయనకు మతిమరుపు let him brush up his memory and read the Rules. రెండవ అంశం ప్రధాన అంశం రెండు రూపాయలకు కిలో బియ్యం . ఒక కోటి 87 లక్షల కుటుంబాలకు ......

( అంతరాయం )

బియ్యం ఏప్రిల్ 9వ తేదీనుండి సరఫరా చేయబోతున్నారు . దీనిని చూచి చంద్రబాబు నాయుడుగారు చెబుతారు, మాకు ఆలోచన వచ్చింది దానిని వీళ్లు ఇంప్లిమెంట్ చేశారు అంటారు .

( అంతరాయం )

అధ్యక్షా, రామకృష్ణుడుగారూ, this is not fair, please sit down.

MR SPEAKER: I have an announcement.

## ప్రకటన

## ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో పాస్ అయిన బిల్లుల గురించి

I am to announce to the House that I have received the following Messages from the Legislative Council:

"in accordance with Rule 147 of the Ad-hoc Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I return herewith a copy of the following Bills as passed in the Andhra Pradesh Legislative Assembly at its sitting held on 26-3-2008 and transmitted to the Andhra Pradesh Legislative Council for its recommendations duly signed by me and state that this House has no recommendations to make to the Andhra Pradesh Legislative Assembly in regard to the Bills passed by the Andhra Pradesh Legislative Council on 28th March, 2008:

1. The Industrial Distpues (Andhra Pradesh Amendment) Bill, 2008 (L.A. Bill No12 of 2008).

2. The Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2008 (L.A. Bill No.13 of 2008).

3. The Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2008 (L.A. Bill No.14 of 2008).

4. The Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2008 (L.A. Bill No.15 of 2008).

5. The Hyderabad Metropolitan Development Authority Bill, 2008 (L.A. Bill No.16 of 2008).

6. The Hyderabad Municipal Corporations (Amendment) Bill, 2008 (L.A. Bill No.17 of 2008).

7. The Commissioner for Development of Backward Areas of Andhra Pradesh Bill, 2008 (L.A. Bill No.18 of 2008).

8. The Andhra Pradesh Tax on Profession, Trades, Callings and Employments (Amendment) Bill, 2008 (L.A. Bill No.19 of 2008).

9. The Andhra Pradesh Universities (Amendment) Bill, 2008 (L.A. Bill No.20 of 2008).

మ.1.30

MR.SPEAKER: “in accordance with Rule 147 of the Ad-hoc Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I return herewith a copy of the following Bills as passed in the Andhra Pradesh Legislative Assembly at its sitting held on 28-3-2008 and transmitted to the Andhra Pradesh Legislative Council for its recommendations duly signed by me and state that this House has no recommendations to make to the Andhra Pradesh Legislative Assembly in regard to the Bills passed by the Andhra Pradesh Legislative Council on 29$^{th}$ March, 2008: These are

10. The Andhra Pradesh Appropriation Bill, 2008 (L.A.Bill No.21 of 2008).

11. The Andhra Pradesh Appropriation (No.2) Bill, 2008 (L.A. Bill No.22 of 2008)”.

This has been duly signed by Dr.A.Chakrapani, Chairman of the Legislative Council.

The House is adjourned to meet again at 4.30 P.M. in the evening.

(Then, the House was adjourned at 1.32 P.M. to meet again at 4.30 P.M. on 31-03-08)

(The House re-assembled at 04.30 PM with the Hon'ble Speaker in the Chair)

## మంత్రి మండలిపై అవిశ్వాస ప్రతిపాదనపై – చర్చ (కొనసాగింపు)

MR. SPEAKER: Let us begin discussion. Sri N. Kirankumar Reddy will continue. Let me once again reiterate Kirankumar Reddy garu. Your Party is allotted six hours. How many hours you speak?

SRI KOMIREDDY RAMULU: Sir, I have given a notice. I request the Hon'ble Speaker to admit the Motion. It is a single line Motion. It says, "This House expresses its confidence in the Council of Ministers". This Motion is given because whenever Sri Kirankumar Reddy is raising the issue, he states that he is a Government Whip and therefore, he cannot defend the Government. This is a Motion wherein this House expresses its confidence in the Council of Ministers. Therefore, I leave it to you.

MR. SPEAKER: You leave it to me. I will let you know. Now, let us continue on the 'No Confidence'.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిః ప్రభుత్వం పేద ప్రజలకు సంబంధించి వచ్చే 9వ తేదీ నుండి కిలో రు.2 బియ్యం దగ్గర దగ్గర 1.87 లక్షల కుటుంబాలకు తెల్లకార్డులు వున్న వారికి ఇవ్వడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనిలో స్పష్టంగా అపోజిషన్ నాయకులు మాట్లాడుతూ, నేను ఆలోచన చేస్తూ ఉంటే నీరు మొదలు పెట్టారు. వారు గమనించవలసింది. ఏమంటే 1994 మ్యానిఫెస్టోలో వారు ఎన్‌టి.రామారావుగారు ఉన్నప్పుడు కిలో రు.2 బియ్యం ఉండింది. దాని తరువాత 1.1.95లో ఈ రు.2 బియ్యం తీసివేసి రు.3.50 చేయడం జరిగింది. 10.4.2000కి రు.5.20కి చేయడం జరిగింది. ఒక్కటే గమనించవలసింది. ఆ రోజు అసెంబ్లీ నుండి రామారావుగారిని తొలగించిన తరువాత చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత రు.2 కి కిలో బియ్యం కొనసాగిస్తున్నందున పెద్ద ఎత్తున ట్యాక్సెస్ వారు వేయడం జరిగింది. దాదాపు 2,500 కోట్ల పైన ఖజానా పై భారం పడుతుంది కాబట్టి చేయవలసి వచ్చిందని చెప్పడం జరిగింది. ఐఎంఎఫ్ఎల్., ఇంట్రడ్యూజ్ చేయాలని చేయడం జరిగింది. పూర్తి మద్యపాన నిషేధం నుండి ఐఎంఇఎల్., ఇంట్రడ్యూజ్ ఆ విధంగా రీఇంట్రడ్యూజ్ అయింది. 1999 మ్యానిఫెస్టోలో లేదు. 2004 మ్యానిఫెస్టోలో లేదు. మా మ్యానిఫెస్టోలో లేదు కానీ మా రిసోర్సెస్ ఎంత పెరిగాయో దాని వల్ల రు.1 లక్ష కోట్ల బడ్జట్ అయింది కాబట్టి పేద ప్రజలకు ఫుడ్ సెక్యూరిటి ఇవ్వవలసిన అవసరం ఉందని ముఖ్యమంత్రి గారు భావించి 1.87 కోట్ల కుటుంబాలకు ఈ బడ్జట్‌లో రు.1980 కోట్లు పెట్టి 9వ తేదీ రు.2 కే కిలో బియ్యం ఇవ్వబోతున్నారు. 1.70 లక్షల కుటుంబాలు అదనంగా కార్డ్స్ లేని వారు మళ్లీ వస్తారనే ఆలోచనతో ప్రభుత్వం మళ్లీ ఐరిస్ కార్డ్స్ ఇచ్చి తీసుకోవడం జరుగుతుంది. ఇవి ఏ విధంగా చెబుతున్నారంటే, అధికారంలో ఉన్నప్పుడు మభ్య పెట్టి ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నించారు. ఇది కాలేకపోయిన తరువాత అదే విధంగా ప్రయత్నం చేస్తున్నారు, చింత చచ్చినా, పులుపు చావదు అన్నట్లు అదే విధంగా చేస్తున్నారు. ఇది ఒక చరిత్రాత్మక నిర్ణయం. పేద ప్రజలకు ఇబ్బంది లేకుండా ఈ రు.2 కిలో బియ్యం ఇన్ని కుటుంబాలకు చేరవేయడానికిగాను ముఖ్యమంత్రిగారిని ఈ క్యాబినెట్ ఖచ్చితంగా హర్షించాలి. అవిశ్వాస తీర్మానం దీని కోసం ఏమయినా పెట్టారేమో, తమ ఉనికి కోల్పోతారేమో అనే ఒక డౌట్ కూడా వస్తోంది. అవిశ్వాస తీర్మానం ఎందుకు పెట్టారంటే రు.2 బియ్యం ఇస్తున్నారు కాబట్టి అందుకు పెట్టారేమో అనే సందేహం నాకు కలుగుతోంది. ఉచిత విద్యుత్ చంద్రబాబునాయుడుగారి నియోజకవర్గంలో 1999లో కుప్పంలో అనౌన్స్

చేయడం జరిగింది. రాజశేఖరరెడ్డిగారు అప్పుడు బహిరంగ సభలో అప్పుడు అక్కడ పిసిసి అధ్యక్షులుగా ఉన్నప్పుడు అనౌన్స్ చేశారు. ప్రజలు అప్పుడు మాకు అధికారం ఇవ్వలేదు. ఉచిత విద్యుత్ ఇవ్వడానికి మాకు ఆస్కారం లేదు. అపోజిషన్ పార్టీలో ఉన్నాము కాబట్టి మాకు అధికారం లేదు. తరువాత 5 సంవత్సరాలు సుదీర్ఘంగా చర్చ జరిగింది. 1999లో ఎన్నికల్లో అడ్వైర్‌టైజ్‌మెంట్ ఇచ్చారు. కరెంట్, ఉచిత విద్యుత్ ఇస్తే ఆ తీగలపై బట్టలు ఆరవేసుకోవాలని పూర్తి పేజీ అడ్వైర్‌టైజ్‌మెంట్ ఇచ్చారు. వారికి జ్ఞానోదయం కలగలేదు. 2004లో జ్ఞానోదయం కలగలేదు. అసలు మీకు పవర్ ఎక్కడ వస్తుంది? డబ్బులు ఎలా వస్తాయి? ఏ విధంగా ఇస్తారన్నారు. మేము అసలు 9 సంవత్సరాలు 7 సార్లు పెంచినా ఇవ్వలేకపోతున్నామని అన్నారు. 4 సంవత్సరాల్లో 95 శాతం రైతులకు ఉచితంగా కరెంటు ఇప్పుడు ఇస్తున్నాము. దాదాపు 1.67 లక్షల కనెక్షన్స్‌కి ఉచితంగా కరెంట్ ఇస్తున్నాము. దానితోబాటు టోటల్ అగ్రికల్చర్ సర్వీసెస్ 24.88 లక్షలు ఉన్నాయి. అన్ ఆథారైజ్డ్ సర్వీసెస్ 3.21 లక్షలు వాటికి కూడా ఉచితంగా విద్యుత్తు ఇవ్వడం జరిగింది. ఇదీకాక ఈ బకాయిల గురించి ఒకసారి చర్చ వచ్చింది. అప్పుడు చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. అప్పుడు మైసురారెడ్డిగారు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. మమ్ములను పిలిపించారు. నీ నియోజకవర్గంలో రు.5 కోట్లు అప్పు ఉంది, నీ నియోజకవర్గంలో రు.3 కోట్లు అప్పు ఉంది, వసూలు చేయమని చెప్పడం జరిగింది. 2000లో వారు చట్టం తెచ్చారు. ఎవరయితే రైతులు దొంగతనంగా కరెంటు వాడుకుంటున్నారో వారిని అరెస్ట్ చేయవలసిందిగా చట్టం తెచ్చారు. అదొక ప్రక్క పెట్టారు. అలా 600 మందిని అరెస్ట్ చేశారు. ఎవరి నియోజకవర్గంలో ఎంత అప్పు ఉందో పబ్లిష్ చేసి అసెంబ్లీలో పెట్టండని నిలదీయడం జరిగింది. అన్నీ పెట్టారు. 295 సెగ్మెంట్స్‌లో పెట్టి కేవలం కుప్పంలో పెట్టలేదు. మా అందరి నియోజకవర్గంలో పెట్టి కేవలం కుప్పంలో పెట్టలేదు. అక్కడ మా అందరి నియోజకవర్గంకన్నా ఎక్కువగా అప్పు ఉండింది. కుప్పం ఫిగర్స్‌లో చూపించలేదు. ఉచిత విద్యుత్ వల్ల కేవలం కుప్పంలో దాదాపు అరియర్స్ రు.17.91 కోట్లు మాఫీ చేయడం జరిగింది. ఇది ఒక్కసారి ఆలోచన చేయాలి. 23,624 కనెక్షన్స్ ఉంటే, ఒక్క కనెక్షన్ కూడా ఛార్జ్ కట్టేది లేదు. ప్రతి ఒక్కటీ ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఇదీకాక సింగిల్ బల్బ్ క్రింద 14 లక్షల మందికి రు.10 చొప్పున కన్సెషన్ ప్రభుత్వం ఇస్తుంది. ఇదీకాకుండా, ఎస్‌సి, ఎస్‌టిలకు సంబంధించి సర్‌ఛార్జ్, ఛార్జెస్ పూర్తిగా తీసివేయడం జరిగింది. ఆ బకాయిలు పూర్తిగా తీసేసి దాదాపు 13.37 లక్షల ఇళ్లకు సర్‌ఛార్జ్‌లో డొమెస్టిక్ సర్వీసెస్‌లో వారికి రాయితీ కల్పించడం జరిగింది. వీటి వల్ల బెనిఫిట్ దాదాపు రు.177 కోట్లు వేవర్ క్రింద ఎస్‌సి, ఎస్‌టిలకు సిసి ఛార్జీలు తీసివేయడం జరిగింది. అదే విధంగా సర్ ఛార్జ్ రు.78 కోట్ల వరకూ తీసివేయడం జరిగింది. ఇవన్నీ ప్రభుత్వం పెద్ద ఎత్తున ఒక పక్క వేసవి కాలంలో కరెంట్ బయట రాష్ట్రం నుండి కొని అయినా రైతులకు ఖచ్చితంగా ఇవ్వాలని చెబుతూ ఇస్తూ వస్తోంది. 2006-07కి సబ్సిడీ, క్రాస్ సబ్సిడి కలుపుకొని రు.5,447 కోట్లు అవుతుంది . 2007-08కి సబ్సిడీ, క్రాస్ సబ్సిడీ దాదాపు రు.6,000 కోట్లు. రాష్ట్రంలో ఒక్క ఎకరం కూడా ఎక్కడా ఎండి పోకుండా ఉండడానికిగాను, రైతులకు ఇబ్బంది లేకుండా ఉండడానికిగాను నాణ్యమయిన కరెంటు ఈ ప్రభుత్వం అందచేస్తోంది.

**సా.4.40**

అధ్యక్షా, ఇది ఒకసారి ఆలోచించాలి. ఆరోజేమో మేమిచ్చే ఉచిత విద్యుత్ బట్టలు ఆరేయడానికి పనికొస్తుందన్నారు. ఈ రోజేమో మేమూ ఉచిత విద్యుత్ ఇస్తామంటున్నారు. అంటే 1999లో అధికారంలో వున్నప్పుడు జ్ఞానోదయం కలగలేదు. మేము 11 రోజుల నిరాహార దీక్ష ఎందుకు చేశాము? మీరు పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని. అయితే మేము 11 రోజుల నిరాహాం దీక్ష చేస్తే కాని కనికరం కలగలేదు ఆయనకు. ముగ్గుర్ని పొట్టన పెట్టుకునేంతవరకు నిద్ర పట్టలేదు ఆయనకు. ఆ విధంగా ముగ్గురు

చనిపోయారు ఆ రోజు. మేం ఉచితంగా ఏడు గంటల పాటు నిరంతరాయంగా, ఏ ఇబ్బంది లేకుండా రైతులకు విద్యుత్ ఇస్తుంటే ఇప్పుడు మేం కూడా ఉచితంగా విద్యుత్ ఇస్తామంటున్నారు. మంచిదే. ఇన్ని సంవత్సరాల తరువాత మా పార్టీ విధానాలను బట్టి, డాక్టర్ రాజశేఖర రెడ్డి గారు తీసుకున్న ధైర్యమైన నిర్ణయాన్ని బట్టి ఇప్పుడు జ్ఞానోదయమైనట్లుంది. ఇప్పటికైనా అమలు చేస్తామంటున్నందుకు కృతజ్ఞతలు చెప్పాల్సిన అవసరముంది. ఇక హౌసింగ్ విషయానికి వస్తే సంవత్సరానికి ఎనిమిది లక్షల ఇళ్ల చొప్పున ఐదు సంవత్సరాలకు మొత్తం 40 లక్షల ఇళ్లు కట్టించాలని, తద్వారా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని గుడిసెలు లేని రాష్ట్రంగా చేయాలని మా ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టుకోవటం జరిగింది. మొదటి రెండు సంవత్సరాల్లో ఆరేడు లక్షలు పూర్తి చేయడం జరిగింది. ఇందిరమ్మ మొదటి దశలో ఒక సర్వే లాగా నిర్వహించి 60 నుంచి 75 లక్షల పైన ఇళ్లు అవసరమవుతాయన్న ఉద్దేశంతో ఇందిరమ్మ ప్రోగ్రామ్ క్రింద మూడవ వంతు గ్రామాలను సెలెక్ట్ చేసుకొని వాటిలో ఇళ్ల కార్యక్రమాన్ని మొదలుపెట్టటం జరిగింది. ఇప్పుడు రెండవ దశ జరుగుతోంది. మూడవ దశ ఇంకా వుంది. ఆ దశల్లో ఇంకా 25 లక్షల ఇళ్లు పూర్తి చేయాలని ఆశిస్తున్నాము. ఇది అంత సులభమైన పని కాదు. ఎందుకంటే దాదాపు సంవత్సరంలో యావరేజ్‌గా రెండు, రెండున్నర లక్షల ఇళ్లను నిర్మించటం జరుగుతుంది. కాని ఒకేసారి ఇన్ని లక్షల ఇళ్లు నిర్మించాలనుకున్నప్పుడు ప్రస్తుతం విపరీతంగా పెరిగిపోయిన సిమెంటు, స్టీలు ధరల కారణంగానూ మరియు సిబ్బంది యొక్క ఇబ్బంది కారణంగాను అనేక ఇబ్బందులు రావటంతో మొదటి సంవత్సరం నిదానంగానే ఈ కార్యక్రమం జరిగి తరువాత వేగమంతమైంది. ఏట్లాగైతేనేమి దగ్గర దగ్గరగా 28 లక్షల ఇళ్లు పూర్తయ్యాయి. 2008-09సంవత్సరం బడ్జెట్‌లో రు.5980 కోట్లు పెట్టటం జరిగింది. ఇది కాక హౌస్‌సైట్స్ కొనివ్వడం కోసం రు. 500 కోట్లు కూడా పెట్టటం జరిగింది. గతంలో జరిగిన దానిని ఒకసారి పోల్చి చూసినట్లయితే నేను అపోజిషన్ పార్టీలో వున్నప్పుడు నాకు బాగా గుర్తుంది. మొదటి సంవత్సరం మాకు 500 ఇళ్లు మంజూరు చేశారు. మళ్లీ ఆఖరి సంవత్సరంలో అంటే ఎలక్షన్ ఇయర్ కాబట్టి అప్పుడు కూడా 500 ఇళ్లు ఇచ్చారు. అంటే మొత్తం నాలుగున్నర, ఐదు సంవత్సరాల్లో వెయ్యి ఇళ్లు మంజూరు చేశారు. అప్పుడు మినిస్టర్స్‌కు కూడా కొంత కోటా వుండేది. అప్పుడు కులం, మతం, పచ్చ చొక్కాలు,స్త్రీలు, పురుషులు లాంటి నిబంధనలుండేవి. కాని ఇప్పుడు కులం, మతం, వంటివేమీ లేవు. స్త్రీలకు ఒక సోషల్ సెక్యూరిటీ లాగా వుంటుందని స్త్రీల పేరు మీద ఇళ్లను రిజిస్టర్‌చేయటం జరుగుతుంది. అయితే ఇన్ని లక్షల సంఖ్యలో ఇళ్ల నిర్మాణం జరుగుతున్న సందర్భంలో మొదటి దశలో ఖచ్చితంగా కొన్ని గ్రామాలలో కొన్ని అవతకతవకలు జరిగివుంటాయి. సంబంధిత మినిస్టర్ గారికి లేదా ఇతర మినిస్టర్లకు లేదా శాసనసభ్యుల నోటీసుకు వచ్చిన అవకతవకల గురించి ఎంక్వయిరీ చేయించి వాటిని ఒక పద్ధతి ప్రకారం పూర్తి చేయటం జరిగింది. ఇంకా పూర్తి చేయాల్సిన వాటి విషయంలో మినిస్టర్‌గారు బాగానే చేయిస్తున్నా ఇంకా గేరప్ చేయాల్సిన అవసరముంది. పెరిగిన సిమెంటు, స్టీలు ధరల దృష్ట్యా మరియు ఇతర సమస్యలు, ఇబ్బందుల దృష్ట్యా కొన్ని సమస్యలను అధిగమించాల్సి వుంది. సంబంధిత మంత్రి గారు దానిపై దృష్టి కేంద్రీకరించి వాటిని అధిగమించేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటున్నారు. ఇక్కడ నాకు ఒక డౌట్ వస్తున్నది. ఈ ప్రభుత్వం ఇంత పెద్ద సంఖ్యలో పేదలకు ఇళ్లను నిర్మించి ఇస్తున్నందుకు ప్రతిపక్ష పార్టీ వారేమైనా అవిశ్వాస తీర్మానం ఇచ్చారా అన్న అపోహ ఖచ్చితంగా వుంది. ఇక పెన్షన్స్ విషయానికి వస్తే గత ప్రభుత్వంలో 18 లక్షల పెన్షన్లు ఇచ్చేవారు. అది కూడా కేవలం రు. 50, రు. 75 అని రెండు రకాల పెన్షన్లు వుండేవి. వాటికోసం వృద్ధులు, వితంతువులు, వికలాంగులు గ్రామాల చుట్టూ చెప్పులరిగేలా తిరిగినా పెన్షన్లు తీసుకుంటున్న వారిలో ఎవరైనా చనిపోతేనే కొత్తవారికి ఇచ్చే పరిస్థితి వుండేది. ఆ పెన్షన్లు కూడా ఏ మూడు నెలలకో, ఆరు నెలలకో ఇచ్చేవారు. ఎందుకంటే వారు ఆ కాలంలో జరుపుకుంటున్న జన్మభూమి కార్యక్రమానికి ప్రజలను తరలించే కార్యక్రమంలో భాగంగా వారిని ఉదయం నుండి సాయంత్రం వరకు కూర్చోబెట్టుకొని ఆ పెన్షన్లు

ఇచ్చేవారు. ఇప్పుడు మా పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇన్ని పెన్షన్లు అన్న నిబంధన లేకుండా అర్హులైన పేదవారు ఎంతమంది వున్నా శాచురేషన్ ప్రాదిపదికన రు. 50, రు. 75 కుబదులుగా అందరికీ రు. 200 చొప్పున దగ్గర దగ్గర 60 లక్షల దాకా పెన్షన్లు ఇవ్వటం జరుగుతున్నది. అట్లాగే వికలాంగులకు సంబంధించి ఒక మెట్టు పైన వుండే విధంగా పూర్తి స్థాయిలో అంగవైకల్యమున్న వారికి రు. 700 చొప్పున వారి అంగవైకల్యాన్ని బట్టి రు. 600, రు. 500 చొప్పున ఇవ్వటం జరుగుతున్నది. అందుకోసం బడ్జెట్‌లో రు. 1390 కోట్లు కేటాయించడం జరిగింది. గతంలో వున్న18 లక్షల పెన్షన్ల స్థానంలో 60 లక్షల మందికి పెన్షను ఇవ్వటమనేది ఏ ఇతర రాష్ట్రాలలోనేకాదు దేశవ్యాప్తంగా అన్నీ కలుపుకున్నా ఇంత పెద్ద సంఖ్యలో లేవని గమనించాలి. ఈ విధంగా మన రాష్ట్రంలో పెద్దయెత్తున పెన్షను ఇస్తున్నందుకు ప్రతిపక్ష పార్టీ వారు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారేమో నాకు అర్థం కావటం లేదు.

ఇక ఇందిరాక్రాంతి పథం అనే ఒక వినూత్నమైన పథకాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు మహిళా గ్రూపులకు పావలా వడ్డీకేరుణాలిచ్చే విధంగా చేపట్టటం జరిగింది. 2003-04లో మహిళా గ్రూపులకు రుణాలిచ్చే పథకం క్రింద ఇచ్చే రుణాల మొత్తం చాలా తక్కువగా వుండేది. తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్న చివరి సంవత్సరంలో 17000 గ్రూపులకు ఇస్తే మా ప్రభుత్వం వచ్చాక క్రమక్రమంగా దానిని పెంచుకుంటూపోయి వాటికి బ్యాంకు లింకేజీ ఎక్కువగా కల్పించి ఇవ్వాళ రెండు లక్షల 31 వేల గ్రూపులకు ఇవ్వటం జరుగుతున్నది. ఈ పథకాన్ని తెలుగుదేశం ప్రభుత్వం 1998లో మొదలుపెట్టి వారు దిగిపోయే నాటికి కేవలం 17 వేల గ్రూపులకు మాత్రమే బ్యాంకు లింకేజీ ద్వారా రుణ సౌకర్యం కల్పించటం జరిగింది. మేము దానిని అంచెలంచెలుగా పెంచి పావలా వడ్డీకే ఇవ్వటం జరుగుతున్నది. 2008-09 సంవత్సరంలో దాని కోసం రు. 10 వేల కోట్ల రూపాయలు మంజూరు చేయబోతున్నాము. ఈ సంవత్సరంలో మహిళా గ్రూపుల సంఖ్యను దాదాపు 65, 70 లక్షలకు పెంచి వారికి పావలా వడ్డీకి రుణాలు కల్పించటం కోసం చర్యలు తీసుకోవటం జరుగుతున్నది. బ్యాంకులు సెక్యూరిటీ లేకుండా రుణాలివ్వని ఈ రోజుల్లో మహిళా గ్రూపులు తీసుకున్నరుణాలను సమర్థవంతంగా సకలాలంలో తిరిగి చెల్లించే పరిస్థితులను గమనించి, 99 శాతం రికవరీ అయ్యే పరిస్థితులను తెలుసుకున్న బ్యాంకులు వాళ్లకు ఎటువంటి సెక్యూరిటీ లేకుండానే వాళ్లకు పెద్దయెత్తున రుణాలు మంజూరు చేసే పరిస్థితి వచ్చింది.

సా.4.50

ఈ బడ్జెటులో దగ్గర దగ్గర రూ. 177 కోట్లు పెట్టడం జరిగింది. ఇది గాక ఉద్యోగాలు పెద్ద ఎత్తున ఇవ్వడం జరిగింది. ఆరోగ్య శ్రీ క్రింద జరిగిన పేద ప్రజల ఆపరేషన్స్ గురించి మాట్లాడారు. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ లైసెన్స్ ఇచ్చిన వారికి టెండర్ ప్రాసెస్‌లో ఎవరికో ఇచ్చారు . ఎవరికి టెండర్ ఇచ్చారన్నది ముఖ్యం కాదు, ఎంత మంది పేదలకు ఈ ఆరోగ్య శ్రీ కార్యక్రమం లో మేలు జరుగుతోంది, ఈ 8 జిల్లాలలో ఎంత మందికి ఆపరేషన్స్ జరిగాయన్నదే ముఖ్యం . దగ్గర దగ్గర 1981 క్యాంపులు ఈ 8 జిల్లా లలో పెట్టి 4.17 లక్షల మందికి స్క్రీనింగ్ చేయడం జరిగింది. ఒక పేషంట్ విషయంలో రూ. 39 వేలకు సంబంధించి కేసును రెఫర్ చేయడం జరిగింది. ఆపరేషన్స్‌కు సంబంధించి ఇన్‌పేషంట్స్‌గా 23 వేల మందికి గుండె ఆపరేషన్స్ గానీ, కిడ్నీ, ఇతర బర్న్స్ గానీ వీటికి సంబంధించి చేయడం జరిగింది. పేద వారిని తీసుకొచ్చి కార్పోరేటు హాస్పిటల్స్‌లో ఉచితంగా వైద్యం, చికిత్స ప్రభుత్వం అందిస్తుంటే, తెలుగుదేశం పార్టీ వాళ్లకు ఎందుకు బాధ కలుగుతోందో నాకు అర్థం కావడం లేదు. ఇది మొదలు పెట్టిన రోజు నుంచీ, టెండర్స్ సక్రమంగా ఇవ్వ లేదు, కంపెనీలను సరిగా సెలెక్ట్ చేయడం లేదని చెప్పడమే తప్ప ఎంత మంది పేద వారికి సహాయం జరుగు

తోందో, ఎంత మంది పేద వారికి ఉచితంగా ఆపరేషన్స్ జరిగాయో అనే కనీస జ్ఞానం లేకుండా వీళ్లు ఈవిధంగా మాట్లాడుతుంటే ప్రజలు వీళ్లను ఎంత అసహ్యించుకుంటున్నారో ఒకసారి ఆలోచించాలి. ఇది చిత్తూరు జిల్లా, కుప్పం నియోజకవర్గంలోనే మొదలు పెట్టడం జరిగింది. 82 ఆపరేషన్స్ కుప్పం నియోజకవర్గంలో చేయడం జరిగింది. రూ. 36.48 లక్షలు కుప్పం నియోజకవర్గంలో నివశించే ప్రజల ఆపరేషన్స్‌కు ఖర్చు చేయడం జరిగింది. ఒక పద్ధతి ప్రకారం ప్రభుత్వం ఆలోచన చేసి పేద వారికి కార్పోరేటు హాస్పిటల్స్‌లో వాళ్లకు ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా వైద్య చికిత్సలను అందిస్తోంది. 108, 104 వైద్య సేవలను పెట్టి, పెద్ద ఎత్తున ప్రభుత్వం డబ్బులు ఖర్చు పెట్టి, మేనేజ్‌మెంటును వేరే వారికి ఇచ్చి చేస్తుంటే, దీన్ని కూడా క్రిటిసైజ్ చేస్తున్నారు, పేద ప్రజలకు సహాయం చేస్తుంటే, దాన్ని కూడా తప్పులు పడుతుంటే అది ఏవిధంగా సమంజసమో ఒకసారి ఆలోచన చేసుకోవాలి.

అధ్యక్షా, ఇవన్నీ ఒక ఎత్తయితే, ఆయన ఛాలెంజ్ చేసి చెప్పారు, ఎక్కడైనా ఒక నియోజకవర్గానికి రండి, చూపిస్తాం ఏమి అభివృద్ధి జరిగిందో అన్నారు. ఎక్కడో వద్దు, మీ నియోజకవర్గానికి సంబంధించిన ఫిగర్స్ తెప్పించుకోండి, మీరు 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వుండి ఏమి చేశారో చూడండి. హౌసింగ్‌కు సంబంధించి మీరు తొమ్మిది సంవత్సరాలలో కుప్పం నియోజకవర్గంలో 17904 ఇళ్లు ఇవ్వడం జరిగింది. అటువంటిది మా ప్రభుత్వం వచ్చిన తర్వాత, నారా చంద్రబాబునాయుడుగారు అపోజిషన్ లీడర్‌గా వున్నప్పటికీ, 21 వేల ఇళ్లు సెకండ్‌ఫేజు నాటికే ఇవ్వడం జరిగింది. థర్డ్ ఫేజులో ఇంకా 1/3 రావాలి, ఇంకా ఖచ్చితంగా 8, 10 వేల ఇళ్లు వస్తాయి. పెన్షన్స్ తీసుకుంటే , మీరు ముఖ్యమంత్రిగా వున్న తొమ్మిది సంవత్సరాల కాలంలో ఆ ఒక్క నియోజకవర్గంలో 5194 పెన్షన్స్ మాత్రమే ఇచ్చారు. అటువంటిది 10572 పెన్షన్లు మేము ఈ మూడున్నర సంవత్సరాలలో ఇచ్చాం . ఇంకా థర్డ్ ఫేజు రాబోతోంది.

ఇక రేషన్ కార్డులు తీసుకుంటే, తొమ్మిది సంవత్సరాలలో ఆయన ఇచ్చింది 11116 రేషన్ కార్డులు మాత్రమే, అటువంటిది మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్క కుప్పం నియోజకవర్గంలో 31875 రేషన్ కార్డులు(బియ్యం కార్డులు) ఇవ్వడం జరిగింది. సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు ఆయన ఇచ్చిన బ్యాంకు లింకేజీ కేవలం 954 గ్రూపులకు మాత్రమే. వాస్తవాలు, ఫిగర్స్ తెలుసుకోవలసిన అవసరం ఖచ్చితంగా వుందని మనవి చేస్తు న్నాను. తెలుసుకుంటే మీరు ఆరోగ్యంగా వుంటారు, మీరు తక్కువగా మాట్లాడతారు. ఏ నియోజక వర్గంలో ఏమి జరుగుతోందో తెలియజేయవలసిన బాధ్యత స్పష్టంగా మామీద వుంది. 954 గ్రూపులకు బ్యాంకు లింకేజీ ఇచ్చింది కేవలం నాలుగు కోట్ల ఇరభై ఐదు వేల రూపాయలు మాత్రమే. అటువంటిది మేము 4691 గ్రూపులకు రూ. 37.53 కోట్ల బ్యాంకు లింకేజీ ఇప్పించడం జరిగింది. ఇది ఒక్క కుప్పం నియోజకవ ర్గంలోనే. పావలా వడ్డీ క్రింద రూ. 93 లక్షలు కేవలం ఆ నియోజకవర్గంలో ఇవ్వడం జరిగింది.

అధ్యక్షా, ఇంతకు ముందే ఉచిత విద్యుత్ గురించి చెప్పడం జరిగింది. రూ. 17.91 కోట్ల పాత బకాయిలను మాఫీ చేయడం జరిగింది. ఆ పాత బకాయిలు కాకుండా ఈ నాలుగు సంవత్సరాలలో రూ. 19 కోట్ల వరకు ఉచిత విద్యుత్‌ను కుప్పం నియోజకవర్గంలో ఇవ్వడం జరిగింది. ఆ ఒక్క కుప్పం నియోజకవ ర్గంలోనే రూ. 36 కోట్ల దాకా ఉచిత కరెంటును ఇవ్వడం జరిగింది, ఒకసారి దీన్ని గమనించాలని కోరుతు న్నాను. ఇవన్నీ ఉచితంగా ఇస్తున్నాం కాబట్టే మీరు ఈ No Confidence Motion ను పెట్టారా?

అధ్యక్షా, Employment Guarantee Scheme లో దగ్గర దగ్గర 43 వేల man dates ఒక్క కుప్పం నియోజకవర్గంలో చేయడం జరిగింది. రూ. 19 కోట్లు కుప్పంలో ఖర్చు పెట్టాం . ఈ స్కీమును అంతా కాంగ్రెస్ కార్యకర్తలకే వర్తింపజేశారని ఆయన చెప్పారు. మేము కాంగ్రెస్ కార్యకర్తలకే ఇచ్చి వుంటే మీకు డిపాజిట్ కూడా దక్కి వుండేది కాదు.

శ్రీ పి. కేశవ్ : కుప్పం రెవ్యూ బాగుంది నో కాన్ఫిడెన్స్ మోషన్‌లో .

శ్రీ యన్ . కిరణ్ కుమార్ రెడ్డి : ఈ రెవ్యూ ఎందుకు చేయవలసి వస్తోందంటే, మీ నాయకుడు ........కుప్పం నియోజకవర్గంలో loan waiver రూ. 58 కోట్ల వరకు చేశాం . ఇది ఎందుకు చెబుతున్నా నంటే, ప్రతిపక్షనాయకుడుగా వున్న తనను హింసిస్తున్నారని, తన నియోజకవర్గంలో అభివృద్ధి ఆపేశారని పదే పదే చెబుతున్నారు కాబట్టే దానికి కంపేరిటివ్ స్టేట్‌మెంటు ఇస్తున్నాం, కుప్పంలో ఏ విధంగా మేము అభివృద్ధి పనులు చేస్తున్నామో తెలియజేయవలసిన బాధ్యత మాపైన వుంది. సొంత నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకో లేనోనివి, ఇక నువ్వు రాష్ట్రాన్ని ఏమి అభివృద్ధి చేస్తావో ఒకసారి ఆలోచన చేసుకోవాలి.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మా ప్రభుత్వం వచ్చిన తర్వాత 2004 నుంచి ఈ స్కీములన్నింటిలో కుప్పం నియోజకవర్గంలో number of beneficiaries చూస్తే, మొత్తం 252500 మంది లబ్ధి పొందారనే విషయాన్ని తెలియజేయవలసిన అవసరం ఖచ్చితంగా వుంది. మేమేదో ఆయన మీద కక్ష కట్టామని – రాజశేఖర్‌రెడ్డిగారు నా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం లేదు, నాపైన కక్ష కట్టండి, నా మీద కక్ష తీర్చుకోండి గానీ నా ప్రజల మీద తీర్చుకోవద్దని పదేపదే ఆయన ప్రెస్ స్టేటుమెంట్లు ఇచ్చారు, అందుకుని ఖచ్చితంగా చెప్పవలసిన అవసరం వుంది.

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు. )

ఇంత అభివృద్ధి కుప్పం నియోజకవర్గంలో చేస్తున్నాం కాబట్టే ఈ అవిశ్వాస తీర్మానాన్ని మీ పార్టీ తరపున ప్రవేశపెట్టారా అని అడగవలసిన బాధ్యత నాకుంది. ఈ ప్రభుత్వం యస్సీ, యస్టీ, బిసి లపై కక్ష కట్టింది, ఈ ప్రభుత్వం బిసి ల పట్ల పక్షపాతం చూపిస్తోంది, బిసిలకు ఈ ప్రభుత్వం వ్యతిరేకమని ఆయన పదేపదే చెబుతున్నారు. పెద్దలు దేవేందర్‌గౌడుగారు ఒక రోజు వెళ్లి హాస్టల్‌లో పడుకున్నారు. మంచిదే . కానీ మీరు మంత్రిగా వున్నపుడు పోయి హాస్టల్స్‌లో పడుకుని వుంటే పాపం ఆ ఐదారు సంవత్సరాలైనా వాళ్లకు మేలు జరిగి వుండేది . పాపం వారికి ఇప్పుడు గుర్తుకు వచ్చింది .

సా. 5.00

2006 సంవత్సరానికి ఏడు సంవత్సరాల ముందు డైట్ ఛార్జెస్ పెంచారు. 1997 నుండి వాళ్లు డైట్ ఛార్జెస్ జోలికి వెళ్లలేదు. అప్పుడు రేట్స్ పెంచలేదు. ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీలకు చెందిన పేదవాళ్లకు పౌష్టికాహారం ఇవ్వాలని వీళ్లకు గుర్తు రాలేదు. డైట్ ఛార్జెస్‌కి సంబంధించి, 2006 లో 25 శాతం పెంచడం జరిగింది. మళ్లీ ఇప్పుడు నలభై శాతం పెంచడం జరిగింది. బి.సిలకు, మైనారిటీలకు సాచురేషన్ అని పెట్టి అర్హత కలిగిన ప్రతి బి.సి, మైనారిటీ విద్యార్థికి స్కాలర్‌షిప్ ఇచ్చే విధంగా ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. ఇవన్నీ వాళ్లకు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు గుర్తు రాలేదో ఒకసారి ఆలోచించుకోవాలని కోరుతున్నాను. బి.సిలపై కక్ష కట్టారని అంటున్నారు. బి.సిలు ఒక్కరూ లేరని అంటున్నారు. బి.సి నాయకులు మా దగ్గర చాలా

మంది మినిస్టర్స్‌గా ఉన్నారు. వాళ్లు ఇంపార్టెంట్ పోర్ట్‌ఫోలియోస్ హ్యాండిల్ చేస్తుంటే ఎవరూ కనపడడం లేదా అని అడుగుతున్నాను. వాళ్లకు రఘువీరారెడ్డి, కొణతల రామకృష్ణ, రెవెన్యూ మినిస్టర్, ఎవరూ కనపడడం లేదా అని అడుగుతున్నాను. ఒక్క బి.సి మినిస్టర్ లేడు, అందరూ ఓ.సీలే అని నిండు సభలో చెబుతుంటే ఏ విధంగా ప్రజలు నమ్ముతారని అడుగుతున్నాను.

అధ్యక్షా, మొన్న ముఖ్యమంత్రి గారు అసెంబ్లీలో ఒక అనౌన్స్‌మెంట్ చేశారు. ఎస్.సి కార్పొరేషన్‌కి సంబంధించి 17 లక్షల 80 మంది బెనిఫిషరీస్‌కి గాను1176 కోట్ల రూపాయలను మాఫీ చెయ్యడం జరిగింది. బి.సి కార్పొరేషన్‌కి సంబంధించి 10 లక్షల 28 వేల మందికి దగ్గర దగ్గర 292 కోట్ల రూపాయలను, మైనారిటీస్ కార్పొరేషన్‌కి సంబంధించి 175 కోట్ల రూపాయలను, ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కి సంబంధించి 24 కోట్ల రూపాయలు, డిసెబుల్డ్ వెల్ఫేర్ కార్పొరేషన్‌కి సంబంధించి 5 కోట్లరూపాయలు, మార్జిన్ మనీ లోన్స్ ఈ విధంగా మొత్తం 43 లక్షల 84 వేల మందికి గాను 1820 కోట్ల రూపాయలను మాఫీ చెయ్యడం జరిగింది. ఇటువంటి ఆలోచన ఎప్పుడైనా వారికి వచ్చిందా అని అడుగుతున్నాను. ఎందుకు ఈ విధంగా ఆలోచించలేకపోయారని అడుగుతున్నాను. ముఖ్యమంత్రి గారు ఈ విధంగా చేస్తుంటే ఎందుకు హర్షించలేకపోతున్నారని అడుగుతున్నాను. మేము 1800 కోట్ల రూపాయలు మాఫీ చేసామని వాళ్లు అవిశ్వాశ తీర్మానం పెట్టారా? వీళ్లు ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీలకు, మహిళలకు వ్యతిరేకులా అనే అపోహ ప్రజలలో ఉంది. 43 లక్షల మంది పేద వాళ్లకు అప్పు మాఫీ చేసిన తరువాత ప్రభుత్వం పై అవిశ్వాసతీర్మానం పెట్టారంటే ఏ విధంగా ప్రజలు ఆలోచిస్తారో ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, వ్యవసాయం దండగ అని అన్నారు. దండగ నుండి పండగ చేసుకునే లాగ మేము వ్యవసాయాన్ని తీసుకొచ్చాము. వ్యవసాయానికి సంబంధించిన క్రాప్ లోన్స్ మీద ఇంట్రస్ట్‌ను తగ్గించాము. 12 శాతం నుండి 7 శాతానికి తగ్గించాము. కోపరేటీవ్ లోన్స్‌కి సంబంధించి ఇంట్రస్ట్ 5 శాతం తగ్గించాము. ముఖ్యమంత్రి గారు ఇవన్నీ సెంట్రల్ గవర్నమెంట్ పై ఒత్తిడి తీసుకొచ్చి చేశారు. ఇక ప్రైమ్ మినిస్టర్ ప్యాకేజ్. దగ్గర దగ్గర 16 జిల్లాలలో, ఎవరైతే రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారో, అవి నమోదు చేసుకొని, సెంట్రల్ గవర్నమెంట్ పై ఒత్తిడి తీసుకొచ్చి దాదాపు 9650 కోట్ల రూపాయలను తీసుకు రావడం జరిగింది. ఇది కాక, 1962 కోట్ల రూపాయల ఇంట్రస్ట్‌ను వేవ్ చేయడం జరిగింది. ఇదీ కాక మొన్న ఒక అనౌన్స్‌మెంట్ రావడంతో, ఈ రాష్ట్రంలో 77 లక్షల కుటుంబాలకు సంబంధించి 12 వేల కోట్లరూపాయల రుణాల మాఫీ జరిగిందని, ఈ విధంగా రాష్ట్రానికి లబ్ధి చేకూరిందంటే , నా వల్లే కలిగిందని చంద్రబాబునాయుడు గారు అంటున్నారు. ఇది హాస్యాస్పదం. మనం అపోజిషన్‌లో ఉన్నాము, ఈ విధంగా చెప్పుకుంటే ప్రజలు ఏమనుకుంటారో అని లేదు. అధికారంలో ఉన్నప్పుడు ఈ విధమైన ఆలోచన రాలేదు అని ప్రజలు అనుకుంటారని ఆలోచించకుండా ఇటువంటి స్టేట్‌మెంట్స్ ఇస్తున్నారంటే ఏ విధంగా ఉందో ఒకసారి ఆలోచించుకోవాలి. వాళ్లు ఒత్తిడి తెస్తేనే సెంట్రల్ గవర్నమెంట్ సహాయం చేసిందని అనుకోవడం ఏ విధంగా సమంజసమో వారు ఆలోచించాలి.

అధ్యక్షా, ల్యాండ్ డిస్ట్రిబ్యూషన్. 6 లక్షల ఎకరాల పైచిలుకు భూమిని ఈ మూడున్నర సంవత్సరాలలో పేదవారికి ఇవ్వడం జరిగింది. పేద వారికి భూమిపై హక్కు కలిగించి, వారికి ఆత్మస్థైర్యం వచ్చే విధంగా భూములిచ్చాము. ఇది కాక సిఎల్‌డిపి క్రింద వాటిని డెవలప్ చేసి, ఆ భూమిని వాళ్లు సాగు చేసుకునే విధంగా భూములు డిస్ట్రిబ్యూట్ చెయ్యడం జరిగింది. అన్యాక్రాంతం అయిన భూములను వెరిఫై చేసి, వారికి నోటీసులిచ్చి ఎవరికైతే ఇవి చెందాలో ఆ విధంగా, వారికి ఇవ్వడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంది. ఈ

విధంగా 48 లక్షల ఎకరాల భూమిని, రీ వెరిఫై చేసి, ఎవరికి చెందుతాయా అని ఆలోచించి ప్రభుత్వం వాళ్లకు వెనకిచ్చి , పారదర్శకంగా చేస్తుంటే దీనిని కూడా మా కమ్యూనిస్ట్ సోదరులు కామెంట్ చేస్తున్నారు. 56 లక్షల ఎకరాల భూమిని మనం ఇవ్వడం జరిగింది. ఈ భూమిని డెవలప్ చేసుకోడానికి, రైతులకు ఒకపక్క క్రాప్ లోన్స్ మరొక పక్క ఉచితంగా వారికి కరెంట్ ఇస్తున్నాము. క్రాప్ లోన్స్ మాఫీ చేసాము, సాగు నీరు కూడా ఇస్తున్నాము. ఈ విధంగా వాటిని డెవలప్ చేసుకోడానికి ప్రయత్నిస్తున్నాము.

అధ్యక్షా, ఎడ్యుకేషన్. కడప, రాజమండ్రి, నిజామాబాద్, నల్గొండలలో యూనివర్సిటీలను పెట్టడం జరిగింది. ఈ విధంగా నాలుగు యూనివర్సిటీలను కొత్తగా పెట్టడం జరిగింది. ఇవి కాక ఇంకో మూడు యూనివర్సిటీలు శ్రీకాకుళం, మహబూబ్‌నగర్, కర్నూలులలో పెట్టాలని ఆలోచిస్తున్నాము. కరీంనగర్, నెల్లూరులలో కూడా యూనివర్సిటీలు పెట్టాలని ముఖ్యమంత్రి గారు ఆలోచిస్తున్నారు. అధ్యక్షా, అదిలాబాద్, కడప, నూజివీడులలో IIITలను పెట్టడం జరిగింది. చంద్రబాబునాయుడు గారి హయాంలో IIIT హైదరాబాద్‌లో పెట్టారు. అది ఉపాయోగకరంగా ఉంటుందని ప్రభుత్వం ఆలోచించి హైదరాబాదులో కాదు, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న స్టూడెంట్స్‌కి ఉపయోగంగా ఉండాలని, ఎడ్యుకేషనల్ ఫెసిలిటీస్‌తోబాటు స్కాలర్‌షిప్ ఇచ్చి చదివించి, వాళ్లకు లోన్స్ ఇప్పించి, ఉద్యోగం వచ్చినతరువాత లోన్ రీపేమెంట్ చేసే విధంగా ఈ IIIT ని పెట్టడం జరిగింది. IIT ఉండాలని మేము సాధించి తీసుకొస్తే ఎంత రాద్ధాంతం చేశారండి? బిట్స్ పిలాని, అమెరికన్ కాన్సులేట్ ఈ విధంగా ఇన్ని సంస్థలను తీసుకొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధిపరుస్తుంటే, ఏదో ఒక అంశాన్ని పట్టుకొని కాంట్రవర్సీ ఇష్యూగా దానిని చేస్తున్నారు. ఏదో విధంగా ఈ ప్రభుత్వాన్ని అభాసుపాలు చెయ్యాలనే ఉద్దేశ్యంతో అపోజిషన్ పార్టీలు కొన్ని పత్రికలను కలుపుకొని ఈ విధంగా చేస్తున్నారని స్పష్టంగా అర్థం అవుతుంది. చంద్రబాబు నాయుడు గారు ఓత్ చదివారు ఇక్కడ. వారు పగటి కలలు కంటున్నట్లున్నారు.

అధ్యక్షా, మాజీ విజిలెన్స్ కమీషనర్ సమాల్ గారు రిపోర్ట్ ఇచ్చారు అని అన్నారు. రిపోర్ట్ అంటే ఇది. ఆయన ఒక పేపర్ ఇచ్చాడు. దీనిని ప్రెస్‌కి రిలీజ్ చేసారు. సంతకం లేకుండా రిపోర్ట్ ఉంది. మూడు సంవత్సరాలలో ఆయన ఒక్క రిపోర్ట్ కూడా ప్రభుత్వానికి సబ్మిట్ చెయ్యలేదు. సమాల్ గారు ఒకటి చెప్పారు. వాళ్లు రిపోర్ట్ చదువుతున్నారు, వేరే విషయాలు కూడా గమనించాలి అని అన్నారు. "I also hereby express my gratitude to Dr.Y.S.Rajasekhara Reddy Garu, Hon'ble Chief Minister of Andhra Pradesh for reposing confidence in me and appointing me as Vigilance Commissioner w.e. from 8.9.2004 and for giving me unstinted support against the attacks inside the Cabinet and outside."

సా.5.10

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి గురించి ఎంత గట్టిగా చెప్పారో ఒకసారి ఆలోచించండి. ఔటర్ రింగ్ రోడ్డు గురించి ఈ సభలో చాలా పెద్దఎత్తున చర్చ జరిగింది. చంద్రబాబు నాయుడుగారు ఔటర్ రింగ్ రోడ్డులో...............

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, సమాల్ నివేదిక మీద ప్రభుత్వ స్టాండ్ ఏమిటో మాకు చిన్న క్లారిఫికేషన్ కావాలి. ఒకవైపు సమాల్ నివేదిక మీద There is some confusion. He is almost answering on behalf of the Government itself. మరలా ఒకవైపు ఆయన ఇచ్చిన రిపోర్టుతో మాకు సంబంధం లేదని, ఆయన ఆ రిపోర్టు ఆయన రిటైరైన తరువాత ఇచ్చారని చెబుతూ, మరొక వైపు ఆయన ముఖ్యమంత్రిగారి గురించి సపోర్ట్‌గా ఎపుడో, ఎక్కడో మెన్షన్ చేసిన పేరాగ్రాఫ్‌ను చదివి వినిపించడం, రెండో వైపు సమాల్ నివేదిక

మీద చర్య తీసుకొంటాం అంటున్నారు. అల్టిమేట్‌గా మీరు సమాల్ నివేదిక మీద ఏమి చెబుతున్నారు? Almost all, he was a Vigilance Commissioner. వారు ఇచ్చిన రిపోర్టును కాదంటూ, వారు ఎక్కడో చెప్పిన పేరాగ్రాఫ్‌ను చదివి తరువాత, మాకు సంబంధం లేదంటారా? ఈ కన్ఫ్యూజన్ ఏమిటో, రోశయ్యగారైనా చెప్పాలి, లేదా ముఖ్యమంత్రిగారైనా చెప్పాలి. అల్టిమేట్‌గా సమాల్ నివేదికను పరిగణనలోకి తీసుకుంటున్నారా? తీసుకుంటే దానిపైన ఏమి చర్య తీసుకుంటారు? ఒక పదాన్ని మర్యాదపూర్వకంగా రాస్తే అది చదివి వినిపిస్తారా?

శ్రీ కె.రోశయ్య: మేడం డిప్యూటీ స్పీకర్, పెద్దలు, దేవేందర్‌గౌడ్ గారు కమాల్ రిపోర్టు గురించి మాట్లాడుతున్నారు.

(కమాల్ కాదు, సమాల్ అని సభ్యులు గుర్తుచేశారు)

సమాల్ అని అన్నాననుకున్నాను, కానీ కమాల్ అని వచ్చింది. గౌరవసభ్యులు సమాల్ రిపోర్టుగురించి మాట్లాడుతున్నారు. నేను మొదట్లోనే చెప్పాను, గుర్తు చేసుకోండి. ఉదయం టైం అలాట్‌మెంట్ సమయలో నేను చెప్పాను. కిరణ్‌కుమార్‌రెడ్డిగారు కాంగ్రెస్ పార్టీకి కేటాయించిన సమయంలో మాట్లాడతారని చెప్పాను, ఆయన ప్రభుత్వానికి ఇచ్చిన టైంలో కాదని స్పష్టంగా చెప్పాను. ఆయన మాట్లాడుతున్నది పార్టీ తరపున కానీ, ప్రభుత్వం నుంచి కాదు. ఆ రిపోర్టులో ఒక్కొక్కరికి ఒక్కో పేజీ కనిపిస్తుంది. ఎందుకంటే సమాల్‌గారు తాను పదవిలో ఉండగా ప్రభుత్వానికి ఎటువంటి రిపోర్టు ఇవ్వలేదు. ఆయన పదవినుంచి బయటికి వెళ్లిన తరువాత రిలీజ్ చేసినట్లుగా చెబుతున్నారు. ఆ డాక్యుమెంట్‌లో మీరు కొన్ని కాపీలు తీసుకున్నట్లుగా మిగతావారు కూడా తీసుకుంటారు. మాకు ఒక పేజీలో ఆసక్తి ఉంటే ఆ పేజీ చదువుతాం. ఇతరులకు ఇంకొక పేజీ మీద ఆసక్తి ఉంటే అది చదువుతారు. ఏది ఏమైనా, కిరణ్‌కుమార్‌రెడ్డిగారు చెబుతున్నది ప్రభుత్వ వెర్షన్ కాదు. దానితో ప్రభుత్వానికి సంబంధం లేదు. సరైన సవయంలో సమాల్ ఏమిటో, కమాల్ ఏమిటో వివరిస్తాను.

(తెలుగుదేశం సభ్యులు శ్రీ టి.దేవేందర్ గౌడ్ మరియు యనమల రామకృష్ణుడు తమకు అవకాశమివ్వాలని కోరసాగారు)

శ్రీ టి.దేవేందర్ గౌడ్: మేడం డిప్యూటీ స్పీకర్, సమాల్‌గారు మొదట ప్రెస్ కాన్ఫరెన్స్‌లో రిలీజ్ చేసేటపుడు ఒక విషయం కూడా చెప్పారు. ఈ రిపోర్టు ఒకవేళ తప్పని మీరు భావించి నామీద పరువు నష్టం కేసు ఎక్కడ వేసినా, ఏ కోర్టులో వేసినా నేను రావడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు. దమ్ముంటే ప్రభుత్వాన్ని కోర్టుకు వెళ్లమని చెప్పారు. ఆయన ఏదో సందర్భంలో ఇచ్చిన రిపోర్టులోని ఒక పేరా మాత్రం ఇక్కడ చదవడం కాదు. గవర్నమెంట్ మొత్తం రిపోర్టును చదవాలి. అపోజిషన్ పార్టీగా నాకు కన్వీనియంట్‌గా ఉన్నది నేను చదివి వినిపించాను. మేం స్ట్రెయిట్‌గా అడుగుతున్నాను. మీరు పూర్తి రిపోర్టును కన్సిడరేషన్‌లోకి తీసుకుంటున్నారా? లేదా? ఛీఫ్ సెక్రటరీకి మీరు సమాల్ రిపోర్టును పరిశీలించమని రిఫర్ చేశారు. దానిని పరిశీలనలోకి తీసుకున్నారా? ముఖ్యమంత్రి పేషీ గురించి స్టార్ట్ చేస్తే ప్రతి ఒక్కరినీ కడిగి వదలివేశారు. ఎవరెవరు ఏవిధంగా చేశారో, ఏవిధంగా మొత్తం లూటీ చేశారో స్పష్టంగా చెప్పారు. వాటిపైన ఏవిధంగా మీరు రియాక్ట్ అవుతారు? దానిని పరిగణనలోకి తీసుకున్నారా, లేదా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, ఇప్పుడు వారు ఇచ్చిన నో కాన్ఫిడెన్స్ మోషన్‌మీద చర్చ జరుగుతున్నది. మోషన్ మూవ్ చేసిన ప్రతిపక్ష నాయకులు పూర్తి చేసిన తరువాత కాంగ్రెస్ పార్టీ తరపున కిరణ్‌కుమార్‌రెడ్డిగారు ప్రసంగిస్తున్నారు. అంతేగానీ, సో కాల్డ్ సమాల్ రిపోర్టు మీద గానీ, మరొకటి గానీ కాదు. మీరు మాట్లాడుతున్నది వారు కూడా మాట్లాడుతున్నారు. మీరు కొన్ని కంటెంట్స్ చదివి వినిపిస్తే సో కాల్డ్ సమాల్ రిపోర్టులో కొంత వారు చదివి వినిపిస్తున్నారు. ప్రభుత్వానికి సంబంధించినంతవరకు అప్రాప్రియేట్ టైంలో we will make a statement అని చెప్పారు. విజిలెన్స్ కమీషన్ నుంచి రిపోర్టులు ప్రభుత్వానికి సకాలంలో రావాలి. సమాల్ ఏమన్నాడు, ఈ రిపోర్టు సరైనది కాదని అనుకొంటే సవాల్, మీరు ఏ కోర్టుకైనా వెళ్లండి అన్నారు. బజార్లో ఎవరో సవాల్ చేస్తూ ఉంటారు. రా, రాజశేఖర్‌రెడ్డీ, నీ సంగతి చూస్తాను అంటాడు. ఇక వారి సంగతి చూడడం, వాడు తొడగొడితే వెళ్లడం, వారి సవాలుకు జవాబు చెప్పడం ప్రభుత్వం పనా? ఎక్కడ అవసరమనుకుంటే అక్కడ, ప్రజా సంక్షేమం దృష్ట్యా ఏ సవాలునైనా ప్రభుత్వం స్వీకరించవలసి వస్తే ఆ సవాలును స్వీకరిస్తుంది తప్ప, పదవినుండి రాజీనామా చేసిన తరువాత, మరలా పొడిగింపుకు ట్రై చేసి మరలా అవకాశం ఇవ్వమని వారి, వీరి చుట్టూ తిరిగిన తరవాత అవకాశం రాకపోతే ఒకాయన మాట్లాడితే దాని గురించి అదేదో భగవద్గీత లాగా, ఖురాన్‌లాగా భావించవలసిన అవసరంలేదు. అదొక్కటే కాదు, ఇంకా చాలా రిపోర్టులున్నాయి. మీరొక్క రిపోర్టు గురించే చెబుతున్నారు. అసలింకా బిగిన్ చేయలేదు. ఇంకా మాట్లాడవలసినవారు ఐదారు మంది ఉన్నారు. ఎన్నో రిపోర్టులు వస్తున్నాయి. వారు మాట్లాడుతున్నది కాంగ్రెస్ పార్టీ తరపున. ప్రభుత్వం తరపు నుంచి మాట్లాడేటప్పుడు మీకేమైనా సందేహముంటే అడగండి, మేం చెబుతాం.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ః మేడం, రోశయ్యగారు ఆర్థికమంత్రిగా చాలా అనుభవమున్న వ్యక్తి. సమాల్‌గారిని విజిలెన్స్ కమీషనర్‌గా ఎవరు నియమించారు? పనికిమాలిన, బజారులో తిరిగేవారిని తీసుకొచ్చి విజిలెన్స్ కమీషనర్‌గా పెట్టారా? ఎందుకు అటువంటి వ్యక్తిని మీరు నియమించారు? మీరు నియమించిన ఆయన one of the senior most officers. He is supposed to become the Chief Secretary. అలాంటి వ్యక్తిని గురించి మాట్లాడుతూ, బజార్లో ఎవరో సవాల్ చేస్తే నేను రెస్పాండ్ కావాలా అని అంటారా? మీరు అపాయింట్ చేసిన విజిలెన్స్ కమీషనర్ రిపోర్టు ఇస్తే బజార్లో వెళ్లేవారు ఇస్తారని అంటారా? హైకోర్టు జడ్జిగారిమీద ఇంతకు ముందు కామెంట్ చేశారు. హైకోర్టు జడ్జిమీద ఈ పెద్ద మనిషి కామెంట్ చేశారు. కాన్‌స్టిట్యూషనల్ అథారిటీస్ ఎవరినీ లెక్క చేయకుండా, మాకు అనుకూలంగా ఉన్నవారే మంచివారా? మీ తప్పులు ఎత్తిచూపితే పనికిమాలిన వారా? ఇదేం పద్ధతి?

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, వారిని నేను దేవేందర్‌గౌడ్‌గారూ అని చాలా గౌరవంగా అన్నాను. వారి భాషలో ఆయన ఈయన అంటే నాకు నామోషీ లేదు. నేనొక్క మాట మనవిచేస్తున్నాను. రామకృష్ణ అని ఈ ప్రభుత్వంలో సీఎస్‌గా పనిచేశారు. వారు వెళుతూ, వెళుతూ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి రాసిన లేఖలు గుర్తు చేసుకోండి. ఛీఫ్ సెక్రటరీగా చేశారు. మరొక ఆయన అర్జునరావుగారు, చాలా సీనియర్ మోస్ట్ ఆఫీసర్. ఆయన ఏమి రాశారో చెప్పండి. వారిది బజార్లో చేసిన సవాళ్ల గురించి అని అన్నానా?

(అంతరాయం)

దయచేసి వినండి. ఇంత సహనం లేకపోతే ఎట్లా? రికార్డ్సు ఉన్నాయి.

(అంతరాయం)

నేను ఏమి మాట్లాడానో............ రామునితోక పివరుండు లాగా చదవమాకండి. ఆయన పదవీకాలంలో రిపోర్టులు ఇవ్వకుండా బయటికి వెళ్లిన తరువాత, ఆయన పదవీ కొనసాగింపు కుదరకపోతే ఆ రిపోర్టును బయటపెట్టి, ఏదో ఇచ్చాడు, సవాల్ చేస్తాడు అంటే, ఆయనా సవాల్ చేస్తాడు, చాలా మంది బజార్లో సవాల్ చేస్తారు, తొడగొడతారు, వారందరి సవాలుకు జవాబు చెప్పాలా అన్నాను. ఆయన బజారు సరుకని నేను అనలేదు. దానిని తీసుకొచ్చి ముడిపెట్టకండి. ఎవరో బజార్లో తొడగొట్టి, మీసాలు మెలేస్తారని అన్నాను. సమాల్‌ను బజారు మనిషని అన్నానా? దయచేసి అలా అనుకోకండి. నేను అలా అనలేదు. ఆయన అన్నా గౌరవమే, మీరన్నా గౌరవమే. ఎవరినీ బజారు మనిషి అనలేదు.

(డా.నాగం జనార్థనరెడ్డి మాట్లాడే అవకాశమివ్వమని కోరసాగారు)

మేడం డిప్యూటీ స్పీకర్ః రిప్లై ఇచ్చే సమయంలో చెబుతారు. సమాల్ విషయం రిప్లై ఇచ్చే సమయంలో చెబుతారు. కిరణ్‌కుమార్‌రెడ్డిగారు కాంగ్రెస్ పార్టీ సభ్యునిగా మాట్లాడుతున్నారని చెప్పారు.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డిః అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు భూముల కేటాయింపు గురించి చాలా కామెంట్స్ చేశారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇవన్నీ గుర్తు లేవా? ఐఎంజీ భరత్‌కు ఏవిధంగా 950 ఎకరాలు అలాట్ చేశారు? ఆ సంస్థకు గచ్చిబౌలిలో ఎకరం యాభై వేల రూపాయల చొప్పున 400 ఎకరాలు, శంషాబాద్‌లో ఎయిర్‌పోర్టు దగ్గర ఎకరం పాతిక వేల రూపాయల చొప్పున 450 ఎకరాలు ఏవిధంగా ఇచ్చారు? ఇప్పుడు ఆ భూమి మొత్తం విలువ సుమారు పదివేల కోట్ల రూపాయలు ఉంటుంది.

సా.5.20

అది కేవలం ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ కాని ఎటువంటిది లేకున్నా, నేను కూడా స్పోర్ట్స్‌మేన్ నే. నాకు కూడా క్రీడలు అంటే ఇంటరెస్ట్ ఉంది. నాకు తెలుసు ఎంత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కావాలి? దాంట్లో కండిషన్స్ ఏమిటి? రాష్ట్రంలో కట్టిన స్టేడియంలు ఇచ్చి, డబ్బు మనది మెయిన్‌టెయిన్ చేయడానికి వారికి రెండున్నర కోట్లు వారికి ఇవ్వాలి. హైదరాబాద్‌ను ఫోకస్ చేయడానికి ఇంకో రెండున్నర కోట్ల రూపాయలు కావాలి. హైదరాబాద్‌ను వారు వరల్డ్ మ్యాప్ పైన ఫోకస్ చేయడానికి. అటువంటి వాటిని ఈ ప్రభుత్వం రద్దు చేయడం జరిగింది. ఇవన్నీ కూడా ఏదైనా ఎలాట్‌మెంట్ గురించి మీరు మాట్లాడే ముందు ఇది గుర్తుకు రాలేదా అని అడుగుతున్నాను. ఏదైతే శంషాబాద్ దగ్గర 900 ఎకరాలు ఉందో ఎంత అన్యాయంగా వీరు అగ్రిమెంట్లు చేసారో ఒకసారి కోర్టు నుంచి కాన్సిలేషన్ కు సంబంధించిన జీఓ కూడా ఈ సభ దృష్టికి రావడం జరిగింది. ఇవన్నీ ఏకపక్షంగా ఒక పద్ధతి ప్రకారం ఎవరికో సహాయం చేయాలని చేసింది కాదా అని నేను అడుగుతున్నాను. ఇది కూడా అసెంబ్లీ డిసాల్వ్ అయిన తరువాత వారు మూడు, నాలుగు రోజుల్లో ఫైలంతా పూర్తి చేయడం జరిగింది. నేను ఎక్కువ లోతుకు పోదలచుకోలేదు. చర్చ జరిగింది, కాన్సిల్ అయింది కాబట్టి. దీనితోబాటు వీరికి సంబంధించి వీరి అన్నకో, తమ్మునికో ఇజ్రాయిల్ టెక్నాలజీ క్రింద ఇవ్వడం జరిగింది. జస్టిస్ చలపతి కమీషన్ వేయడం జరిగింది. అది వారి పైన కేసులు రిజిస్టర్ చేసి ఫర్మ్‌గా యాక్షన్‌గా తీసుకోవాలని రికమెండేషన్లు కూడా రావడం జరిగింది. ప్రభుత్వం తక్షణమే వాటి పైన చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను. ఎందుకంటే ఈ అవినీతి కేసుల్లో కొందరు అధికారులు ఉన్నారు. వాటితోపాటు ఏదైతే ఇన్‌స్టిట్యూషన్ ఉందో, అప్పుడున్న వారు అధికారాన్ని సక్రమంగా వినియోగించుకోలేదని వారు ఇన్‌డిస్క్రీట్‌గా చంద్రబాబునాయుడు గారు తగిన నిర్ణయం తీసుకోలేదని ఎన్నో కామెంట్లు ఆ జుడిషయల్ కమీషన్‌లో రావడం జరిగింది. దాని పైన కేసులు రిజిస్టర్ చేయమని రావడం జరిగింది. ఇవన్నీ కూడా 120 B, 420, 408, 409 IPC కేసులు రిజిస్టర్

చేయమని రావడం జరిగింది. ఇవన్నీ కూడా తక్షణమే బుక్‌లోకి తెచ్చి ఎవరైతే తప్పు చేశారో వారందరినీ శిక్షిస్తేనే పద్ధతి గా ఉంటుంది, ఈ ప్రభుత్వం త్వరగా చర్య తీసుకోవాలి ఈ కమీషన్ రిపోర్టుల ప్రకారం. అలాంటి వారు అవినీతి గురించి మాట్లాడతారు.

IMFL లిక్కర్ పైన ఏసీబీ కోర్టులో మీరెందుకు స్టే తెచ్చుకున్నారు? వారు ఇన్‌వెస్టిగేషన్ కూడా చేయకూడదని ఎందుకు స్టే తెచ్చుకున్నారు? ఇది ఖచ్చితంగా మీరు స్టే వెకేట్ కానీయండి, కనీసం ఎంక్వైరీ జరగనీయండి, ఎంక్వైరీ జరగక ముందే మీరెందుకు స్టే తెచ్చుకున్నారు? అదే విధంగా disproportionate assets అని శ్రీమతి లక్ష్మీపార్వతి గారు ఎక్స్ ఎంఎల్ఏ గారు వారు వేసిన దానిపైన ఎందుకు స్టే తెచ్చుకున్నారు? ఇవన్నీ కూడా ఏసీబీ కోర్టులో మీరు కోర్టుకు పోయి స్టే తెచ్చుకొని ఇంకొక ప్రక్క నీతి వాక్యాలు మాట్లాడతే ఏవిధంగా ఉంటుందో మీరొక్కసారి అర్థం చేసుకోండి. అధ్యక్షా, ఇంకొక ముఖ్య విషయం తెలియజేయాలి. మొన్న చంద్రబాబునాయుడు గారు అమెరికాకు వెళ్లారట. నేను నెట్‌లో చూసి డౌన్‌లోడ్ చేయడం జరిగింది. చంద్రబాబు నాయుడు గారి ప్రోగ్రామ్‌కి పెద్ద రెస్పాన్స్ వచ్చింది. ఇండియాలో.....

(డా. నాగం జనార్ధన్‌రెడ్డి చే సభకు అంతరాయం)

నువ్వు కూడా పోయినావులే ఆయనతోటి. ఇక్కడ ఉంది ఎవరెవరు వెళ్లారో. ఎన్టీఆర్ ట్రస్టు తరుపున వీరు USA కి వెళ్లిన వారిలో ఎన్టీఆర్ ట్రస్టు మెంబర్లలో ఎవరూ లేరు, చంద్రబాబు నాయుడు గారు ఒక్కరే. వీళ్ల వెళ్లిన కంపెనీలో, మిగతా వారంతా మన మెంబర్లు కొందరు ఆయనకి తోడుగా వెళ్లారు.

DR.NAGAM JANARDHAN REDDY : There were Trust Members.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి : ట్రస్టు మెంబర్లుగా వెళ్లిన వారు చంద్రబాబునాయుడు గారు, మేనేజింగ్ ట్రస్టీ, భువనేశ్వరి గారు, ట్రస్టీ వెళ్లినట్లు లేరు, I think the CEO ఉమేష్ ఒకాయన వెళ్లినట్లున్నారు. మిగతా వాళ్లంతా వారి పార్టీకి సంబంధించిన వారు పోయారు. నెట్‌లో చూస్తే పెద్దయెత్తున వారికి స్వాగతం పలికారు. లుమిజన్ వెహికల్ ఒకటి పెట్టారు. ఇండియాలో ఏ విధంగా ఆయనకు ఫ్యాన్స్ ఉన్నారో, ఆ విధంగా అక్కడ ఆయన్ను ఘెరావ్ చేసి అర్ధరాత్రి వరకు ప్రోగ్రామ్ జరిగిందని నెట్‌లో స్పష్టంగా వచ్చింది. డెట్రాయిట్ అనే ఒక ప్లేస్‌లోనే 225000 డాలర్లు కలెక్ట్ చేసారు, వారు కూడా ఇస్తామని ప్రామిస్ చేసారు. నేను కోరేదేమంటే మీకు ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా డబ్బు ఎంత వచ్చింది? ఆ వచ్చిన డబ్బు ఏ అకౌంట్‌లోకి పోయింది? ఈ ఉమేష్ అనే ఆయన ఎవరు? ఈ వెంకట్ అఖి ఈయన ఎవరు? అధ్యక్షా, ఎందుకంటే అవిశ్వాస తీర్మానం పెట్టారు. వేరే దేశానికి పోయి డబ్బు ఎన్టీఆర్ ట్రస్టు రూపంలో తీసుకొని ఆయన పేరు చెప్పి తీసుకొని వీటిలో శ్రమ యాక్టు క్రింద ఎంత డబ్బు ఇక్కడకు తీసుకొని వచ్చారు? మీరు అమెరికాలో ఏమన్నా జమ చేశారా? లేకపోతే ఏ ట్రస్టులో జమ చేశారు అని స్పష్టంగా చెప్పవలసిన అవసరం ఖచ్చితంగా ఉంది.

(టోటల్ డీటెయిల్స్ ఇస్తామని సభ్యులు శ్రీ పి.కేశవ్ అన్నారు)

అధ్యక్షా, ఎందుకంటే ఒక విశ్వాసంతో NTరామారావు బ్రతికి ఉన్నప్పుడు మోసం చేసి అధికారం లాక్కున్నారు.

(అంతరాయం)

అధ్యక్షా, I will be very happy if Chandrababu Naidu reacts, ఆయనకు తెలీదంటే I will go ahead, ఆయనకు తెలిసి ఉంటే ఆయన రియాక్టు అయితే బాగుంటుందని నేను కోరుతున్నాను.

(అంతరాయం)

ఎందుకు నేను అడుగుతున్నానంటే ఒక విశ్వాసంతో వేరే దేశానికి పోయి NT రామారావు గారి పేరు చెప్పుకొని వారి ట్రస్టు పేరుతో డబ్బు తీసుకొని వేరే ట్రస్టుకి డైవర్ట్ చేసేదానికి ఏ విధంగా మీ CEO లెటర్లు రాసారు? ఈ Indian Heritage ఎవరిది? ఇదేమన్నా హవాలా ట్రాన్సాక్షనా?

(అంతరాయం)

బెల్లం కొట్టినట్లు ఎందుకు కూర్చోనున్నారు? why don't you react? please react.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : నేరుగా మాట్లాడుకోకండి.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి : అధ్యక్షా, రెండు లెటర్సు నేను చదవాలనుకొంటున్నాను. ఒకటి ఉమేష్ అనే ఆయన CEO, he has written a letter to Venkat. "Please find enclosed the details of that donations, contributions during the visit to Detroit. We have received 9 cheques favouring Indian Heritage Foundation. The details are given in Annexure-1, the same have been sent for realization. Details of the balance amounts are given in Annexure-II. Out of the seven donors have issued cheques favouring NTR Memorial Trust, they may be requested to re-issue the Cheques favouring "Indian Heritage Foundation". These cheques are with me and I will not present these for realization and return to them separately. It is requested that the cheques from these donors may please be collected favouring "India Heritage Foundation". ఈ సంస్థ ఎవరిది? దానికి దీనికి సంబంధం ఏమిటి? మీ స్పీచెస్‌లో ్రాఖీఖ ట్రస్టుకి డబ్బులు ఇవ్వాలని కోరుకుంటూ మీరు ఏ విధంగా వేరే ట్రస్టుకి డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయమని మీ ఇఝ లెటర్ రాసారు.? ఎంత డబ్బు వచ్చింది? ఎంత డబ్బు ట్రాన్స్‌ఫర్ చేశారు? Indian Heritage Foundation సంస్థ ఎవరిది?

సా. 5.30

ఇండియా హెరిటేజ్ ఫౌండేషన్ అది రిజిస్టర్డా కాదా? లిస్టు కూడా నా దగ్గర వుంది. దయచేసి ఒక విశ్వాసంతో మీరు ఎన్‌టి రామారావు పేరు చెప్పి బ్రతికి వున్నప్పుడూ మోసం చేసారు, చనిపోయిన తరువాత కూడా ఆయన పేరుతో డబ్బులు తీసుకొని మీరు మోసం చేస్తున్నారు అంటే ఇది ఏవిధంగా సమంజసమని కోరుతున్నాను.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అభ్యంతరాలు)

నేను పొరపాటు చెబుతుంటే please react, if I am wrong on my part. ఎంత అమౌంట్ ఎవరిదో కూడా వుంది నా దగ్గర.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అభ్యంతరాలు)

ఇది ప్రజలు చూపిస్తున్న విశ్వాసానికి మోసం చేసినట్లు కాదా? ఎందుకు డైవర్ట్ చేసారు? ఎవరివి ఈ అకౌంట్లు? దయచేసి చెప్పాల్సిన బాధ్యత వుంది. ఎందుకంటే ఎన్‌టి రామారావు గారిని బ్రతికున్నప్పుడు మోసం చేసారు, చనిపోయినాక కూడా ఆయన పేరుతో ఈవిధంగా డబ్బులు డైవర్ట్ చేస్తున్నారంటే, ఆయన పేరుని ఏవిధంగా చేస్తున్నారనేటువంటిది ఒక్కసారి ఆలోచన చేసుకోవాలని మనవి చేస్తున్నాను.

(ఈ సందర్భంలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులందరూ తమ తమ సీట్లలో లేచి నిలబడి తీవ్ర అభ్యంతరాలు వక్తం చేయసాగారు)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ ః కేశవ్ గారూ....కేశవ్ గారూ....మూడు సార్లు చెప్పానండి, మీరు వింటే కదా?

శ్రీ పి. కేశవ్ ః మేడమ్, కిరణ్ కుమార్‌రెడ్డి గారికి... వారు రాష్ట్ర ప్రజలనేదో.... మేడమ్....

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ బొత్స సత్యనారాయణ గారు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ ః నేను పర్మిషన్ ఇచ్చాను. మీరు కూర్చోండి.

శ్రీ పి. కేశవ్ ః మేడమ్, కిరణ్ కుమార్‌రెడ్డి గారికి దేశంలో లేని అనుమానాలన్నీ వస్తున్నాయి. అధ్యక్షా, వారు చేసినట్లు ఈ తెలుగుదేశం పార్టీ వాళ్లం చేస్తామ నే ఆలోచనలో వున్నట్లున్నారు.

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ బొత్స సత్యనారాయణ గారు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ ః నేను పర్మిషన్ ఇచ్చానండి. వాళ్ల పార్టీ తరపున ఎవరో ఒకరు మాట్లాడతానన్నారు, నేను పర్మిషన్ ఇచ్చాను. ఒక్క నిమిషం కూర్చోండి.

శ్రీ పి. కేశవ్ ః మేడమ్, ఈ పద్దతేం బాగాలేదు. మంత్రిగా రోశయ్య గారు కన్‌ఫ్యూజ్ అయ్యి వారు చెప్పేది మాకు చెబుతున్నారు, we will clarify. కిరణ్ కుమార్ గారికి లేనిపోని అనుమానాలు వస్తున్నాయి. దానిపైన స్పష్టంగా సమాచారం అందివ్వడానికి మేము సిద్దంగా వున్నాం. అయితే, ఎన్‌టి రామారావు గారి పేరును పదేపదే ప్రస్తావించడం, వారినేదో మోసం చేసామనేటువంటిది సరైంది కాదు. మేడమ్ ఈ రోజు మీరు ఒక్కసారి చూడండి. నీలం సంజీవరెడ్డి గారిని రాష్ట్రపతిగా నిల్చోబెట్టి ఆత్మ ప్రబోధం మేరకు ఓటు వెయ్యమని చెప్పి మోసం చేసిందెవరమ్మా ? ఇందిరాగాంధీ గారు కాదా? ఆయన చేత ఇక్కడ ముఖ్యమంత్రిగా వుండబడిన బ్రహ్మానందరెడ్డి గారు అదే సంజీవరెడ్డి గారికి వ్యతిరేకంగా ఓటేస్తే వెన్నుపోట్లతో, మోసంతో పుట్టిన పార్టీ మీది. మీరు మాట్లాడతారా? ఇదే ఇందిరాగాంధీ గారు ఆంధ్రప్రదేశ్‌కు వస్తే గెస్ట్‌హౌస్‌లో బట్టలు మార్చుకోవడానికి ఇవ్వలేదు, వీళ్లు ఇందిరాగాంధీ గారి గురించి మాట్లాడతారా?

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి ః మేడమ్ స్పీకర్ గారూ, నేను స్పష్టంగా ఒక్క ఇతర దేశానికి పోయి...

డా.. కె. రోశయ్య ః మేడమ్, ఇట్లాంటి తీవ్రమైనటువంటి ఆరోపణలు వచ్చినపుడు సభలో వారున్నారు కాబట్టి వారు (శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని వుద్దేశించి మాట్లాడుతూ) రియాక్ట్ అయ్యి ఒక మాట చెబితే సమస్యే వుండదు. వారు సైలెంట్‌గా వుండి, వేరే వాళ్లు మాట్లాడుతూ వుంటే.. ఆ సంగతి వదిలిపెట్టేసి ఎవరికో గెస్ట్‌హౌస్ ఇవ్వలేదు, అది, ఇది అని ఎన్నో మాట్లాడుకోవచ్చు. అది కాదు. నేను అడిగేది ఒక్కటే. కిరణ్ కుమార్ రెడ్డి గారు చెప్పినటువంటి ఛార్జ్ ఏదైతే వుందో, దానికి హెరిటేజ్‌లో భాగస్వాములెవరు, హెరిటేజ్ ఫౌండేషన్‌కు ఎన్‌టిఆర్ ట్రస్ట్‌కి ఇచ్చిన చెక్కులు ఏవిధంగా మారుస్తారు? ఎందుకు మార్చాల్సి వచ్చింది, మార్చమని ఎవరు కోరారు, కోరడం సబబేనా? ఒక ట్రస్టుకిచ్చారంటే ఆ ట్రస్టు మీదున్న విశ్వాసంతో, ట్రస్టు చేసే సేవా కార్యక్రమాల మీద ప్రేమతో ఇస్తే, దాన్ని ఒక బిజినెస్ కన్‌సెర్న్‌డ్‌గా మార్చుకోవడం సబబా? కనుక వారు

ఎక్స్‌ప్లెయిన్ చేస్తే ఆ సమస్యకు సముచిత పరిష్కారంగా వుంటుంది. వారు మాట్లాడకుండా అది వదిలిపెట్టేసి వేరే వేరే మాట్లాడితే వాటికి అంతం లేదిక.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, రోశయ్య గారు ఇక్కడ ఫాలో అయ్యుంటే ఆ మాట అనే వారు కాదు. నేను చెయ్యి పైకెత్తుతున్నాను. స్పీకర్ గారు అవకాశం ఇవ్వలేదు తప్ప, నేనప్పటి నుంచి చూస్తున్నాను. స్పీకర్ గారు నేను అడిగితే ఇవ్వలేకపోయారు. వారు నన్ను నోటీస్ చెయ్యలేకపోయారు.

మేడమ్ డిప్యూటీ స్పీకర్: కాదండీ, చంద్రబాబు నాయుడు గారూ.... మీ వాళ్లు నలుగురు చేతులెత్తారు. ఆ సమయంలో ఆయన విప్ అని అప్పుడు అవకాశం ఆయనకు ఇచ్చాను. అంతేగాని, మీరు చేయి ఎత్తిన విషయాన్ని నేను గమనించలేదు. అంతేగాని, మీకివ్వకూడదని కాదు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : వారు నన్ను బ్లేమ్ చేస్తున్నారు కాబట్టి చెబుతున్నాను, లేకపోతే చెప్పేవాడిని కాదు. మీరే అని చెప్పి బ్లేమ్ చేస్తున్నారు. అధ్యక్షా, ఈ రోజు నాకు ఒక అవకాశం ఇచ్చారు....

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : చంద్రబాబు నాయుడు గారూ... ఒక్క నిమిషం.. ఒక సవరణ.. మీరు అందరూ లేచి చేతులు ఎత్తుతారు. అందరూ లేచి నిలబడ్డా కూడా కనీసం మాట్లాడాలి అనుకున్న వాళ్లు నిలబడ్డ వాళ్లలో ఒక్కళ్లు చేయి ఎత్తితే ఐడెంటిఫై చేయొచ్చు. కానీ, లేచిన వాళ్లందరూ చేయి చూపిస్తారు, ఎట్లా ఐడెంటిఫై చెయ్యాలి? ఇందాక దేవేందర్ గౌడ్ గారు కూడా ఇట్లా చెయ్యి చూపించారు, యనమల రామకృష్ణుడు గారు కూడా ఇట్లా అన్నారు, అప్పుడెవరికి అవకాశం ఇవ్వాలన్నప్పుడు, మళ్లీ యనమల రామకృష్ణుడు గారే చేయి దించుకుని ఆయనకిమ్మన్నారు. అట్లా క్లారిఫికేషన్ లేకుండా మీరందరూ ఇట్లా చేయి చూపిస్తే ఎట్లా? అప్పుడు తప్పి పోయింది.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈ రోజు ఎన్‌టిఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా మేము సేవా కార్యక్రమాలు చేస్తున్నాం. ఈ రోజు మీరు చూస్తే ఒక స్కూల్ పెట్టాం, ఒక బ్లడ్ బ్యాంక్ పెట్టాం, ఇండియాలో హైదరాబాదులో అధ్యక్షా, ఈ రోజు 2000 units per day ఏవైతే నార్మ్స్ వున్నాయో, ఆ నార్మ్స్ ప్రకారం రక్త దానం చేసే పరిస్థితి వచ్చింది. రక్తాన్ని అందరికీ కూడా ఎవరెవరికి కావాలో అందరికీ ఇస్తున్నాం. అదే విధంగా ఇప్పటికే 15 మొబైల్ క్లినిక్స్ రాష్ట్రమంతటా ఆపరేట్ చేస్తున్నాయి. ఆ విధంగా మొబైల్ క్లినిక్స్ పెట్టాం. ఫ్లోరైడ్ సమస్య వున్న ప్రాంతాల్లో త్రాగునీటి సౌకర్యం కల్పించాము. ఇవేకాకుండా కంటి ఆపరేషన్‌లు కూడా పెద్ద ఎత్తున చేస్తున్నాం, మెటర్నిటీ కేసులు చేస్తున్నాం. ఇవన్నీ కూడా ఈ రోజు ఒక్కసారి ఆలోచిస్తే అధ్యక్షా, మొన్న ఇటీవలి కాలంలో ఏదైతే వీళ్లు వెల్ఫేర్ హాస్టళ్లలో దుప్పట్లు లేక చలికి పిల్లలు వణికి పోతుంటే మూడు లక్షల దుప్పట్లు 15 రోజుల్లో పంపిణీ చేయగలిగాము. మేము పిలిపించినపుడు ఎన్‌టిఆర్ ట్రస్ట్ పైన వుండే నమ్మకంతో ఎక్కడికక్కడ దాతలు ముందుకు వచ్చి ఇవన్నీ డొనేషన్స్ ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఈ రోజు కాంగ్రెస్ పార్టీ మా రక్తాన్ని త్రాగుతుంటే, ప్రాణాలు కాపాడడానికి ఎన్‌టిఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా తెలుగుదేశం పార్టీ రక్త దానం చేస్తున్నాం అధ్యక్షా. వీళ్లు మా రక్తాన్ని త్రాగుతున్నారు, మేము ప్రజల ప్రాణాలను కాపాడడానికి మా రక్తం ఇస్తున్నాం. ఈ రోజు రోశయ్య గారు ఏదైతే ఇండియన్ హెరిటేజ్ ఫౌండేషన్ అంటున్నారో, హెరిటేజ్ ఫౌండేషన్ మీకు గుర్తుకు వస్తుంది. ఇది ఇండియన్ హెరిటేజ్ ఫౌండేషన్ అమెరికాలో రిజిస్టర్ కాబడి, హెరిటేజ్ ఇండస్ట్రీకి గాని, మనకు గాని ఎటువంటి సంబంధం లేదు. అక్కడ ట్యాక్స్ బెనిఫిట్ కావాలి. ఆ విధంగా ఇస్తే గవర్నమెంట్ ట్యాక్స్ బెనిఫిట్ ఇస్తుంది కాబట్టి, ఆ బెనిఫిట్ కోసం ఎవరు చెక్కులు

ఇచ్చినా, వాళ్లకు ఇస్తే వాళ్లు ఇక్కడకి పంపిస్తారు. నేను ఒక్కటే చెబుతున్నాను. ఇది రిజిస్టర్ చేసాం. ఫారెన్ ఎక్సేంజ్ రెగ్యులేషన్స్ ప్రకారం చేస్తున్నాం. నేను ఒక్కటే చెబుతున్నాను. ఎక్కడైనా కూడా ఒక్క పైసా మిస్‌యూజ్ అయినా, వయొలేషన్ ఎక్కడ జరిగినా, రాజకీయాలకు శాశ్వతంగా రాజీనామా చేయడానికి గాని, వైదొలగడానికి గాని నేను సిద్ధంగా వున్నాను.

సా.5.40

చవుకబారు విమర్శలు చేసి అప్రతిష్ట పాలు కావద్దని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. మీకు కావాలంటే మొత్తం ఫైల్స్ పంపిస్తాను. అంతేకానీ మీరు పూర్తిగా బురదలో కూరుకుపోయి మా మీద బురద చల్లుతామంటే అది అతికే పరిస్థితిలో లేదు. ఆ విషయం గుర్తు పెట్టుకోమని ప్రభుత్వానికి చెబుతున్నాను.

డా. కె. రోశయ్య : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు క్లారిఫై చేశారు. నా వరకు అమెరికాలో ఉన్న హెరిటేజ్ సంస్థకు అధ్యక్షులు ఎవరో తెలియదు. అక్కడ ఎటువంటి సర్వీసు చేస్తున్నారో నాకు తెలియదు. నేను దాని జోలికి వెళ్లదల్చుకోలేదు. నేను ఒక్క విషయం అడుగుతున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మేడమ్ డిప్యూటీ స్పీకర్, ఎన్‌టిఆర్ ట్రస్ట్ తరఫునుండి దుప్పట్లు పంచామన్నారు, రక్తదానం చేస్తున్నామన్నారు. బాగుంది. ఇన్‌కంటాక్స్ డిపార్టుమెంట్ వాళ్లు దానికి రు. 20 కోట్ల రూపాయలు టాక్స్ పడుతుంది అని మీకు నోటీసు ఇచ్చారా, లేదా? సర్వీసు యాక్టివిటీ అది వచ్చిన తరువాత మొదలు పెట్టారా, లేదా? నాకు క్లారిఫికేషన్ ఇవ్వండి చాలు. మీరు వాస్తవం చెబుతారనే ఉద్దేశ్యం తో నేను క్లారిఫికేషన్ అడుగుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : వాస్తవంగా అయితే ఈ రోజు మేము ఎన్‌టిఆర్ ట్రస్టు తరఫున ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నాము. ఆ విషయాలే చెప్పాను. ఇన్‌కంటాక్స్ విషయంలో కూడా మీరే మా మీద కోపంతో అక్కడ చెప్పారు. వారు నోటీసు ఇచ్చారు. దానికి కూడా మేము సమాధానం ఇచ్చాము. వాళ్లు నోటీసు ఇవ్వకముందునుండి సేవా కార్యక్రమాలు చేస్తున్నాము. ఇప్పుడు చేస్తున్నాము, రేపు కూడా చేస్తాము. రోశయ్య గారు మేము ఈ రోజు ఈ ప్రభుత్వం పై నో కాన్ఫిడెన్స్ పెట్టాముగానీ ఎన్‌టిఆర్ ట్రస్ట్ పైన కాదు. దానిపైన డిస్కషన్ అవసరం లేదు. మీరు చర్చించాలనుకుంటే నేను సిద్ధంగా ఉన్నాను. వారం కాదు పది రోజులు కూర్చుని డిస్కస్ చేద్దాం . ఎన్‌టిఆర్ ట్రస్ట్ ఏవిధంగా సర్వీస్ చేస్తోందో, మీరు మీ ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్రాన్ని ఏ విధంగా లూటీ చేస్తున్నారో డిస్కస్ చేద్దాం . నాకు ధైర్యం ఉంది. ఎన్‌టిఆర్ ట్రస్ట్‌కు సంబంధించి మొత్తం ఫైల్స్ స్పీకరు గారి ముందు పెడతాను. మీ గవర్నమెంటులో నేను చేసిన ఆరోపణలకు సంబంధించి మొత్తం ఫైల్సు పెట్టండి. మీరేమిటో మేమేమిటో తేలిపోతుంది. ఏదో నోరుంది కదా అని మాట్లాడడం మంచిది కాదు రోశయ్య గారు. ఉదయం నేనిన్ని విషయాలు అడిగాను. ఇంతవరకు మీరు సమాధానం చెప్పలేకపోయారు. మీ ముఖ్యమంత్రిగారి అవినీతిని నేను రికార్డులతో చూపిస్తాను. అడ్డగోలుగా మాట్లాడవద్దు .

(అంతరాయం )

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : గవర్నమెంట్ ఇంతవరకు రిప్లై ఇవ్వలేదు కదా. కాంగ్రెస్ పార్టీ సభ్యులుగా మాట్లాడుతున్నారు. ఇంకా రిప్లైకి రాలేదు.

డా. కె. రోశయ్య : మేడమ్, ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ అక్కడ ఉన్న హెరిటేజ్ సంస్థ మనది కాదు అక్కడున్నవాళ్లెవరో పెట్టారు అన్నారు. ఓకే. ఎవరో పెట్టారన్నారు కాబట్టి ఎవరో పెట్టినదాన్ని మీకు అంటగట్టేందుకు నేను సిద్ధంగా లేను. కానీ ఎన్‌టిఆర్ ట్రస్ట్‌కి ఇచ్చిన డబ్బులని ఆ సంస్థను మార్చమనడంలో ఆంతర్యమేమిటి ? అమెరికాలో ఎన్నో ట్రస్ట్‌లు ఉన్నాయి. మనకు తెలియనిది, మనకు సంబంధం లేనిదానికి టాక్స్ బెనిఫిట్ కోసం వాళ్లకు మార్చమని చెబుతామా? దయచేసి ఆలోచించండి, ఎక్కడా పొంతన లేకుండా చెబుతున్నారు. ఎన్‌టిఆర్ ట్రస్ట్ విషయంలో ఆ మహనీయుడి పేరుతో పెట్టిన ట్రస్ట్‌కు ఇచ్చిన డబ్బులతో ఇక్కడ సేవ చెయ్యవచ్చు కదా. మీరెందుకు పక్క సంస్థకి మార్చమన్నారు? మీరు ఇక్కడ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు చాలా సంతోషం. కానీ ఈ డబ్బును అక్కడున్నటువంటి సంస్థకు మార్చమనడంలో ఏమిటి ఆంతర్యం ?

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: రోశయ్యగారు మీరు కావాలని దీనిని డైవర్ట్ చెయ్యాలనుకుంటున్నారు నాకు ఆబ్జక్షన్ లేదు. అందరూ చెవులు ఇక్కడ పెట్టి వింటే కొంచెమైనా జ్ఞానం వస్తుందేమో . వినండి. నేను చెప్పేదేమంటే అధ్యక్షా, ఎన్‌టిఆర్ ట్రస్ట్ ద్వారా ఇక్కడ సేవా కార్యక్రమాలు చేస్తున్నాము. అమెరికాలో ఎవరన్నా చెక్కులిస్తే ఆ గవర్నమెంటు టాక్స్ బెనిఫిట్ ఇస్తుంది. కాబట్టి టాక్స్ బెనిఫిట్ కావాలంటే ఆ ఆర్గనైజేషన్‌కి ఇస్తేనే వస్తుంది. అందువల్ల ఎక్కువ డొనేషన్స్ ఇచ్చే అవకాశం ఉంటుంది. అక్కడున్న ఇండియన్ హెరిటేజ్ ఫౌండేషన్‌కు మేము మానేజ్‌మెంట్‌లో భాగమేమీ కాదు. కానీ, మన తెలుగు వాళ్లే స్టార్ట్ చేశారు. అక్కడ ఫండ్స్ కలెక్ట్ చేసి ఎన్‌టిఆర్ ట్రస్ట్‌కు పంపిస్తూంటారు, వాటిని ఇక్కడ ఖర్చు పెడుతుంటాము. ఆ విధంగా చేస్తున్నామని నేను చాలా స్పష్టంగా ఎక్స్‌ప్లెయిన్ చేస్తున్నాను. ఇప్పటికైనా రోశయ్యగారు మీరు కన్విన్స్ కాకపోతే ఫైల్స్ అన్నీ పెడతాను. నేనొక్క విషయం అడిగాను మీరు ఫైనాన్స్ మినిష్టరుగా ఉన్నారు. ఉదయం నేను ల్యాండ్స్, మైనింగ్, ఇరిగేషన్ , హెల్త్ గురించి, ముఖ్యమంత్రిగారి ఆస్తుల గురించి ఫైల్స్ అడిగాను. అదే విధంగా రు. 125 కోట్ల రూపాయల మారిషస్ ట్రాన్సాక్షన్ గురించి అడిగాను. మీ ముఖ్యమంత్రి అవినీతి డబ్బులని మారిషస్ ట్రాన్సాక్షన్ ద్వారా లీగలైజ్ చేస్తున్నారు. ఫైల్స్ ఎక్కడ తెచ్చారో చెబితే సంతోషిస్తాము.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ బల్లలు చరిచారు)

నిన్న మొన్న రోశయ్యగారు జూబ్లీహిల్స్‌కు మనుషులను కూడా పంపించారు. మొత్తం డాక్యుమెంట్లు అడిగారు.

( ట్రెజరీ బెంచెస్ నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమయింది)

డా. కె. రోశయ్య : డాక్యుమెంట్లు నేనడగలేదు. నేను ప్రమాణం చేస్తున్నాను. భగవంతునిమీదే కాదు ఈ సభమీద ప్రమాణం చేస్తున్నాను. మీరు ఇండియన్ హెరిటేజ్ సంస్థ గురించి చెప్పారు నా వరకు నేను శాటిస్‌ఫై అయ్యాను. ఓకే ట్యాక్స్ బెనిఫిట్ వస్తే సంతోషమే. కానీ నేనేమంటున్నానంటే నేను గానీ, మీరు గానీ ఎవరిమీదైనా అలిగేషన్స్ చేసేటప్పుడు కొంచెం బాధ్యతతో చెయ్యాలి. మీ ముఖ్యమంత్రి మీ ముఖ్యమంత్రి అంటారేమిటీ? రాష్ట్రానికి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారు. మాకు ఇష్టం లేకపోయినా మీరు for about 9 years మా రాష్ట్రానికి ముఖ్య మంత్రి. ఒక వ్యక్తికి ఒక పార్టీకి కాదు. మీరు నిన్న జూబ్లీహిల్స్ సొసైటీ గురించి

మాట్లాడారు. నేను బహుశః వారు ఈ ప్లాట్ కోసం కక్కుర్తి పడతారు అని నేననుకోవడం లేదు. జనరల్‌గా క్లర్క్స్ గానీ, పిఏలు గానీ ఎవరైనా సంతకం పెడతారు, అవి ఆ సంతకాలేమో అనుకున్నాను.
సా.5.50

తీరా విచారిస్తే అన్నీ మీ సంతకాలు ఉన్నాయి, మీ లెటర్సులో మీ సంతకాలు ఉన్నాయి.

(అంతరాయం)

నీవు చెప్పమన్నప్పుడు కాదయ్యా,నేను మాట్లాడి చెబుతాను. సమయం వచ్చినప్పుడు చెబుతాను. నేను ఏమి అంటున్నాను అంటే నేను ఏదన్నా మాట్లాడుదల్చుకుంటే ప్రాపర్‌గా ఎగ్జామిన్ చేసి, ఇప్పుడు మీరు చెప్పిన ఆన్సర్ నాకు శ్యాటిస్‌ఫ్యాక్టరీగా వుంది ఏది ఇండియన్ హెరిటేజికి సంబంధించి, వెళ్లింది అక్కడ నుంచి ఇట్లా వస్తుంది ట్యాక్స్ పడదని ఒ.కె. టు దట్ ఎక్స్‌టెంట్ నా వరకు నాకు సబబుగానే వుంది. నేను ఏదన్నా మాట్లాడడానికి నేను కూడా వెరిఫై చేసుకోవాలి. అక్కరలేదా? ఒక గంట క్రితం మీరు ఏదో వెంకటేశ్వర కోపరేటివ్ సొసైటీలో కొంచము గోల్‌మాల్ చేస్తున్నారని తెలితే చెప్పిపంపించాను బహుశ అప్పటికే మీ వాళ్లు అక్కడ కూర్చొని ఉంటారు. నేను ప్లీజ్ టేక్ కేర్ ఆఫ్ అని చెప్పాను.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఇండియన్ హెరిటేజ్ ఫౌండేషన్ గురించి వారు ఒప్పుకున్నారు చాలా సంతోషం . అందరు ఎంఎల్ఏలు మాదిరిగానే 1978లో వెంకటేశ్వరా హౌసింగ్ సొసైటీలో ప్లాట్ ఇచ్చినారు. అదే మాదిరిగా జూబ్లిహిల్సులో నేను థర్డు పార్టీ దగ్గర సైట్ తీసుకున్నాను. థర్డు పార్టీ దగ్గర సైట్ తీసుకోవడం లీగల్‌గా , ప్లాట్ కూడా వారి దగ్గర నుంచి ట్రాన్స్‌ఫర్ చేసుకోలేదు. నేను తీసుకోలేదు కొన్నాను. ముఖ్యమంత్రిగారి మాదిరిగా ఇంటి కోసం ల్యాండ్ గ్రాబ్ చేయలేదు. నేను థర్డు పార్టీ దగ్గర కొన్నాను రిజిస్ట్రేషన్ చేసుకున్నాను. ఆ రిజిస్ట్రేషన్ కూడా తప్పు అనుకుంటే మీరు ఏమి చేస్తారు? గవర్నమెంటు మీ చేతుల్లో వుంది మీరు ఏమన్నా చేయండి, ప్రాసిక్యూట్ చేయండి మీరు ఏమి చేసుకుంటారో చేసుకోండి, కాని దాన్ని అడ్డం పెట్టి 24 గంటలు మీరు తప్పించుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. మీరు తప్పించుకోలేరు అది గుర్తు పెట్టుకోవలసిందిగా మరొకసారి ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, అసలు ఇష్యూ ప్రక్కదారి పడుతుంది నేను ఎగ్రీ అవుతున్నాను. కాకపోతే వచ్చింది ఏమంటే మధ్యలో ఒక మాటకు ఒక మాట మాట్లాడుతా ఆయన మాట్లాడుతున్న మాటలను నేను ఏమి కంటిన్యూచేయలేదు. ఆయన మాట్లాడవలసిన అంశాలు మాట్లాడుతాడు, ఒక పర్టిక్యులర్ ఇష్యూలో ఒక సమాచారం కొంచెము అపసవ్యంగా వస్తే నేను దాని గురించి మాట్లాడా ఇది కూడా హౌస్ బిల్డింగ్ సొసైటీ దేనికన్నాను. మీరు వెంకటేశ్వరా కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీలో రికార్డ్సు అవి చూడమన్నా అని అంటే, కాదు, నిన్న కాదు ఇవాళ నేను పంపించాను ఒక గంట క్రితమే నేను, నిన్న పంపించానా? ఒక గంట క్రితమే పంపించాను. I will swear. అనేది అని వదిలి వేయడమేనా, అని, అని వదిలివేస్తారా, వారు కరక్టు చేసుకుంటే మంచిది . వారు థర్డు పార్టీ దగ్గర కొన్నాను అన్నారు నిజమే, మీరు సభ్యత్వం ఎందుకు తీసుకున్నారు, సభ్యత్వం లేకుండా హౌస్ బిల్డింగ్ ఎన్ఒసి ఇస్తారా? ఎన్ఒసి ఎక్కడైనా ఇస్తారా? మీ రసీదు వుంది. ఇప్పుడు నేను మాట్లాడేది లేదు. ఒక మాట చెప్పదల్చుకున్నది మాట్లాడితే మీరు తేలిగ్గా ప్రతిదానికి మీరు గవర్నమెంటులోఉన్నారు, మీరు చర్య తీసుకోండి, మీరు చర్య తీసుకోండి, అంటే ఈ గవర్నమెంటు ఏమి మంచి చెడు పనిచేసే పనిలేదా? మేము చర్యలు తీసుకోవడం, ఇందుకోసమే వచ్చామా మేము? ప్రజా

సంక్షేమాన్ని కాపాడే నిమిత్తం, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతావుంటే అడ్డుతగిలినటువంటి వారిని తొలగించుకొనే నిమిత్తం మేము వుంటాము . కాని అదేమి కాకుండా మీరు చెప్పినట్లుగా మీరు చూసుకంటే , మీరు కేసు పెట్టండి, కేసులు పెట్టడం చాలామంది పెట్టారు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు: అధ్యక్షా, గౌరవ ఆర్థిక శాఖ మాత్యులులాగా నాకు సందేహం వచ్చి ఇప్పుడే గౌరవ ప్రతిపక్ష నాయకుడిగారిని అడిగాను. మీరు చెప్పిన సంతకాల కథ అంతా కర్రెక్టే ఏమిటది వెంకటేశ్వరా కోపరేటివ్ సొసైటీకి సబంధించినది అది అవును, లేకపోతే చెప్పండి, టైమ్ ఇవ్వండి వారు చెబుతారు.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి: అధ్యక్షా, రోశయ్యగారు ఎక్సైట్ అయిపోతున్నారు, నా దగ్గర ప్రారంభం దగ్గర నుంచి వుంది. అది ఏమి సీక్రెట్ డాక్యుమెంటు కాదు. ఎప్పటి నుంచో వుంది . ఈ హౌస్‌లో కూడా చెప్పాము. అవి అన్ని డాక్యుమెంట్సు ఉన్నాయి ఆయన సంతకాలు అన్ని ఉన్నాయి. ఇప్పుడు సబ్జెక్టు ఏమంటే I have got the text of his speech. ఏమి మాట్లాడారు అక్కడ ఎక్కడైనా కాని ఇండియన్ హెరిటేజ్ ఫౌండేషన్‌కి చెక్ ఇవ్వమని ఎక్కడ అడగలేదు. అక్కడ అడిగింది అంతా ఎన్‌టిఆర్ ట్రస్టుపైన చెక్ తీసుకున్న తరువాత ఎన్‌టిఆర్ ట్రస్టు సిఇఒ ఆ చెక్స్ మార్చి ఇండియన్ హెరిటేజ్ ఫౌండేషన్‌కి ఇవ్వమని చెప్పినారు. ఇది సమంజసమా, ఇది చీటింగ్ కాదా? ఆ స్పీచ్‌లో కూడా ఒకటి వుంది. ' You may earn all your life but you cannot take a penny when you die' , which according to him was depected in the recent movie Shivaji. శివాజి సినిమాలో కూడా ఇట్లా హవాలా ట్రాన్‌శాక్షన్ వుందని మంత్రిగారు చెబుతున్నారు. ఆ సినిమా నేను చూడలేదు. ఎన్‌టిఆర్ ట్రస్టు పైన కాని వారు చేస్తున్న సేవలపైన కాని మాకు ఎటువంటి డౌట్ లేదు మిస్‌అప్రాప్రియేషన్ చేస్తున్నారని నేను అనడంలేదు . కాని ఎన్‌టిఆర్ ట్రస్టు పేరుతో డబ్బులు తీసుకొని వేరే అకౌంట్‌లోకి ట్రాన్సుఫర్ చేసి మాకు సంబంధంలేదు ట్యాక్స్ కన్‌సెషన్ కోసం చేశామని అంటే ఎంతవరకు సమంజసం ? ఒకసారి ఆలోచన చేయాలి. చెక్స్ ఇచ్చిన దానిని రిటర్న్ చేసి మీరు కొత్త చెక్స్ ఇండియన్ హెరిటేజ్ ఫౌండేషన్‌పై ఇవ్వమని చెప్పి కోరడం ఎంతవరకు సంమంజసం ? మంచిది , మీ స్పీచ్‌లోనే ఇది మా సంస్థ ఇండియన్ హెరిటేజ్ ఫౌండేషన్ దీనికి ఇవ్వండి . ఇది మాత్రం ఎన్‌టిఆర్ ట్రస్టుకి వచ్చింది అంటే ఎటువంటి పొరపాటు లేదు. లిస్టు ఆఫ్ డోనర్సు అందరు ఎన్‌టిఆర్ ట్రస్టుకి పంపించినారు తరువాత ఒక్కొక్కరికి వెనక్కు పంపించి వెనక్కు తీసుకోవలసిన అవసరం ఎందుకు వచ్చింది? ఎవరిది ఇండియన్ హెరిటేజ్ ఫౌండీషన్ మళ్లీ ఆయన చెబితే బాగుంటుంది. అయితే ఎవరికి విశ్వాస ఘాతం చేస్తున్నారు. అనేది ఒకసారి ఆలోచించుకోవాలి అని నేను కోరుతున్నాను. ఇప్పుడు సాక్షి పేపర్ గురించి మాట్లాడారు. వారికి రెండవ రోజు పేపర్ చూస్తేనే వణుకు పుట్టినట్లు వుంది. 34,35 సంవత్సరాలు వ్యాపారంచేసి వాళ్లు కేవలం 11 లక్షల 29 వేల పేపర్లు అమ్ముతా వుంటే రెండవ రోజునే 12 లక్షల 70 వేల కాపీలు సాక్షి పేపరు అమ్ముతావుంటే దాని పైన , ఇక్కడ చైర్మన్ ఇది వుంది ఈ సర్క్యులేషన్ నాకు తెలుసు. ఎబిసి రేటింగ్ ప్రకారం వస్తుందని అది నాకు తెలియదని కాదు. ఎబిసి రేటింగ్ జనవరి నుంచి జూన్ 30 వరకు, జులై 1వ తేదీ నుంచి డిసెంబరు 31 వరకు వస్తుంది. దాంట్లో మాకు ఏమి ఇది లేదు. ఇంత పెద్ద ఎత్తున ఒక యువకుడు ఇతర ఇండస్ట్రియలిస్టులను కలుపుకొని ఒక పేపర్ స్థాపించడానికి ముందరకు వచ్చి

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి ఎవరు ఆ యువకుడు అనడం జరిగింది)

వై.ఎస్. జగన్ దాంట్లో డౌట్ ఏమి వుంది? అది ఏమైనా సీక్రెటా మాట్లాడుతున్నారు. దాంట్లో పెద్ద సంస్థలు ఇన్వెస్టుమెంటు చేయడం జరిగింది.

సా.6.10

దాంట్లో పెద్ద సంస్థలు ఇన్వెస్టుమెంట్ చేయడం జరిగింది. ల్యాంకో లాంటి సంస్థలు, ఇండియా సిమెంట్స్ లాంటి సంస్థలు, అరబిందో లాంటి సంస్థలు. ఇటువంటి సంస్థలే కాక, చాలా ఆర్గనైజేషన్స్ వీటిలో invest చేయడం జరిగింది. ఆ రోజు యువకుడు పేపర్ ఓపెనింగ్‌కు అన్ని పార్టీల నాయకులను పిలిచారు. అన్ని పార్టీల వారు ఒకటే మాట చెప్పారు. ఏమి చెప్పారంటే, మంచి పేపరు అవసరం వుంది. మంచి పేపరు నిష్పక్షపాతంగా వార్తలు ఇచ్చే పేపరు చాలా అవసరం వుంది. ఏకపక్షంగా పేపర్లు వ్రాస్తున్నాయని బిజెపి పార్టీ నాయకులు గాని, కమ్యూనిస్టు పార్టీ నాయకులు, ప్రతి ఒక్కరూ అక్కడ మాట్లాడిన వారు అంతా న్యూస్ బాగా వుండాలి,కాని వ్యూస్ వుండకూడదని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ముందర మేము మార్గదర్శి ఫైనాన్షియర్స్ గురించి మాట్లాడితే, ఇదే హౌస్‌లో ప్రెస్ పైన దాడి, ప్రెస్ వారికి వ్యతిరేకంగా వార్తలు వ్రాస్తుంది, కాబట్టి, ఇల్లీగల్ బిజినెస్ చేస్తావున్న కూడా ఆర్‌బిఐ అది ఇల్లీగల్ బిజినెస్ అని చెప్పినా కూడా ప్రెస్ జోలికి రాకూడదు. ప్రెస్ పై దాడి చేస్తున్నారని ఎందుకు ఆ రోజు చెప్పారు? మీరు పత్రిక స్వేచ్ఛకు అటంకం కల్గిస్తున్నారని ఎందుకు చెప్పారు? అది ఇల్లీగల్ బిజినెస్ చేసినా కూడా మాట్లాడితే పొరపాటా? అట్లైతే, ఈ రోజు మీరు ఎందుకు మాట్లాడినారు? నేను అది ఇల్లీగల్ బిజినెస్ కాదు. అది నూటికి నూరుపాళ్లు ఎవరు పేపర్ నడిపినా కూడా ఒక చెక్ ద్వారానే పేపర్లు నడుస్తాయి. ఇదే కాదు. 30 సంవత్సరాల క్రిందట ఇదే రామోజి రావు గారు ఏమి వున్నారు? ఎంత ఆస్తులు వచ్చాయి? పేపర్ ఏ విధంగా వచ్చింది?

(అంతరాయం)

డా. నాగం జనార్ధన్ రెడ్డిః ఉదయం వీరు మాట్లాడేటప్పుడు, ఏ సభ్యుడు అయితే ఇక్కడకు వచ్చి వివరణ ఇచ్చుకోలేని వారు ఎవరైతే వున్నారో, వారి పేర్లు తీయవద్దు అని ఉచిత సలహాలు మాకు ఇచ్చారు. ఇంతకు ముందు ఉమేష్ గారి పేరు తీసుకున్నారు. ఉమేష్ గారు వచ్చి ఇక్కడ ఏమైనా వివరణ ఇచ్చుకో గలుగుతారా? మేడం, ఇప్పుడు రామోజి రావు గారు వచ్చి వివరణ ఇచ్చుకోగలుగుతారా?

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః ఉమేష్ చంద్ర గారు రాలేరు. గాని, ఎన్. చంద్రాబాబు నాయుడు మేనిజింగ్ ట్రస్టీ ఇక్కడ. ఆయన వున్నాడు, కదా. ఆ సంస్థ గురించి చెబుతున్నాను.

మేడం డిప్యూటీ స్పీకర్ః నాగం జనార్ధన్ రెడ్డి గారు పేరు ఎత్తవద్దు అని చెబుతాను. మీరు కూర్చొండి.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః అధ్యక్షా, నేను ఎందుకు చెబుతున్నానంటే, చాలా మంది ఇండస్ట్రియలిస్టులు, humble beginning నుంచి మొదలు పెట్టి, వాళ్ల లైఫ్ టైమ్‌లోనే, ప్రపంచంలో అతి పెద్ద ఇండస్ట్రియలిస్టులు అయ్యారు. దాంట్లో డౌట్ ఏమి లేదు. ఇక్కడ ఒక consortium of industries కలిసి సాక్షి పెట్టి, అది రిజిస్టర్డ్ ఆఫ్ కంపెనీస్‌తో రిజిస్టర్ అయి వుంది. 10, 12 రిజిస్ట్రేషన్‌లు, 10,12 కంపెనీలు ఈనాడు మాదిరిగా కంపెనీలు లేవు. దానికి రిజిస్ట్రేషన్ వుంది. రిజిస్టర్ ఆఫ్ కంపెనీస్ దగ్గర అక్కౌంట్‌లు, డిటేల్స్ వుంటాయి. అవి తెచ్చుకోమనండీ . చూడండీ. కాని, ఈ స్ఫూర్తి ఎందుకు వచ్చిందో, జగన్ మాతో మాట్లడడం జరిగింది. రాజ శేఖర రెడ్డి గారు ప్రతి పక్ష నాయకుడుగా వున్నప్పుడు, రూలింగ్ పార్టీగా వున్న

తెలుగు దేశం వాయిదా తీర్మానం ఈ హౌస్‌లో ఇచ్చారు. వాయిదా తీర్మానం అంటే ఎడ్జర్న్‌మెంట్ మోషన్. ఈ ప్రభుత్వం పొరపాట్లు చేస్తుందని, జగన్ మోహన్ రెడ్డి పైన సూటు కేసు బాంబు కేస్ పెట్టారు. దాన్ని ఈ పేపర్లు అన్ని టార్గెట్ చేసి ఈ పేపర్లు అన్ని అవాస్తవాన్ని, వాస్తవంగా సృష్టించడానికి ఎంతో ప్రయత్నం చేశారు. కాని, యస్పీ కేసు చార్జిషీట్ కూడా ఇవ్వ లేదు. కేసు రిజిస్టరూ కూడా కా లేదు. ఆ కేసులో ఆయనకు సంబంధం లేదు, మీరు ఎంత వత్తిడి పెట్టిన కూడా నేను చేసేది లేదని ఆ యస్పీ గారు చెప్పడం జరిగింది. మీరు ఒకసారి గమనించాలి. పరిటాల రవి గారూ కూడా దీనిలో వున్నారు. ఆయనను సిబిఐలో ఇరికించడం జరిగింది. నా దగ్గర ఆధారాలు వున్నాయని చెప్పారు. ఒక యువకుడిని అనవసరంగా కేవలం వైయస్ రాజ శేఖర రెడ్డి గారి కొడుకు అని ఆయనను implicate చేసే ప్రయత్నం, ఆ విధంగా మీరు, ప్రతి పక్ష పార్టీలు, పేపర్స్ ఏ విధంగా చేశాయనేది మీరు ఒకసారి ఆలోచన చేసుకోవల్సిన అవసరం వుంది. ఒక యువకుడు, ఆయన మనసు ఎంత నొచ్చుకొని వుంటుందో, ఒకసారి ఆలోచన చేశారా? వారి తండ్రి మనసు ఎంత నొచ్చుకొని వుంటుందో ఒకసారి ఆలోచన చేసుకోండి. బురద జల్లడం చాలా సులభం, మేము కూడా చల్లవచ్చు. కాని ఒకసారి ఆలోచన చేయండి. ఈ రాష్ట్రంలో నిష్పక్షపాతంగా పేపర్లు వుండాలనే ఉద్దేశంతో, ఒకసారి పేపర్‌ను తీసుకొని వస్తే, మీ monopoly పటాపంచలు అవుతున్నదని, ఎందుకు ఈ విధంగా రియాక్టు అవుతున్నారు? రెండవ రోజే 12 లక్షల 70 వేల కాపీలు అమ్మారంటే ఎంత ప్లాన్డ్‌గా, ఎంత క్రెడిబిలిటీ, ఈ రాష్ట్రంలో మంచి న్యూస్ పేపరు ఎంత అవసరమో ప్రజలు ఏ విధంగా చూస్తున్నారో ఒకసారి ఆలోచన చేసుకోవాలి. ఆంధ్ర జ్యోతి పేపరు మరల మొదలు అయింది. రాధా కృష్ణ గారు మనందరికి పరిచయమే. ఒక కంట్రిబ్యూటర్‌గా హిందుస్తాన్ సమాచార్ కంట్రిబ్యూటర్‌గా మొదలు అయ్యారు. ఆయన ఆంధ్ర జ్యోతిని ఏ విధంగా ఆయన consortium of industriesతో కలుపుకొని ఏ విధంగా నడుపుతున్నాడు? ఆయనది కూడా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో దగ్గర దగ్గర నాలుగున్నర లక్షల పేపర్ సర్క్యులేషన్ వుంది. మాకు కూడా మాటలు వచ్చు, చెప్పాలనుకుంటే దానిలో చాలా చెప్పవచ్చును. ఇక్కడ వారే ఫైనాన్స్ చేశారు. వారి డబ్బులే వున్నాయి. వారే చేశారని స్పష్టంగా చాలాసారులు అలిగేషన్స్ వచ్చాయి. వాటి పైన లేని అలిగేషన్స్, ఎందుకు దీని పైన అలిగేషన్స్ పెడుతున్నారు? దయచేసి అందరూ ఆలోచన చేసుకోవాలి. ఫ్రీడమ్ ఆఫ్ ప్రెస్ అంటే అందరికి ఫ్రీడమ్ ఆఫ్ ప్రెస్ వుండాలి. లీగల్ బిజినెస్ చేసేటప్పుడు, ఇల్లీగల్ బిజినెస్ చేసేటప్పుడు ఫ్రీడమ్ ఆఫ్ ప్రెస్ అడ్డం రాదు. మేము ఆ రోజు పొరపాటు చేశామంటే, ఆయన 30, 40 సంవత్సరాలు చేస్తున్న మార్గదర్శి ఫైనాన్షియర్స్ ఎందుకు ఆపి వేశారు, డిపాజిట్స్ తీసుకోవడం ఎందుకు ఆపి వేశారు? బురద జల్లడం చాలా సులభం. కాని, వాటి వాస్తవాలను మీరు తెలుసుకొని మాట్లాడితే మంచిదని నేను కోరుకుంటున్నాను. Every man has a right to express his opinion but no man has right to express wrong information. అధ్యక్షా, వారు అధికారంలో వారికి కావాల్సిన పార్టీలు తీసుకొని వచ్చే దానికి ప్రయత్నం తీసుకొని వచ్చిన తర్వాత వారి చెప్పు చేతులలో పెట్టుకొని వారి వ్యాపారాల అవసరాల కోసం ప్రజలు ఇచ్చిన తీర్పును ప్రజా ప్రతినిధులను వారికి ఇష్టం వచ్చినట్లు మలుచుకొని వారి వ్యాపార అవసరాల కొరకు వాడుకుంటూ వుంటే, ప్రజలను అవమానపరిచినట్లు కాదా అని ఒకసారి ఆలోచన చేసుకోవాలి. ప్రెస్ నిష్పక్షపాతంగా ఒక పద్దతి ప్రకారంగా న్యూస్ ఇస్తే, మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. views ఇవ్వ కూడదు. అదే మేము కోరుతున్నాము. వారు న్యూస్ ఏ విధంగానైన ఇవ్వనీయండి. నిష్పక్షపాతంగా వుండనీవ్వండి. ప్రభుత్వం పొరపాట్లు చేసినా ఎత్తి చూపించండి. ఎవరూ పొరపాట్లు చేస్తే ఎత్తి చూపించండి. కాని, నిష్పక్షపాతంగా వుండవల్సిన అవసరం ఖచ్చితంగా వుంది. ఇది గమనించాలని నేను కోరుకుంటున్నాను. అధ్యక్షా, ఇన్ని క్వొశ్చన్‌లు అడుగుతున్నారు. వైయస్ జగన్ ఇండస్ట్రీ పెట్టినందుకు. వారు పెట్టిన ప్రెస్ వల్ల ఎవరికైనా నష్టం జరిగిందా? ఎవరో వారి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ కలుసుకొని ప్రెస్ స్థాపించుకొని, వారు న్యూస్ పేపర్ సర్క్యులేషన్‌కు వచ్చారు. వారు ఏమి హెరిటేజ్

మాదిరిగా ప్రభుత్వ సంస్థను నాశనం చేసి, 3 లక్షల లీటర్ల పాలు వస్తుండే సంస్థను నాశనం చేసి రైతులను కన్నీరు పెట్టుకునే విధంగా చేశాడా? స్వంత జిల్లాలో ఆనంద్ తర్వాత అతి పెద్ద డైరీ అయిన చిత్తూర్ డైరీని 3 లక్షల లీటర్లు వుండే దానిని నాశనం ఎందుకు చేశారు? ఏ విధంగా నాశనం చేశారో స్పష్టంగా నేను ఇదే హౌస్‌లో చెప్పడం జరిగింది. మీరు అలీగేషన్ చేసే ముందర ఒకసారి ఆలోచన చేసుకోండి. హెరిటేజ్‌ను మీరు ఒక్కరే పెట్టారా? హెరిటేజ్ పెట్టేటప్పుడు మీతో పార్టనర్స్ లేరా? లేక, ఆ సంస్థతో ఇన్వెస్టు చేసిన వారు లేరా? ఇప్పుడు హెరిటేజ్ ఫ్రెష్ అని ఎక్కడ చూసిన కనిపిస్తున్నాయి. అవి ఎట్లా వచ్చినవి? ఏ విధంగా డబ్బులు వచ్చినవి? మీరు కంపెనీని రిజిస్టర్ చేసుకొని 10 మంది దగ్గర డబ్బులు తీసుకొని, దానిని ఒక కన్సార్టియంగా ఫార్మ్ అయి హెరిటేజ్ హెడ్ క్రింద మీరు తీసుకొని వస్తా వుండవచ్చు. కాని, మీరు హెరిటేజ్ వుంది కాబట్టి, పూర్తిగా మీరు లంచాలతోనే మీరు ఆ సంస్థను హెరిటేజ్‌ను పెట్టారు అని ఏ రోజైనా మేము చెప్పామా? లేక ఈ హెరిటేజ్ ఫ్రెష్‌ను లంచంలో మిగిలించుకున్న డబ్బులతో పెట్టారని, మేము ఏ రోజైనా చెప్పామా? మీరైదెనా మాట్లాడేటప్పుడు సాక్ష్యాధారాలతో మాట్లాడితే బాగుంటుంది.
సా.6.10

వారు ఒక ముఖ్యమంత్రిగా ఎనిమిది సంవత్సరాలు పని చేశారు. ఒక పద్ధతి లేకుండా కరప్షన్‌పై స్వీపింగ్ రిమార్క్స్ చేస్తూ ఈ విధంగా మాట్లాడటం సమంజసం కాదని వారికి మరొకసారి గుర్తు చేస్తున్నాను.

మేడమ్ డెప్యూటీ స్పీకర్: కిరణ్ కుమార్ రెడ్డి గారూ, ఒక్క నిమిషం ఉండండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి: అమ్మా, హెరిటేజ్ మిగతా పాల ఉత్పత్తి సంస్థలను నాశనం చేసిన తర్వాత, ఐకేపీ క్రింద మహిళా గ్రూపుల ద్వారా దాదాపుగా 70,000 లీటర్ల పాలను సరఫరా చేయడానికి వీలుగా బల్క్ కూలింగ్ సెంటర్ల ద్వారా 35 సెంటర్లు మొదలు పెట్టాం. ఈ సంవత్సరాంతానికి, ఇందిరా క్రాంతి పథకం క్రింద కో-ఆపరేటివ్ యూనిట్ల ద్వారా 3,00,000 లీటర్ల పాలను సరఫరా చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం. దీనికి వారు అవిశ్వాస తీర్మానం పెట్టారా? వారి స్వార్థం వలన హెరిటేజ్ ద్వారా నాశనం చేసిన సంస్థలు కోలుకునే విధంగా మేము ఐకేపీ ద్వారా చిత్తూరు జిల్లాలో చేస్తున్న దానికి అవిశ్వాస తీర్మానం పెట్టారా? బట్టలు ఆరవేయడానికే ఉచిత విద్యుత్ అని వారు చెప్పారు. ఇప్పుడేమో వారు సంస్కరణలు చేశారు కాబట్టే, మేము ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెపుతున్నారు. చంద్రబాబునాయుడు గారు తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉండి ఉచిత విద్యుత్ ఇవ్వలేదు. ఓట్లు వేసిన ప్రజలకు కిలో రెండు రూపాయల బియ్యం తీసేసి, 1995 సంవత్సరంలో తీసేసిన దాన్ని, 1999, 2004 సంవత్సరాలలో జరిగిన ఎన్నికలలో మరచిపోయారు. ఇప్పుడు మాకు ఐడియా వచ్చింది కాబట్టి ముఖ్యమంత్రి గారు కిలో రెండు రూపాయల పథకాన్ని ఇంటర్‌డ్యూస్ చేశారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

వేవర్ ఆఫ్ లోన్స్ ముఖ్యమంత్రిగారు సెంట్రల్ గవర్నమెంట్‌పై వత్తిడి చేసి, చేసిన పోరాటాల వలనే వచ్చింది. వెరీ గుడ్.... వెరీగుడ్..... వారికి ఈ ఆలోచన అధికారంలో ఉన్నప్పుడు వచ్చి ఉంటే బాగుండేది. నాకు తెలిసి, వారు అధికారంలో ఉన్న తొమ్మిది సంవత్సరాలలో ఎప్పుడూ ప్యాడీ పైన సపోర్ట్ ప్రైజ్ గురించి మాట్లాడలేదు. మన మంత్రులు జీవన్ రెడ్డిగారూ, రత్నాకర్ రావు గారిని, కాటన్‌కు సపోర్ట్ ప్రైజ్ అడిగితే కొట్టారని వారు చెపుతున్నారు. అటువంటి సపోర్ట్ ప్రైజ్‌ను ప్రభుత్వాన్ని మెడ వంచి వారు

ఇప్పిస్తున్నామంటున్నారు. వెరీ గ్రేట్. గతంలో వారు అధికారంలో ఉన్నప్పుడు 60 రూపాయలు పెరిగితే, ఇప్పుడు అది 190 రూపాయలకు పెరిగింది. స్కాలర్ షిప్, డైట్ ఏడు సంవత్సరాలు వారికి గుర్తు రాలేదు. రిపేర్లు ఏడు సంవత్సరాలు గుర్తు రాలేదు. నిద్రపోయే వారి మిత్రులకు కూడా ఇప్పుడే గురుకు వచ్చింది. వారి వత్తిడితోనే మేము డైట్ చార్జెస్‌ను పెంచాము. రిపేర్లకు రు. 200 కోట్లకు పెంచాము. అపోజిషన్ లీడర్‌గా ఆయన ఉన్నారు కాబట్టే ఇవన్నీ జరుగుతున్నాయి. ప్రాణహిత చేవెళ్ల గురించి పెద్దలు దేవేందర్ గౌడ్ గారు అధికారంలో ఉన్న తొమ్మిది సంవత్సరాలలో ఎప్పుడూ మాట్లాడలేదు. వై.యస్.రాజశేఖర రెడ్డి గారి పైన వత్తిడి పెట్టినంత మాత్రాన ఆయన నిర్ణయం మారదు. ఆయన తీసుకున్న నిర్ణయం దేవుడు వచ్చినా కూడా ఆపరనే నమ్మకంతోనే వారు పాదయాత్ర చేశారు. వారు అధికారంలో ఉన్నప్పుడు అది కేవలం చెవిటివాని చెవిలో శంఖం ఊదినట్లే ఉంటుందని, ప్రయోజనం ఉండదని ఆయనకు తెలుసు. మీరు అపోజిషన్ లీడర్లుగా ఇన్ని మంచి పనులు చేస్తున్నారు. మీరు అక్కడే ప్రెజర్ పెడితే ఈ రాష్ట్రానికి మేలు జరుగుతుందని నేను కోరుకుంటున్నాను. ప్రజా బలంతో ప్రతి పౌరునికి మేలు చేసే ఈ ప్రభుత్వంపై నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టడమంటే, మామ దగ్గర నుండి కుర్చీ లాక్కున్నంత సులభం కాదు. ప్రజలతో ఎన్నుకోబడ్డ ప్రజా నాయకుడు వై.యస్.రాజశేఖరరెడ్డిగారు . ఈ అవిశ్వాస తీర్మానం పెట్టి మీ క్రెడిబిలిటీని పోగొట్టుకుంటారు కానీ, ప్రజల పట్ల పనిచేసే ఈ ప్రభుత్వాన్ని ఒక్క ఇంచు కూడా జరపలేరు. ఈ ప్రభుత్వం ప్రజలకే అంకితం అని మరో మారు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

శ్రీ నారా చంద్రబాబునాయుడుః అధ్యక్షా, వ్యాపారం చేసుకోవడాన్ని ఎవరూ అపోజ్ చేయడం లేదు. కానీ, ముఖ్యమంత్రి గారు అధికారంలోకి వచ్చే నాటికి ఆయన ఆదాయం రు.26,00,000. ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత ఆయన ఆదాయం ....... నేను మాట్లాడినప్పుడు మీరు.......

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః చంద్రబాబునాయుడు గారూ, ఇది ఏమిటండీ? వారు మాట్లాడినప్పుడు మీరు నన్ను వత్తిడి చేశారా, లేదా?

ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డిః అమ్మా, నో కాన్ఫిడెంట్ మోషన్లో ప్రభుత్వం రిప్లై చేసిన తర్వాత, అపోజిషన్ నాయకుడికి రైట్ ఆఫ్ రిప్లైకు అవకాశం ఉంటుంది. అందుకు వారు ఇప్పుడు కలిగించుకోవలసిన అవసరం లేదు. వారు 3.30 గంటల సేపు మాట్లాడారు. అందరూ మాట్లాడిన తర్వాత, ప్రభుత్వం రిప్లై ఇచ్చిన తర్వాత ఆయనకు రిప్లై ఉంటుంది. స్పీకర్ గారు ఇచ్చిన సమయంలో త్వరగా పూర్తి చేసుకోవలసిన అవసరం ఉందని నేను మనవిజేస్తున్నాను.

డా. వై.యస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, ఆయన రైట్ ఆఫ్ రిప్లై ఇప్పుడే చెపుతున్నారా? ఆయన రైట్ ఆఫ్ రిప్లై ఎప్పుడు వస్తుంది? గవర్నమెంట్ మాట్లాడిన తర్వాత లీడర్ ఆఫ్ ద అపోజిషన్‌కు రిప్లై ఇవ్వడానికి అవకాశం ఉంటుంది.

( తెలుగుదేశం సభ్యులు క్లారిఫికేషన్ కావాలని అడిగారు)

డా. వై.యస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, వారికి ఇంకా ఏమి క్లారిఫికేషన్ కావాలి? నాకు అర్థం కావడం లేదు. మీరు ఈ ప్రభుత్వం కిరణ్‌కుమార్ రెడ్డిది అని అనుకుంటున్నారా? బలరామ్, నేను చెప్పేది వినండి.

రోశయ్య గారు ఈ విషయంలో రెండుసార్లు క్లారిఫై చేశారు. Kirankumar Reddy, Spoke on behalf of Congress Party. He did not spoke on behalf of Government. గవర్నమెంట్ మాట్లాడిన తర్వాత లీడర్ ఆఫ్ ద అపోజిషన్.... డెప్యూటీ స్పీకర్ గారూ, మీరు ఇప్పుడు చంద్రబాబు నాయుడు గారిని మాట్లాడించాలనుకుంటే మాకు క్లారిఫై చేసి మాట్లాడించండి. ఆయన రైట్ ఆఫ్ రిప్లై అనే ప్రొవిజన్ క్రింద మాట్లాడుతున్నాడా, లేదా అనే విషయాన్ని క్లారిఫై చేయాలి. ఇంతవరకూ గవర్నమెంట్ మాట్లాడలేదు. ఇప్పటి వరకూ నో కాన్ఫిడెన్స్ మోషన్‌లో చంద్రబాబు నాయుడు గారూ, కాంగ్రెస్ పార్టీ తరపున కిరణ్‌కుమార్ రెడ్డి గారు మాట్లాడారు. ఇంకా చాలామంది సభ్యులు మాట్లాడే వారున్నారు. మీరు దయచేసి క్లారిఫై చేసి, రూలింగ్ ఇవ్వవలసి ఉంటుంది. మీరు ఏ ప్రొవిజన్ ప్రకారం వారిని మాట్లాడిస్తు న్నారో కూడా చెప్పండి. ఇప్పటికే చాలా కాలాతీతమయినది. మిగిలిన సభ్యులకు మాట్లాడడానికి అవకాశం లేకుండా పోతుంది.
సా.6.20

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు ; అధ్యక్షా, ఇదే హౌజ్‌లో ఇంతకు మునుపు కిరణ్ కుమార్‌రెడ్డిగారు ఇదే మాదిరిగా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు గురించి మాట్లాడితే, ఇండియన్ హెరిటేజ్ ఫౌండేషన్ వచ్చినపుడు రోశయ్యగారు మాట్లాడుతూ అపొజిషన్ లీడర్ లేవాలి, సమాధానం చెప్పాలి అని insist చేశారు. అదే ఇప్పుడు నేను వేరే ఇష్యూలో ఇంటర్‌వీన్ కావాలంటే, ముఖ్యమంత్రిగారు లేచి వారు ఇంటర్‌వీన్ కావడానికి వీల్లేదని చెప్పారు. అధ్యక్షా, దీన్నే మేము అపోజ్ చేస్తున్నాము. ఈ హౌజ్‌ను స్పీకర్‌గారు కాని, ఆ సీటులో కూర్చొన్న వారు కాని రన్ చేస్తే మాకు బాధ లేదు. కాని ముఖ్యమంత్రిగారి కనుసన్నల్లోనో, ఆయన డైరక్షన్ మీదనో ఈ హౌజ్ రన్ చేయడానికి వీల్లేదు. ఆ విషయం చెప్పాలనుకుని ఇంటర్‌వీన్ అయ్యాను. నేను అడుగుతున్నాను, ముఖ్యమంత్రిగారి బిజినెస్ ఏమిటి? ఆయన ఎందుకు ఇంటర్‌వీన్ అయ్యారు? ఆయన ఎందుకు లేచారు? ఎందుకు చెప్పవలసి వచ్చింది? మీకు కావాలన్నప్పుడు మాత్రం మేము ఆన్సర్ చెప్పాలని డిమాండ్ చేస్తారు. మీకు అవసరం లేకపోతే, స్పీకర్‌గారు అవకాశం ఇచ్చినా మీరు అడ్డు పడతారు. దానిపైన చెపుతున్నాను, ముఖ్యమంత్రిగారు ఇది మంచిది కాదు. ఈ నాలుగు సంవవత్సరాలు ఈ హౌజ్‌ను కావాలని కించపరిచే విధంగా, స్పీకర్‌ను కూడా కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నారు. దాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : అటువంటిదేమి లేదు. కిరణ్‌కుమార్ రెడ్డి సమాధానం చెపుతున్నారా అని మీరు అన్న దానికి ఆయన కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా మాట్లాడారు అని మాత్రమే ముఖ్యమంత్రిగారు చెప్పారు. మీరన్నట్లుగా అటువంటిది ఏమి లేదు. కూర్చోండి. రంగారెడ్డిగారూ మాట్లాడండి.

శ్రీ జూలకంట రంగారెడ్డి : మేడమ్, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలయింది. అయితే ఎన్నికల మ్యానిఫెస్టోలో మేము ఏవయితే వాగ్దానాలు చేశామో, వాటన్నింటిని కూడా పూర్తిగా అమలు చేస్తున్నామని చెప్పేసి ప్రభుత్వం చెప్పడం జరుగుతోంది. మీరు పూర్తిగా అమలు చేయడం లేదండీ ! కొన్ని రంగాల్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. మేము గతంలో ఉన్న ప్రభుత్వానికి గాని, ఈ ప్రభుత్వానికి గాని అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే మేము స్వాగతిస్తాము, మేము అభినందిస్తామని చెప్పడం జరిగింది. మీరు ప్రజా వ్యతిరేకమైనటువంటి కార్యక్రమాలు చేపట్టినా, ప్రజాసమస్యల్ని నిర్లక్ష్యం చేసినా, ఖచ్చితంగా వ్యతిరేకిస్తాం, ఎండగడతాం. ఈ రోజు మా పార్టీ జాతీయ నాయకులు సీతారాం ఏచూరిగారు ఇంటర్వ్యూ ఇస్తూ, కేంద్ర ప్రభుత్వం కొన్ని మంచి కార్యక్రమాలు చేపట్టితే మేము బలపరిచాము, కొన్ని ప్రజా వ్యతిరేకమైన కార్యక్రమాలు చేపట్టితే వ్యతిరేకించాము అని చెప్పేసి మాట్లాడటం జరిగింది. ఇక్కడ కూడా మేము అదే అనుసరిస్తున్నాము.

స్థానిక సంస్థల విషయానికి వస్తే, స్థానిక సంస్థలకు నిధులు లేవు, విధులు లేవు. ఉత్సవ విగ్రహాలు మాదిరిగా అవి కూర్చొనే పరిస్థితి వస్తోంది. గ్రామ పంచాయితీల సర్పంచులు, ఎంపిటిసిలు, మండలాధ్యక్షులు, జిల్లాపరిషత్ అధ్యక్షులు, జెడ్పిటిసిలు ఉత్సవ విగ్రహాలు మాదిరిగా ఉండవలసి వస్తోంది. గౌ.ముఖ్యమంత్రిగారు అధికారంలోకి వచ్చిన వెంటనే 73,74వ రాజ్యాంగ సవరణల్లో పొందుపరిచిన అంశాలను ఖచ్చితంగా అమలు చేస్తామని, దానికి సంబంధించిన ఫైలు మీదే మొట్టమొదటి సంతకం చేస్తానని కూడా వాగ్దానం చేయడం జరిగింది. అధికారంలోకి వచ్చిన తర్వాత, ఈ నాలుగు సంవత్సరాలు చూస్తే, ఆ స్థానిక సంస్థల్ని మరింత పటిష్టపరచవలసింది పోయి, ఉన్న అధికారాలను కూడా తగ్గించే పరిస్థితిని మనం చూస్తున్నాము. స్టాంపు డ్యూటీ ద్వారా వచ్చే ఆదాయంలో 5 శాతం స్థానిక సంస్థలకు గతంలో ఇచ్చేది. కాని ఇప్పుడు వచ్చేసరికి 3 శాతం మాత్రమే గ్రామ పంచాయితీలకు కేటాయించడం జరుగుతోంది. 1 శాతం మండల పరిషత్‌లకు, 1 శాతం జిల్లా పరిషత్‌లకు, అంటే సంవత్సరానికి రూ. 200 కోట్లు ప్రభుత్వానికి ఈ రకంగా ఈ స్థానిక సంస్థల ద్వారా స్టాంపు డ్యూటీ రూపంలో వస్తోంది. అదే విధంగా మైనింగ్, సీనరేజ్ పన్ను చూస్తే, గతంలో రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం ఉంచుకుని, మిగిలిన 90 శాతం స్థానిక సంస్థలకు కేటాయించేది. 20 శాతం పంచాయితీలకు, 50 శాతం మండలాలకు, 20 శాతం జిల్లా పరిషత్‌లకు ఇవ్వడం జరిగేది. కాని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత, పూర్తిగా ప్రభుత్వమే ఆ ఆదాయాన్ని తీసుకోవడం జరుగుతోంది. హౌజ్‌లో గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా మైనింగ్ శాఖ మంత్రిణిగారు సంవత్సరానికి రూ. 600 కోట్లు ఇస్తున్నామని అన్నారు. అప్పుడు వెంటనే పంచాయితీరాజ్ శాఖ మంత్రిగారు లేచి డబ్బులు రాలేదని చెప్పడం జరిగింది. ఈ విధంగా స్థానిక సంస్థలకు వచ్చే వందల కోట్లాది రూపాయలు ఆదాయాన్ని కోల్పోయి, రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు జమ కావడం జరుగుతున్నది. ఇది ఎంతవరకు కరెక్టు అనే విషయం ఆలోచించవలసిన అవసరం ఉంది. అట్లాగే ఎస్.జి.ఆర్.వై. నిధుల్లో కూడా 22 ½ శాతం పక్క దారి పట్టించే ప్రయత్నం జరుగుతున్నది. 73వ రాజ్యాంగ సవరణలో లబ్దిదారుల ఎంపిక గ్రామ సభల్లోనే జరగాలని స్పష్టంగా పేర్కొన్నా, మన రాష్ట్రంలో దానికి తిలోదకాలు ఇచ్చారు. ఉదాహరణకు పెన్షన్ల లబ్దిదారుల ఎంపిక గాని, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విషయంలో కాని అందుకు భిన్నంగా ఎంపిక చేయడం జరుగుతోంది. అది ఎంతవరకు కరెక్టు అని ప్రభుత్వం ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. జిల్లా ప్రణాళికల కమిటీలు నేటికీ కార్యరూపం దాల్చలేదు. ఇన్‌ఛార్జ్ మంత్రులే పెత్తనం చెలాయిస్తున్నారు. పంచాయితీరాజ్ వ్యవస్థ మూడంచెలు అయితే, గ్రామ పంచాయితీలకు, మండల పరిషత్‌లకు డి.పి.సి.లో ప్రాతినిధ్యం లేకుండా పోయింది. దీనికి సంబంధించిన నామినేటెడ్ పోస్టులను కూడా కేవలం తమ అనుయాయులతో భర్తీ చేసుకుని నడిపించడం జరుగుతోంది.

ఈ విషయాలన్నీ కూడా పరిశీలించిన కాగ్ తన రిపోర్టులో రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పు పట్టడం జరిగింది. స్థానిక సంస్థలను ఈ విధంగా చూడటం అన్నది సరైంది కాదు, స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారు, వాళ్ల యొక్క నిధులు, విధులు సక్రమంగా మీరు ఇవ్వడం లేదని కాగ్ రిపోర్టు తప్పు పట్టడం జరిగింది. స్థానిక సంస్థల్ని సమర్థవంతంగా, శక్తివంతంగా పరిపుష్టంగా నడిపించినపుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. తద్వారా ప్రజలకు ఎక్కువ సేవ చేయడానికి అవకాశం ఉంటుంది. స్థానిక సంస్థలు సరిగా లేకపోతే, ప్రజలు ప్రభుత్వాల్ని ఆదరించరు. ఈనాడు దేశంలో ఆయా రాష్ట్రాల్లో వామ పక్షాలు వరుసగా అధికారంలోకి వస్తున్నాయంటే, దానికి ప్రధాన కారణం ఆయా పార్టీలు స్థానిక సంస్థలకు ఎక్కువ నిధులు, విధులు కేటాయించి, వాళ్లకు ఎక్కువ బాధ్యతలు ఇవ్వడమే. వాళ్ల చేతనే అనేక పనులు చేయించడం వల్ల వరసగా వామ పక్షాలు అక్కడ అధికారంలోకి వస్తున్నాయి. మన రాష్ట్రానికి వచ్చేసరికి, స్థానిక సంస్థల్ని ప్రతి ఒక్కరు

నిర్లక్ష్యం చేస్తున్నారు. అవన్నీ నిర్వీర్యం అయిపోతున్నాయి. నిధులు లేకుండా, నిధులు లేకుండా ఉత్సవ విగ్రహాలుగా ఉండవలసిన పరిస్థితి ఏర్పడింది. దీని విషయంలో ప్రభుత్వం ఎందుకు సీరియస్‌గా ఆలోచించడం లేదు, ఎందుకు నిర్లక్ష్యం వహిస్తోంది అని నేను ఈ సందర్భంగా అడుగుతున్నాను.

అదే విధంగా వెనుకబడిన ప్రాంతాల్ని సంపూర్ణంగా, సమాన ఆలోచనతో అభివృద్ధి చేస్తామని మీరు చెప్పారు. కాని ఈవేళ తెలంగాణా ప్రాంతంలోని వెనుకబడిన ప్రాంతాలకు కాని, రాయలసీమలోని వెనుకబడిన ప్రాంతాలకు గాని, కోస్తా జిల్లాల్లో ఉన్న వెనుకబడిన ప్రాంతాలకు కాని ప్రాంతీయ అభివృద్ధి మండళ్లను ఏర్పాటు చేశారు. కాని వాటిలో ఒక్క దానికే ఛైర్మన్ అపాయింట్ అయ్యారు. అయితే ఆ ఎంపిక కాబడిన ఛైర్మన్‌కు కూడా నిధులు లేవు, నిధులు లేవు. ఆ రెండూ లేకపోవడం వల్ల ఆయన ఏ విధంగా తిరుగుతున్నాడో మనమందరం చూస్తూనే ఉన్నాము. అందుకే ఈ రాష్ట్రం సమగ్రాభివృద్ధి జరగాలంటే, వెనుకబడిన ప్రాంతాలను ప్రత్యేకంగా అభివృద్ధి చేయడానికి కావలసిన ప్రత్యేకమైన ప్యాకేజ్ మరియు నిధులు కేటాయించి, ఆయా ప్రాంతాల్లో ఉన్న పెండింగు ప్రాజక్టులను సత్వరమే పూర్తి చేయడానికి, ఆ ప్రాంతంలో అనేక కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసి, అక్కడ ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఒక సమగ్రమైన ప్రణాళికతో ముందుకు పోతే తప్ప, వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి చెందవు. ఆ విధంగా ఎప్పుడైతే అటువంటి వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేస్తారో, ఈ ప్రాంతీయ తత్వాలు, ప్రాంతీయ వాదం రాష్ట్రంలో తలెత్తకుండా ఉండే పరిస్థితి ఏర్పడుతుంది.

సా . 6 . 30

దానికి దూరదృష్టితో, సరైన ప్లాన్, సరైన ప్రణాళిక, సరైన నిధులు సరైన పద్ధతులలో అభివృద్ధి చేయాలనే ఆలోచనతో పోవడంలేదు, విఫలం అవుతున్నారు . అందుకే ప్రాంతీయతత్వాలు, ఉద్యమాలు రావడానికి అవకాశం కలుగుతున్నది . ఈ విషయంలో సీరియస్‌గా ఆలోచించడంలేదని నేను తెలియజేస్తున్నాను .

అదేవిధంగా 610 జివో అమలువిషయంలో హౌస్‌కమిటీ వేశారు . హౌస్‌కమిటీ సమావేశాలు తరచుగా జరిగాయి . తరువాత ఆ హౌస్‌కమిటీ ఉందో రద్దయిందో తెలియదు . క్యాబినెట్ కూడా 610 జివో యాజిటీజ్‌గా అమలుచేస్తామని హౌస్‌లో ప్రకటించారు . గిర్‌గ్లానీగారి సిఫారసులు ఉన్నాయి, హైకోర్టు డైరెక్షన్ ఉంది, ప్రెసిడెన్షియల్ ఆర్డరు ఉంది . సిక్స్ పాయింట్ ఫార్ములా క్రింద దీనిని ముందుకుతేవడం జరిగింది . ఇన్ని ఉన్నా ఇంకా కొన్ని డిపార్ట్‌మెంట్స్‌లో ఏ మాత్రం అమలుకావడంలేదు . సమాచారం ఇవ్వడానికి కొన్ని మాసాల సమయం తీసుకుంటున్నారు . ఇంకా కొన్ని డిపార్ట్‌మెంట్స్ సరైన సమాచారం అందించలేకపోయారు . 610 జివో అమలుచేయడానికి కావలసిన ఆర్డర్స్ ఉన్నా శాస్త్రీయంగా అన్ని రకాలుగా ఉన్నా దానిని అమలుచేయడంలేదు . ఎందుకు ఈ విధంగా జరుగుతున్నది ? ఇంకా సీరియస్‌గా ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో పదే పదే సమావేశాలు జరిపి 610 జివో ఏ డిపార్ట్‌మెంట్ అమలు సరిగా చేయకపోతే వాళ్లపైన చర్య తీసుకుంటామని పకడ్‌బందీగా ప్రకటించితే అది అమలయ్యే పరిస్థితి ఉంది తప్ప లేకుంటే లేదు . కేవలం 20 శాతం, 30 శాతం అమలు అయినట్లు చూస్తున్నాము . కొంతమంది కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకుని, ఉద్యోగాలలో ఉండం జరుగుతోంది . 610 జివో చిత్తశుద్ధితో పూర్తిస్థాయిలో అమలయితే, ప్రాంతీయతత్వం దూరం కావడానికి అవకాశం ఉంటుంది . దీనివిషయంలో

చిత్తశుద్ధితో ప్రభుత్వం ఆలోచించి, తగినచర్యలు తీసుకుని, అమలుచేయడానికి పూనుకోవాలని కోరుతున్నాను .

యువజన రంగానికి సంబంధించి యువకులు పెద్దసంఖ్యలో వున్నారు . 2 లక్షల 50 వేల పోస్టులు ఖాళీగా వున్నా యి . వాటిని భర్తీచేస్తాము, నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు ఇస్తామని అన్నారు . మీరు అధికారంలోకి వచ్చిన తరువాత కొత్త ఉద్యోగాలు ఎవరికైనా కల్పించారా ? ఖాళీపోస్టులు భర్తీచేయడానికి మీరు ప్రయత్నం చేశారా అంటే అలాంటి ప్రయత్నం ఏదీ చేయలేదు . పైగా రు . 1100 కోట్లు ఈ యువకులకు రకరకాలుగా రాయితీలివ్వాలని సిఫారసులు చేశారు . ఈ రాష్ట్రంలో 1 కోటి 50 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు . కానీ మీరు కేటాయించింది కేవలం రు . 154 కోట్లు మాత్రమే . రు . 1100 కోట్లు అవసరం ఉండగా, రు . 154 కోట్లు కేటాయించారు . 250 పోస్టులు ఖాళీగా ఉంటే ఆ పోస్టులు భర్తీచేయడానికి ఏ మాత్రం ప్రయత్నం చేయడంలేదు . మీరు అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగులు ఎంతో ఆశతో ఎదురుచూశారు . కొత్తప్రభుత్వం వచ్చింది మనకందరికీ ఉద్యోగావకాశాలు వస్తాయని ఎదురుచూడడం జరిగింది . ఎక్కడా ఖాళీగా ఉన్నపోస్టులు భర్తీచేయడానికి ప్రయత్నం చేయడంలేదు . మీరు చేస్తారనే నమ్మకం యువకులు కోల్పోతున్నారు . ఇది సరైనది కాదని మీరు అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది .

రకరకాలుగా పనిచేసే వాళ్లు, వివిధ డిపార్ట్‌మెంట్స్‌లో పనిచేసేవారు, కాంట్రాక్టు కార్మికులు, కాంట్రాక్టు ఉద్యోగులు, టీచర్లు లెక్చరర్లు వీరంతా సుమారు అయిదున్నర లక్షల మంది మన రాష్ట్రంలో పనిచేస్తున్నారు . గౌరవ ముఖ్యమంత్రిగారితో మాట్లాడినపుడు, మంత్రులతో మాట్లాడినపుడు ఇంత పెద్దసంఖ్యలో ఉన్నవారిని పర్మినెంట్ చేయాలంటే ఏ విధంగా చేస్తారని చెబుతున్నారు . మీరు అధికారంలోకి రాకముందు అనేక సమావేశాలలో మేము అధికారంలోకి వస్తే కాంట్రాక్టు ఉద్యోగులు, లెక్చరర్లు, ఉపాధ్యాయులు, విద్యా వాలంటీర్లు వీరందరినీ పర్మినెంట్ చేసి చట్టబద్ధంగా అమలయేవిధంగా ప్రయత్నం చేస్తామని అన్నారు . మినిమం వేజెస్ అమలయేవిధంగా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు . ఆ ఆశతో వారంతా మీకు వోట్లు వేసి గెలిపించి అధికారంలోకి తేవడం జరిగింది . ఈ రోజు ఛలో హైదరాబాదు, ఛలో అసెంబ్లీ కార్యక్రమం సదర్భంలో లక్షలాదిమంది ఈ కాంట్రాక్టు కార్మికులు, అసంఘటిత కార్మికులు , ఉద్యోగులు, తమ సమస్యలు చెప్పడానికి ఇక్కడకు రావడం జరిగింది . ఇప్పటికీ దానిపై ఒక నిర్ణయం తీసుకోలేకపోయారు . కనీస వేతనాలు అమలుకావడంలేదు . అది కూడా టైంకు ఇవ్వడంలేదు . గ్రామ పంచాయతీలలో, మండలాల్లో పనిచేసేవాళ్లు విద్యా వాలంటీర్లుగా పనిచేసే వాళ్లు, లెక్చరర్లుగా పనిచేసేవారికి రు . 1500 వీళ్లు ఇచ్చే డబ్బు సరిపోతుందా ? వారు ఏ విధంగా బ్రతకగలుగుతారు ? రెగ్యులర్‌గా కూడా ఇచ్చే పరిస్థితి లేదు . వారు 5 లక్షల 50 వేల మంది వున్నారు . వారి విషయంలో మీరు ఆలోచించకపోతే మీకు చాలా నష్టం జరుగుతుంది . కాంట్రాక్టు కార్మికుల విషయంలో , ఉద్యోగుల విషయంలో నిర్లక్ష్యం చేయవద్దు, చేస్తున్నారు, ఇప్పటికైనా సీరియస్‌గా తీసుకుని వాళ్ల సమస్యలు పరిష్కారం చేయండి, లేకపోతే వారి ఆవేదన, ఆందోళన, అసంతృప్తి మీపై దెబ్బతగుతుందని చెప్పదలచుకున్నాను . దీనిని దృష్టిలో తీసుకోవాలని కోరుతున్నాను . అట్లాగే అసంఘటితరంగ కార్మికులు సమస్యలపైన సమగ్రమైన చట్టం తేవాలని అనేక స్థాయిలలో పెద్దఎత్తున ఉద్యమం నిర్వహించారు . బిల్డింగ్ నిర్మాణం పనులు చేసేవారు, రైస్‌మిల్ కార్మికులు, వర్క్‌షాపులలో పనిచేసేవారు, హోటల్స్‌లో పనిచేసేవారు, ట్రాన్స్‌పోర్ట్

రంగంలో పనిచేసేవారు, ఈ విధంగా రకరకాలుగా పనిచేసేవారు అసంఘటిత రంగంలో 1 కోటి 50 లక్షల మంది ఉన్నారు . వ్యవసాయ కార్మికులు 2 కోట్ల పైన ఉన్నారు . సుమారు మూడు కోట్ల మంది అసంఘటిత కార్మికులు, వ్యవసాయ కార్మికులు పెద్దసంఖ్యలో ఉన్నారు . వారికోసం సమగ్రమైన చట్టం తేవాలి . ఇండ్లస్థలాలు, ఇండ్లు ఇస్తామని, రేషన్‌కార్డులు ఇస్తామని అంటున్నారు . చాలామందికి వచ్చాయి, వీటి వరకే కాదు . వారి ఆరోగ్యం వారి జీవన విధాన విషయంలో పట్టించుకోవలసిన అవసరం ఉంది . వ్యవసాయ కార్మికులకు సంబంధించి భూ పంపిణీ విషయంలో పెద్దలు కోనేరు రంగారావుగారి సిఫారసులను యధాతథంగా అమలుచేయాలని పదే పదే ఈ సభలో అడుగుతున్నాము . మా సిఫారసులు కావు, మా రాఘవులుగారు పెట్టినవో లేక మేము పెట్టినవి కావు . మీ నాయకుడు , దళిత నాయకుడు సీనియర్ మంత్రిగారు పేరున్న నాయకుడు ఆయన నాయకత్వంలో అధ్యయనం చేసి 104 అంశాలతో పెట్టిన భూమికి సంబంధించి సమస్యలపైన ఆయన ప్రభుత్వానికి రిపోర్టు చేశారు . కోనేరు రంగారావుగారి సిఫారసులు యధాతథంగా అమలుచేస్తే, వ్యవసాయ కార్మికులు రాష్ట్రంలో ఉన్న పేదవాళ్లు, భూమిలేని వాళ్లు , వీరందరికి ఒక ఎకరం, రెండు ఎకరాలు అందించడానికి అవకాశం ఉంది . సమగ్రంగా సర్వే చేయించడానికి ఎక్కడెక్కడ ప్రభుత్వభూములు, మిగులుభూములు, బంజరుభూములు వృధాగా ఎక్కడున్నాయో వాటిని సర్వేచేయించి ఆ రకంగా భూమిలేనివారికి ఇవ్వండి . 6 లక్షల మందికి ఇచ్చామని అంటున్నారు . అందులో ఎక్కువభాగం ఎవరైతే భూమిమీద ఉండి సాగు చేసుకుంటున్నారో వాళ్లకు మీరు సర్టిఫికెట్లు అందించడం జరిగింది తప్ప మిగులుభూమి, ప్రభుత్వభూములు, పెద్దవాళ్ల కబ్జాలో ఉన్నవాటిని బయటకు తీసి సమగ్రంగా సర్వేచేసి భూ పంపిణీచేస్తే ప్రభుత్వానికి మంచిపేరు వస్తుంది . వ్యవసాయకూలీలు, పేదవారికి ఎంతో ఉపయోగకరంగా మిమ్ములను తలచుకోవడం జరుగుతుంది . ఆ రకంగా భూ పంపిణీచేసి ఈ వ్యవసాయ కార్మికులకు, పేదవాళ్లకు సహాయంచేయడానికి ప్రయత్నం చేయాలని మేము ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము .

ఈ రోజు అధికధరల విషయానికి వస్తే హద్దు పద్దు లేకుండా ఉంది మేడమ్ . గ్యాసు, పప్పులధరలు నూనె, బియ్యం వంటి నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి . వీటిని నియంత్రించే పరిస్థితి లేకుండా పోతున్నది . సామాన్యుడు నిత్యాసర వస్తువులు కొనుక్కోలేని పరిస్థితి ఉంది . నిత్య జీవితావసర వస్తువుల ధరలు నియంత్రించకుండా వీటిని పెరగకుండా కంట్రోల్ చేయకపోతే ఎంత పెన్షను పెంచినా, ఎంతజీతం పెంచినా ఎంత డిఏ పెంచినా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వీటి పెరుగుదల లేదు .

సా.6.40

ఈవాళ పెట్రోల్ ధరలు కాని, గ్యాస్ ధర కాని, ఇంకా అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలూ పెరిగిపోతున్నాయి. ధరల పెరుగుదలను అదుపు చేయడానికి కావలసిన యంత్రాంగాన్ని కట్టుదిట్టంగా ఏర్పాటు చేసి ధరలను అదుపు చేయకపోతే సామాన్యులు నిత్యావసర వస్తువులను కొనుక్కోలేని పరిస్థితి వస్తోంది. అదే విధంగా మైనారిటీ ప్రజల విషయానికి వస్తే, మైనారిటీ ప్రజలు 11 శాతం మంది వున్నారు. వారు పెద్ద సంఖ్యలోనే వున్నారు. ఈ బడ్జెట్‌లో కేటాయింపులను మాత్రం వారికి తక్కువగానే కేటాయించడం జరిగింది. వారికి సంబంధించిన కొన్ని ఆస్తులను కూడా అమ్ముకుని వాటిని ప్రభుత్వ అవసరాలకు ఖర్చు పెట్టడం జరుగుతోంది. మైనారిటీ ప్రజల ఆస్తుల రక్షణకు సంబంధించి కాని, వారికి ఉపాధి కల్పించే విషయంలో

కాని, వారికి కావలసిన షాదీఖానాలు, మసీదులు, కబరస్తాన్‌లు, చర్చిలు నిర్మాణం చేయించి ఇవ్వాలి. ఆ విషయంలో తగు శ్రద్ధ తీసుకోవాలి.

కొన్ని రాష్ట్రాలలో దళితులు, ఇతర మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులకు ప్రభుత్వం రు.10 లక్షలు, రు.20 లక్షలు ఖర్చు చేసి వారిని ఇతర దేశాలకు పంపించడం జరుగుతోంది. 11 శాతంగా వున్న మైనారిటీ ప్రజల విషయంలో ప్రభుత్వం తగిన ప్రాధాన్యతను ఇవ్వవలసిన అవసరం వుంది. వారికి తగిన విధంగా నిధులను కేటాయించవలసిన అవసరం వుంది. వారి ఆస్థులకు, వారి ప్రాణాలకూ రక్షణ కల్పించవలసిన అవసరం వుంది. ఆ విధంగా రక్షణ కల్పించే విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం జరుగుతోంది, దానిని సరి చేసుకోవలసిన అవసరం వుంది.

ఇక శాంతిభద్రతలకు సంబంధించిన కేసుల వివరాలను మొన్ననే మేము తెలియజేయడం జరిగింది. బాంబ్ బ్లాస్టింగులు కాని, భూ పోరాటం సందర్భంగా ముదిగొండలో పోలీసులు జరిపిన కాల్పులు కాని, అనేక సందర్భాలలో ప్రజా ఉద్యమాలలో జరుపుతున్న దాడులు కాని, నేరాలు ఘోరాలు ప్రతి నిత్యమూ జరుగుతున్నాయి. శాంతిభద్రతలను కట్టుదిట్టంగా కాపాడవలసిన అవసరం వుంది. అదే విధంగా పోలీసు డిపార్టుమెంట్‌లో పనిచేస్తున్న హోమ్ గార్డులు, కాన్‌స్టేబుల్స్‌ను చాలా తక్కువ జీతాలతో పని చేయిస్తున్నారు. అనేక సార్లు వారు ప్రభుత్వానికి మొర పెట్టుకోవడం జరిగింది. శాంతిభద్రతలను కట్టుదిట్టంగా, పటిష్టంగా కాపాడాలంటే పోలీసు సిబ్బందిని పెంచవలసిన అవసరం వుంది. పనిచేసే సిబ్బంది యొక్క వేతనాలను, ఇతర సదుపాయాలను చూడవలసిన అవసరం వుంది. అదే విధంగా కొన్ని ప్రాంతాలలో పికెట్లను ఏర్పాటు చేసి, పెట్రోలింగ్‌ను ఏర్పాటు చేసి దొంగతనాలు, హత్యలు జరగకుండా చూడవలసిన అవసరం కూడా వుంది.

రాజకీయ హత్యలు కూడా చాలా జరిగాయి. అదే విధంగా కక్షలతో చంపుకోవడం కూడా మనం చాలా తరచుగా చూస్తున్నాము. రాజకీయ హత్యలను అరికట్టే విషయంలో, శాంతిభద్రతలను కాపాడే విషయంలో పోలీసు వ్యవస్థ విఫలమయిందని ఈ రోజు చెప్పక తప్పదు. అందువల్ల కట్టుదిట్టంగా, పగడ్బందీగా శాంతిభద్రతలను కాపాడవలసిన అవసరం వుంది.

అదే రకంగా రహదారుల విషయానికి వస్తే, మీరు కూడా చూస్తున్నారు. జాతీయ రహదారులు కాని, రాష్ట్ర రహదారులు కాని, గ్రామీణ ప్రాంతాలలో వున్న రోడ్లు కాని, చాలా అధ్వాన్నంగా వున్నాయి. జాతీయ రహదారులలో ప్రతి రోజూ 50 మంది, 100 మంది, 150 మంది ప్రమాదాలలో చనిపోతున్నారు. ఎందుకంటే ఇరుకైన రోడ్లు, రోడ్ల నిర్మాణానికి, రిపేర్లకు సరియైన విధంగా నిధులు లేకపోవడం జరుగుతోంది. ఆర్ అండ్ బి నుంచి సరియైన విధంగా నిధులు రావడంలేదు. శాంక్షన్ అయిన పనులు చేపట్టి పూర్తి చేయడానికి కూడా నిధులు సరిగా మంజూరు కావడం లేదు.

మా నియోజక వర్గంలో జాన్‌పాడ్ నుంచి నెరిచర్ల వరకూ రెండున్నర సంవత్సరాల క్రితం ఒక రోడ్డు మంజూరైంది. కాని ఆ పనులు జరగడం లేదు. ఇంజనీర్లు కాంట్రాక్టర్ల మీద, కాంట్రాక్టర్లు ఇంజనీర్ల మీదా చెబుతున్నారు. కొత్తగా రోడ్లు శాంక్షన్ అయ్యే పరిస్థితి వుండదు. ఉన్న రోడ్లను రిపేర్ చేసే పరిస్థితి వుండదు. పంచాయతీరాజ్ రోడ్లు కాని, ఆర్ అండ్ బి రోడ్లు కాని చాలా అధ్వాన్నంగా వున్నాయి. ఈ రోడ్ల విషయంలో ప్రభుత్వం ఆలోచించి, ప్రాజక్టులకు ప్రాధాన్యతను ఇస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నది, కాదని అనడం లేదు

కాని, రోడ్ల మీద ప్రజలు తిరగాలి, వారి ప్రాణాలకు రక్షణ కూడా వుండాలి కదా. కాబట్టి దానికి తగిన ప్రాధాన్యతను ఇచ్చి రోడ్లను డవలప్ చేయడానికి కావలసిన నిధులను ఇచ్చి, ఆ పనులను చేయడానికి కావలసిన ప్రాధాన్యతను ఇవ్వాలి. చాలా అన్యాయంగా వున్నాయి.

అదే విధంగా గతంలో కొన్ని పరిశ్రమల నుంచి, స్థానిక సంస్థల నుంచి కాని రోడ్లకు 25 శాతం నిధులు కేటాయించేవారు. కాని ఆ రకమైన కేటాయింపులను చేయడం ఈ మధ్య కాలంలో పూర్తిగా నిలిపివేయడం జరిగింది. ఈ రోడ్ల విషయంలో, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రోడ్ల విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేకమైన శ్రద్ధను తీసుకుని ఇంటర్నల్ రోడ్లను ఒక తండా నుంచి ఇంకొక తండాకు పోవడానికి సౌకర్యాలు లేవు కాబట్టి వాటిని కల్పించవలసిందిగా కోరుతున్నాను. ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రేపు మీరు కాని, మేము కాని ప్రజల వద్దకు పోయినపుడు ప్రజలు నిలదీసి వారి ఆవేదనను, అసంతృప్తిని వ్యక్తం చేసి మళ్లీ మనలను ఇక్కడకు రాకుండా చేసే పరిస్థితి వుంటుంది. దీనిని దృష్టిలో వుంచుకుని గ్రామీణ ప్రాంతాలలో రోడ్లను కాని, పంచాయతీ రోడ్లను కాని ఇంప్రూవ్ చేయవలసిన అవసరం వుంది.

అదే విధంగా ప్రాజక్టుల విషయంలో రు.46000 కోట్లతో 26 భారీ ప్రాజక్టులను కడుతున్నామని ప్రభుత్వం చెబుతున్నది. లక్ష కోట్ల రూపాయలతో కోటి ఎకరాలకు నీరు అందిస్తామని చెబుతున్నారు. మా పార్టీవైపు నుంచి చెబుతున్నాము. ప్రాజక్టులు కట్టడం చాలా అవసరం . మా పార్టీ పెద్దలు పుచ్చలపల్లి సుందరయ్య గారు కూడా అదే అన్నారు. ఆంధ్రప్రదేశ్ సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే, సమగ్రంగా జలాలను ఉపయోగించుకోవాలి, సమగ్ర భూ పంపిణీ జరిగితే, నీటి వనరులు ఉపయోగించుకున్నపుడే, అవసరమైన చోట ప్రాజక్టులను నిర్మాణం చేసినపుడే ఈ రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ప్రాజక్టులను కట్టడాన్ని మేము ఆహ్వానిస్తున్నాము. కాని ఈ ప్రభుత్వానికీ, ముఖమంత్రి గారికీ చెప్పాము. వెనుకబడ్డ ప్రాంతాలలో పెండింగ్ ప్రాజక్ట్లను టేకప్ చేయండి, త్రాగునీరు, సాగునీరు లేక ఇబ్బంది పడుతున్న ప్రాంతాలలో వున్న ప్రాజక్టులను ఫస్ట్ టేకప్ చేసి పూర్తి చేయండి. రెండవ దశలో మిగతా ప్రాజక్టులను తీసుకోమని చెప్పడం జరిగింది. కాని ఏక కాలంలో అన్ని ప్రాజక్టులనూ తీసుకుని నిర్మాణం చేస్తామని ఆ ప్రయత్నం చేస్తున్నారు. అందువల్ల ఏ ప్రాజక్టూ పూర్తి స్థాయిలో పూర్తయిన పరిస్థితులు లేవు. కొన్ని ప్రాథమిక దశలో వున్నాయి, కొన్ని మధ్యలో వున్నాయి, కొన్ని ఇంకా ప్రారంభం కాలేదు. ఈ రకంగా వుండడం వల్ల మీరు ఆశించిన లక్ష్యం నెరవేరని పరిస్థితి వుంటుంది.

అందువల్ల ఇప్పటికైనా మీరు ఆలోచించుకుని త్రాగునీటికీ, సాగునీటికీ ఇబ్బంది పడుతున్న వెనుకబడ్డ ప్రాంతాలలో వున్న ప్రాజక్టులను పూర్తి చేయడానికి గాను వాటికి కావలసిన నిధులను ఖచ్చితంగా, ప్రత్యేకంగా కేటాయించి పూర్తి చేసినట్లయితే వెనుకబడ్డ ప్రాంతాలలో ప్రజలు మీ ప్రభుత్వాన్ని హర్షిస్తారు, సంతోషిస్తారు. వారి అవసరాలు కూడా తీరతాయి కాబట్టి , దానికి అనుగుణంగా ప్లాన్ చేసుకుని, దానికి అనుగుణంగా బడ్జెట్‌లో నిధులను కేటాయిస్తే మీకు సత్ఫలితాలు వస్తాయి.

ఇటీవలి కాలంలో మేము కొన్ని ప్రాజక్టులను పరిశీలించి రావడం జరిగింది. ఈ పద్ధతిలో జరిగితే, 5, 10 సంవత్సరాలైనా కాని కొన్ని ప్రాజక్టులు కూడా పూర్తి కాని పరిస్థితి వుంది. నాగార్జునసాగర్ ప్రాజక్ట్ వుంది. అది దేశంలోనే ఎంతో ప్రాధాన్యత కలిగిన ప్రాజక్టు. ఆ ప్రాజక్టు దగ్గరకు వెళ్లి కాల్వలు, డ్యామ్ చూస్తే ఎంతో బాధ కలుగుతుంది. కాల్వలు కాల్వలలాగా లేవు. తూములు తూముల లాగా లేవు. నీళ్లు ఎక్కడకు పోతున్నాయో

తెలియని పరిస్థితి వుంది. పని చేయవలసిన సిబ్బంది సరిగా లేరు, ఇంజనీర్లు సరిగా లేరు. నాగార్జునసాగర్ ప్రాజక్ట్ ఈ రాష్ట్రానికి అన్నం పెట్టే ప్రాజక్ట్. అటువంటి ముఖ్యమైన ప్రాజక్ట్‌ను నిర్లక్ష్యం చేస్తున్నారు. రు.3000 కోట్లు ప్రపంచ బ్యాంకు నుంచి అప్పు తీసుకొచ్చి దానిని నిర్మాణం చేస్తున్నామని చెబుతున్నారు. ఆ రు.3000 కోట్లు ఏమైపోతున్నాయి, ఆ టెండర్లు ఏమైపోతున్నాయి, ఎప్పుడు నిర్మాణం చేస్తారో చెప్పవలసిన అవసరం వుంది. నాగార్జునసాగర్ ప్రాజక్ట్ విషయంలో ఏ మాత్రమూ నిర్లక్ష్యం చేయవద్దు. ఆ ప్రాజక్టుకు రక్షణ కల్పించవలసిన అవసరం కూడా వుంది. ఈవాళ అనేకరకాలైన వార్తలు వస్తున్నాయి. అందువల్ల డ్యామ్ రక్షణకు ఖచ్చితంగా పోలీసులను, సిబ్బందిని, ఇంజనీర్లను నియమించి ఆ డ్యామ్‌ను కాపాడవలసిన అవసరం వుంది.

నాగార్జునసాగర్ ఎడమ కాల్వ పైన వున్న లిఫ్ట్ ఇరిగేషన్ విషయంలో కూడా గౌరవ ముఖ్యమంత్రి గారికి అనేకసార్లు మేము కాని, గౌరవ మంత్రిగారు జానారెడ్డి గారు కాని, ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు కాని, నోముల నర్సింహయ్య గారు కాని అనేక సార్లు చెప్పడం జరిగింది. నాగార్జునసాగర్ ఎడమ కాల్వపైన వున్న 44 లిఫ్ట్‌లను ప్రత్యేకంగా చూడాలి. ప్రాజక్టులలో అంతర్భాగంగా ప్రాజక్టుల మెయిన్టెనెన్స్‌లో అంతర్భాగంగా వాటిని నడిపించాలని చెప్పడం జరిగింది.

సా.6.50

ప్రాజెక్ట్ ప్రారంభంలో హైదరాబాద్, మద్రాస్ ప్రభుత్వాల ఒప్పందం ఉంది. నల్గొండ జిల్లాకు నీరు ఎక్కువ అందించలేకపోతున్నాము కాబట్టి లిఫ్ట్‌ల ద్వారా ఒక లక్ష ఎకరాలకు నీరు అందించాలని ఈ ఒప్పందం ఉంది. గౌరవ ముఖ్యమంత్రిగారు రాష్ట్రంలో ఉన్న మిగతా లిఫ్ట్‌లలాగా వాటిని చూడకుండా, ప్రత్యేకంగా నాగార్జునసాగర్ ఎడమ కాలువ లిఫ్ట్ చూడమంటున్నాను. ప్రాజెక్టులో అంతర్భాగంగా ఆ లిఫ్ట్‌ను నిర్వహించే బాధ్యత ప్రభుత్వం చేపట్టాలని తెలియచేస్తున్నాను. అక్కడ కూడా రైతులందరూ ప్రాంతీయతత్త్వంతో మాకు అన్యాయం జరుగుతుందని ఎక్కడో ఆలోచించే పరిస్థితి ఉంది. రైతులు ఆ విధంగా ఆలోచించకుండా ఆ అవకాశం లేకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాను. విద్య విషయంలో మ్యానిఫెస్టోలో ప్రకటించారు. ప్రతీ డివిజన్ కేంద్రంలో ఒక డిగ్రీ కాలేజ్ తప్పకుండా ప్రభుత్వపరంగా ఏర్పాటు చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించడం జరిగింది. మా మిర్యాలగూడలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఒక్కటీ లేదు. 25 సంవత్సరాల నుండి ప్రజల భాగస్వామ్యంతో నడిపిస్తున్నాము. పెద్దలు జానారెడ్డిగారు, జైపాల్‌రెడ్డిగార్లందరికి తెలుసు. ఒక్క డిగ్రీ కాలేజ్ కూడా లేదు. పదే పదే అనేకసార్లు చెప్పాము. భారం కాదు, ఖర్చు కూడా కాదు. అనేక మంది లెక్చరర్లకు జీతాలు ఇస్తున్నాము. అటువంటిది టేకప్ చేయండి. ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన ప్రకారంగా ప్రభుత్వం కాలేజ్ ఏర్పాటు చేయండని అంటున్నాము. విద్యా వాలెంటీర్ విషయంలో కాంట్రాక్ట్ లెక్చర ర్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చేయాలి. విద్యా రంగాన్ని ప్రత్యేకంగా ప్రభుత్వ రంగంగా అభివృద్ధి చేయడం వల్ల పేదవారికి ఎక్కువ ఉపయోగం జరుగుతుంది. విద్యా, వైద్య రంగం రాజకీయంగా మార్చేస్తే, పేదవారు చదువుకోడానికి వైద్యం చేసుకోవడానికి అవకాశం లేకుండాపోతుంది. విద్యా రంగాన్ని ప్రభుత్వపరంగా పూర్తి స్థాయిలో బాధ్యత తీసుకొని నిర్బంధమయిన విద్యను వారికి కావలసిన హాస్టల్ సౌకర్యాలను ఏర్పాటు చేసి విద్యా రంగాన్ని మరింత అభివృద్ధిలోకి తీసుకురావలసిన అవసరం ఉంది. దానిని కూడా నిర్లక్ష్యం చేస్తున్నారు. వైద్య రంగం ఉంది. ఈ విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక విషయం ఒప్పుకోవచ్చు. ఈ రోజు సిఎంఆర్ఎఫ్ ఎవరు అడిగినా గత ప్రభుత్వం కన్నా ఎక్కువ సంఖ్యలో రెట్టింపుగా ఇస్తున్నారు. వారు ఆ విధంగా సలహా తీసుకొని నిర్ణయాలు తీసుకుంటున్నారు. కానీ ఈ రోజు ఆరోగ్యశ్రీ పథకం వల్ల వందల కోట్లాది రూపాయలు

ఖర్చు పెడుతున్నారు. కానీ అది ఒక వెయ్యి మందిలో ఒక్కరికి ఉపయోగపడే పథకం. ఆ పథకం ఉన్నప్పటికీ అందరికీ వైద్యం అందించడానికి కావలసిన ప్రణాళిక రూపొందించకపోతే దాని వల్ల వారికి న్యాయం జరగదు అలా కుదరదు. జ్వరాలు, కడుపు నొప్పి వచ్చిన వారు ఈ రోజు ఏరియా ఆసుపత్రిలో పిహెచ్‌సిలో వైద్యం పొందే అవకాశం ఉంది. కాబట్టి ఆ వైద్య రంగాన్ని విస్తరించాలి. ఆరోగ్యశ్రీ, సిఎంఆర్ఎఫ్ వరకూ పరిమితం కాకుండా, ఈ రోజు ప్రభుత్వపరంగా ఉన్న ఏరియా ఆసుపత్రి పిఎస్‌సి సెంటర్స్, వాటిలో కావలసిన డాక్టర్లు, సిబ్బందిని నియమించాలి. మందుల సప్లై చేయాలి. వాటిని మరింత పటిష్టంగా అభివృద్ధి చేస్తే, పేద వారికి ఎక్కువ వైద్యం అందించడానికి ప్రజలు ఎక్కువగా ఉపయోగించుకోవడానికి అవకాశం ఉంటుంది. వైద్య రంగంలరో ఆరోగ్యశ్రీ పథకానికి మిగతా కార్యక్రమాలతోబాటుగా ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వమంటున్నాను. మేము ఏరియా హాస్పిటల్ చూస్తున్నాము. ఎంఎల్‌ఏగా మేము అక్కడ ఛైర్మన్లుగా కూడా ఉన్నాము. డాక్టర్లు తక్కువ మంది ఉన్నారు. కొన్ని ఏరియా ఆసుపత్రులలో ఏదో కారణం చేత ఏదైనా అయితే, ఫలనా యంత్రం లేకపోవడం, వేలకోట్లాది రూపాయలు ఖర్చు పెట్టడం జరుగుతోంది వారు ఇబ్బంది పడుతున్నారు. వైద్య రంగాన్ని ప్రత్యేకంగా , అధ్యక్షా, తమరు డాక్టర్ కాబట్టి తమకు తెలుసు. కొన్ని విషయాలు చూస్తున్నారు. మరింతగా పేదవారికి, కార్మికులకి వైద్యం అందాలంటే ఉన్న ఆసుపత్రిని మరింత పకడ్బంధీగా అభివృద్ధి చేయాలి. డాక్టర్లు లేని కొరత తీర్చాలి. సిబ్బందిని నియమించాం, మందుల సప్లై చేయాలి. ఆ విధంగా జరగడం లేదు. ప్రాక్టికల్‌గా చూస్తున్నాము. ఆ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. ఆ విధంగా చేయకుండా అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేయాలి. మొన్న రెండు లక్షల మంది వచ్చారు. ప్రజా సంఘాల వేదిక తరఫున ఛలో అసెంబ్లీ అంటూ హైదరాబాద్‌కి కార్యకర్తలు రెండు లక్షల మంది వచ్చి నిజాం కాలేజ్ గ్రౌండ్‌లో సభ జరిగింది. ఈ సభలో ఎస్‌సి,ఎస్‌టి,మైనారిటి ,బడుగు, బలహీనవర్గాలకు సంబంధించిన వారు వచ్చారు. వారి సమస్యలు చెప్పుకోవడానికి ప్రభుత్వం దృష్టికి తేవాలని ఆ మెజారిటి వర్గ ప్రజలు తమ సంక్షేమం కాపాడే విషయంలో వారికి ఉపాధి కల్పించే విషయంలో వారికి ఆరోగ్యం కాపాడే విషయంలో ప్రభుత్వం తగిన శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది. ఆ విషయంలో కొంత నిర్లక్ష్యం జరుగుతోంది. ఈ విధంగా మేముచెప్పినా, ఈ విషయాలన్నీ మా ఎన్నికల మ్యానిఫెస్టోలో వారుప్రకటించారు. అవన్నీ వంద శాతం అమలు అవుతున్నాయని భావించవద్దు. ఒక్కసారి ఎన్నికల ప్రణాళికను ఒకటికి రెండు సార్లు చదువుకుంటూ, అమలు చేసింది టిక్ పెట్టుకోమంటున్నా. అందులో మిగిలినవి చేయడానికి ప్రయత్నం చేయమంటున్నాను. ఇంకా ఒక సంవత్సరం టైమ్ ఉంది. ఫలానాది సరిదిద్దాలనీ, ఏ ఏ రంగానికి ఏ ఏ ప్రజలను నిర్లక్ష్యం చేస్తున్నారో ఆ వర్గాల సమస్యలను పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేసి ఈ ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పినట్లు అయ్యే విధంగా అమలుచేస్తే ప్రజలు వారిని గౌరవించే ప్రయత్నం జరుగుతుంది. ఆ రంగాలను నిర్లక్యం చేస్తే, ప్రజలు ఆ విధంగానే నష్టపరచడానికి అవకాశం ఉంటుంది కాబట్టి ఈ విషయాలన్నీ ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకోవాలనీ, లేనట్లయితే ఖచ్చితంగా దాని ఫలితాలు చవి చూస్తారని ఈ సందర్భంగా తెలియచేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు )

MR.SPEAKER: Ranga Reddy Garu, you have taken seven minutes more than the allotted time.

శ్రీ వి. నరేందర్ రెడ్డి : ఈనాడు మంత్రివర్గం మీద పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని బలపరుస్తూ, ఈ రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాల నుండి ఈ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత, ఏదైతే మధ్య తరగతి కుటుంబాలలో పేద ప్రజలలో ఉన్న ఆవేదన ఒక్కసారి అర్ధం చేసుకోవలసిన అవసరం ఉంది. మేజర్‌గా, ఇప్పుడు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, ప్రభుత్వ ఆధాయం ఈనాడు లక్ష కోట్లు బడ్జట్

ప్రతిపాదించారు. ఒక లక్ష కోట్లు ఈ సంవత్సరం ఖర్చు పెడుతున్నామని చెబుతున్న పరిస్థితిలో అసలు ప్రజలకు ఏమి జరుగుతుందనేది ఆలోచించాలి. ఈ నాలుగు సంవత్సరాలలో ఈ రాష్ట్రంలో పెరిగిన ఆదాయాన్ని పేద ప్రజలకు అందకుండా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టకుండా ఏ విధంగా ప్రజలకు అన్యాయం జరుగుతుందనే విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

**రా.7.00**

ఈనాడు బడ్జెట్‌లో రు. లక్ష కోట్లకు పైగా ప్రవేశపెట్టారంటే ఆ భారం ప్రధానంగా ప్రజలే భరించాల్సి వుంటుంది. మేము ప్రజలకు ఎటువంటి పన్నుల భారం లేకుండా చేశామని మీరు గొప్పలు చెప్పుకుంటున్నారు. కాని ఒకటి ఆలోచించండి. 2004-05లో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వసూలు చేసిన ట్యాక్సులు రు. 16,254 కోట్లుండగా ఇవ్వాళ రు. 37,866 కోట్లుంది అంటే పన్నుల ద్వారా పెరిగిన ఆదాయం దాదాపు రు. 21,612 కోట్లు ఎక్కడ నుంచి వసూలు చేస్తున్నారు? అది ప్రజలనుంచి వసూలు చేస్తున్నది కాదా? మేము ట్యాక్సులు పెంచడం లేదని గొప్పలు చెప్పుకుంటున్నారే కాని పన్నుల రూపంలో పెరిగిన ఆదాయం కాని సంపద కాని ఆ ప్రజలకు అందుతున్నదా ఒక్కసారి ఆలోచించండి. ఈ మధ్య కాలంలో ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న పరిపాలనా విధానం ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని చెబుతున్నారు. ఉదాహరణకు మేజర్‌గా హౌసింగ్ తీసుకుంటే 80 లక్షల ఇళ్లు కట్టామని మీరు చెబుతున్న విషయాలపై వాస్తవ పరిస్థితులను గమనిస్తే 80 లక్షల ఇళ్లు కట్టాలంటే ప్రభుత్వం కనీసం రు. 20 వేల కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరమున్నది. కాని ఈ నాలుగు సంవత్సరాల్లో మీరు ఎంత ఖర్చు పెట్టారో ఒక్కసారి ఆలోచించుకోండి. ఉదాహరణకు 2005-06 సంవత్సరంలో మీరు 27 లక్షల 21 వేల 867 ఇళ్లు కట్టాలని లక్ష్యంగా పెట్టుకుని 25 లక్షల ఇళ్లకు శాంక్షన్ ఇస్తే మీరు చెప్పిన లెక్కల ప్రకారమే మీరు కట్టిన ఇళ్లు మార్చి 31 నాటికి కేవలం 24 లక్షల34 వేల720 ఇళ్లు. అట్లాగే 2006-07కు సంబంధించి సెప్టెంబర్ నెలాఖరు నాటికి 8 లక్షల91 వేల ఇళ్లు మాత్రమే కంప్లీట్‌చేయడం జరిగింది. ఇవ్వాళ మీరు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు కేవలం పేరుకు మాత్రమే తప్ప నిజమైన పేద ప్రజలకు ఏలాంటి లాభం జరగడం లేదు. ఇవ్వాళ గ్రామాలలోని ఇళ్ల నిర్మాణ పరిస్థితి ఎలా వుందో ఒక్కసారి గమనించండి. చాలా ఇళ్లు పునాదులు లేచిన స్థితిలో లేదా గోడలు లేచిన స్థితిలోనే ఆగిపోయి వున్నాయి. మేము పదే పదే మంత్రిగారికి ముఖ్యమంత్రి గారికి చెప్పాము. వాటి గురించి ఒకసారి ఆలోచించమని కోరడ ం జరిగింది. ఇవాళ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి పెరిగిపోయిన ధరల కారణంగా గ్రామాలలో పరిస్థితులు చాలా భయంకరంగా తయారయ్యాయి.పెరిగిన ఇంటి నిర్మాణ సామాగ్రి ధరల నేపథ్యంలో మీరిచ్చే రు. 7.500 సబ్సిడీ అలాగే రు. 24,500 ఎంతమాత్రం సరిపోదు. కనీసం లక్షరూపాయలైనా చేస్తే తప్ప పేదవాళ్లు తమ ఇంటినిర్మాణాలను పూర్తి చేసుకోలేని స్థితిలో వున్నారు. ఈ ధరల వల్ల ఇల్లు కట్టుకోకుండా కేవలం బిల్లులు తీసుకునే వారికి, మోతుబరిలాగా నాలుగైదు ఇళ్లను శాంక్షన్ చేయించుకొని బంగ్లాలు కట్టుకునే వారికి ప్రయోజనం కలుగుతుంది తప్ప నిజమైన లబ్దిదారులకు ఎలాంటి ప్రయోజనం కలగడం లేదు.

ఇక పెన్షన్ల విషయాని వస్తే ఒక్కసారి వెనక్కు తిరిగి చూసుకోండి. తెలుగుదేశం ప్రభుత్వంలో రెగ్యులర్‌గా ఇచ్చే 19 లక్షల పెన్షన్లకు తోడు కరువు కాలంలో అదనంగా 21 లక్షల పెన్షన్లు కూడా ఇచ్చి మొత్తం 40 లక్షల వరకు పెన్షన్లు ఇవ్వడం జరిగింది. అవును, మేము రు. 75 మాత్రమేపెన్షన్‌గా చెల్లించడం జరిగింది. ఆ రు. 75తోనే పేద ప్రజలు తృప్తిగా బ్రతికేపరిస్థితి వుండేది. కాని ఇవ్వాళ విపరీతంగా పెరిగిన ధరల

కారణంగా మీరిచ్చే రు. 200 కూడా ఏ మూలకూ సరిపోవడం లేదు. ఆ డబ్బుతో ఏవస్తూవూ కొనుక్కునే పరిస్థితి లేదు.

( అధికార పక్షం వైపు నుంచిఅభ్యంతరాలు)

మీరు ఒకసారి రికార్డులు పరిశీలించండి. మా ప్రభుత్వం హయాములో 19 లక్షల రెగ్యులర్ పెన్షన్లతో పాటు 21 లక్షల కరువు పెన్షన్లు కలిపి మొత్తం 40 లక్షల వరకు పెన్షన్లు ఇవ్వడం జరిగింది. అసలు ఈ ఇళ్ల పథకం గురించి కాని, పెన్షన్ల పథకం గురించి కాని గొప్పగా చెప్పుకుంటున్నారు. ఆ పథకాలు ఎక్కడివి అధ్యక్షా? ఆరోజున తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, అన్న నందమూరి తారక రామారావు గారు తెచ్చిన పథకాలు అవి. పేదవారి గుండెల్లోంచి వచ్చిన తెలుగుదేశం పార్టీ ఆ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తే ఇవ్వాళ మీరూ అ పథకాలను అమలు చేస్తున్నారు. అట్లాగే రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తామని చెబుతున్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని మీరు ఓట్ల కోసం తీసుకొస్తున్నారని ప్రజలు గుర్తిస్తున్నారు. మీరు అపథకాన్ని ప్రజల కోసం అమలు చేయాలనుకుంటే గత నాలుగేళ్ల నుంచి ఎందుకు అమలు చేయలేకపోయారు? రాబోయే ఎన్నికల్లో ప్రజలు మీ పార్టీకి బుద్ధి చెబుతారని, మీ పార్టీని ఓడిస్తారన్న భయంతో ఆ పథకాన్ని తీసుకొస్తున్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం పథకానికి డబ్బు ఎక్కడనుంచి వస్తున్నది? కచ్చితంగా రెండు రూపాయలకు కిలో బియ్యం ఇవ్వడం కోసమే మీరు మద్యం ధరలను 15 శాతం పెంచుతూ జీవో ఇవ్వడం జరిగింది. సామాన్య, పేద తరగతి ప్రజలు త్రాగే చీప్ లిక్కర్ ధరలు పెంచి ఆ డబ్బుతో మీరు రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని అమలు చేయాలనుకుంటున్నారు. ఇవ్వాళ సామాన్య పేద తరగతి ప్రజలు కాస్తో కూస్తో మద్యానికి బానిసలు అన్న విషయాన్ని తెలుసుకొని వాళ్ల యొక్క వీక్‌పాయింట్ మీద దెబ్బ తీసే విధంగా మద్యం ధరలు పెంచడం ద్వారా వాళ్ల రక్తం పీల్చి డబ్బువసూలు చేసి ఆ డబ్బును రెండు రూపాయలకు కిలో బియ్యం పథకానికి పెట్టబోతున్నారు. ఇవ్వాళ గౌరవ చీఫ్‌విప్ కిరణ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ కుప్పంలో అమలు చేస్తున్న పై పథకాల గురించి చెప్పారు. కుప్పంలో రెండు లక్షల 53 వేల మంది లబ్దిదారులకు ఆపథకాలు చేరుతున్నాయని చెప్పారు. అసలు కుప్పంలో ఉన్న ఓటర్ల సంఖ్య కేవలం లక్షా 60 వేలు అయితే మీరు రెండున్నర లక్షల మందికి పైగా లబ్దిదారులకు లాభం చేకూరుస్తున్నామన్నారు. అంటేమీరు చెబుతున్న దానిని బట్టే ఆ కార్యక్రమాలు ఎంత దుర్వినియోగం అవుతున్నాయో తెలుస్తున్నది. మీరు అమలు చేస్తున్న కార్యక్రమాలన్నీ మీ పార్టీ కార్యకర్తలకు, మీ పార్టీ నాయకులకు లాభం చేకూర్చడానికి, వాళ్లు భోంచేయడానికి ఉపయోగపడుతున్నాయి తప్ప అర్హులైన వారికి కాదని కిరణ్ కుమార్ రెడ్డి గారికి గుర్తు చేస్తున్నాను. మా పార్టీ ఈ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి గురించి సాక్ష్యాధారాలతో ఇవ్వడం జరిగింది. ఇవ్వాళ రాష్ట్రంలో ఒక్క పులివెందుల, ఇడుపులపాయ మాత్రమే కాదు. మొత్తం 294 నియోజకవర్గాలున్నాయి.

రా.7.10

294 నియోజకవర్గాలలో మీరు ఎక్కడ ఏమి పెట్టారో చెప్పవలసిన అవసరం వుంది. ఇడుపులపాయ లోనే అన్నీ పెట్టుకున్నారు. అక్కడే ఐఐఐటి పెట్టుకున్నారు, గోల్ఫ్ కోర్సు అక్కడే పెట్టారు, ఎకో ప్రాజెక్టు, రైల్వే లైన్, అన్నీ పథకాలు అక్కడే సార్. ఎందుకు మా నియోజకవర్గాలలో పెట్టరు, మేము శాసనసభ్యులం కాదా ఈ రాష్ట్రంలో , జవాబు చెప్పవలసిన అవసరం వుంది. ఈ ముఖ్యమంత్రిగారు ఇడుపులపాయకు ముఖ్య మంత్రియా లేక ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రా అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి.

శ్రీ యన్ . రఘువీరారెడ్డి : అధ్యక్షా, మిత్రులు నరేందర్ రెడ్డిగారు మాట్లాడుతుంటే చాలా శ్రద్ధగా వింటున్నాం . ఎందుకంటే వారి నాయకుడి కన్నా బాగా మాట్లాడుతున్నాడని నాకైతే అనిపిస్తోంది, అందుకోసమే శ్రద్ధగా వింటున్నాను. కాకపోతే అతనికి నా రిక్వెస్ట్ ఏమంటే, కిరణ్ కుమార్ రెడ్డిగారు మాట్లాడుతూ 2.48 లక్ష లమందికి లబ్ధి కలిగిందంటే ఒక కుటుంబంలో ఒకే వ్యక్తికి పెన్షన్ వచ్చి వుండవచ్చు, ఇళ్లు వచ్చి వుండవచ్చు, ఆరోగ్య శ్రీ వచ్చి వుండవచ్చు, రూరల్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రాములో కవర్ అయి వుండవచ్చు . కుమ్యులేటి వ్‌గా 2.48 లక్షలు అని అన్నారు, అతను కూడా ఎమ్మెల్యేనే, అర్థం చేసుకోవాలి. ఒక ఇంటికి మూడు, నాలుగు ప్రయోజనాలు కలిగిన పరిస్థితులు వున్నాయి.

శ్రీ వి. నరేందర్ రెడ్డి : సార్, మంత్రి రఘువీరారెడ్డిగారు వెంటనే రెస్పాండ్ అయ్యారు. సార్, మేము ఏ ఉద్దేశ్యంతో చెబుతున్నాం, ప్రభుత్వం ఏవిధంగా ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందనే విషయాన్ని చెబు తున్నాం . మంత్రిగారు లేచి మాట్లాడారు. వారి శాఖకు సంబంధించి ఒకసారి ఆలోచించుకోవాలి. ఈ వ్యవ సాయ శాఖా మంత్రికి విషయాలన్నీ పదేపదే చెబుతూనే వస్తున్నాం, అప్పుడు జరిగిన మేఘమథనం ఎక్కడికి పోయింది? ఎక్కడ వర్షాలు పడ్డాయి? ఈ డబ్బులన్నీ ఎక్కడికి పోతున్నాయి? పొలం బాట అన్నారు. ఎన్నో కార్యక్రమాల గురించి చెప్పారు. ఈరోజు వర్షాలు రఘువీరారెడ్డిగారి ఇంట్లో పడి వుండవచ్చు, కానీ బయట ప్రజానీకానికి వర్షాలు పడలేదు.

ఈరోజు సంక్షేమ కార్యక్రమాల విషయాలు చాలా చెప్పారు. ఈరోజు ఏమి జరుగుతోంది? యువ తకు సంబంధించి రెండున్నర లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఎక్కడ ఇచ్చారో ఒకసారి ఆలోచించుకోవాలి. ప్రైవేటు కంపెనీలలో ఉద్యోగాలు వస్తున్నాయి, ఇక ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వవలసిన అవసరం లేదని మాట్లాడ తారు ముఖ్యమంత్రిగారు. ప్రక్కకు తిరిగి అడుగుతారు, నీ కంపెనీలో ఎన్ని నౌకర్లు ఇచ్చావు, నీ కంపెనీలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చావని అడుగుతున్నారు. ఇంకా ఎంతమందికైనా ఉద్యోగాలు ఇస్తామని అంటున్నారు. వాస్తవ పరిస్థితులు మీకు తెలియవా సార్? వీళ్లు ఎక్కడ ఎంప్లాయిమెంట్ జనరేట్ చేశారో ఆలోచించమని చెబుతున్నాను. ఈరోజు రాజీవ్ యువశక్తి పథకం ప్రవేశపెట్టారు. ఈరోజు ఎన్ని డబ్బులు ఖర్చు పెట్టారు? బడ్జెటులో కేటాయింపులు కాదు, ఖర్చు పెట్టిన విషయాన్ని మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు రిప్లై ఇచ్చినపుడు చెప్పవలసిన అవసరం వుంది. నాలుగు సంవత్సరాల నుంచి యువతకు ఏవిధంగా ఎక్కడ ఎంప్లాయిమెంట్ జనరేట్ చేశారు, మీరు ఎక్కడ గవర్నమెంటు ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేశారని అడుగుతున్నాను. ఇప్పటి వరకు ఒక్క డియస్‌సి కండక్ట్ చేస్తే, వాళ్లకు ఉద్యోగాలు ఇవ్వడానికి నాలుగున్నర సంవత్సరాలు పట్టిందా? పరి స్థితులు ఈవిధంగా వుంటే ఇక మీరు ఏమి చేస్తారో గుర్తు పెట్టుకోవలసిన అవసరం వుంది. ఈ పరిస్థితుల్లో పరిపాలన జరుగుతోంది. ఈరోజు సంక్షేమ కార్యక్రమాలు పేరు చెప్పుకోవడానికి మాత్రమే పనికి వస్తున్నాయి. వ్యవసాయశాఖ మంత్రిగారు మాట్లాడుతూ ఎప్పుడూ ఒక మాట చెబుతూ వుంటారు. ఆదర్శ రైతులను ఫేజు– 1 లో ఇచ్చాం, రేపు ఫేజు – 2 లో ఇస్తున్నాం మళ్లీ అంటున్నారు. మంత్రిగారూ, ఒకసారి ఊర్లలోకి వెళ్లి చూడండి. మీరే కాదు మమ్ములను తీసుకెళ్లండి. ఆదర్శ రైతులుగా వున్న వాళ్లు నిజమైన రైతులు కాదు. మీ కార్యకర్తలనే ఆదర్శ రైతులుగా పెట్టారు, వ్యవసాయం గురించి తెలిసిన వ్యక్తులనెవ్వరినీ ఆదర్శ రైతులుగా పెట్టిన పరిస్థితి లేదు. అప్పుడు మేము ఎంఏఇఓ లను పెట్టాం, మేము సైంటిఫిక్‌గా ఆలోచించి, వ్యవసాయం మీద పరిజ్ఞానం వున్న వారిని ఆరోజు మేము ఉద్యోగాలలో పెడితే మీరు కక్షగట్టి వీళ్లందరినీ తీసేసి మీ కార్యకర్త లను పెట్టుకున్నారు. రేపు పోలింగ్ ఏజెంట్స్‌గా బూతులలో కూర్చోవడానికి పనికి వస్తారనే ఉద్దేశ్యంతో మీ కార్య కర్తలను ఆదర్శ రైతులుగా పెట్టుకున్నారు. ఈరోజు కార్యకర్తలకు డబ్బులు ఇచ్చి జీతంలో పెట్టుకునే పరిస్థితి

మీపార్టీకి దాపురించింది, మీపై ప్రజల్లో ఏవిధమైన రియాక్షన్ వస్తుందో, ఏవిధంగా భయాలకు గురవుతున్నారో ఒకసారి ఆలోచించండి.

ఈరోజు గ్రామ స్థాయిలో పరిపాలన ఎక్కడికక్కడ స్తంభించిపోయింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో 20 వేల గ్రామాలుంటే 8వేల మంది విఆర్ఓలు లేరు. ఎక్కడైనా ఎమ్మార్వో, ఎంపిడిఓ కార్యాలయాలను చూడండి, ప్రభుత్వ పథకాలని చెప్పి సర్వేలకోసం పంపిస్తున్నారు వాళ్లను. నిజానికి ఆఫీస్ స్టాఫ్ అంతా సర్వే చేసి మంచి పనులు చేస్తున్నారు, ఇంప్లిమెంట్ అవుతున్నాయనుకుంటే అది వేరే సంగతి, ఏమీ లేదు. వీళ్లకు ఏదో స్కీము జ్ఞాపకం రాగానే సర్వేకు పొమ్మంటారు, ఆఫీసులు పేరుకే వున్నాయి, ఒక్క అధికారి కూడా ఆఫీసులో వుండే పరి స్థితి లేదు. శాసనసభ్యులుగా మేము వున్నాం, మీరూ వున్నారు, ఈనాడు మండల వ్యవస్థ యొక్క పరిస్థితిని ఒకసారి ఆలోచించండి. గ్రామాలలో ప్రజలకు పరిపాలన సమీపంలో వుండే విధంగా, పరిపాలనా సౌలభ్యం కోసం ఆరోజు మండల వ్యవస్థను మేము తీసుకొచ్చి పెడితే, నేడు దాన్ని మీరు కుప్పకూల్చారు. ఎమ్మార్వో, ఎంపిడిఓ ఆఫీసుల్లో డెత్ సర్టిఫికేట్, బర్త్ సర్టిఫికేట్, ఏ సర్టిఫికేట్ కావాలంటే అది దొరకని పరిస్థితి ఈరోజు మండల వ్యవ స్థలో దాపురించింది. ఈరోజు మీరు హౌసింగ్‌లో ఎంప్లాయిమెంట్ జనరేట్ చేయలేరా? ఉద్యోగస్తులను తీసు కోలేరా? ఒకరు చూసుకోవాలి, ఒకరు బిల్లుకు రికమెండ్ చేయాలి, ఇంకొకరు డబ్బు ఇవ్వాలి, మరొకరు మూట కట్టుకుని పోవాలి. ఎక్కడికి వెళుతోంది పరిస్థితి? ఇది సిస్టమా? మీకు చిత్తశుద్ధి వుంటే, మీకు సంక్షేమ కార్య క్రమాల పట్ల చిత్తశుద్ధి వుంటే ఎంప్లాయిమెంట్ జనరేట్ చేసి ఉద్యోగస్తులను తీసుకోండి, గ్రామానికి ఒక అధికా రిని పెట్టండి, పేమెంట్ చేయండి. ఉన్న అధికారులను ఎప్పటికప్పుడు పని చేయకుండా చేసి మొత్తం సిస్టంను కొలాప్స్ చేశారనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, పోలీసు స్టేషన్స్ ఏమయ్యాయి మండలాలలో . ఈ పోలీసు వ్యవస్థలో మీకు తాబేదారులుగా వున్న అధికారులే వున్నారే తప్ప నిజాయితీగా వుండే అధికారులతో పని చేయించని పరిస్థితి వుంది. ఈ రోజు క్రింది స్థాయి నుంచి పై స్థాయి వరకూ అదే పరిస్థితి వుంది. ఈరోజు గ్రామాలు, మండలుల గురించి చెబు తున్నారు. మేము ప్రాక్టికల్‌గా జిల్లా అధికారుల దగ్గరకు వెళ్లి మాట్లాడాం, కలెక్టర్లు, యస్పీలకు పరిపాలనలో జరుగుతున్న తప్పులను చూపిస్తే – మమ్ములను ఏమి చేయమంటారు, మేము అశక్తులం, ప్రభుత్వం వారిది, వారి ఇష్టారాజ్యంగా నడిపించుకుంటున్నారు, మేము ఏమీ చేయలేమని అంటున్నారు, అంటే రాష్ట్రంలో ఏమి జరుగుతోందో ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. ఈరోజు తెలుగుదేశం కార్యకర్తలు గానీ, మామూలు వ్యక్తులు గానీ పోయి ఏదైనా చిన్న విషయంపై లేదా చిన్నదేదైనా జరిగినా వారికి అనుకూలంగా లేని వ్యక్తుల మీద 307, 354 సెక్షన్ల క్రింద కేసులు పెడుతున్నారు. కార్యకర్తలు నోటి మాటతో పంచాయతీ పెట్టుకుంటే చాలు తీసుకొని పోయి లోపల రోకలి బండలు ఎక్కిస్తారు, వారి మీద 354, 307 సెక్షన్ల క్రింద కేసులు బుక్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఎక్కడిక క్కడ దాడులు చేస్తున్నారు. హత్యలు, దోపిడీలు చేస్తున్న వారిని పట్టించుకోకుండా వదలేస్తున్నారు, అలాంటి వాళ్లు నేడు రాజుల్లాగా తిరిగే పరిస్థితి ఈ రాష్ట్రంలో నెల కొందంటే, నిజంగా సిగ్గుపడవలసిన అవసరం వుంది. ఈరోజు మీరు నీతి, నిజాయితీలతో పని చేస్తున్న యస్పీలను, కలెక్టర్లను ట్రాన్స్‌ఫర్ చేశారు. అడ్మినిస్ట్రేషన్ పరంగా మీరు ఒకసారి ఆలోచించండి. పై స్థాయిలో వుండే ఐఏయస్, ఐపియస్ లను ఈ మధ్యన అంటే ఈ 20 రోజుల్లో ఎంతమందిని మీరు ట్రాన్స్‌ఫర్ చేశారో ఒకసారి ఆలోచించండి. అంటే రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని , మీ అడుగులకు మడుగులొత్తే అధి కారులను తెచ్చుకోవాలనే ప్రయత్నం చేస్తున్నారు. ఇది ప్రభుత్వమా? ప్రజలకు, ప్రజల హక్కులకు రక్షణ

కల్పించవలసిన ప్రభుత్వం, తమకు తామే రక్షణ కల్పించుకునే ప్రయత్నం చేస్తున్నారంటే ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను.

ఇక ప్రజాపంపిణీ వ్యవస్థ విషయానికి వస్తే, రెండు రూపాయలకు కిలో బియ్యం ఉగాది నుంచి ఇస్తా మన్నారు, ఏడో తేదీ అన్నారు, తర్వాత అది తొమ్మిదికి మారింది. ఈరోజు సిస్టం ఏమిటి? ఊర్లలో ఎక్కడైనా కొంచెం తెలుగుదేశం పార్టీకి సానుభూతి చూపించే వాళ్లు, న్యూట్రల్‌గా వుండే వాళ్లుంటే, వెంటనే వాళ్లను పీకించే కార్యక్రమాలు చేశారు. పార్టీపరంగా ఎవరైతే వుంటారో వారిని తొలగించడానికి ప్రయత్నం చేశారు, ఈరోజు ప్రజాపంపిణీ వ్యవస్థ మొత్తం కుప్పకూలిపోయింది. ఈరోజు గ్రామాలలో ప్రజలకు బియ్యం, గ్యాస్ నూనె అందే పరిస్థితి లేదు. పండుగలు వస్తే చక్కెర, నూనె తదితర నిత్యావసర సరుకులను అదనంగా గత ప్రభుత్వ హయాంలో ఇచ్చే పరిస్థితి వుండేది. ఈ విధంగా ఈ ప్రభుత్వంలో ఒక్కరోజైనా చేశారా? ఒక్కసారి ఆలోచన చేయమని కోరుతున్నాను. ఎక్కడికక్కడ రాష్ట్రంలో భయంకరమైన పరిస్థితి వుందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను.

ఈనాడు ఎలక్ట్రిసిటీ విషయాన్ని ఒకసారి ఆలోచన చేయమని కోరుతున్నాను. కిరణ్‌కుమార్ రెడ్డి గారు ఇంతకు ముందు చాలా గొప్పగా చెప్పారు. మా ప్రభుత్వం 28 లక్షల మందికి ఉచిత విద్యుత్‌ను ఇచ్చింది, అందుకా మీరు ఈ అవిశ్వాస తీర్మానం పెట్టింది? అని అడిగారు. ఒకసారి మీకు మీరే ఆలోచించండి, మీరు ఆరోజు ఏమి మాట్లాడారు, రోల్ బ్యాక్ రోల్ బ్యాక్ అంటూ మీరు నిరాహార దీక్షలో కూర్చున్నారు. అందులో ఎంతమంది అన్నం తిన్నారు, ఎంతమంది నిజంగా నిరాహార దీక్షలో కూర్చున్నారనే దాని జోలికి పోవడం లేదు. ఆరోజు వాస్తవంగా శాంతి భద్రతలకు భంగం కలిగించింది ఎవరు? అలాంటి పరిస్థితి కల్పించి ఆరోజు ముగ్గురి మరణానికి కారణమైంది మీరు కాదా? వారి ఆత్మలు క్షోభిస్తాయని చెబుతున్నారే , వారి ఆత్మల శాంతి కోసం ఈరోజు మీరు రోల్ బ్యాక్ చేయండి.

రా. 7.20

రోల్ బ్యాక్ ఎటు పోయింది సార్ అని అడుగుతున్నాను. మీకు ఎక్కడుంది మాట్లాడే హక్కు? కరెంట్ గురించి మీకు మాట్లాడే హక్కు లేదని చెబుతున్నాను. మేము సంస్కరణలు తీసుకొచ్చి, ఆ రోజులలో పవర్ జనరేషన్‌కి 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాము. 20 వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి విద్యుత్ రంగాన్ని స్ట్రీమ్ లైన్ చేసిన విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను. అప్పుడు మేము ఆ విధంగా చేస్తే, ఇప్పుడేమో మేము ఉచిత విద్యుత్ ఇస్తున్నామని మాట్లాడడం ఎంతవరకూ సబబని అడుగుతున్నాను. దాదాపు 3200 కోట్ల రూపాయలు సబ్సిడీ ఇచ్చాము. 2006-07 మీరు ఏమి ఇచ్చారు? 1359 కోట్ల రూపాయలు సబ్సిడీ ఇచ్చి 2 వేల కోట్ల రూపాయలు మిగుల్చుకున్నారు. రోల్‌బ్యాక్ తెస్తామని మాట ఇచ్చారు. రోల్‌బ్యాక్ ఎందుకు తేలేదని అడుగుతున్నాను. మేము కాదు ప్రజలకు క్షమాపణ చెప్పవలసింది, రోల్‌బ్యాక్ తేకుండా, మేము తీసుకొచ్చిన సంస్కరణల ఫలితాలను ప్రజలకు అందించకుండా మీరు ఏదైతే డబ్బు మిగుల్చుకున్నారో అందుకు మీరు ప్రజలకు క్షమాపణ చెపాలి. ఖచ్చితంగా మీరే క్షమాపణ చెప్పాలని అంటున్నాను.

అధ్యక్షా, ఉపాధి హామీ పథకం అని చాలా గొప్పగా చెప్పుకుంటున్నారు. ఉపాధి హామీ పథకాన్ని మేము వద్దని అనడం లేదు. కేంద్రప్రభుత్వంలో ఉన్న లెఫ్ట్ పార్టీల పోరాటం వల్ల, మిగత పార్టీల సహకారం వల్ల ఏర్పడ్డ ఉపాధి హామీ పథకం ఏమయ్యింది? మొన్న సోనియా గాంధి గారు వచ్చినప్పుడు మీటింగ్ పెట్టారు. ఆ

మీటింగ్‌కి వచ్చిన వ్యక్తులు ఎక్కడి వారు సార్? మీ మీటింగ్స్‌కి వచ్చిన వాళ్లకు జీతాలు ఇవ్వడానికి ఉపాధి హామీ పథకం ఉందా? ఈ విషయం ఒక్కసారి ఆలోచించండి. వాస్తవాలు కనుక్కోమనండి సార్. వాళ్లను తీసుకొచ్చి కూలీలిచ్చి, ప్రజలకు మొబిలైజ్ చేసే పరిస్థితి మీ ఆధీనంలోనే జరుగుతుంది. ఆ రకంగా ప్రజలను మొబిలైజ్ చేసారంటే మీ పార్టీ ఏ స్థాయికి దిగజారిందో ఒకసారి ఆలోచించుకోవాలి. ఏమిటి సార్ ఈ అన్యాయం? జాతీయ ఉపాధి హామి పథకంలో సోషల్ ఆడిట్ జరిగింది. 300 మంది టెక్నికల్ అసిస్టెంట్స్‌ని సస్పెండ్ చెయ్యడం జరిగింది, 20 మంది ఎం.పి.డీ.ఒలను సస్పెడ్ చేయడం జరిగింది. క్షేత్ర స్థాయిలో ఈ చట్టం అమలుకాకపోవడానికి కారణం కాంగ్రెస్ పార్టీ నాయకులని మనవిచేస్తున్నాను. ఆ పథకాన్ని ఈ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసింది. పేద ప్రజలకు సంబంధించిన ఆ చట్టాన్ని నిర్వీర్యం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలో సోషల్ ఆడిట్ అయ్యింది. చిన్నారెడ్డి గారిని అడగండి. కార్డ్స్ మీద ఫోటోలు వేసుకొని హస్తం గుర్తులు వేయించుకొనడం కాదు. మహబూబ్‌నగర్‌లో ఏమి జరుగుతుందనే విషయాన్ని చిన్నారెడ్డి గారు తెలుసుకోవాలని కోరుతున్నాను. ఇవ్వాళ, పెద్ద పెద్ద బొమ్మలు వేయించుకొని, చెయ్యి గుర్తు వేయించుకొని, గొప్పగా ఫీల్ అవుతున్నారు. ప్రభుత్వ పథకాలన్నీ పార్టీ కార్యక్రమాలుగా జరుగుతున్నాయి.

డా.జి.చిన్నారెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు నరేందర్ రెడ్డి గారు అవిశ్వాస తీర్మానం పైన మాట్లాడుతున్నారు. అందులో భాగంగా ఏమి మాట్లాడినా చెల్లుతుందని అనుకుంటే పొరపాటని తమరి ద్వారా వారికి మనవిచేస్తున్నాను. వారు పెన్షన్స్ విషయం మాట్లాడినప్పుడు కూడా ఎందుకులే అని ఊరికే కూర్చున్నాను. పెన్షన్స్ మేము బాగా ఇచ్చాము, మీరు ఇవ్వలేదని చెప్పారు. వాస్తవంగా, తెలుగుదేశం ప్రభుత్వం దిగిపోయే నాటికి కేవలం 18 లక్షల మందికి మాత్రమే పెన్షన్స్ ఇచ్చేవారు. పెన్షన్స్ ఇవ్వడం మొదలైనప్పటికీ కేవలం 18 లక్షల మందికి మాత్రమే ఇచ్చేవారు. అది కూడా, యాభై అయిదు రూపాయలు, డెబ్బై అయిదు రూపాయలు మూడు నెలలకి, ఆరు నెలలకు ఒకసారి మాత్రమే ఇచ్చేవారు. అలాంటిది, కేవలం, ఈ నాలుగు సంవత్సరాలలో దాదాపు అరవై లక్షల మందికి పెన్షన్స్ ఇచ్చే ఏర్పాటు చేసాము. ఈ నాలుగు సంవత్సరాలలో 42 లక్షల మందికి, గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం వల్ల కొత్తగా మంజూరు చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఈ 75 రూపాయలను, 250 రూపాయలు చేసి ప్రతి నెల మొదటి తేదీకి ఇంటింటికీ తిరిగి అందించబడుతుందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, జాతీయ ఉపాధి హామి పథకం గురించి మాట్లాడారు. మొన్న సోనియా గాంధి గారు ఈస్ట్ గోదావరి జిల్లాలోని జగ్గంపేట బహిరంగసభకు వచ్చారు. ఆ బహిరంగసభకు దాదాపు 5 లక్షల మంది జనం వచ్చారు. ఆ సంఘటనను కూడా ఓర్చుకోలేదు. అప్పులిప్పిస్తామని మహిళలను తీసుకొచ్చామని, జాతీయ హామీ పథకానికి సంబంధించిన కూలీలను తీసుకొచ్చామని వారు పత్రికలలో రాయిస్తారా? జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఎవరికీ కూలీ నేరుగా ఇవ్వడానికి వీలు లేదు. ఆ రోజు పనికి వస్తేనే ఇవ్వాలి. ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్స్, వాళ్లు చేసిన పనిని మెజర్ చేసి యం.బి లో రికార్డ్ చేసి, ఆ పని మెజర్‌మెంట్స్ కంప్యూటర్‌లో ఫీడ్ చేస్తేనే బిల్లు వస్తుంది, లేకపోతే బిల్లు రాదు. వాళ్లకు నేరుగా డబ్బు ఇచ్చే అవకాశం లేదు. ఇవన్నీ తెలియకుండా తప్పుగా మాట్లాడడం పద్ధతి కాదు. వారు కొత్త శాసనసభ్యులు. వారు ఏమైనా నేర్చుకోడానికి ప్రయత్నం చెయ్యాలి, ఇంకా ఏమైనా కొత్త విషయాలు చెప్పడానికి ప్రయత్నం చెయ్యాలి. అంతే కాని బాగా జరుగుతున్న కార్యక్రమాలను తప్పు పట్టడం మంచిది కాదు.

శ్రీ వి. నరేందర్ రెడ్డి: అధ్యక్షా, మంత్రి గారు కొత్త శాసనసభ్యులకు అనుభవం లేదని అంటున్నారు. మేము 25 సంవత్సరాలు ప్రజలలో ఉన్నాము, ప్రజలలో నుండి వచ్చాము. వారికి ఏదో పదవి రాగానే సరిపోదు. శాసనసభ్యుడిగా నేను కొత్త కావచ్చు. మేము ప్రజలలో తిరిగాము. ఉపాధి హామీ పథకం బ్రహ్మాండమైనదని చెబుతున్నారు. నేను ఒకటి ఛాలెంజ్ చేస్తున్నాను. సోనియా గాంధి గారు, ముఖ్యమంత్రి గారు, ప్రధానమంత్రిగారు అనంతపురంలోని బండ్లపల్లిలో దీనికి ప్రారంభోత్సవం చేశారు. అక్కడికే పోదాం. ఉపాధి లేని పరిస్థితి బండ్లపల్లిలో ఉందని తెలుపుతున్నాను. ఇంత మందిని ఎందుకు సస్పెండ్ చేశారు? తప్పులు జరగలేదని చెబుతున్నారు. 300 టెక్నీషియన్స్, 20 మంది యం.డి.ఒలు సస్పెండ్ ఎందుకు అయ్యారు? సోషల్ ఆడిట్ జరిగింది. ఎప్పుడో జరిగిన పనులకు సంబంధించి కంప్యూటర్స్‌లో ఫీడ్ చేసి పేమెంట్స్ తీసుకుంటున్నారు. చచ్చి పోయిన వాళ్లకు పేమెంట్స్ ఇస్తున్నారు. వాళ్ల ఆత్మఘోషిస్తుంది సార్. మేము ఈ పథకానికి వ్యతిరేకం కాదు సార్. ఈ పథకంలో జరిగిన దుర్వినియోగాన్ని ప్రజలలోకి తీసుకెళ్తున్నాము. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందడం లేదు. కొంతమందికి లాభం చేకూర్చడానికి చేస్తున్న ప్రయత్నానికి వ్యతిరేకంగా మేము అవిశ్వాస తీర్మానం పెట్టాము. మధ్యతరగతి మానవుడి పరిస్థితి గురించి ఒకసారి ఆలోచించండి. నూటికి తొంభై మంది మధ్యతరగతి వాళ్లు గ్రామాలనుండి వచ్చిన వారు ఉన్నారు. ఇవ్వాళ వాళ్ల పరిస్థితి ఏమిటి? గతంలో ఒక ఉద్యోగికి పది వేల రూపాయల జీతం వస్తే వాడు గొప్ప హీరో అనుకునే వాళ్లం. ఇప్పటి పరిస్థితులలో పదివేల రూపాయలతో ఏ విధంగా బ్రతకగలడు సార్? కేజీ బియ్యం ధర ఇరవై రెండు రూపాయలుంది, నాలుగు సంవత్సరాల క్రితం ఉన్న పరిస్థితులకు, ఇప్పటి పరిస్థితులకు ఒకసారి వ్యత్యాసం చూడండి. నిత్యావసర వస్తువుల ధరలు 300 శాతం పెరిగాయి. అందరూ ఒప్పుకోవాలి. కేజీ బియ్యం ధర అప్పుడు 12 రూపాయలుంటే ఇప్పుడు 22 రూపాయలుంది. కేజీ కందిపప్పు ధర అప్పుడు 22 రూపాయలుంటే ఇప్పుడు 52 రూపాయలుంది. కేజీ మినపప్పు ధర అప్పుడు 22 రూపాయలుంటే ఇప్పుడు 60 రూపాయలుంది. కేజీ పెసరపప్పు రేటు అప్పుడు 20 రూపాయలుంటే, ఇప్పుడు 45 రూపాయలుంది. కేజీ శెనగపప్పు ధర అప్పుడు 20 రూపాయలుంటే ఇప్పుడు నలభై రూపాయలుంది.

సా.7.30

చింతపండు ధర ఇరవై రూపాయల నుంచి నేడు 45 రూపాయలకు చేరింది. అలాగే ఎండు మిర్చి ధరలు పెరిగాయి. ఉల్లి ధర గతంలో నాలుగు రూపాయలు ఉంటే ప్రస్తుతం ఇరవై, ఇరవై ఐదు రూపాయలకు పెరిగింది. నూనెల పరిస్థితి చూస్తే ఏవిధంగా కాలుతున్నాయో చూడండి. మేం అధికారంలో ఉండగా వేరుశనగ నూనె ధర 42 రూపాయలు ఉంటే, ఇప్పుడు వంద రూపాయలకు పెరిగింది. గతంలో ప్రతిపక్ష నాయకులుగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రిగారు మేం అధికారంలోకి వస్తే నిత్యావసర వస్తువుల ధరలు పెరగకుండా చూస్తామని, గ్యాస్ ధరలు, పెట్రోలు, డీజిల్ ధరలు కూడా పెరగకుండా చూస్తామని ఎన్నికల సమయంలో అన్నారు. దానితోబాటు మేం అధికారంలోకి వస్తే గ్యాస్‌పై సబ్సిడీ ఇచ్చి ఒక్కో సిలెండర్‌పై వంద రూపాయలు తగ్గించి సరఫరా చేస్తామని ఉత్తరాలు రాశారు. మా వరంగల్ జిల్లాలోని జనగాము నుంచి కూడా వంద రూపాయలు గ్యాస్‌పై సబ్సిడీ ఇస్తామని ప్రజలందరికీ ఉత్తరాలు రాశారు. మరి ఆ సబ్సిడీ ఇప్పుడు ఏమైనది? మీరు అధికారంలోకి వచ్చిన తరువాత గ్యాస్ సిలెండర్ ధర 55 రూపాయలు పెరిగి ప్రస్తుతం 315 రూపాయలు అయింది. కేంద్రంలో, రాష్ట్రంలో మీ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటికి 7 సార్లు పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు పెంచారు.

ఆర్థిక మంత్రి రోశయ్యగారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు సంబంధించి బడ్జెట్‌లో చిన్న బరువు కూడా వేయలేదని చెపుతున్నారు. గత నెలలో పెట్రోలు, డీజిల్ ధరలు పెరగడంవలన ఈ ప్రభుత్వానికి అమ్మకం పన్ను 800 కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్న విషయం వాస్తవం కాదా? అదే విధంగా సిమెంట్, స్టీలు ధరలు మూడు వందల శాతం నుంచి 500 శాతం వరకు పెరిగాయి. గతంలో టన్ను స్టీలు ధర పద్నాలుగు వేల రూపాయలు, తరువాత ఇరవై ఐదు వేల రూపాయలుంటే ప్రస్తుతం అరవై వేలకు పెరిగింది. డీజిల్ ధర గతంలో ఇరవై నాలుగు రూపాయలుంటే ప్రస్తుతం ముప్పై అయిదు రూపాయలు, పెట్రోలు గతంలో ముప్పైనాలుగు రూపాయలుంటే ప్రస్తుతం యాభై ఒక్క రూపాయల ఐదు పైసలు అయింది. మీరు ధరలను తగ్గించింది ఎక్కడ? మేం అధికారంలోకి వస్తే ధరలు తగ్గిసామని, అది చేస్తామని, ఇది చేస్తామని చెప్పిన మీరు ఇవాళ ఏమి చేశారు, చేస్తున్నారు? ఇంతకు ముందు మిత్రులు కిరణ్‌కుమార్‌రెడ్డిగారు మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న అన్ని విషయాలను మేం చేశాం కాబట్టే ప్రతిపక్ష నాయకులు ఏమీ మాట్లాడలేదని చెప్పారు. ఒక్కసారి మీ మ్యానిఫెస్టో ముందు పెట్టుకుని మాట్లాడండి. ఆ రోజు ప్రజలకు ఏమి చెప్పి అధికారంలోకి వచ్చారో అధికారంలోకి వచ్చిన తరువాత పేదవారిని, మధ్యతరగతి వారిని ఏవిధంగా మోసం చేశారో ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకొని ఆలోచించండి.

మొన్న సభలో ఒక నోట్ ఇచ్చారు. దానిలో లీటరు పామాయిల్‌కు ఎనిమిది రూపాయలు సబ్సిడీ ఇస్తున్నామని, కందిపప్పు కిలోకు 5 రూపాయలు తగ్గించి చౌకధరల దుకాణాలద్వారా ఇస్తామని చెబుతున్నారు. మీరు ఎందుకు ఆత్మవంచన చేసుకుంటున్నారు? మీరు అధికారంలోకి వచ్చినప్పటికి, ఇప్పటికి ధరలను చూస్తే ధరలు మూడు వందల శాతం పెరిగాయి. మీరు చెప్పిన ప్రకారం అయిదు రూపాయలు, ఎనిమిది రూపాయలు తగ్గించడం అంటే ఇరవై శాతం మాత్రమే తగ్గించడం. అది ఏమూలలకు సరిపోతుంది? గతంలో పామాయిల్ ధర కిలోకు ముప్పై ఐదు రూపాయలు ఉంటే ప్రస్తుతం అరవై రూపాయలు ఉంది, కిలోకు అయిదు రూపాయలు సబ్సిడీ ఇస్తే దేనికి సరిపోతుంది? కందిపప్పుకు కిలోకు అయిదు రూపాయలు తగ్గిస్తే ఎలా సరిపోతుంది? గతంలో కిలో కందిపప్పు ఇరవై రూపాయలుంటే ప్రస్తుతం 55 రూపాయలు అయింది. ముష్టి అయిదు రూపాయలు, ఎనిమిది రూపాయలు ఇచ్చి ప్రజలను తిరిగి మోసం చేయాలనుకుంటున్న విషయాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో పేద ప్రజలు అధ్వాన్న పరిస్థితుల్లో ఉండడానికి ఈ ప్రభుత్వమే కారణం.

మిస్టర్ స్పీకర్: నరేందర్‌రెడ్డిగారూ, మీకు ఎంత సమయం కావాలి? How much time do you need?

శ్రీ వి. నరేందర్‌రెడ్డి: అధ్యక్షా, అయిదు నిమిషాలు పడుతుంది. ముఖ్యమంత్రిగారు మరొకసారి ఆలోచించాలని నేను కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారితోబాటు ఇక్కడ సభలో ఉన్న మనమందరం ఆలోచించాలి. శ్రీమతి ఇందిరా గాంధీ గారు ఆ రోజుల్లో అధికారం కోల్పోయిన తరువాత, ఎమర్జెన్సీ తరువాత అప్పటి ప్రభుత్వం నియమించిన షా కమీషన్ ఒక కామెంట్ చేసింది. అధికార యంత్రాంగాన్ని అది కూడా ఒక వ్యక్తికోసం వినియోగిస్తూకళ్లకు గంతలు కట్టుకొన్నదని వ్యాఖ్యానించింది. ఒక వ్యక్తిని తృప్తిపరచడానికి వ్యవస్థలోని అధికార యంత్రాంగం కళ్లకు గంతలు కట్టుకొని ఉండడంవల్ల ఇలాంటి భయంకర పరిస్థితి వచ్చిందని షా కమీషన్ కోట్ చేసింది. కానీ ఇవాళ పరిస్థితి ఏమిటి? ఆ రోజుల్లో బలమైన ఇందిరాగాంధీగారు ఎమర్జెన్సీ తీసుకవచ్చారు. కానీ, ఇవాళ ఎమర్జెన్సీని తలపిస్తున్నట్లుగా ఈ ముఖ్యమంత్రిగారు తనకు ఇష్టం వచ్చినట్లుగా

ఈ రాష్ట్రంలో ఏం చేయాలంటే అది, ఇందిరా గాంధీగారి కంటె బలవంతుడిననే విధంగా ఎమర్జెన్సీ చీకటి రోజులను మరలా ఈ రాష్ట్రంలో తెప్పిస్తున్నారని ఒకసారి గుర్తుంచుకోవాలి.

అధ్యక్షా, నేను సభలోని సభ్యులందరినీ కోరుతున్నాను. మిత్రులు చిన్నారెడ్డిగారు మాట్లాడుతూ నేను కొత్తగా ఎన్నికైన శాసనసభ్యుడినని అన్నారు. అవును, నేను కొత్తగా శాసనసభకు ఎన్నికైనానని ఒప్పుకుంటున్నాను. కొత్తగా వచ్చిన శాసనసభ్యునిగా ఒక ప్రతిపాదన నేను తీసుకొస్తున్నాను. పన్నెండవ శాసనసభద్వారా రాష్ట్ర ప్రజానీకానికి ఒక మంచి మెసేజ్ ఇద్దాం. మీరు చేసే పనులవలన ఇవాళ నేను కూడా ఒక శాసనసభ్యునిగా ప్రజల ముందు తల వంచుకొనే పరిస్థితి వచ్చింది. ఈ సభలో ఉన్నందుకు సిగ్గుపడాల్సిన పరిస్థితి వచ్చింది. నేనొకటే డిమాండ్ చేస్తున్నాను. నేను శాసనసభ్యులందరినీ ఒకే గాటన కట్టివేయడంలేదు. కావున మనమందరం ఒకసారి ఆలోచించుకోవాలి. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ప్రజల్లో వచ్చిన అభిప్రాయానికి అందరం కూడా చర్చకు పెట్టాలి. ప్రజాప్రతినిధులంటే ప్రజలలో ముఖ్యంగా చట్టాలు చేసే శాసనసభ్యులమైన మనమీద చాలా చులకన భావం ఎందుకు కలుగుతుందో ఒకసారి ఆలోచించుకోవాలి. నేను ఈ సభాముఖఃగా ఛాలెంజ్ చేస్తున్నాను. ఇప్పుడు ఇక్కడున్న 294 మంది శాసనసభ్యులు అనగా గౌరవ స్పీకర్, ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకులు, సభ్యులు అందరం 2004 వ సంవత్సరంలో ఈ సభకు వచ్చేనాటికి మన ఆస్తులు ఎంత? మన వ్యవహారం ఏమిటి అని తేల్చడానికి జుడిషియల్ ఎంక్వైరీ వేయమనండి. అలా చేసినట్లయితే శాసనసభ్యులమైన మనమందరం భావి తరాలకు మార్గదర్శకత్వం వహించినవారం అవుతాం. సిట్టింగ్ హైకోర్టు జడ్జితో లేదా సుప్రీంకోర్టు జడ్జితో ఎవరితోనైనా, అవసరమైతే ఒక బెంచ్‌ను ఏర్పాటు చేయండి. ఖచ్చితంగా నాయకుల ఆదాయం ఎంత, వారి కథ ఏమిటో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరముంది. మంచి చరిత్ర లేనివారిని రాజకీయాలలోకి రాకుండా, వారు ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక కాకుండా చూడాల్సిన అవసరముంది. అటువంటివారిని ప్రజాకోర్టులో నిలబెట్టవలసిన అవసరముంది. ఈ సభ తీసుకొన్న నిర్ణయం ఆదర్శవంతమై, చరిత్రలో చారిత్రాత్మకంగా నిలబెట్టాలని నేను సభాముఖంగా సలహా ఇస్తున్నాను. మీరు దానికి కట్టుబడి ఉంటే మేం సిద్ధమే. మీరు సిద్ధమా అని అడుగుతున్నాను. ప్రజా ప్రతినిధులంటే ప్రజలల్లో విశ్వాసం పెరగాలి. అందుకు ఒక విషయం స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

(శ్రీ బొత్స సత్యనారాయణ మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరసాగారు)
(అధ్యక్షా, మేం మాట్లాడుతున్నపుడు వారికి అవకాశమిస్తున్నారు, వారు మాట్లాడేటప్పుడు మేం కూడా ఇంటర్‌వీన్ అయ్యేందుకు అవకాశమివ్వాలని కోరారు)

శ్రీ బొత్స సత్యనారాయణః అధ్యక్షా, నరేందర్‌రెడ్డిగారు కొత్తగా ఎన్నికైన శాసనసభ్యుడు. గౌరవసభ్యులు పెద్ద గొంతులో ఏదేదో మాట్లాడుతున్నారు. అందరూ వింటున్నారు కదా అని ఉత్సాహంగా మాట్లాడుతున్నారు. ఆయన చెప్పినదాంట్లో మాకేమీ అభ్యంతరం లేదు. 2004కు ముందు రాజకీయాలలోకి వచ్చినపుడు ఎవరి ఆస్తులు ఏమిటి? వారి తాలూకు స్థితిగతులు ఏమిటి? వాటి పూర్వాపరాలు ఏమిటి? ఇప్పుడు వారి తాలూకు ఆస్తిపాస్తులు, స్థితిగతులు ఏమిటో చూడాలి. నరేందర్‌రెడ్డిగారూ, మీరు మీ నాయకులను కనుక్కోండి. మీ నాయకులతో మాట్లాడి, ఆలోచించుకొని చెప్పండి. తొందరపడి మాట్లాడితే అవి తిరిగి మన దగ్గరకే వస్తాయి. ఈ సభలో ఉన్న సభ్యులు రాజకీయాలలోకి వచ్చినపుడు 294 మంది తాలూకు ఆస్తిపాస్తులు, స్థితిగతులు, వారి పూర్వాపరాలు ఏమిటో తెలుసుకోడానికి మీ ఇష్టం వచ్చిన ఎంక్వయిరీ

వేయమనండి. మేం తయారుగా ఉన్నాం. ఆయన చేసిన ఛాలెంజ్‌ను స్వీకరిస్తున్నామని, తమరికి తెలియజేస్తున్నాను.

(శ్రీ నడిపల్లి దివాకరరావునుంచి అంతరాయం)

శ్రీ టి.దేవేందర్ గౌడ్‌: అధ్యక్షా, రాజకీయాలలోకి వచ్చినపుడు ఎవరు, ఏమిటో తెలుసుకోవడానికి మంత్రిగారు ప్రపోజల్ ఇచ్చారు. It is a very good proposal. మనం ఒక రిజల్యూషన్‌ను పాస్ చేద్దామని మా పార్టీ తరపున కోరుతున్నాం. 294 మంది శాసనసభ్యులు రాజకీయాల్లోకి వచ్చిన తరువాత వారి ఆస్తుపాస్తులు, స్థితిగతులు తెలుసుకోవడానికి తేదీ ఖరారుచేస్తే దాని గురించి, from the date of entry into politics, అప్పటినుంచి ఈరోజువరకు ఎవరి ఆస్తులు ఏవిధంగా ఉన్నాయో, ఏ విధంగా పెరిగాయో సిట్టింగ్ హైకోర్టు జడ్జితో విచారణ చేపిద్దాం. We will request the High Court, let it treat as an extra ordinary sitting of the High Court judges. సిట్టింగ్ హైకోర్టు జడ్జితో థరోగా, పూర్తిగా, ఓపెన్‌గా ఎంక్వయిరీ చేయమని కోరదాం. Let the people go and represent. Let the people complaint them. వారి ఆస్తులు ఏవిధంగా ఉన్నాయో, తదనంతరం ఏవిధంగా పెరిగాయో ఒక్కొక్క శాసనసభ్యునికి సంబంధించి యునానిమస్‌గా తీర్మానించి హైకోర్టుకు పంపించి, ప్రత్యేకంగా రిక్వెస్ట్ చేసి, ఇమ్మిడియెట్‌గా టేకప్‌చేయాలని చెపుదాం. ప్రజా జీవితంలో ఇది చాలా అవసరం. కొందరివలన ప్రజా జీవితంలో ఉన్నవారిని ప్రజలు చాలా చులకనభావంతో చూస్తున్నారు. రాజకీయ వ్యవస్థ భ్రష్టుబట్టి పోతున్నది. రాజకీయాలపైన, రాజకీయ నాయకులపైన ప్రజలకు పూర్తిగా విశ్వాసం సన్నగిల్లుతున్నది. ప్రజా జీవితంలో మంచి వ్యక్తులు రావడానికి కూడా భయపడుతున్న ఈ సమయంలో నరేందర్‌రెడ్డిగారు మంచి సజెషన్ చేశారు. Kindly, let us accept it. Kindly let the Chair react. As an extra ordinary case....

రా.7.40

సుప్రీం కోర్టు గానీ, హైకోర్టు గానీ ఒక మంచి సాంప్రదాయాన్ని ఆంధ్రప్రదేశ్‌లో మనం ప్రవేశపెడదాం. బయట ఉన్న వారి సంగతి తరువాత చూద్దాం. ముందు 294 మందిమి ఇక్కడ ఉన్నాం. అందరి ఆస్థులు వెంటనే ఒక్క సిట్టింగ్ జడ్జి కాదు, ముగ్గురు, నలుగురు సిట్టింగ్ జడ్జిలు కూర్చుని ఎన్నికల ముందే ఎవరి సంగతి ఏమిటని బహిరంగంగా విచారణ చేసి ప్రజలకు చెప్పేటట్లుగా అలాంటి కార్యక్రమం చేపట్టమని చెప్పి ప్రజా నాయకత్వం పైన, ప్రజాస్వామ్యం పైన విశ్వాసం కలుగ చేసే పద్ధతిలో అన్ని చర్యలు ఉండేటట్లుగా చర్య తీసుకోమని హైకోర్టుని అడుగుదాం. సిట్టింగ్ జడ్జితో ఎవరినో, రిటైరైన వారితో చేయించడం కాదు ప్రస్తుతం ఉన్న జడ్జితో, దానికి ఒప్పుకొని రెస్పాండ్ కావాలని కోరుతున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : అధ్యక్షా, నరేందర్‌రెడ్డి గారు మంచి సలహా ఇచ్చారు. దేవేందర్‌గౌడ్ గారు కూడా చాలా ఉత్సాహంగా దానికి వంతు పలికారు. పూర్తిగా మా ప్రభుత్వానికి సమ్మతం. బొత్సా సత్యనారాయణ గారు రాజకీయాల్లోకి రాక ముందు ఎంత ఉందో ఇవాళ ఎంత ఉందో.....

(శ్రీ నాగం జనార్ధన్‌రెడ్డిచే సభకు అంతరాయం)

మీ (శ్రీ నాగం జనార్ధన్‌రెడ్డి) ప్రక్కన ఉన్న ఆయనకు (శ్రీ నారా చంద్రబాబు నాయుడు) రాజకీయాలకు రాక ముందు ఎంత ఉందో, ఇవాళ ఎంత ఉందో, నాకు రాజకీయాలకు రాక ముందు ఎంత ఉందో, ఇవాళ ఎంత ఉందో అన్నిటికీ మాకేమీ అభ్యంతరం లేదు. మీ ప్రక్కన ఆయనకు (శ్రీ నారా చంద్రబాబు నాయుడు) ఎంత

ఉంది, ఆయన ప్రక్కన ఆయనకు (శ్రీ టి.దేవేందర్‌గౌడ్) ఎంత ఉంది అన్నీ బయటకు రానీయండి, నాకేమీ అభ్యంతరం లేదు.

అధ్యక్షా, మామూలుగా అయితే ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటికి రెండు సార్లు వేరు వేరు సందర్భాల్లో జుడిషయల్ విచారణకు ఒక సిట్టింగ్ హైకోర్టు జడ్జిని వేయమని చెప్పి ....

శ్రీ నాగం జనార్ధన్‌రెడ్డి : సార్, తప్పుదోవ పట్టిస్తున్నారు.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : రెండు సార్లు అడిగితే హైకోర్టు వారు వేయలేము అని చెప్పారు. మాకేమీ అభ్యంతరం లేదు మరలా మూడోసారి కూడా అడుగుతాం. సిట్టింగ్ హైకోర్టు జడ్జిని దయచేసి ఒక ఎంక్వైరీ కమీషన్ గా ఏర్పాటు చేసి 294 మంది సభ్యులకు సంబంధించిన ఆస్థులు రాజకీయాల్లోకి రాకముందు ఎంత ఉంది, ఇప్పుడు ఎంత ఉంది అనేది పూర్తిగా విచారణ చేయడానికి ఏవిధమైన అభ్యంతరం లేదు. మళ్లీ ప్రభుత్వం అడుగుతుంది. ఈ 294 మందే కాకుండా కనీసం గడచిన 10, 15 సంవత్సరాల్లో పని చేసిన మంత్రులు అందర్నీ కూడా కలుపుదాం. గడచిన 10, 15 సంవత్సరాల్లో పనిచేసిన మంత్రులు అందరినీ కలిపి ఎవరెవరు, ఏమేమి చేశారు, ఎవరెవ రు ఎంత మేరకు సంపాదించుకున్నారు? వాళ్లు మొట్టమొదట శాసన సభ్యుడిగా ఈ సభకు వచ్చినప్పుడు వాళ్ల పరిస్థితి ఏమిటి?

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు 1978 అన్నారు)

ఓకే, 1978 నుంచి. నేనూ, చంద్రబాబు నాయుడు గారు దీంట్లో ఆదర్శం కావాలి. మేమిద్దరం వచ్చినప్పటి నుంచి అంతకు ముందు పీరియడ్ వదలి వేయండి. 1978 సంవత్సరంలో నేను, చంద్రబాబు నాయుడు గారు ఈ సభకు వచ్చాం. 1978 వ సంవత్సరం నుంచి ఇప్పటి వరకూ ఈ సభలోకి వచ్చిన వారందరికీ, ఆరోజు నుంచి ఈరోజు వరకు ఉన్న ఆస్థులను పూర్తిగా దేవేందర్‌గౌడ్ గారు అన్నట్లు జుడిషయల్ విచారణకు ఒక్కరే కాదు, ఇద్దరో, ముగ్గురో, నలుగురో జడ్జిలను నియమించి గడచిన 1978 వ సంవత్సరం నుంచి 2008 వరకు అంటే గడచిన 30 సంవత్సరాలుగా ఉన్న శాసన సభ్యులు అంటే సరే, లేకపోతే ఈ సభలో ఉన్న శాసనసభ్యులని మరియు ఇంతకు ముందు పనిచేసిన మంత్రుల వరకు అందామా, అట్లైనా సరే, మాకేమీ అభ్యంతరం లేదు. అదేదే మీరే చెప్పండి, మాకేమీ అభ్యంతరం లేదు. గడచిన 30 సంవత్సరాలుగా, ప్రస్తుతం సభలో ఉన్న శాసన సభ్యులు ఇంతకు ముందు సభల్లో ఉన్న మంత్రులు అందర్నీ కలిపి విచారణ చేద్దాం, దీనికి సరేనంటే రేపే హైకోర్టుకి ఉత్తరం రాస్తాను.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : ప్రపోజల్ మేమే పెట్టాం. ముఖ్యమంత్రి గారు అమెండ్‌మెంట్ కూడా పెట్టారు, మాకేమీ అభ్యంతరం లేదు, 30 సంవత్సరాలు రాజకీయాలలో ఎవరెవరు ఉన్నారు? మంత్రులుగా ఎవరెవరు పని చేశారు? వారి ఆస్థి వివరాలు ఏమిటి? ఏవిధంగా సంపాదించారు? ఈ రాష్ట్రంలో అవినీతి ఏవిధంగా పెంచారు? అదే మాదిరిగా ఇటీవల కాలంలో జరిగినవి మేము కొన్ని చెప్పాం, అవన్నీ కూడా కలుపుకొని ఈసభలో యునానిమస్‌గా తీర్మానం పాస్ చేద్దాం. తీర్మానం పాస్ చేసి, ఆ తీర్మానాన్ని హైకోర్టుకి పంపిద్దాం. ముఖ్యమంత్రి గారి లెటర్ కాదు , ఈ సభ తీర్మానాన్ని హైకోర్టుకు పంపి మొత్తం వాస్తవాలు ఏమి ఉన్నాయో ఎస్టాబ్లిష్ చేయమందాం. అవన్నీ ప్రజలకు తెలియచేద్దాం. మాటలు మాట్లాడటం కాదు, ఈరోజు ఎవరు అధికార దుర్వినియోగం చేస్తున్నారో, అవినీతి చేస్తున్నారో అవన్నీ రావాలంటే తప్పకుండా విచారణ ఉండాలి.

దాని కోసం నేను అడుగుతున్నాను. మేము సిద్ధంగా ఉన్నాం. ఈరోజు తీర్మానం పాస్ చేసి ఈ ప్రక్కన ఉన్న వాళ్లు, ఆ ప్రక్కన ఉన్న వాళ్లు కాదు, అన్నీ ప్రక్కన ఉండే వాళ్లు, మీ ప్రక్కన ఉండే వాళ్లు, ముఖ్యమంత్రి గారి ప్రక్కన ఉండే వాళ్లు అందరూ కూడా వస్తారు. 294 మంది పైన విచారణ చేసి వాస్తవాలు చెప్పడానికి తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తున్నది. దాన్ని మీరు యునానిమస్‌గా తీర్మానం పాస్ చేయండి. ముఖ్యమంత్రి గారు కాదు, మీరు సభాపతిగా ఈ సభలో తీర్మానం పాస్ చేసి హైకోర్టుకి ఆ తీర్మానం పాస్ చేసి ఆ విధంగా అడగవలసిందిగా నేను మిమ్మల్ని కోరుతున్నాను. సభ తీర్మానం పాస్ చేయాలి, కస్టోడియన్ గా మీరు పంపించాలి.

శ్రీ చాడా వెంకటరెడ్డి : అధ్యక్షా, మంత్రి మీద పెట్టిన అవిశ్వాస తీర్మానం చర్చలు మరొక రూపంలో మారుతున్నాయి. అయితే నిజంగా ప్రజలు కూడా అనుకొంటూనే ఉన్నారు. ఇవాళ రాజకీయాలు వ్యాపారాలుగా మారిపోయినాయని, భ్రష్టుపట్టాయని, అవినీతి నిలయమైనాయని అనుకొంటున్నారు. అందువల్ల మంచి పరిణామం. తప్పనిసరిగా 1978 నుంచి అంటున్నారు కానీ, ఈ 294 మందికైనా సమగ్రమైన పరిశీలన చేయిస్తే బాగుంటుంది. చెప్పింది చేయాలి, మాటలు కాదు, చేతలు కావాలి. అందువల్ల ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొని ఈ శాసనసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి హైకోర్టుకు పంపిస్తే బాగుంటుందని సిపిఐ పార్టీ తరపున తమ ద్వారా సభకు తెలియచేస్తున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : అధ్యక్షా, tomorrow in the morning, we will move the Resolution and we will go ahead with that.

శ్రీ జి.కిషన్‌రెడ్డి : అధ్యక్షా, రాజకీయాలలో నైతిక విలువలు పతనమవుతున్నాయి. రాజకీయ నాయకులన్నా, శాసన సభ్యులన్నా అందరూ ఒకే విధంగా ఉన్నారనే దురభిప్రాయం ఈనాడు ప్రజలలో ఉన్నది. కాబట్టి రాజకీయాలలో ఇప్పటికి కూడా చాలా మంది అంకితభావంతో పనిచేస్తున్న శాసనసభ్యులు ఆ ప్రక్కన ఉన్నారు, ఈ ప్రక్కన ఉన్నారు. కాబట్టి ఏదో కొంత మంది వస్తున్న ఆరోపణల కారణంగా పూర్తిగా వారు నేరస్థులు, రాజకీయ నాయకులంటే పూర్తిగా అక్రమంగా ఆస్థులు సంపాదించుకొంటారు అనే ఒక చెడు దురభిప్రాయం ఉన్నది. కాబట్టి పాలకు పాలు, నీరుకు నీరు ఈరోజు ప్రజల ముందు స్పష్టం కావలసిన అవసరం ఉంది కాబట్టి ఈరోజు రాష్ట్రానికి సంబంధించిన శాసన సభ్యులు ఎవరైతో ఉన్నారో వారి ఆస్థులపైన అక్రమంగా ఆస్థులు ఎవరికైనా ఉంటే వారికి సంబంధించిన నిజానిజాలు ప్రజలకు తెలియచేయవలసిన అవసరం తెలుసుకోవలసిన అవసరం కూడా ఉంది కాబట్టి ఈరోజు నీతిమంతులు ఎవరు, అక్రమార్కులు తెలియాల్సిన అవసరం ఉంది కాబట్టి హైకోర్టు సిట్టింగ్ జడ్జితోటి న్యాయ విచారణ జరిపించాలని ఈ శాసన సభ తీర్మానం ద్వారా మనమందరం ఏకగ్రీవంగా హైకోర్టుకి పంపించాల్సిందిగా నేను భారతీయ జనతా పార్టీ తరపున తెలియచేస్తున్నాను.

సా. 7.50

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, ఈ రోజు జరుగుతున్నటువంటి చర్చ నేపథ్యంలో మన రాష్ట్రంలో వున్నటువంటి 294 మంది శాసన సభ్యులందరూ కూడా వారికున్నటువంటి ఆస్తులు మొత్తంపై కూడా హైకోర్టు సిట్టింగ్ జడ్జ్ ద్వారా విచారణ జరిపించడాన్ని సిపిఎం పార్టీగా మేము స్వాగతిస్తున్నాం. ఎందుకంటే కమ్యూనిస్టు పార్టీగా వున్నటువంటి సిపిఐ, సిపిఎం ఎప్పుడూ ప్రజల పక్షాన వుండే వాళ్లం. ఇవాళ అవినీతి, ఆశ్రిత పక్షపాతానికి మారుగా వుండేటువంటి పరిస్థితి వుంది. సిపిఎం పార్టీగా మేము ఇప్పటికే గతంలో గాని, ఇప్పుడు

గాని, ఆనాడు వున్న ప్రభుత్వం గాని, ఈ ప్రభుత్వం గాని, ఏ ప్రభుత్వం గాని ఇళ్ల స్థలాలు ఇస్తే నిరాకరించిన ఏకైక పార్టీ సిపిఎం పార్టీ. మేము ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాలు కూడా తీసుకోకుండా నిజాయితీగా వున్న పార్టీగా సిపిఎం పార్టీ వున్నది. దీన్ని మేము స్వాగతిస్తున్నాం. దీన్ని ఖచ్చితంగా అమలు చేయడానికి తీర్మానం చేయాలని నేను మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారిని నేను మొదటగా అభినందిస్తున్నాను. ఏదైతే బొత్స సత్యనారాయణ గారు, వారి తరువాత దేవేందర్ గౌడ్ గారు, చంద్రబాబు నాయుడు గారు, ముఖ్యమంత్రి గారు ప్రపోజ్ చేసారో అందుకు వారిని అభినందిస్తూ, ఈ తీర్మానాన్ని డైల్యూట్ చేసే ప్రయత్నం చేయకుండా... సార్ వినండి సార్... పొలిటీషియన్ అంటే విలన్‌గా నేను మొన్న పేపర్లో చూసాను సార్. ఒక నాయకుడు అక్కడ చెప్పాడు ఏదైతే ఒక ఎంఎల్ఏ రు. 10 వేల కోట్లు సంపాదించుకున్నాడు ఒకాయన. నేను నిన్న, మొన్న చూస్తే రు. 10 లక్షలు కూడా కట్టేందుకు లేకుండా 15 మంది ఎంఎల్ఏలు ఇక్కడ వున్నారు సార్. సిపిఐ వాళ్లు పోయి పార్టీల నుంచి రు. 5 లక్షల చొప్పున అప్పు తెచ్చుకున్నారు. ఇక్కడ, అక్కడ అంతా కట్టే పరిస్థితిలో లేరు. ఏదైతేనేముంది ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు బరాబర్ దీని మీద ఎంక్వైరీ కావాలి. ఇవాళ ఆ రెజల్యూషన్ ఏదైతే ముఖ్యమంత్రి గారు పెడతారో దాన్ని అడాప్ట్ చేసుకుని మొత్తం ఎంఎల్ఏలను, నాయకులను ఈ పరిధిలోకి తేవాలని మీకు మనవి చేస్తున్నాను.

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి : అధ్యక్షా, మా నరేందర్‌రెడ్డి గారు 2004 నుంచి గెలిచిన వాళ్లు అనంటే 30 సంవత్సరాలు క్రిందకి పోయింది. సార్, తమలపాకుతో నేనిట్లంటే, పీట చెక్కతో తానట్లంటే అనే కాడికి వచ్చింది. చాలా మంచి పరిణామము. ఇప్పుడూ... అందరూ అయ్యగార్లేనాయె , కోడిపిల్ల ఎక్కడికిపోయింది.

(సభలో నవ్వులు)

అందరూ అంటున్నారు బాగుంది, బాగుంది అని. చాలా మందికి దొంగకు తేలుకుట్టినట్లు కూడా వున్నది. అయినా ఇది మంచి తీర్మానం. రేపు ప్రవేశపెట్టే తీర్మానాన్ని తప్పకుండా మేము బలపరుస్తాము. అనుకోకుండా మంచి పరిణామం వచ్చింది.

శ్రీ గుమ్మడి నర్సయ్య : అధ్యక్షా, మొత్తానికి ఈ సభలో ఇప్పటిదాకా జరిగినటువంటి పరిణామం, ఈ రెండు నిమిషాల్లో మంచి మలుపు తిరిగిందనే విషయాన్ని మనం గమనించాలి. నరేందర్ రెడ్డి గారు, ఆ తరువాత హౌసింగ్ బోర్డు మినిస్టరు గారు, దేవేందర్ గౌడ్ గారు, చంద్రబాబు నాయుడు గారు, ముఖ్యమంత్రి గారు వీళ్లందరూ ఏకపక్షంగా, ఒకే గొంతుకతో అన్నట్లుగా స్పందించారు. ఈ విషయం మీద మా పార్టీ తరపున నేను కూడా సపోర్టు చేస్తున్నాను. మీరు మన హౌస్ నుంచి తీర్మానాన్ని పాస్ చేసి హైకోర్టుకు పంపించి ఆ కమిషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, అందుకోసమే నేను చెప్పాను. నరేందర్‌రెడ్డి బాగా మాట్లాడుతున్నాడు అని నేను ముందే సర్టిఫై చేసాను. ఎందుకంటే పొద్దున మూడు గంటలు మాట్లాడిన ప్రతిపక్ష నాయకులు కేవలం రాజశేఖర్ రెడ్డి గారి మీద వున్నటువంటి అక్కసును మాత్రమే వెళ్లగక్కినారు. మూడు గంటలు. వేరే ఏమీ లేదు. చివరికి ఏం డిమాండ్ చేయాలనేది కూడా లేకుండా పోయింది. ఈ రోజు

నిష్కళంగా మాట్లాడుతున్నాడు. రైట్ అతని పార్టీ.. అతనికుంది. అతను మాట్లాడినవన్నీ నిజమా, కాదా అనేది మా వాదన మేము వినిపిస్తాము. నిజంగానే నేనతన్ని అభినందిస్తున్నాను. ఈ రోజు ఇతను అంటున్నాడు, ఇది మేం డిమాండ్ చేసిందని. ఎవరు డిమాండ్ చేసింది. ఏం మాట్లాడతారయ్యా. ఇక్కడ ఇంతమంది వున్నారు. క్రెడిట్ ఒకవేళ పోతే it should go to that MLA, తరువాత దాన్ని విస్తృతంగా మా మంత్రి గారు బొత్స సత్యనారాయణ గారు, సార్ దీన్ని ఇట్లా కాదు, ఎవరు ఎప్పటి నుంచి రాజకీయాల్లోకి వచ్చినా.. ఇప్పుడు ముఖ్యమంత్రి గారు, ప్రతిపక్ష నాయకులు 1978 లో వచ్చినారు, నేను 1989లో వచ్చినాను, ఇంకొకరు 1994 లో వచ్చినారు, ఎవరు ఎప్పుడు రాజకీయాల్లోకి వచ్చుంటే అప్పటి నుంచి జరగాలన్నారు. నిజంగా ఈ రోజు మాకే కాదు, ఈ రాష్ట్రంలో వుండేటువంటి 8 కోట్ల మంది ప్రజానీకానికి గర్వంగా వుండే విధంగా, నిజాయితీ వున్న ముఖ్యమంత్రి ఈ రోజు వున్నారు. అందుకోసమే ఎప్పుడూ కూడా మడమ తిప్పలేదు. ఇదే సభలో, ఇదే రాష్ట్రంలో పత్రికలు, ప్రతిపక్షాలు ఆరోపణ చేసినా, స్వచ్ఛందంగా సిబిఐ ఎంక్వైరీలు, జ్యుడిషియల్ ఎంక్వైరీలు ఈ రోజు చేసినటువంటి ఘనత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి గారికి వుంది. చివరికి.... Sir, I am conluding. చివరికి నేనొకటి అడుగుతున్నాను. ఈ భూ ప్రపంచంలో సొంత కొడుకు మీద ఆరోపణ వస్తే, సిబిఐ ఎంక్వైరీ వేసినటువంటి వాడు ఈ ప్రపంచంలో ఎవరైనా వున్నారా అని అడుగుతున్నాను. అందుకోసం నిజాయితీగా వున్నాం కాబట్టి, ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి గారు ఎవరు ఏది అడిగినా కూడా ఎంక్వైరీ వేయడానికి ఒక్క క్షణం కూడా ఆలోచన చేయకుండా వేస్తున్నటువంటిది చూస్తే ఇంతకన్నా నిజాయితీ ఏం కావాలి. నేనొక్కటే అడుగుతాను. ఒక చిన్న కోరిక. ప్రతిపక్ష నాయకుడి మీద ఆరోపణలు వచ్చి వాళ్ల చిన్న అత్త లక్ష్మీ పార్వతి కోర్టులో కేసు వేస్తే...

(తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యుల నుంచి తీవ్ర అభ్యంతరం )

Sir, I am concluding..... నిజాయితీ ఎట్లా వుంది, అవినీతితో ఒళ్లంతా కుళ్లిపోయినటువంటి వాళ్ల పరిస్థితి ఎట్లా వుందనేది ఈ రోజు ప్రపంచానికి తెలియజేయాల్సిన పరిస్థితి వుంది. ఈ రోజు మద్యం ముడుపులు మీద గాని, ఏలేరు స్కాం మీద గాని ఎందుకు స్టే తెచ్చుకున్నారు వారు? న్యాయవ్యవస్థ మీద నమ్మకం వుంటే, ఎందుకు స్టే తెచ్చుకున్నారు, సిగ్గు లేదు మీకు అని అడుగుతున్నాను. ఏమంటే మాకు నిజాయితీ వుంది. ఈ రోజు మేము ఎవరికీ భయపడవలసిన అవసరం లేదు. ఒకవేళ భయపడితే మా ఆత్మకు భయపడతాము. తప్పు చేస్తే తప్పకుండా మేము ఒప్పుకోవడానికి కూడా మాకు ఎటువంటి ఇబ్బంది లేదు. ఈ రోజు ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల తరపున గౌరవ ముఖ్యమంత్రి గారికి, ఈ రోజు శెభాష్ రాజశేఖర్ రెడ్డి, ఈ రోజు మరోసారి నీ నిజాయితీ నిరూపించుకోవడానికి, కేవలం గౌరవ ముఖ్యమంత్రి గారే కాదు, రాజకీయాల్లో వున్న మేమందరం కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. మా నిజాయితీని కూడా నిరూపణ చేయడానికి ఈ రోజు ఈ జ్యుడిషియల్ ఎంక్వైరీ అనేది మాకు దోహదపడుతుంది. మాకు ఉపయోగపడుతుంది. నిజంగా ప్రజాస్వామ్యంలో రాజశేఖర్ రెడ్డి గారు మీకు ఇచ్చినటువంటి ఈ అవకాశం చాలా గొప్ప అవకాశం అన్ని రాజకీయ పార్టీలకు కూడా. ఈ రోజు ఈ సభ యావత్తూ కూడా సిట్టింగ్ జడ్జ్‌లతో ఏవిధంగా ఎంక్వైరీ చేయాలనే దానిపై ఎంక్వైరీ చేయాలని అంటున్నారో, అదేవిధంగా ఇంత సాహసోపేతమైనటువంటి నిర్ణయం తీసుకున్నటువంటి గౌరవ ముఖ్యమంత్రి గారిని కూడా అభినందిస్తూ ఈ సభ తీర్మానం చేయాలని ఈ సందర్భంగా నేను కోరుతున్నాను.

(ఈ సందర్భంలో ' సార్ మమ్మల్ని తిట్టి పించడానికి మైకు అక్కడ ఇస్తారు సార్, it is very bad sir' అంటూ గౌరవ ప్రతిపక్ష సభ్యులు డా. నాగం జనార్ధన రెడ్డి గారు అన్నారు.)

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, రఘువీరారెడ్డి గారు చాలా ఉద్రేకంగా మాట్లాడారు. వారు మాట్లాడటం చూస్తే నాకు ఒక సన్నివేశం గుర్తొస్తుంది. అధ్యక్షా, ముత్యాలముగ్గులో రావుగోపాలరావు విలన్ వుంటాడు. ఆయన మాట్లాడేటప్పుడు పక్కన తబలాలు కొడుతుంటారు. అట్లా కనిపిస్తుంది రఘువీరారెడ్డి గారు చెప్పేది. మంత్రులు చాలా గొప్పగా చెబుతున్నారండీ. మీదగ్గర రికార్డ్సు వున్నాయి. పోయిన సంవత్సరం assets and liabilities ఎంతమంది మంత్రులు డిక్లరేషన్స్ తమరికి ఇచ్చారో ఒక్కసారి తెలుసుకోమనండి. ఈ రోజున చాలా గొప్పగా చెబుతున్నారు వీళ్లంతా. మంత్రుల్లో ఎంతమంది Assets and liabilities డిక్లరేషన్స్ తమరికి ఇచ్చారు పోయిన సంవత్సరం గాని, గత నాలుగేళ్లలో గాని. ఈ రోజున చాలా గొప్పగా చెబుతున్నారు మాకు అదీ, ఇదీ అని. అదే విధంగా రెండవది తీర్మానం రేపటికి వాయిదా వేయడమేమిటి? ఈ రోజున మీరు చదివి వినిపించండి, మీ ద్వారానే పాస్ చేయించండి. పాస్ చేయిస్తే ఆ తీర్మానం మేమంతా కూడా... mood of the House తెలిసింది. అందరూ కూడా కావాలం టున్నారు. మేము ప్రపోజ్ చేసాం, వాళ్లు కూడా ఓకే అన్నారు. అందుచేత mood of the House తెలిసింది కాబట్టి మీరొకసారి తీర్మానం పెట్టండి, ఈ రోజే పాస్ చేద్దాం, మళ్లీ రేపటి వరకు ఎందుకు. ఇదేమన్నా తతంగమా అధ్యక్షా. రేపటి వరకు వెళ్లవలసిన అవసరం ఏముంది, మీరే చదవండి, మనకు mood of the House వుంది. మనం తీర్మానం పాస్ చేద్దాం.

MR. SPEAKER: Ramakrishnudu garu, you have mentioned it. Now there is unanimity for the Resolution. We will work it out and come back to the House tomorrow.

The House is adjourned to meet again at 8.30 am tomorrow i.e., Tuesday, the 1st April, 2008.

(The House then adjourned at 8.00 pm to meet again at 8.30 am on Tuesday, the 1st April, 2008)